# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, మార్చి 30, 2002

11వ శా. స. VII స. వాల్యూం -- V నంబరు -- 5 A

శక సంవత్సరము - 1923, చైత్రం - 9

**SATURDAY, THE 30th MARCH , 2002**

**11 L.A. VII S. VOL-- V No. - 5 - A**

9 - CHAITRA , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ యం .పాండురంగాచార్య |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( ఏడవ సమావేశము : ఇరవై తొమ్మిదవరోజు )
శనివారము, మార్చి **30, 2002**
సభ ఉ. గం. **8.30** ని. లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము–1)

5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

   1. 1992,1993 సంవత్సరాలకుగాను ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త /ఉపలోకాయుక్త యొక్క 8వ మరియు 9వ ఏకీకృత నివేదికల ప్రతులు
   2. 1998వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సరస్థ లిమిటెడ్ యొక్క వార్షిక నివేదిక మరి లెక్కల ప్రతి
   3. 8.10.2001వ తేదీ నుండి ఆరు(6) నెలలపాటు నిజాం వైద్య విజాన సంస్థలో సమ్మెలను షేధిస్తూ 4.10.2001 తేదీ నాటి ఆరోగ్య, వైదన్య, కుటుంబ సంక్షేమ (ఇ–2) శాఖవారి జి.ఓ.ఎం .ఎస్.నెం .376లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రతి
   4. 1983, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (ప్రదేశాల క్రమబద్ధీకరణ, క్యాపిటేషన్ రుసుము నిషేధం) చట్టాన్ని సవరిస్తూ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమం (ఇ–2) శాఖవారి 9.7.2001 తేదీనాటి జి.ఓ.ఎం.ఎస్.నెం . 279లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రతి
   5. 2000–2001వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 41వ వార్షిక పరిపాలనా నివేదిక ప్రతి
   6. ఈ క్రింది నివేదికల ప్రతులు
      1. 2001, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి భారత కంప్ట్రోర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక (సివిల్)
      2. 2001, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక (రెవెన్యూరాబడులు)
      3. 2001, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక (వాణిజ్య)
   7. 1987, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ మరియు హిందూమత సంస్థలు, దేవాలయాల చట్టం క్రింద జారీచేసిన కొన్ని నియమాలను కలిగివున్న 1.8.2000వ తేదీనాటి రెవెన్యూ (దేవాలయాలు–1) శాఖవారి జి.ఓ.ఎం . ఎస్. నెం .530 ప్రతి
   8. 1993, ఆజామాబాద్ పారిశ్రామిక ప్రాంత (లీజుల సమాపనము క్రమబద్ధీకరణ) నియమాలకు జారీచేసిన సవరణలను కలిగియున్నట్టి 20.2.2002వ తేదీ నాటి పరిశ్రమలు, వాణిజ్య (ఐ.ఎఫ్.సెల్) శాఖ వారి జి.ఓ.ఎం .ఎస్.నెం .87 ప్రతి

10. కమిటీల నివేదికల సమర్పణ

   1. విశేషాధికారముల కమిటీ (2000–2002) రెండవ నివేదిక
   2. అనుసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ (2000–2002) రెండవ నివేదిక
   3. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ (2000–2002) మొదటి నివేదిక
   4. వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ (2000–2002) మొదటి నివేదిక

11. ప్రకటన

నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు సభా సమక్షంలో ఉంచుట గురించి(జాబితాలో చేర్చబడినవి)

12. ఇంధన శాఖామంత్రి స్టేట్‌మెంట్

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి

13. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

1. పదహారవ విడత జన్మభూమిలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. ఆవాసాలు మరియు గ్రామల కొరకు చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలను గురించి
2. శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం నియోజకవర్గంలోని హీరమండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గురించి

14. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. ప్రభుత్వం స్వాధినంలోని పిల్లలను అర్హతలేని వ్యక్తులకు దత్తతకు ఇచ్చుట గురించి
2. రాష్ట్రంలో ఇ-సేవా కేంద్రాలను నెలకొల్పుట గురించి

15. ప్రభుత్వ బిల్లులు

1. 2002, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం .7/2002)

2. 2002, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ (నెం .2) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం .8/2002)

(ఆమోదించబడినవి)

16. గౌరవ సభాపతి రూలింగ్

ఎవరైనా గౌ.సభ్యుడు ఏదైనా అంశంపై నిరసన తెలియజేసే సందర్భంగా ఆరోపణకు గురైన గౌ.సభ్యుడు వివరణ ఇవ్వడం గురించి

17. గౌరవ సభాపతి ప్రకటనలు

1. ఏడవ సమావేశపు గణాంక వివరముల గురించి
2. 30.3.2002 నాటికి శాసనసభలో పార్టీల సంఖ్యా వివరాల పరిస్థితి గురించి

## సభా కార్యక్రమము

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిల్చొని వారు ఇచ్చిన వాయిదా తీర్మానము గురించి పట్టుపట్టసాగారు)

MADAM SPEAKER: The adjournment motion notice given by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding imposition of power cut in the state from today ie., Saturday, the 30th March, 2002 has been disallowed.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, అప్పుడే అనఫిషియల్‌గా నాలుగు గంటల పాటు పవర్ కట్ అవుతున్నది. ఒక ప్రక్క రేట్లు పెంచుతున్నారు. 24 గంటలు పవర్ ఇస్తామని మొన్ననే ఇదే సభలో చెప్పారు. ఇప్పుడు పరీక్షల సమయం. ఇలాంటి సమయంలోనే 4-00 గంటలు పవర్ కట్ అంటే ఎలా? విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మంత్రిగారిని ఎస్యూరెన్స్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్:- అప్రోప్రియేషన్ బిల్లు పైన చర్చ వున్నది గదా. మొదట మీరే ఇన్షియేట్ చెయ్యాలి గదా. మీరు రెయిజ్ చేయండి. నేనుఎలా చేస్తాను. మీరు మాట్లాడేటప్పుడు మీ స్పీచ్‌లో గవర్నమెంట్‌కు ఇది అప్పీల్ చెయ్యండి. మంత్రిగారు రిప్లయ్ ఇస్తారు. ఇప్పుడే కావాలని అంటే కష్టం. అప్పుడే 5 నిమిషాల సమయం వృధా అయిపోయింది.

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి):- కనీసం 15 రోజులైనా కట్ గాకుండా పవర్ ఇవ్వమనండి. ఇటు పరీక్షల సమయం. అటు పంటలు ఎండిపోతున్నాయి.

మేడమ్ స్పీకర్:- 15 రోజులు ఇవ్వమని అడుగుతున్నారు.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, జీరో అవర్‌లో దీని మీద స్మాల్ క్లారిఫికేషన్స్ వున్నాయి. తప్పనిసరిగా జవాబు ఇస్తాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, జీరో అవర్‌లో దీని మీద స్మాల్ క్లారిఫికేషన్స్ వున్నాయి. తప్పనిసరిగా జవాబు ఇస్తాను.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం):- మా జిల్లాలో వడగళ్ల వాన పడింది. పంటలు దెబ్బతిన్నాయి.

మేడమ్ స్పీకర్:- వడగళ్ల వానకు మంత్రిగారికి సంబంధ ఏమిటి? కూర్చోండి. క్వశ్చన్ 277 (4603).

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూపసమాధానములు

## ప్రతి రెండు జిల్లాలకు వక్ఫ్‌బోర్డు అధికారిని పోస్టు చేయుట

ప్రశ్న నెం . 277(4603)

సర్వశ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పురా), సయ్యద్ సజ్జాద్(కార్వాన్), అక్బరుద్దీన్ ఓవైసీ(చాంద్రాయణగుట్ట) - గౌరవనీయులైన మున్సిపల్, పట్టణాభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వక్ఫ్ కమిటి సిఫారసు చేసిన విధంగా వక్ఫ్ కార్యాలయాల పరిపాలన, పర్యవేక్షణ, నియంత్రణ, నిర్వహణ కోసం డిప్యూటి కార్యదర్శి కేడరులో ప్రతి రెండు జిల్లాల్లో వక్ఫ్ బోర్డు అధికారి ఒకరు వుండాలనే విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ప్రభుత్వం తీసుకున చర్య ఏమిటి?
ఇ) లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి ( ఎన్.ఎండి. పరూఖ్)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, through you I would like to draw the attention of the Hon'ble Minister to the first report of the House Committee on Wakf Properties that was presented to this august House on 10-01-1997. At page 251 of the report, the House Committee has recommended to the Government to divide and decentalise the administration of the Wakf Board into three wings viz., Administration, Development and Welfare. The House Committee recommended that the Administration wing will look after the protection of wakf properties and other related matters, the Development wing will look after the development of wakf properties and the Welfare wing will look after the welfare of muslim community in the wakf institutions.

The House Committee also recommended to the Government to set up regular Wakf Board offices in all the district head quarters of the State with supporting staff including Surveyor and Auditor and the □Àofficer of the cadre of Deputy Secretary should be posted for the purpose of administration, supervision, control and management etc. As of now, only one Inspector and Auditor in each district are working. I submit that they are not at all sufficient to protect the wakf properties

Will the Minister and the Government consider the recommendations given by the House Committee on Wakf Properties i.e., to have three separate wings in the district level that are to be headed by Deputy Secretary level officer so that protection, development of wakf properties and welfare measures can be taken up? I submit that this is a very□ood device wherein we can protect and increase the income of the wakf properties.

Will the Minister and the Government consider the recommendations given by the House Committee on Wakf Properties i.e., to have three separate wings in the district level that are to be headed by Deputy Secretary level officer so that protection, development of wakf properties and welfare measures can be taken up? I submit that this is a very□ood device wherein we can protect and increase the income of the wakf properties.

SRI N. MD. FAROOQ: Madam Speaker, it is a very good suggestion, to which I am also agreeing. But we have also to take the recommendation of the Wakf Board**.** గతంలో హౌస్‌కమిటీ రిపోర్టు వున్నది. వక్ఫ్ బోర్డు రెకమెండ్ చేస్తే There is no problem.

## గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో అవినీతి

ప్రశ్న నెం .278(4009)

Sri N. Varada Rajula Reddy Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a) Whether it has come to the notice of Government that corruption is rampant in Gandhi and Osmania Hospitals mortuary;
b) Whether it is also a fact that attendants of deceased persons are being forced to pay huge sums to the officials of the said Hospitals for giving favourable report ; and
c) If so, the number of persons punished in this regard and action taken to preven such evil activities?

**MINISTER FOR HEALTH AND MEDICAL (DR. N. JANARDHAN REDDY):**

a)&b) No specific instance of corruption in Gandhi and Osmania General Hospital Mortuaries and of attendants being forced to pay huge sums to the officials of these Hospitals for giving favourable report has come to the notice of Government.

c) Keeping in view the general allegations against the staff working in Mortuaries, the Hospital authorities have made arrangements to hand over bodies after postmortem examination to the relatives of the deceased in the presence of the public, and no unauthorized person is allowed inside the mortuary.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి(ప్రొద్దుటూరు):- మేడమ్ స్పీకర్, సూసైడ్ కేసులు కానీ, యాక్సిడెంట్ కేసులు కానీ ఉస్మానియా ఆసుపత్రికి వచ్చినప్పుడు ఎలాంటి పద్దతులను అక్కడ ఫాలో అవుతున్నారు? పరీక్షల తరువాత శవాలను వారి బంధువులకు అప్పగించే విషయంలో అటెండర్లు కానీ, అక్కడ వుండబడిన ఆర్.ఎం. క్రింది స్టాఫ్ అంతా కూడా పూర్తిగా మొత్తంలో డబ్బులు తీసుకునే వరకు కూడా శవాలను అప్పగించడం లేదు. ఇది ఇక్కడ వుండే శాసన సభ్యులందరికి తెలుసు. మంత్రిగారికి కూడా తెలుసు. మంత్రిగారు సమధానం చెబితే ఇబ్బంది అనే ఆలోచనతో వున్నట్లున్నారు. కనీసం పోలీసు వాళ్లకు డెడ్ బాడీ ఇవ్వమంటే కూడా ఇచ్చే పరిస్థితిలో లేరు. చాలా దారుణమైన పరిస్థితులు వున్నాయి. డబ్బులు ఇవ్వకపోతే రెండు రోజులు, మూడు రోజులు శవాన్ని పెట్టుకున పరిస్థితి వున్నది. యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవడం కోసం సర్టిఫికేట్ కోసం ఎక్కువ డబ్బులు ఇచ్చుకోవాలి. అలా డబ్బులు ఇవ్వకుంటే నిజంగా వాళ్లకు యాక్సిడెంటల్‌గా రావలసిన ఇన్సూరెన్స్ కొరకు సర్టిఫికేట్ ఇచ్చే విషయంలో కూడా డాక్టర్స్ గవర్నమెంట్ రూల్స్, రెగ్యులేషన్స్ ఫాలో కావడం లేదు. దాని వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఉస్మానియా అసుపత్రిని ఆధునికీకరించడం జరిగింది. దానితొ అక్కడ బాగా కరప్షన పెరిగి మిస్ అప్రోప్రియేషన జరిగిందనేది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అక్కడ ఆధునికీకరణ కోసం ఎంత డబ్బులు ఖర్చు పెట్టారు? ఖర్చు పెట్టన డబ్బులలో ఫ్రాడ్ జరిగిందనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఫ్రాడ్ జరిగి వుంటే ఎంత మొత్తం జరిగింది?

డా.ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ప్రశ్న ఏమో కన్‌స్ట్రక్షన్ గురించి కాదు. కన్‌స్ట్రక్షన్ గురించి తెలుసుకుని సమాచారం అందిస్తాను. స్పెసిఫిక్ ఎలిగేషన్ ఎక్కడైనా వుంటే ఇవ్వమని చెప్పండి. విచారించి చర్య తీసుకుంటాము. తప్పు చేసిన వారిని క్షమించము. స్పెసిఫిక్ ఎలిగెషన్స్ వుంటే తెలియపర్చాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- మంత్రిగారు చెప్పే సమాధానం లోకానికి, అందరికి తెలిసిన విషయమే. మీకు తెలుసు. ఇక్కడున్న మంత్రులకు తెలుసు. శాసన సభ్యులకు తెలుసు. ఆసుపత్రులలో ఏమి జరుగుతుందో తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి లేదా? ప్రజలు పీడిస్తున్న విషయం ప్రభుత్వానికి అవసరం లేదా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- ప్రభుత్వానికి పూర్తి బాధ్యత వున్నది. అక్కడుండే అధికారులందరికి, సూపరింటెండెంట్‌గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరిగినా ఎవ్వరిని ఉపేక్షించడం జరగదు. స్పెసిఫిక్‌గా ఏవ్వరి మీదైనా ఎలిగేషన్స్ వుంటే ఇవ్వమని అంటున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి(కోయిలకుంట్ల):-అధ్యక్షా, స్పెసిఫిక్‌గా చెప్పాలని హెల్త్ మినిష్టర్‌గారు మొదటే వార్నింగ్ ఇచ్చారు. ఆయన మాటను అనుసరించి చాలా స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. రాయలసీమ జిల్లాకు తలమానికంగా నిలిచిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 26వ తేదీన (మంగళవారం) జరిగిన సంఘటన ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? 26వ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి వంద మంది నర్సులు, హౌస్ సర్జన్స్ చెప్పులతో కొట్టుకోవడమే గాక నానా బీభత్యం జరగడం, ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. పేపర్ కూడా పంపిస్తున్నాను. (గౌ. స్పీకర్‌గారికి వార్తా పత్రికను పంపడం జరిగింది)

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్ మార్చురీకి సంబందించిన ప్రశ్న. కర్నూల్‌లో జరిగిన సంఘటనకు సంబంధించి నేను డిఎంఇగారిని అక్కడకు పంపించి విచారణ చేయించడం జరిగింది. ఎవరి మీదైనా తప్పు వున్న వాళ్ల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్:- ప్రశ్న నెం .279(4149) మంబర్ కోరిక మేరకు విత్‌డ్రా చేస్తున్నాను.

ఉ. 8-40

## పొగాకు మండలికి ఎం .ఎల్.ఎ. లను నామినేట్ చేయుట

ప్రశ్న నెం.280 (4208)

సర్వశ్రీ డి. శివరాం(కందుకూరు), కొండబాల కోటేశ్వరరావు(మధిర) - గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పొగాకు సాగయ్యే ప్రాంతం నుండి ఇద్దరు ఎం.పి.లను పొగాకు బోర్డుకు డైరెక్టర్లుగా నామినేట్ చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అదే పద్ధతిలో పొగాకు సాగయ్యే ప్రాంతం నుండి ఇద్దరు ఎం.ఎల్.ఏ.లను పొగాకు బోర్డుకు నామినేట్ చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?
ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు)**

అ) అవునండీ.
ఆ) లేదండీ
ఇ) ప్రస్తుతం ఆ విధంగా నామినేట్ చేయడానికి పొగాకు బోర్డు చట్టం క్రింద చట్టపరమైన నిబంధన ఏదీ లేదు.

డాక్టర్ డి. శివరాం:- మేడమ్ స్పీకర్, ఈ సమాధానం ఇలాగే వస్తుంది అనుకున్నాము. ముఖ్యంగా మన వ్యవసాయ శాఖా మంత్రిగారు రైతు పక్షపాతి. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలో వున్నదనేది అందరికి తెలుసు. ఆవుల నుంచి రూ. 9,500 కోట్ల

విలువచేసే పాలు పిండుకుని ఆవును మాత్రం వదిలివేసినట్లుగా వున్నది. ఎలాగు ఇద్దరు ఎం.పి.లను నామినేట్ చేస్తున్నారు. కర్నాటకలో, ఆంధ్రాలో, మహారాష్ట్రలో మరియు ఒరిస్సాలో కొంత భాగం ఈ విధంగానే వున్నది. ఈ స్టేట్‌లో ఎం.ఎల్.ఏ.లు అనే వారు ఇంకా గ్రాస్ రూట్ లెవల్‌లోకి పోయి పని చేస్తున్నారు. వాళ్లకు ఈ ప్రాబ్లమ్స్ అన్నీ తెలుస్తాయి. మీరు టొబాకో బోర్డు మన పరిధిలో లేదనే మాట గాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని మీరు ప్రెజర్ చేసైనా సరే 3, 4 స్టేట్స్ నుంచి ఇద్దరు ఎం.ఎల్.ఏ.లను నామినేట్ చేసే పరిస్థితిని ఎందువల్ల ఆలోచించరు?

శ్రీ కొండబాల కోటేశ్వరరావు: అధ్యక్షా, పొగాకు స్టాకు విషయంలో ప్రాక్టికల్‌గా వచ్చే సమస్యలను గురించి అక్కడ వుండే ఎం.ఎల్.ఏ.లకు తెలుసు. వారు దీనిలో సంబంధం కలిగి వున్న విషయం మంత్రి వర్యులకు బాగా తెలుసు. గత సంవత్సరం ఎం.ఎల్.ఏ.లు అందరు ఇన్వాల్వ్ అయి ఢిల్లీ దాకా ఈ సమస్యను రిప్రజెంట్ చేసిన సంగతి కూడా అందరికి తెలుసు. అందుకని మిత్రులు శివరాం చెప్పినట్లుగా స్థానికంగా వున్న శాసన సభ్యులను ఏ రాష్ట్రం నుంచైనా కనీసం ఎం.పి.లతో బాటుగా ఇద్దరు ఎం.ఎల్.ఏ.లను ఈ కమిటీలో నామినేట్ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకని ప్రభుత్వం యాక్టివ్‌గా కన్సిడర్ చేయాలని ప్రభుత్వ పరంగా వ్యవసాయ శాఖామాత్యులుగారు చొరవ తీసుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:- పొగాకు కల్టివేటెడ్ ఏరియాలకు సంబంధించి , పర్టిక్యులర్‌గా గుంటూరుకు సంబంధించి శివరాం గారు అడిగారు. ఈ టొబాకో బోర్డులో ప్రత్యేకంగా ఢిల్లీలో ఎవ్వరైతే పైరవీ చేస్తున్నారో వాళ్లకు అవకాశం వస్తుంది. ఇక్కడ ఇన్‌ఫ్లుయెన్స్ మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొంచెము వాళ్ల మీద ఒత్తిడి తీసుకువచ్చి ఎవ్వరైతే ఇక్కడ పొగాకు కల్టివేట్ చేస్తున్న ఏరియాలో వున్న వాళ్లు సఫర్ అవుతున్నారో వాళ్లను అప్పాయింట్ చేస్తే కొంత న్యాయం జరుగుతుందనేది నా అభిప్రాయం. కాబట్టి మంత్రిగారు ఏదైనా చెప్పవచ్చు. ఎందుకంటేనా పరిధిలో లేదని చెప్పవచ్చు. అలా గాకుండా you can insist upon the central government. I submit that the central government is acting on your finger tips, definitely you can pressurise the central government.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):- అధ్యక్షా, మన రాష్ట్రంలో వర్జీనియా పొగాకు ఎక్కువగా పండించే ప్రాంతాలు ఖమ్మం, ప్రకాశం, పశ్చిమ గోదావరి , తూర్పు గోదావరీ జిల్లాలు . ఖమ్మం జిల్లాలో ప్రధానంగా గోదావరీ పరీవాహక ప్రాంతాలలో ఎక్కువగా పొగాకు పండిస్తున్నారు. ఇప్పుడు ఎం.పి.లను సభ్యులుగా పెడుతున్నారు. లోకల్‌గా వున్న స్థానిక శాసన సభ్యులను కూడా ఆయా ప్రాంతాలలో పండించే స్టాకును బట్టి ప్రాతినిధ్యం వహించే విధంగా చేస్తే బాగుంటుంది. లోకల్ ఎం.ఎల్.ఏ.ల సలహాలు, సంప్రదింపులు లోకల్ ఎం.ఎల్.ఏ.లతో బాటు ప్రభుత్వ సలహా సంప్రదింపులు వుంటే బాగుంటుంది. వర్జీనియా పొగాకు పండించే ప్రాంతాల నుంచి లోకల్ ఎం.ఎల్.ఏ.లను తీసుకోవలసిందిగా కోరుతున్నారు. బోర్డులో ఎం.పి.లను ఎలాగు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్నారు. అదే విధంగా ఎం.ఎల్.ఏ.లను సంప్రదింపులు చేస్తే ఇంకా మెలుకువలు కానీ వాళ్ల కష్ట నష్టాల గురించి కానీ అదే విధంగా మద్దతు ధర విషయంలో కాని సలహాలు ఇచ్చే దానికి రైతులు బాగుపడే విధంగా వుండే దానికి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ):- అధ్యక్షా, 10 రోజుల క్రితం ఈ పొగాకు రైతుల ఆవేదనను గమనించి ధరల స్థిరీకరణ నిధి విషయం కామర్స్ డిపార్ట్‌మెంట్, ఢిల్లీలో ఇంతవరకు నత్తనడక నడుస్తున్నది. గతంలో వ్యాపారస్థులు ఇండెంట్ ప్రోగ్రామ్ ద్వారా టొబాకో బోర్డు నుంచి 100 మిలియన్ కేజీలు కొన్నారు. కనీసం ఈ రోజు 10 మిలియన్ కేజీలు కూడా కొనలేదు. ఈ రోజు రైతాంగం మొత్తం చాలా ఆవేదనకు గురై పొగాకును రోడ్ల మీద తగులబెడుతున్నారు. మంత్రిగారు దయచేసి దీని మీద దృష్టి పెట్టి వెంటనే ముఖ్యమంత్రిగారి హయాంలో ఐడిసి వారిని ఎక్స్‌పోర్ట్ వ్యాపారస్థులందరిని పిలిపించి రైతుల ఆవేదనను అర్థం చేసుకుని పొగాకు రైతులను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ కె. పెద్ద కొండారెడ్డి(మార్కాపూర్):-అధ్యక్షా, పొగాకు ఎక్కువగా పండించే ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, ఖమ్మం జిల్లాలలో వర్జీనియా పొగాకు రేటు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మంత్రిగారు పొగాకు రేట్లు పెంచే ప్రతిపాదన ఏమైనా చేస్తారా? ఈ మధ్యనే శాసన సభలో మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్ ఒక చట్టం పెట్టారు. స్మోకింగ్ ప్రొహిబిషన్ అయితే దాని వలన అన్ని జిల్లాల్లో పొగాకు పండించే సన్నకారు రైతులు రేట్లు లేకుండా కోల్పోతారు. ఈ చట్టం ఉపసంహరించే ప్రతిపాదన ఏమైనా వుందా, లేదా?

శ్రీ టి. వెంకటేశ్వర్లు(బూర్గంపాడు):- ఖమ్మం జిల్లాలో పూర్తిగా బూర్గంపహాడ్, భద్రాచలం, తూర్పుగోదావరి జిల్లా , ఒంగోలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పొగాకు పండించడం జరుగుతూ వున్నది. బూర్గంపహాడ్, భద్రాచలం లలో బ్లాక్ సాయిల్ పొగాకు పండిస్తున్నారు.

ఉ.8.50

గత నాలుగైదు సంవత్సరాలుగా పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదు. స్థానిక శాసనసభ్యులైన మేము కొంత మంది ఈ విషయాన్ని గౌ.ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లాం . అప్పుడు ముఖ్యమంత్రివర్యులు నన్ను, ఉమామహేశ్వరరావుని ఢిల్లీకి పంపించడం జరిగింది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించి, సరైన న్యాయం జరిపించాలంటే పొగాకు పంట పండే ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక ఎం .ఎల్.ఏ.లను పొగాకు బోర్డులో సభ్యులుగా వేసి రైతులకు న్యాయం జరిగేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.కె.గణపతిరావు (ఉణుకూరు):- పొగాకు సంబంధించిన లోకల్ ఎం .ఎల్.ఏ.లు పొగాకు బోర్డులో సభ్యులుగా ఉంటే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అమ్మా . ఎం .పి.లనే కాకుండా ఎం .ఎల్.ఏ.లను కూడ నియమిస్తే బాగుంటుంది. కాబట్టి పొగాకు సాగు ఎక్కువుగా ఉండే ప్రాంతాలకు చెందిన ఎం.ఎల్.ఏ.లను బోర్డు సభ్యులుగా నామినేట్ చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, పొగాకు బోర్డు చట్టం ప్రకారం ఛైర్మన్‌ను సెంట్రల్ గవర్నమెంట్ అపాయింట్ చేస్తుంది. అట్లాగే లోక్‌సభ నుండి ఇద్దరు , రాజ్యసభ నుండి ఒక మెంబరు బోర్డు సభ్యులుగా ఎన్నికవుతారు. సర్వసాధారణంగా, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు పార్లమెంట్ సభ్యుల నుండే ఎన్నిక జరుగుతుంది. యూజువల్‌గా యునానిమస్‌గానే ఎలక్టు అవుతారు. ఒక్కొక్కసారి ఎప్పుడైనా ఎలక్షన్ జరుగుతూ ఉంటుంది. ఆ విధంగా పొగాకు బోర్డుకు మొత్తం 8 మందిసభ్యుల్ని సెంట్రల్ గవర్నమెంట్ అపాయింట్ చేస్తుంది. ముఖ్యంగా, అగ్రికల్చర్, కామర్స్, ఫైనాన్స్, ఇండస్ట్రియల్ సెక్టార్ల నుండి ఒక్కొక్క మనిషిని గవర్నమెంట్ ప్రతినిధిగా అపాయింట్ చేస్తుంది. అట్లాగే, ఐసిఎఆర్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక అంటే పొగాకు ఎక్కువుగా పండే ఈ మూడు రాష్ట్రాల నుండి ఒక్కొక్క ప్రతినిధిని, అట్లగే దేశంలో ఇతర రాష్ట్రాల్లో పొగాకు పంట పండే ప్రాంతాల నుండి ఇద్దరు మెంబర్లను రొటేషన్ పద్ధతిలో నామినేట్ చేస్తారు. అట్లాగే 10 మంది రైతులు ఉంటారు. వీరే కాకుండా, ఎక్స్‌పోర్టర్స్ , మాన్యుఫ్యాక్చరర్స్, ఎక్స్‌పోర్టుకు చెందిన ప్రతినిధుల్ని సెంట్రల్ గవర్నమెంట్ నామినేట్ చేయడం జరుగుతుంది. అట్లాగే, అగ్రికల్చర్ మార్కెట్ అడ్వయిజర్, గవర్నమెంట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా బోర్డులో ఉంటారు. ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కూడ ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉంటారు. గౌరవసభ్యులు చాల ముఖ్యమైన విషయం అడిగారు. మన ఆంధ్రప్రదేశ్‌లోనే దాదాపు 75 శాతం పొగాకు పంట పండుతుంది. 25 శాతం కర్ణాటకలో ఉత్పత్తి అవుతుంది. బర్లీ పొగాకు, ఎఫ్.సి.ఐ. రకం పొగాకు ప్రస్తుతం టొబాకో బోర్డు ఆధ్వరంలోనే నడుస్తున్నది. అయితే నాటు పొగాకు, నశ్యం పొగాకు ఇంకా బోర్డు నియంత్రణలోకి రాలేదు. గతంలో కూడ పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధరలు రానప్పుడు దాని గురించి ఎం.ఎల్.ఏ.లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు వారిని ఢిల్లీకి పంపించి, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రితోను, బోర్డు

ఛైర్మన్‌తోనూ మాట్లాడించి, ఆ సమస్యను ఎట్లా అధిగమించాలో చర్చించి, వారికి సరైన ధర వచ్చేటట్లు కృషి చేయడం జరిగింది. ఇప్పుడు అన్ని పక్షాల సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాం .

అట్లాగే కొన్ని రోజుల క్రితం మీ అనుమతితో సభ్యులు ఒక ప్రశ్నను టొబాకో బోర్డుకు సంబంధించి అడిగారు. ప్రైజ్ స్టెబిలైజేషన్ విధానం గురించి అడిగారు. దానిపై ఈ నెల 24వ తారీఖున మన గౌ.ముఖ్యమంత్రిగారు మళ్లీ మారన్‌కు ఒక లెటర్ పంపించారు. అపరాధ రుసుం క్రింద రైతుల నుండి ఏదయితే అమౌంట్‌ను వసూలు చేయడం జరిగిందో దానిని స్పెషల్ పర్పస్ వెహికల్ ఫండ్ క్రింద జను చేయమని సూచించడం జరిగింది. దానిని కూడ వారికి చెప్పడం జరిగింది. అట్లాగే ధరల విషయాన్ని చూసినట్లయితే, 1999-2000 వసంవత్సరంలో ఇదే రోజుకి చూసుకొంటే సగటున రూ. 41.04 పై సలు వచ్చింది. ఆ రోజుకి అంటే 26వ తారీఖుకు ఆ సంవత్సరంలో 11.33 మిలియన్ కిలలో కొనుగోలు జరిగింది. ఈ సంవత్సరం మొన్న 26వ తారీఖున 11.52 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు జరిగింది. సగటున రూ. 42.07 పైసలు చొప్పున గిట్టుబాటు ధర వచ్చింది. అయితే ఇది సంతృప్తికరమైన ధర కాదు. చాల మంది ట్రేడర్స్ ఇందులో పాల్గొనలేదు. ఇప్పటి వరకు సుమారు 18 మంది, అట్లాగే పెద్ద పెద్ద మాన్యుఫ్యాక్చరర్స్ ముగ్గురు మాత్రమే పాల్గొన్నారు. అగ్రిమెంట్ కన్నా అదనపు ఏరియాలో పొగాకు పంట వేసినట్లయితే రైతుల దగ్గర నుండి అపరాధపు రుసుం వసూలు చేస్తున్నారు. అటువంటప్పుడు పొగాకు బోర్డులో మాన్యుఫాక్చరర్స్ గాని, ఎక్స్‌పోర్టర్స్ కాని, ట్రేడర్స్ కాని మాకు ఇంత సరుకు కావాలని ముందుగా ఎంతయితే ఇండెంట్ పెడతారో దాని ప్రకారంగానే టొబాకో ప్రొడక్షన్ కమిటీ ఇంత మొత్తంలో ప్రొడక్షన్ చేయమని రైతులకు చెబుతారు. ఇండెంట్ ఇచ్చిన మేరకు కొనుగోలు చేయకపోతే, దానిని సహించమని ఇంతకుముందే ఛైర్మన్‌గారితో మాట్లాడిన సందర్భంగా చెప్పడం జరిగింది. ఆల్‌రెడీ దానికి కావలసిన చర్యలు తీసుకొంటున్నారు. అప్పటికీ ఇంకా సరైన న్యాయం జరగకపోతే హైదరాబాద్ పిలిపించి, తప్పనిసరిగా రైతుల ప్రయోజనాలు పరిరక్షిస్తామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## జంట నగరాలలో లైట్ రైల్ సిస్టం

ప్రశ్న నెం. 281(4400)

శ్రీ డి. నాగేందర్ – మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)రాకపోకల సమస్యలను అధిగమించడానికి హైదరాబాద్, సికింద్రాబాదు జంటనగరాల్లో ఒక లైట్ రైల్ సిస్టంను ప్రారంభించే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?
ఆ) అయితే, దానిని ఎప్పుడు ప్రారంభించి, పూర్తి చేస్తారు?

**శ్రీ ఎస్.ఎండి. ఫరూక్ :-**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ ఈ మంత్రిగారి సమాధానాన్ని ఒకసారి చూడండి. నేను అడిగిన ప్రశ్న ఏమిటంటే, whether there are any proposals with the Government to start a Light Rail system in twin cities of Hyderabad and Secunderabad to overcome the traffic problem? అని అడిగితే మంత్రిగారు సమాధానం ఇస్తూ, ''ఎస్ '' అన్నారు. అట్లాగే రెండవ ప్రశ్నకు ''డజ్ నాట్ అరైజ్ '' అని చెపుతున్నారు. ఇది ఆశ్చర్యకరంగా ఉంది. నేను డిటేల్స్‌లోకి పోకుండా మీ ద్వారా మంత్రిగారిని స్ట్రేట్‌గా అడుగుతున్నాను హైదరాబాద్ సిటిలో పెరుగుతన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ఏదైన యాక్షన్ ప్లాన్ తయారుచేశారా? అది ఒక్కటి చెప్పమనండి, ఆ తరువాత మిగతాది అడుగుతాను.

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ : క్వ శ్చన్ వారే అడిగారు, ఆన్సర్ వారే చదివారు. మొదటి ప్రశ్నకు లేదు అన్నాను. రెండవది, ఈ ప్రాజెక్టుకు దాదాపు 2700 కోట్ల రూ.లు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. కాబట్టి దానిని ప్రక్కన పెట్టడం జరిగింది. కాబట్టి ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పాను. అసలు వారు ఎం.ఆర్.టి.ఎస్. గురించి అడిగారా, లైట్ రైల్ సిస్టమ్ గురించి అడిగారా? మొన్న ఎం .ఆర్.టి.ఎస్. గురించి లక్ష్మణ్‌గారు అడిగితే సమాధానం చెప్పాను. లైట్ రైల్ సిస్టమ్ అంటే గాలిలోకి ఎగిరేది.

శ్రీ డి. నాగేందర్ : నేను లైట్ రైల్ సిస్టమ్ గురించే అడిగాను ..

MADAM SPEAKER: Nagender, what is this? It is not proper. If both of you argue with each other, it is not proper.

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ హైదరాబాద్ సిటిలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని దానిని అధిగమించడానికి తీసుకోవలసిన చర్యల గురించి సూచించేందుకు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ను అపాయింట్ చేయడం జరిగింది. ....ఇఫ్ ఐ యామ్ నాట్ రాంగ్. ఆ ఆఫీసర్ పేరు ఏమిటి? వారు రిపోర్టును సబ్మిట్ చేశారా? గతంలో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లైట్ రైల్ సిస్టమ్‌ను ప్రతిపాదించారు. అదే విధంగా మూసీ నదికి ఇరువైపులా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి గాను ఫ్లై ఓవర్ల వంతెనలను కట్టాలని కూడ ప్రతిపాదించడం జరిగింది. ఈ ప్రాజెక్టులకు కొంత డబ్బును కూడ కేటాయించారు. దానికి కేంద్ర ప్రభుత్వం కూడ ఆమోదం తెలిపనట్లుగా మా దృష్టిలో ఉంది. అది ఏమైంది?

శ్రీ ఎన్.ఎం .డి. ఫరూక్ : వారు ఎం .ఆర్.టి.ఎస్. గురించి అడిగారా లేక లైట్ రైల్ సిస్టమ్ గురించి అడిగారా? లైట్ రైల్ సిస్టమ్ గురించి అయితే, దానిని 1986 లో కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రపోజల్‌ను తయారు చేయడమయింది. అయితే దానికి దాదాపు 3 వేల కోట్ల రూ.లు ఖర్చు అవుతుందనే ఉద్దేశ్యంతో దానిని ప్రక్కన పెట్టి, ఇప్పుడు ఎం.ఆర్.టి.ఎస్. పథకాన్ని చేపట్టడం జరిగింది. దీని క్రింద కొత్త కొత్త రైల్వే స్టేషన్లను కట్టడం, ఉన్న రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం జరుగుతున్నది. దీనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్వహించడం జరుగుతున్నదని తెలియచేస్తున్నాను.
ఉ.9.00

లైట్‌రైల్ సిస్టం గురించి గతంలో ఎం఼యులు ఎంటరైనట్టున్నారు. అది ఏ స్టేజిలో ఉంది.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ ః– అధ్యక్షా, ఇందాకా చెప్పాను. ఇది దాదాపు రు.3 వేల కోట్ల ఖర్చుతో అవుతుందని దానిని పక్కన పెట్టడం జరిగింది.

## మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్.పి. నుండి ఆర్ అండ్ బికి బదిలీ చేసిన రోడ్లు

ప్రశ్న నెం 282(3828)

శ్రీ జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. మహబూబ్‌నగర్ జిల్లాలో జిల్లా పరిషత్ నుండి రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేసిన రోడ్లకు సంబంధించిన బి.టి. పనులు పూర్తి చేయడానికి ఏమేమి చర్యలు తీసుకున్నారు?
ఆ. అయితే, పనులను చేపట్టి ఎప్పటికి పూర్తి చేస్తారు?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :–**

అ మరియు ఆ. అవునండీ. నాబార్డు రుణ సహాయంతో అభివృద్ధి పరచడానికి స్వాధీనం చేసుకున్న రోడ్లలో 29 రోడ్డు పనులను చేపట్టడం జరిగింది. 9 పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. 8 పనులు కొనసాగుతున్నాయి. అవి 2003, మార్చి కల్లా పూర్తవుతాయి. మిగిలిన 12 పనులను త్వరలోనే ప్రారంభించి 2004, మార్చి నాటికి పూర్తి చేయడమవుతుంది. స్వాధీనం చేసుకున్న ఇతర రోడ్ల అభివృద్ధి కోసం, వివిధ పథకాల క్రింద దశలవారీగా వాటిని చేపట్టడమవుతుంది.

శ్రీ జి. జైపాల్ యాదవ్ :– అధ్యక్షా, మా జిల్లాలో రోడ్లు చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయి. 4 సంవత్సరాల క్రితం జడ్‌పి నుంచి ఆర్ అండ్ బి కి బదిలీ చేసిన రోడ్సు ఇప్పుడు ఘోరాతిఘోరంగా ఉన్నాయి. మా జిల్లాలో సుమారు 2 వేల కిమీ రోడ్డు జడ్‌పి నుంచి ఆర్ అండ్ బికి తీసుకోవడం జరిగింది. అప్పటి నుంచి జడ్‌పి గాని, ఆర్ అండ్ బి గాని మెయింటెనెన్సు చేయడం లేదు. కనీసం బస్సులు, రవాణా సౌకర్యం కల్పించడానికి కూడా చర్యలు తీసుకోలేదు. డబ్బు ఏ మాత్రం కేటాయించ లేదు. మా జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో, ముఖ్యంగా కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూలు, కొల్లాపూర్ ఈ 4 నియోజకవర్గాలు ఎఫెక్టెడ్ ఏరియాస్. వీటిలో సుమారు 25 రోడ్లను ప్రత్యేకంగా గుర్తించడం జరిగింది. జిల్లాలో అన్ని రోడ్లకూ సమాన ప్రిఫరెన్సు ఇవ్వకుండా వీటిని టాప్ ప్రయారిటీలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మా జిల్లాలో కొన్ని పురాతనమైన రోడ్సు ఉన్నాయి. ఆమనగల్ నుంచి చారగుండ రోడ్డు 30 కిలోమీటర్లు 3 జిల్లాలను కలిపే దీనిని ఆర్ అండ్ బి ఇంత వరకూ టేకప్ చేయలేదు. కనీసం ఆ రోడ్డును టేకప్ చేస్తే 3 జిల్లాలకు సౌకర్యం కలుగుతుంది.

షాద్‌నగర్, కెఎంకె రోడ్డు కూడా పెండింగులో ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకోవాలి. బాగా అభివృద్ధి చెందిన జిల్లాల లోని రోడ్సు మాదిరిగా వెనుకబడిన జిల్లాలలోని రోడ్సుకు కూడా నిధులు కేటాయిస్తే అవెప్పుడు అభివృద్ధి చెందుతాయి? మహబూబ్‌నగరు జిల్లాలో ఈ జడ్‌పి నుంచి ఆర్ అండ్ బికి తీసుకున్న రోడ్సుకు టాప్ ప్రయారిటీ ఇచ్చి, వేరే ప్యాకేజి అయినా ఇచ్చి, వాటిని బిటి రోడ్సుగా చేస్తే మహబూబునగరు జిల్లా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. రోడ్సు అభివృద్ధి చెందితేనే మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ వెంటనే అవుతాయి. కాబట్టి మా జిల్లాలో ఈ రోడ్సును ఆర్ఐడిఎఫ్ 8లో గాని, వరల్డు బ్యాంకు ద్వారా గాని, నాబార్డు ద్వారా గాని, ఇతర నిధుల నుంచి గానీ తీసుకుని అన్ని నియోజకవర్గాలలోని రోడ్లనూ అభివృద్ధి చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, మహబూబునగరు జిల్లాలో ఎన్ని కిమీ రోడ్లు పంచాయతీరాజ్ డిపార్టుమెంటు నుంచి ఆర్ అండ్ బికి బదలాయించారు? ఇంతవరకూ ఎన్ని కిమీ . బి టి గా మార్చడం జరిగింది? దీనిపై ప్రభుత్వం ఖర్చు పెట్టింది ఎంత? మిగిలిపోయిన రోడ్సు పంచాయతీరాజ్ నుంచి తీసుకున్నవి ఎంత కాలంలో బిటి రోడ్సు గా చేసి పూర్తి చేస్తారు?

శ్రీ వై. ఎల్లారెడ్డి (మక్తల్):- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు 2004 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు, ధన్యవాదాలు. ఇప్పుడు ఆర్ అండ్ బి టేకప్ చేసినవాటిలో కొన్నింటిని మంజూరు కాక మిగిలిపోయినవి అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. వాటి మీద బస్సులు గాని, ఇతర వాహనాలు గానీ పోలేని పరిస్థితి ఉంది. మంత్రి గారు స్పెషల్ ఎఫర్ట్సు తీసుకుంటారా ఈ రోడ్సు విషయంలో ? చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, మహబూబునగరు జిల్లా లో 1318 కిమీ రోడ్డు జడ్పి నుంచి ఆర్ అండ్ బి టేకెనోవర్ చేసింది. అందులో 33 కిమీ బిటిగా ఉంది. మెటల్ 954 కిమీ. అన్‌మెటల్ 331 కిమీ. దీనికి ఇప్పటివరకూ ఆర్ఐడిఎఫ్ నుంచి 4 గానీ, 5 గాని, 6 గానీ, 7లో సుమారు రూ.80 కోట్లు తీసుకోవడం జరిగింది. 29 రోడ్సును సుమారు 312 కిమీ బిటి గా మారుస్తున్నాము. మిగిలిన రోడ్సు అన్నింటినీ ఫేజ్డ్ మేనర్‌లో నాబార్డు నుంచి రూ.300 కోట్లు ఈ సంవత్సరం తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఇప్పటి వరకూ నాబార్డు ప్రతి సంవత్సరం రూ. 100 కోట్లు ఇస్తున్నారు. దీనిని రూ.300 కోట్లకు పెంచమని అడిగేము. సుమారుగా రూ.300 కోట్లు చొప్పున ఈ 3 సంవత్సరాలలో రూ.1000 కోట్లు నాబార్డు నుంచి తీసుకుని, ఈ 17,800 కిమీ రోడ్డును పూర్తి చేయాలనుకుంటున్నాము. రాష్ట్రం అంతటా ఈ సమస్య ఉంది. అన్ని నియోజకవర్గాలలో గత 2 సంవత్సరాల క్రితం జడ్పి రోడ్సు అన్నీ ఆర్ అండ్ బి టేకెనోవర్ చేసింది. ఫార్మేషను లేని రోడ్సు 'ఫుడ్ ఫర్ వర్క్' ప్రోగ్రాములో తీసుకుని గ్రావెల్ చేయమన్నాం. మెటల్ రోడ్సును బిటి రోడ్సుగా మారుస్తున్నాం. ఎగ్జిస్టింగ్ బిటి రోడ్సు రెన్యువల్ చేసి కండిషనులో పెడుతున్నాం.

రేపు వచ్చే ఫుడ్ ఫర్ వర్క్ లో శాసనసభ్యు లందరూ జడ్పి టేకెనోవర్ రోడ్సుకు ప్రయారిటీ ఇచ్చి, అన్ని రోడ్సునూ మెటల్ రోడ్సుగా చేయడానికి తమ తమ నియోజకవర్గాలలో ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నాను.

## రాష్ట్రంలో పింఛనుదారులకు డి.ఎ. విడుదల

ప్రశ్న నెం. 283(3812)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట), శ్రీ అయ్యాజ వేమ మానేపల్లి (నగరం)- గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. 1-7-2001 తేదీ నుండి పింఛనుదార్లకు కరువు భత్యం విడుదల చేయడాన్ని ప్రభుత్వం నిలిపివేసిన మాట వాస్తవమేనా?
ఆ. పింఛనుదార్లకు కరువు భత్యం విడుదల చేయవలసిందని వేతన సవరణ సంఘం సిఫారసు చేసిన మాట కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, పింఛనుదార్లకు కరువుభత్యాన్ని ఎప్పుడు విడుదల చేయడమవుతుంది?

**ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :-**

అ. అవునండి. 1-7-2001 తేదీ నుండి ఇవ్వవలసిన కరువు భత్యాన్ని పింఛనుదార్లకు మంజూరు చేయలేదు.
ఆ. పింఛనుదార్లకు కరువు భత్యాన్ని మంజూరు చేయడంపై 1999 వేతన సవరణ సంఘం ఏ విషయం పేర్కొనలేదు.
ఇ. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :-అధ్యక్షా, ప్రత్తి రైతులు, మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మనం పేపర్లలో చూశాం. ఇప్పుడు కనక ఈ డి.ఎ. సక్రమంగా వీళ్లకు ఇవ్వకపోతే వీళ్ల పరిస్థితి కూడా అదే రకంగా కాబోతోంది. పే కమిషన్ వాళ్లు ఈ డిఏ రిలీఫ్ గురించి చెప్పలేదని స్పష్టత లేదని చెబుతున్నారు. ఇవ్వకూడదని దానిలో ఉందా? ఇవ్వకూడదని అంటే వారి ఆర్డరు పాటించామని అనుకోవచ్చు.

అదేరకంగా 1999 తర్వాత పే రివిజను వచ్చాక జూలై 2001 వరకూ 4 సార్లు మీరిచ్చారు. మళ్లీ ఆ తర్వాత ఎందుకు మానివేశారు? ఇది వాస్తవమా కాదా? సెంట్రల్ గవర్నమెంటు జులై 2001 నుంచి ఇంకా ఇస్తూనే ఉన్నారు. సెంట్రల్ గవర్నమెంటు ఇస్తున్నపుడు మీరెందుకు ఇవ్వడం లేదు.

ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాలలో చెప్పారు. సెంట్రల్ గవర్నమెంటు డిఏ శాంక్షను చేసినపుడల్లా ఇక్కడున్న స్టేట్ ఎంప్లాయీస్‌కు, పెన్షనర్లకు కూడా ఇస్తామని చెప్పారు. అది వాస్తవమా కాదా? ఈరోజు ఎందుకు వెనక్కుపోయారు? సెంట్రల్ గవర్నమెంటు అక్కడ నుంచి ఎంప్లాయీస్‌కు డిఏ ఇస్తున్నపుడు మనం కూడా ఇచ్చి, వాళ్లను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. లేకపోతే ఈ ప్రాబ్లెం విషయంలో ఈ సీనియర్ సిటిజన్సు తట్టుకోలేరు. వీళ్లు రిటైరైనవారు. వాళ్లను ఆదుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. వీరికి వెంటనే డిఏ ఇవ్వాలని నేను కోరుతున్నాను.
ఉ 9 . 10

శ్రీ డి నాగేందర్ : మేడమ్ స్పీకర్, ఈ పెన్షనర్లు ఉద్యోగాలు చేసి, ఎంతో సేవచేసి, ఉద్యోగాల ద్వారా రాష్ట్రానికి ఎవరయితే సర్వీసెస్ చేశారో వారి సేవలు ఎక్కువగా యూజ్ చేసుకుంది ట్రెజరీ బెంచెస్ వాళ్లే . కేంద్రప్రభుత్వం వీరిపట్ల సానుకూలంగా స్పందించుతూ, ఉద్యోగులకు డిఏ ఇచ్చింది . మన రాష్ట్రంలో డిఏ ఇవ్వడం వలన నష్టం ఏమిటి ? ఎన్నో నష్టం జరుగుతున్నాయి . ఎన్నో రకాలుగా ఆర్థికసమస్యలను ఎదుర్కొంటున్నాము . తమ ఉద్యోగాల ద్వా రా రాష్ట్రానికి ఎంతో సేవచేసిన ఈ రిటైర్డ్ పెన్షనర్లకు డిఏ ఇవ్వడంలో ఇబ్బంది ఏమిటని మంత్రిగారిని అడుగుతున్నాను . ఎందుకు ? లిబరల్‌గా ఉండండి . వాళ్లు సర్వీసెస్ చేశారు కనుక ఏదో ఒక రకంగా వారిని గుర్తించవలసిన అవసరం ఉంది కనుక స్టబ్బన్‌గా ఎందుకు ఉంటారు . వీరి విషయంలో లిబరల్‌గా స్పందించాలని కోరుతున్నాను .

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, according to the Hon'ble Supreme Court of India's judgment, pension is the property of pensioners. Am I wrong that whenever the Central Government releases the Dearness Allowance, the State Government follows it? The Central Government has already released the Dearness Allowance pertained to July, 2001 and January, 2002, to its employees both working and retired. Why is that the Sate Government not followed it. Previously, there were precedents wherein the State Government followed the procedure of the Central Government. Further, these pensioners are the retired people and they don't have any other sources of income other than receiving pension and Dearness Allowance from time to time. Therefore, in the fitness of things, I request the Hon'ble Minister for Finance and Legislative Affairs to kindly do justice to these old-age retired people. Be considerate and liberal towards these senior citizens. I request the Government to respond in a positive manner as the lakhs of pensioners in the state are awaiting the decision of the State Government.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః అధ్యక్షా, ఈ పెన్షనర్ల బెనిఫిట్స్‌కు సంబంధించి మనం వాళ్లకు ఇస్తున్న డిఏ విషయంలో ప్రభుత్వానికి కనీసబాధ్యత వారిని ఆదుకుని, కనీస అవసరాలు తీర్చడానికి రోజు రోజుకు ధరలు ఈ విధంగా పెరుగుతున్న పరిస్థితిలో డి ఏ పెరగకపోతే మరణం తప్ప మరొకటి లేదు కదా . తమరిద్వారా కోరేది సర్వీసెస్ చేసినవాళ్లను గుర్తించుతున్నారా లేదా ? వాళ్లు మన ఆంధ్రదేశానికి సేవలు చేశారు . ఓడ దాటేముందు ఓడ మల్లయ్య లాగా వారు సర్వీసెస్‌లో ఉన్నప్పుడు పనితీసుకుని, ఓడదాటిన తరువాత బోడిమల్లయ్య మాదిరిగా చేస్తే వృద్ధాప్యంతో వారిని ఆత్మహత్యలకు పురికొల్పవద్దు . దయచేసి వారివిషయంలో సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం)ః అధ్యక్షా, పెన్షనర్ల పోరాట సమితి మమ్ములను ఆహ్వానించి వారి సాధకబాధకాలు మాకుచెప్పారు . ఇక్కడ జూలై 1 నుండి చెల్లించడంలేదని అంటున్నారు . పే రివిజన్ 99 లో ఈ మ్యాటర్ మెన్షన్ చేయలేదని అంటున్నారు . న్యాయమైన వారి కోర్కెలు తీరుస్తారా లేదా ? ప్రభుత్వం కన్సిడర్ చేస్తుందా లేదా చెప్పలని మీద్వారా కోరుతున్నాను . డిమాండ్ చేస్తున్నాను .

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, ఎవరయితే పెన్షనర్లు ఉన్నారో వారికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా ప్రతినెల పెన్షన్లు బ్యాంకుల ద్వారా ఇస్తున్నాము . అదేవిధంగా, పెన్షనర్లకు డిఏ అనేది ఇంకా నిర్ణయం చేయలేదు . గౌరవసభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది . వారు ప్రభుత్వానికి కూడా రిప్రజెంటేషన్ ఇచ్చారు . We are re-examining the whole issue.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః డిఏ ఇవ్వడంలేదని అంటున్నారు ఏమిటండీ ? ఇంతకుముందు 4సార్లు ఇచ్చారు . ఇవ్వలేదంటే ఎట్లా ? ఎంప్లాయీస్‌కు సంబంధించి అన్ని విషయాలలో సెంట్రల్ గవర్నమెంట్‌ను ఫాలో అవుతున్నారు . సెంట్రల్ గవర్నమెంట్ పెంచినప్పుడల్లా అదే పద్ధతిలో పెంచుతున్నారు . సెంట్రల్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్‌కు ఇస్తున్నారు . ఈరోజు పోలింగ్ బూత్‌కు వచ్చి సిన్సియర్‌గా వోటు వేసేవాళ్లు 95 శాతం సీనియర్ సిటిజన్స్ . సీనియర్ సిటిజన్స్‌ను తక్కువ అంచనా వేయవద్దు . మొత్తం ప్రపంచంలో అనేక రకాలుగా వీరికి బెనిఫిట్స్ ఇస్తున్నారు . ఉన్న బెనిఫిట్స్ రావలసినవి రాకుండా చేసే పద్ధతి సరైనది కాదు . అటువంటి సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఎంప్లాయీస్‌మీద ఇంత కోపం ఎందుకు ? వాళ్లకు ఇవ్వండి .

శ్రీ వై. రామకృష్ణుడు ః సీనియర్ సిటిజన్స్ అంటే వారికంటే మాకే చాలా గౌరవం ఉంది . ఇప్పటివరకు ఇచ్చారు అంటే కొన్ని గవర్నమెంట్స్ ఎంప్లాయీస్‌కు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయి . కొన్ని ప్రభుత్వాలు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయి . రెగ్యులర్ ఎంప్లాయీస్‌కు వాళ్లందరికీ టైం ప్రకారం డిఏ ఇస్తున్నాము . పెన్షనర్లకు ఇంకా ఇంత అని డిసైడ్ చేయలేదు . We will take the views expressed by the Hon'ble Members into consideration. As I have already said, we are re-examining the whole issue.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి ః పే కమీషన్‌లో దాని గురించి మాట్లాడలేదని అంటున్నారు . సీనియర్ సిటిజన్స్ ఎవరయితే ఉన్నారో దాని గురించి అందరం సీనియర్ సిటిజన్స్ కావలసిన వాళ్లమే .

మేడమ్ స్పీకర్ ః వారు చెప్పారు కదా ?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః వారు చెప్పినదానికి దీనికి తేడా ఉంది . వారు చెబుతున్నది పే కమీషన్‌లో ఈ సంగతి మాట్లాడలేదు కాబట్టి మేము ఇవ్వలేదని రిటెన్ ఆన్సర్‌లో ఉంది . మేము కన్సిడర్ చేస్తామని అంటున్నారు . సెంట్రల్

గవర్నమెంట్ ఏ విధంగా ఎంప్లాయీస్‌కు జీతాలు, ఎలవెన్సులు, పెన్షనర్లకు, పెన్షన్లు, ఎలవెన్సులు చెల్లించడం జరుగుతుందో, అదేపద్ధతిలో ఇస్తామని ఇంతకుముందే చెప్పారు . ఆ విధంగానే ఇస్తామని ఇప్పుడు కూడా చెప్పండి .

SRI Y. RAMAKRISHUNDU: I request the Hon'ble Member not to mislead my statement. I have never said that I would consider the issue. I only said that we will re-examine the whole issue.

MADAM SPEAKER: Question No. 284(4660) is withdrawn by the Member.

## కొత్తగా ఎన్నికైన సభ్యులకు ప్లాట్ల కేటాయింపు

ప్రశ్న నెం . 285 (4747)

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి (రామన్నపేట)– గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. శాసనసభ్యులు, మునుపటి శాసనపరిషత్తు సభ్యులకు నగరంలో ఏదేని రెసిడెన్షియల్ ప్లాట్లను కేటాయించడం జరిగిందా ?

ఆ. అయితే, శాసనసభ్యులకు కేటాయించిన ప్లాట్ల సంఖ్య ఎంత ?

ఇ. ఈ విషయంలో ఏదేని ఫిర్యాదులు అందాయా ?

ఈ. క్రొత్తగా ఎన్నికయిన సభ్యులకు నగరంలో ప్లాట్లను కేటాయించడానికి ఏదేని ప్రతిపాదన వుందా ?

**గృహనిర్మాణ శాఖమంత్రి (శ్రీ పి రామసుబ్బా రెడ్డి)**

అ. అవునండీ .

ఆ. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులకు చెందిన హైదరాబాదులోని శ్రీ వెంకటేశ్వరా కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడు, ( రిజిష్టర్డు నెం . టిఏబి 185 ) ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులకు, మునుపటి శాసనపరిషత్తు సభ్యులకు 418 ప్లాట్లను కేటాయించంది . హైదరాబాదులోని విజయ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ( రిజిష్టర్డు నెం . టిఏబి 602 ) 270 ప్లాట్లను శాసనసభ్యులకు 51 ప్లాట్లను ఎం . పిలకు, 18 ప్లాట్లను శాసనసభ ఉద్యోగులకు కేటాయించింది .

ఇ. అవునండీ . సొసైటీల రెండింటిపై ప్లాట్ల కేటాయింపు, ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి . 1964 లో 7వ ఎ పి సి ఎస్ చట్టంలోని 51వ సెక్షను క్రింద విచారణను నిర్వహించడమయింది . విచారణ అధికారులు ఇచ్చిన సలహా మేరకు చర్యను తీసుకోవడమవుతున్నది .

ఈ. సంబంధిత కో ఆపరేటివ్ సొసైటీలు, అనుకూలమైన భూములను సేకరించి, తమ సభ్యులకు హౌస్ ప్లాట్లను సమకూర్చవలసి వుంటుంది .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : అధ్యక్షా, ఇదివరకు శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు, ఎంపిలకు ఇవ్వడం జరిగింది . కొత్తగా ఎన్నికయిన వాళ్లు ఏమి పాపం చేశారు, వాళ్లగురించి ఆలోచించే నాధుడు లేడు . ఇచ్చిన వాటిలో

జరిగిన అక్రమాలకు లెక్కే లేదు . జరిగాయని ఒప్పుకుంటున్నారు . అందరికీ ఇచ్చామని ఒప్పుకుంటున్నారు . పేర్లు , పోయిన ముఖ్యమంత్రి విజయభాస్కర రెడ్డిగారి పేరున విజయ సొసైటీ అని పేరుపెడితే అభ్యంతరం లేదు . చంద్ర సొసైటీ అని పెట్టండి, కొత్తవాళ్లకు ఇవ్వండి . దాదాపు 140 మంది కంటే ఎక్కువ మంది కొత్త శాసనసభ్యులు ఉన్నారు . దీనిని ఇంత తతంగం అవసరం లేదు . విచారణ జరిపాము, చర్య తీసుకోబోతున్నాము అన్నారు . ఏమి చర్య తీసుకున్నారు . ఇక్కడ ఉన్న ఉద్యోగులు కోట్లు సంపాదించారు అన్న దానిమీద ఏమీ లేదు . ఇదివరకు సభ్యులయిన వాళ్లు ఒక్కొక్కరు 10, 13 ప్లాట్లు సంపాదించుకున్నారు .
ఉ.9.20

సభ్యులు కొందరు రెయిజ్ చేసారు. తరువాత, ఇది కాకుండా జూబిలీ హిల్స్ కోపరేటివ్ సొసైటీ అని వుంది, అక్కడ వేలాది ఎకరాలను వారికి ఇవ్వడం జరిగింది. అదీ కూడా నామినల్ రేటు మీద. ప్రశాసన్ నగర్, ఫిల్మ్ నగర్, జర్నలిస్ట్‌ల కాలనీ అని ఇంకా ఎందరికో ఇచ్చి, సభ్యులకు వచ్చేసరికి దీని మీద ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. ఇక్కడ వున్న ప్రతిపక్ష సభ్యులందరూ సంతకాలు చేసి ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా శాసన సభ్యులందరికీ ఇవ్వడం జరిగింది.

కాబట్టి, ఇంతవరకు, ఈ సొసైటీలు చేసిన అక్రమాల మీద ఏమి చర్యలు తీసుకుంటారు? వాటిలో మిగిలిన దాంట్లో ఇవ్వవచ్చు, లేకపోతే దాదాపు 20, 25 ఎకరాలు ఇస్తే సరిపోతుంది, మళ్లీ కొత్త సొసైటీ పెట్టుకుని చేసుకోవచ్చు. ఇంతమంది అడిగినా కాని మీరు దానిని త్రోసిపుచ్చడం మంచిది కాదు. అసలు ఇది గృహ నిర్మాణ శాఖ మంత్రిగారికి సంబంధించింది కాదు, అయినా వారు చెబుతున్నాయ కాబట్టి నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఇక్కడ మాత్రం ఒక మాట అన్నారు. సొసైటీ వారు స్థల సేకరణ చేసి ఇవ్వాల్సి వుంటుందని. అది చేయాల్సింది ఇక్కడ మనమే. ఇక్కడ ఫైనాన్స్ మినిస్టర్ గారు, రెవిన్యూ మినిస్టర్ గారూ, హోమ్ మినిస్టర్ గారూ వున్నారు. కాబట్టి మీరందరూ ఇంత మందిని నిరుత్సాహ పరచకుండా దయచేసి పాజిటివ్ రిప్లయ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి.గోవర్ధన్ రెడ్డి (మునుగోడు): అధ్యక్షా, నేను దీని మీద ఒక డజన్ క్వశ్చన్స్ వేసాను. షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ వేసాను, ఆర్డిరీ క్వశ్చన్స్ వేసాను, అవి వెలుగు చూడ లేదు. కనీసం దీంట్లోనైనా స్పీకర్‌గారు సప్లిమెంటరీలు అడిగేందుకు ఒక ఛాన్స్ ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 1964లో శ్రీ వెంకటేశ్వరా కోపరేటివ్ సొసైటీ మీద ఒక కేసు రిజిస్టర్ చేసామని అన్నారు. అసలు ఆ కేసు ఏమైంది? సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ చేసి, సంవత్సరాలు గడచినా కూడా ఛార్జ్‌షీట్ వేయకపోవడం వాస్తవమా? దాని మీద కోర్టు చీవాట్లు పెట్టి, దానిని కొట్టివేసిన మాట వాస్తవమేనా? దీంట్లో వన్ క్రోర్ దుర్వినియోగం చేసారు కాబట్టి, వారి దగ్గర ప్రభుత్వం రికవరీ చేయాలని చెబితే, ఆ కేసు ఏమైంది? Why the Government is not pursuing that matter to recover the money and punish the culprits?

1999-2000 లో హైదరాబాదు కలెక్టర్, గవర్నమెంట్ ఆదేశాలు ఇస్తే, దానిపైన ఎంక్వైరీ చేసి ఒక రిపోర్ట్ కూడా ఇచ్చారు. 15,000 గజాల గవర్నమెంట్ ల్యాండ్‌ను మన నారాయణ రావు అండ్ అదర్స్ ఇల్లీగల్ ఆక్యుపేషన్ చేసారని, ఒక్క ఇల్లు రు.4.5 కోట్లు వర్త్ కట్టారని కలెక్టర్ గవర్నమెంట్‌కు ఒక రిపోర్ట్ ఇచ్చారు. దానిపైన what action the Government has taken? నేను రెవిన్యూ మినిస్టర్ గారికి ఒక లెటర్ వ్రాసాను, ముఖ్యమంత్రి గారికి ఒక లెటర్ వ్రాసాను, so far no action has been taken. తరువాత, ఇంకొక విషయం, హాఫ్ డజన్ ల్యాండ్ గ్రాబింగ్ కేసులు కూడా పెట్టారు. తరువాత నారాయణరావు అనే అతని మీద పి.డి. యాక్ట్ క్రింద కేసు పెట్టారు. 3 నెలలు లోపల వుండి, without punishment, he has come out. Therefore, what

action has been taken by this Government to punish the illegal encroachers? ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ చేసిన వారి మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు?

పాపం మన హౌజింగ్ మినిస్టర్ గారు దీని మీద ఆన్సర్ ఇవ్వలేరు. ముఖ్యమంత్రి గారైనా ఇవ్వాలి, లేకపోతే రెవిన్యూ మినిస్టర్ గారైనా ఇవ్వాలి, లేకపోతే లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారైనా ఇవ్వాలి. ఇది ఇంపార్టెంట్ ఇష్యూ. మొన్న కూడా ముఖ్యమంత్రి గారిని కలసి ఒక డిటెయిల్డ్ రిపోర్ట్ ఇచ్చాను. Therefore, the Government has to assure to this august House that they would take suitable action against all these illegal encroachers. ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ చేసిన వారి ఇళ్లను డిమాలిష్ చేయమని కోరుతున్నాను. What action the Government is going to take? ఎంతో మంది ఎం.ఎల్.ఎ.లు వచ్చారు. వారికి అందరికీ హౌజ్ సైట్స్ ఇచ్చారు. ఈ హౌజ్‌లో హౌజ్ సైట్స్ ఇవ్వబడని వారు కొంత మంది వున్నారు. వారికి కూడా హౌజ్ సైట్స్ ఇప్పించడానికి గవర్నమెంట్ ఏమైనా చర్య తీసుకొంటుందా? ఇప్పటివరకు ఆ ఆలోచన చేయనట్లయితే, ఇప్పుడు ఆ ఆలోచన చేసి చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి (పెదపల్లి): అధ్యక్షా, గతంలో ఎన్నికైన శాసన సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, మాజీ సభ్యులకు అందరికీ కూడా హైదరాబాదులో సొసైటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా గత ప్రభుత్వాలు ప్లాట్లు కేటాయించిన విషయం తెలుసు. ఇప్పుడు ఎన్నికైన శాసన సభ్యులందరికీ కూడా ఇళ్ల స్థలాలను కేటాయించవలసిన అవసరం వుందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది అందరి అభిప్రాయం. శాసన సభ్యులకు కేటాయించడంలో ..........

(మైకు కట్ చేయబడింది)

SRI Y. RAMAKRISHNUDU: There are three issues involved in it. First one Venkateshwara Co-operative Society, second one Vijaya Co-operative Society and మూడవది, ఇప్పటి ప్రపోజల్. ఫస్ట్ రెండింటికీ సంబంధించినంత వరకూ, వెంకటేశ్వరా కోపరేటివ్ సొసైటీ మీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ జరుగుతోంది. ఇప్పుడు 51 ఎంక్వైరీ వేశారు, ఆ ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చింది. ఆ రిపోర్ట్‌ను బేస్ చేసుకుని సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ జరుగుతుంది. వెంకటేశ్వరా కోపరేటివ్ సొసైటీలో నాన్ మెంబర్స్‌కు కూడా అంటే లెజిస్లేచర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వారికి కూడా ఇవ్వవచ్చని బైలాస్‌లో వుంది. బైలాస్ ప్రకారం వారికి ఇచ్చారు. మిస్ యూజ్ జరిగిందని అన్నారు, దాని మీద 51 ఎంక్వైరీ వేసారు. దానిని బేస్ చేసుకుని సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ జరుగుతుంది. That is with regard to Venkateshwara Co-operative Society and with regard to Vijaya Co-operative Society, విజయా కోపరేటివ్ సొసైటీలో 8 మెంబర్స్‌కు ఎక్స్‌ట్రా ఇచ్చారు, బైలాస్‌లో లేని వారికి ఇచ్చారని అంటున్నారు. ఆ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి, వారికి ప్లాట్లు విత్‌డ్రా చేయాలని వ్రాసారు. అది బహుశ ఎగ్జిక్యూటివ్ కమిటీ ముందర వుండి వుంటుంది. మాజీ రెవిన్యూ మినిస్టర్ రామిరెడ్డి గారు ఛైర్మన్‌గా వున్నారు. పువ్వాడ నాగేశ్వర రావు గారు, వీరందరూ అందులో వున్నారు. ఈ ఇష్యూకు సంబంధించినంత వరకు హౌజింగ్ మినిస్టర్ గారు చెప్పారు. లెజిస్లేచర్‌కు సంబంధించిన ఈ ఇష్యూను పెద్ద ఇష్యూగా చేసుకోవలసిన అవసరం లేదు. Law takes its own course.

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి : అధ్యక్షా, మీరు ప్లాట్స్ అలాట్ చేస్తారా అంటే, law takes its own course అంటున్నారు, నాకేమీ అర్థం కావడం లేదు. అదంతా కాదండి, మీరు ఒక పని చేయండి. సీక్రెట్ బ్యాలెట్ పెట్టండి. 90 % కనుక కావాలని అనకపోతే అప్పుడు మీరు మాట్లాడండి. ఏమిటండీ ఇది, దేనికండీ ఇదంతా? మీరు మరీ ఇంత మొండిగా వుండ కూడదు. ఏమండీ మీరు తీసుకోలేదా? కొత్త వారికి ఇవ్వాలంటే మీకు కష్టం అనిపిస్తోంది.

(మైకు కట్ చేయబడింది)

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, పురుషోత్తమ రెడ్డి గారు చాలా కోపంగా ఆర్గ్యూ చేస్తారు. అంత కోపపడవలసిన అవసరం లేదు. వారి హయాంలో రెండు సార్లు చెన్నారెడ్డి గారి టైమ్ లోనూ, విజయభాస్కర రెడ్డి గారి టైమ్‌లోనూ ఇవ్వడం కరెక్టే. ఆ రెండు సొసైటీలకూ ఇంతకు ముందు ఇచ్చి వుంటారు. దానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ లేదు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎన్.టి. రామారావు గారి టైమ్‌లో కాని, చంద్రబాబు నాయుడు గారి టైమ్‌లో కాని, యాజ్ ఎ పాలసీ డెసిషన్, లెజిస్లేటర్లు తీసుకో కూడదని నిర్ణయించడం జరిగిందే తప్ప మరొకటి కాదు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఉ.9.30

MADAM SPEAKER: It is 9.30 a.m. From now onwards, single supplementaries.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, విజయా కో -ఆపరేటీవ్ సొసైటీ ద్వారా వేరే 8 మంది స్థలాలు ఇచ్చారని, వారికి క్యాన్సిల్ చేయమని చెప్పినట్లు మంత్రి గారు తెలిపారు. అక్కడ ఇంకా ఓపెన్ ప్లేస్ ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. గతంలో స్థలం కేటాయించని శాసనసభ్యులకు ఇప్పుడు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఆ 8 మందికి సబంధించిన స్థలాన్ని, ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని సేకరించి మీరు చేయవచ్చు. తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో మేము ఎవరికీ ఇ వ్వలేమని అన్నారు. కొంత మంది సభ్యులు గతంలో తీసుకొన్నారు. It is not barred or against అటువంటి రూల్ లేదు. ఇప్పుడున్న శాసనసభ్యులలో, గతంలో తీసుకొన్న వారికి కాకుండా, తీసుకోని వారికి ఇవ్వడానికి పాజిబిలిటీ ఉంటే ఇవ్వండి. ఈ విషయాన్ని కన్సిడర్ చేయండి.

శ్రీ వై.రామకృష్ణుడు :- ఇప్పటికే నేను క్యాటగారికల్‌గా చెప్పాను. Still they are insisting. I will take the mood of the House to the Hon'ble Chief Minister.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- ఇన్ ప్రిన్సిపుల్ అందరూ ఒప్పుకొన్నారు. హౌజ్ యొక్క మూడ్ వారికి తెలిసింది. కొద్ది మంది కోసం అన్యాయంగా ఈ డొంక తిరుగుడు సమాధానం చెప్పే కంటే స్ట్రెట్‌గా సమాధానము చెపితే సరిపోయేది. మీ వారిని అనవసరంగా మీరు దూరం చేసుకొనే పరిస్థితి వస్తుంది. ఈ విషయమై ప్రతి శాసన సభ్యుని విడి విడిగా అడిగిచూడండి. తెలుస్తుంది.

SRI Y.RAMAKRISHNUDU: I request the Hon'ble Members not to insist on this issue. It belongs to the legislators.

## ప్రజా బ్యాంకు డిపాజిటుదారులకు మొత్తాలను తిరిగి చెల్లించుట

ప్రశ్న నెం. 286(4544)

సర్వశ్రీ జి.బుచ్చయ్య చౌదరి, జి. అప్పల సూర్యనారాయణ – గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) ప్రజా బ్యాంకు డిపాజటర్లు రూ.32 లక్షలను నష్టపోయిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఆ డిపాజటర్లకు మొత్తాలను తిరిగి చెల్లించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?
ఇ) ఆ మొత్తాలను ఎప్పటిలోగా చెల్లిస్తారు ?

**సహకార శాఖ మంత్రి ( శ్రీ చిక్కాల రామచంద్రరావు)**

అ. ఆర్‌బిఐ నుండి లైసెన్సు పొందినట్టి ప్రజా కో –ఆపరేటివ్ అర్బన్ బ్యారకు అగస్టు 2000 నుండి బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్రారంభించింది. బ్యాంకు రూ.197.10 లక్షల డిపాజిట్లను కలిగివున్నది. రూ.194.64 లక్షల మేరకు రుణాలను అడ్వాన్సు ఇచ్చింది.
ఆ. బ్యాంకు మేనేజింగ్ కమిటీ కొన్ని అవకతవలకు పాల్పడినందున, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 52 వ విభాగం క్రింద చట్టబద్ధమైన పరిశీలనకు ఉత్తరువు చేయడమయింది. బ్యాంకు ఛైర్మనును అనర్హునిగా ప్రకటించడమయింది. కొంత మంది డిపాజటర్లు ఛైర్మనుపైన, సి.ఇ.ఓ. పైనా క్రిమినలు కేసును దాఖలు చేశారు. బ్యాంకు వ్యవహారాలను నిర్వహించడానికి ఒక అధికారిని ఇన్‌ఛార్జీగా నియమించడమయింది.

ఇ. బ్యాం కుకు మంజారు చేసిన లైసెన్సును రద్దు చేయడానికి భారతీ రిజర్వు బ్యాంకు షోకాజ్ నోటిసును కూడా జారీ చేసింది. భారతీయ రిజర్వు బ్యాంకుతో సంప్రదించిన మీదట బ్యాంకు లిక్విడేషన్‌కు చర్య తీసుకోవడమవుతుంది. డిపాజిటర్లకు ఇన్సూ్యరెన్స్ కవరేజీ ఉన్నందున డిపాజిటర్ల ప్రయోజనాలు ఈ మేరకు పరిరక్షించడమయింది.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం):– అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, రూ.197.10 లక్షల సొమ్ము పోయిందని చెప్పారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది కో–ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ సొమ్ము రూ.95 లక్షలు, బ్యాంక్ ఆఫ్ బరోడా సబ్బంది కో ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ వారిది రూ.23 లక్షలు, తాలీడు స్కీమ్‌ని రూ.40 లక్షల పైచిలుకు, ఇతరు ఇండివిడ్యువల్స్‌వి కొంత డబ్బు పోయిందని కొన్ని పేపర్స్‌లో వచ్చాయి. ఇది నిజమా? ఆ బ్యాంకు ఛైర్మన్, పాలకవర్గం వారు బినామీ పేర్లతో సొమ్ము విత్‌డ్రా చేశారు. గోల్డు లోన్స్ 15 తులాలు పొయింది. మిగిలిన సొమ్ముని పాలకవర్గం వారు తీసుకొన్నారని వచ్చింది. వారిని అరెస్టు చేశారా? చేయలేదా?

అనేక బ్యాంకులు దివాళా తీస్తుండడం వల్ల, అమాయకులైన ప్రజలు చాలా మంది దెబ్బతింటున్నందు వల్ల రిజర్వు బ్యాంకు వారు గైడ్ లైన్స్‌ని మారుస్తే బాగుంటుందని అన్నారు. రిజర్వుబ్యాంక్ వారి రూల్స్ మార్చాలని మీరేమైనా సజషన్స్ ఇస్తున్నారా ? లేదా ? మంత్రిగారు చెప్పాలి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు :– అధ్యక్షా, ఒక లక్షా అంతకంటే లోపు ఉన్న ఖాతాలను చూస్తే,111 ఖాతాలకు గాను రూ.34.35 లక్షలు, రెండు లక్షల రూపాయల పై వున్న వ్యక్తిగత ఖాతాలు రూ.17.30 లక్షలు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సిబ్బంది కో ఆపరేటీవ్ సొసైటీ ద్వారా సేకరించింది, రూ.95 లక్షలు, ట్రినిటీ సహకార అర్బన్ బ్యాంకు ద్వారా రూ.15 లక్షలు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకార పరపతి సంఘంవి రూ. 23 లక్షలు, ఇతర సంస్థల నుండి రూ.66 వేలు, మొత్తం కలిపి రూ.133.66 లక్షలు ఉన్నాయి. కరెంటు ఖాతా లోని 94 డిపాజిట్ల ద్వారా రూ. 9.45 లక్షలు, సేవింగ్స్ ఖాతా లోని 40 ఖాతాల డిపాజిట్ల ద్వారా సేకరించినవి రూ. 4లక్షల 34వేలు మొత్తం రా.197.110 లక్షోలు. ఇచ్చిన అడ్వాన్సు రుణాలు రూ. 194.64లక్షలు. ఈ విషయమై యింక్వయిరికి వేయడం జరిగింది. కోర్టులో కేసున్నందువల్ల ఆర్డరు వచ్చిన తరువాత రికార్డులు చూసి యింక్వయిరీ చేసి చర్యలు తీసుకొంటాము. ఆ బ్యాంకు ఛైర్మన్‌ని, మెనేజింగ్ కమిటిని ఆల్వాల్ పోలీసులు అరస్టు చేయడం జరిగింది. కేసు నడుస్తోంది. ఆర్.బి.ఐ. కి ప్రభుత్వం సజషన్స్ ఇచ్చింది. ఒక హై లెవల్ కమిటిని వేయాలని చెప్పడం జరిగింది. ఆ కమిటి రిపోర్టు,

ఎక్స్‌పర్ట్స్ కమిటి రిపోర్టు వచ్చిన తరువాత కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులను ఎట్టా అభివృద్ధి చేయాలో, ఏ రకంగా పరిశీలించాలో ఆ విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని తెలియజేస్తున్నాను.

## బూర్గంపహాడ్ నియోజక వర్గంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 286–ఎ(4540–కె.)

శ్రీ టి. వెంకటేశ్వర్లు – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) ఖమ్మం జిల్లాలోని బూర్గం పహాడ్ నియోజకవర్గంలో గిరిజన ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం లేని విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, దానిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు.

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్ )**

అ) అవునండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. వెంకటేశ్వర్లు :– అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని బూర్గం పహాడ్ నియోజకవర్గంలో గిరిజన ప్రాంతంలో 7 మండలాలు ఉన్నాయి. దీనికి అదనంగా మరో మూడు గిరిజన మండలాలు ప్రక్కనే ఉన్నాయి. ఇక్కడ అగ్నిమాపక కేంద్రం లేదు. దీని విషయమై గతంలో కూడా మంత్రి గార్ని అడగడం జరిగింది. తప్పని సరిగా అక్కడ ఫైర్ స్టేషన్‌ని మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.వెంకటరెడ్డి (సుజాతానగర్):– అధ్యక్షా, చాలా బాధకరమైన విషయం. పోయిన సంవత్సరం మా దగ్గర 1200 ఇళ్లు కాలిపోవడం జరిగింది. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు 40 కి.మీ. దూరం లో ఉన్న ఇల్లెందు, కొత్త గూడెం, ఖమ్మం నుండి ఫైర్ ఇంజన్ రావాల్సి ఉంది. కోట్లాది రూపాయల ఆస్థి నష్టం జరుగుతోంది. తప్పక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, బూర్గం పహాడ్ ఏరియాకి 8 కి.మీ. దూరంలో ఉన్న భద్రాచలంలో ఫైర్ స్టేషన్ ఉంది. అందుకనే అక్కడ ఇవ్వలేకపోతున్నాము. రూరల్ ఏరియాల్లో అయితే 20 కి.మీ డిస్టెన్స్ మినిమం ఉండాలి, అర్బన్ ఏరియాల్లోనైతే 10 కి.మీ., ఇండస్ట్రియల్ ఏరియాల్లోనైతే 6 కి.మీ. మినిమం డిస్టెన్స్ ఉంటేనే ఫైర్ స్టేషన్స్‌ని ఇవ్వడం జరుగుతుంది. బూర్గం పహాడ్ ఏరియాకి 8 కి.మీ. దూరంలో ఉన్న భద్రాచలంలో ఫైర్ స్టేషన్ ఉంది కాబట్టి ఇవ్వలేకపోతున్నాము.

ఉ. 9.40

## ఉరవ కొండ నియోజక వర్గంలో ఆవాస పాఠశాల స్వంత భవన నిర్మాణం

స్వల్ప వ్యవధిప్రశ్న నెం. 286 -బి(4554-ఇ)

సర్వశ్రీ వై.జి. శివరామిరెడ్డి(ఉరవకొండ), కె. లక్ష్మణ్ (ముషీరాబాద్), వి . వరద రామారావు(తెర్లాం) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా ?

అ) ఉరవకొండ నియోజక వర్గంలోని నైవాసిక పాఠశాలకు స్వంత భవనం లేదనే విషయం వాస్తవమేనా?

ఆ) స్వంత భవన నిర్మాణం కోసం భూమిని ఒకరు విరాళం ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే దీనిని ఎప్పుడు నిర్మిస్తారు?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ, మత్స్య శాఖా మంత్రి ( ఎస్.నరసింహారావు ):-**

అ) ఉరవకొండలో ప్రస్తుతానికి పని చేస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ నైవాసిక పాఠశాలకు స్వంత భవనం లేని విషయం వాస్తవమే.

ఆ) వెనుకబడిన తరగతుల సంక్షేమ నైవాసిక పాఠశాల నిమిత్తం కొనకండ్లలో ఇద్దరు వ్యక్తులు 6 ఎకరాల భూమిని విరాళం ఇచ్చిన విషయం వాస్తవమే.

ఇ) ప్రస్తావనలోని పాఠశాల పెన్నా అహోబిలంలో మొదట్లో మంజూరయి పెన్నా అహోబిలంలో అనువైన వసతి లేనందువల్ల ఉరవకొండలో తాత్కాలికంగా నడుపుతున్నారు. ఈ దశలో కొనకండ్లలో విరాళమిచ్చిన స్థలంలో నైవాసిక పాఠశాల కోసం భవనాన్ని నిర్మించే ప్రశ్నకు తావు లేదు.

శ్రీ వై.జి. శివరామి రెడ్డి :- అధ్యక్షా, దీనికి గత 5 సంవత్సరాల నుంచి శాశ్వత భవనం లేకపోవడం వల్ల సుమారుగా 60 మంది బిసి విద్యార్థులు ఎడ్యుకేషన్‌లో సీట్లు దొరకక లాస్ అవుతున్నారు. ఇది రెసిడెన్షియల్ స్కూలు కాబట్టి ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ల్యాండు డొనేట్ చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. అలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులలో సుమారు 6 ఎకరాల విలువైన భూమిని దీనికి డొనేట్ చేయడం వల్ల ఇంతకు ముందు పెన్నా అహోబిలంలో కట్టడానికి అసాంఘిక శక్తులు ఎక్కువయ్యే పరిస్థితి ఉంది కనక కట్టడానికి వీలు లేదని ఎస్‌పి గానీ, కలెక్టరు గానీ కొనకండ్లలో కట్టడానికి రెకమెండ్ చేసి పంపించారు. కమిషనర్ కూడా రెకమెండ్ చేశారు. దయచేసి మంత్రి గారు ఈ విషయమై బాగా ఆలోచించి తప్పకుండా

ఇక్కడ పాఠశాలను కట్టి బిసి విద్యార్థులకు నష్టం జరుగకుండా చేయవలసిందిగా , అందుకోసం తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావు :– ఈ రెసిడెన్షియల్ స్కూల్ ఫ్యాక్షన్ హింసలలో బాధితుల పిల్లల కోసం పెన్నా అహోబిలంలో నిర్మించాలన్న సంకల్పంతో 1995లో ప్రారంభించడం జరిగింది. కానీ అక్కడ ఈ హాస్టలు కోసం రెసిడెన్షియల్ స్కూల్ కోసం సుమారు 15 ఎకరాల స్థలం అవసరం అవుతుంది. అది అక్కడ లభ్యం కాకపోవడం మూలంగా తాత్కాలికంగా ఉరవకొండ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ప్రస్తుతం దానిని రన్ చేస్తున్నారు. కొనకండ్లలో కేవలం 6 ఎకరాల భూమిని వారు ప్రొవైడ్ చేశారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడానికి సుమారు 15 ఎకరాల వరకు స్థలం కావాలి . ప్రస్తుతం ఈ పెన్నా అహోబిలంలో ఎండోమెంట్స్ ల్యాండు ఉందని చెప్పారు. దాని మీద అక్కడ కర్నూలులో ఉన్న డి .సి. ఎండోమెంట్స్ వాళ్లతో సంప్రదింపులు జరుపుతున్నాము. అక్కడ ఆ స్థలం వస్తే తప్పకుండా పెన్నా అహోబిలంలో ఈ స్కూలు నిర్మించడానికి అవకాశం ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ వై.జి. శివరామిరెడ్డి :– అధ్యక్షా, అక్కడ ఎండోమెంట్స్ ల్యాండు రూ. 30 వేలు ఎకరానికి అయితే ఇస్తామన్నారు. కానీ ఎస్పి గారు, కలెక్టరుగారు అక్కడ అసాంఘిక శక్తులకు తావు ఉంది కాబట్టి కట్టడానికి పరిస్థితులు అనుకూలంగా లేవు కనుక అక్కడ కట్టకూడదని చాలా సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ కొంత మంది ఇంట్రెస్ట్ వల్లనే దీనిని కట్టలేకపోతున్నారు. ఇంతకు ముందు కమీషనర్ 6 ఎకరాల ల్యాండు ఇచ్చినా కూడా తప్పకుండా కడతామని చెప్పడంతో అక్కడ కట్టడ ం జరిగింది. దయచేసి దీనిని రాజకీయంలోకి లాగకుండా మంత్రి గారు విద్యార్థులకు న్యాయం జరిగేలా నైతిక బాధ్యత వహించవలసి వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావు :– అధ్యక్షా, ఇందులో రాజకీయానికి ప్రాధాన్యత ఏమీ లేదు. ఎప్పుడో 1995 లో ఆ రోజు ఉన్న పరిస్థితులలో అక్కడ ఈ పెన్నా అహోబిలంలో ప్రారంభించాలన్న ఉద్దేశ్యంతో జిఓ ఇవ్వడం జరిగింది. అక్కడ సైట్ లభ్యం అయితే అక్కడ కట్టడానికి ప్రయత్నం చేస్తాము. అక్కడి పరిస్థితులను గురించి కలెక్టరుతో, ఎస్పితో మాట్లాడి చర్య ఏదైనా తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము– 1)

## జీరో అవర్

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :– అధ్యక్షా, నీరు– మీరు కింద 2001 సంవత్సరం పిటిఎం మండలం పొనికల్లు గ్రామం, చిన వెంకట రమణగారి పల్లిలో ఇద్దరు వ్యక్తులను పోలీసుల సమక్షంలోనే బాంబులు, కొడవళ్లతో దాడి చేసి చంపారు. అమాయకులైన ప్రజలు రోడ్డు లేక రోడ్ల తగాదా వుందని ఆ రోజు తమ ఇబ్బందిని దూరం చేసుకునేందుకు రోడ్డు వేసుకుంటూ ఉన్నారు. ఆ రోజు పోలీసు వారు వాళ్లకు ప్రొటెక్షను ఇచ్చివుంటే ఈ విధంగా జరిగేది కాదు. ఫ్యాక్షనిస్టులు, రౌడీషీటర్లు వచ్చి పోలీసుల సమక్షంలోనే ఆ ఇద్దరు వ్యక్తులను చంపారు. దాని మీద ఇంతవరకు పోలీసులు ప్రాపర్ యాక్షన్ తీసుకోలేదు. అరెస్టు చేయలేదు. ఆరు మాసాలుగా ఈ పల్లెకు రోడ్డు లేక ఇబ్బందులు పడుతూ వుంటే రోడ్డు వేస్తూ వుంటే ఆక్షేపణలు వస్తే, మెజిస్టీరియల్ పోలీసు ప్రొటెక్షన్ ఇవ్వండని అడిగినా, పోలీసు ప్రొటెక్షను ఇవ్వకుండా త్రాగు నీరు బంద్ చేశారు. ఆర్‌డబ్ల్యు ఎస్ నీరు బంద్ చేసి, అక్కడి వారికి నీరు లేకుండా చేయడం జరిగింది. ఆ విధంగా వారు నీరు లేక రోడ్డు లేక ఇబ్బందులు పడుతూ, మెజిస్ట్రేట్ ఆఫీసుకు పోయి , ప్రొటెక్షను తెచ్చుకున్నారు. ఆ విధంగా ప్రొటెక్షన్ మీద పోలీసులు పోయినా

కూడా ,వాళ్ల సమక్షంలోనే ఇద్దరు వ్యక్తులను అక్కడ చంపారు. ఈ ముఠా రాజకీయాలతో ఆ ప్రాంతం అంతా భయోత్పాతంతో వుంది. కాబట్టి హోం మినిస్టరు గారు దీని మీద ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలుపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మేడమ్ స్పీకర్, సభ్యులు విషయాన్ని ఇప్పుడే చెప్పారు. దానిపై ఎంక్వైరీ చేయించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :- అధ్యక్షా, అక్కడ ఎస్ఐకి డైరెక్ట్‌గా రిలేషన్ షిప్ వుందని మేము వింటున్నాము.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, సభ్యులు చెప్పేది పోలీసుల సమక్షంలో కొంత మంది రౌడీషీటర్స్‌గానీ, టిడిపి పార్టీకి సంబంధించిన కార్యకర్తలు కాంగ్రెసు పార్టీ పై దాడి చేస్తే పోలీసులు ప్రక్కకు పోయారు అని . ఆ విషయం గమనించాలి. పోలీసులు పరిగెత్తి పోయారు. అంటే పోలీసులు , టిడిపి పార్టీ వారు కలిసారని, టిడిపి పార్టీ వారు వాళ్లను ఎటాక్ చేయవలసిందిగా చెపితే వారికి ఫెసిలిటేట్ చేయడానికి పోలీసులు ఆ సీను నుంచి అవాయిడ్ అయ్యారని. పోలీసులు ఆ విధంగా పారిపోయారు. దానిని ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మేడమ్, నేను కనుక్కొని ఎంక్వైరీ చేయించి తప్పకుండా చర్యలు తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకర రెడ్డి :- అధ్యక్షా, ఆ పల్లెకు రోడ్డు వేసుకునేందుకు పనికి ఆహారం పథకం కింద రోడ్డు మంజూరు చేశారు. అక్కడ వారు రోడ్డు వేసుకుంటూ వుంటే, ఆక్షేపణలు చేస్తే మెజిస్ట్రేట్ రిపోర్ట్ తీసుకుని పర్మిషనుతో ప్రాపర్‌గా లీగల్‌గా ప్రొసీడ్ అయి కమిషన్‌ను అపాయింట్ చేసుకుని రోడ్ వేసుకొనడానికి పర్మిషను ఇచ్చారు. దాని మీద పోలీసులు అక్కడికి వచ్చారు. తర్వాత వారు రోడ్డు వేస్తూ వుండగా పోలీసుల సమక్షంలోనే , మన అసెంబ్లీ జరుగుతున్న సమయంలోనే ఇది జరిగింది. మొన్న 9 వ తేదీన జరిగింది. అక్కడ ఉన్న ఎస్ఐకి ముద్దాయిలకు బంధుత్వం ఉందని నాకు తెలిసింది.

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి):- మేడమ్ స్పీకర్ , మన రాష్ట్రంలో డిఎస్‌సి ద్వారా మొన్న సెలక్షన్స్ జరిగాయి. అన్ని జిల్లాలలో గిరిజన మహిళలకు సంబంధించి రిజర్వేషను కోటా వచ్చింది. అయితే రిజర్వేషను కోటాలో మహిళలు లభ్యంగాక కొన్ని జిల్లాలలో పోస్టులు అలాగే ఉండిపోయాయి. ఆ పోస్టులను మొన్న రిజర్వేషనులో ఫిలప్ చేయకుండా జనరల్‌లో కలపడం జరిగింది. దీని ద్వారా రిజర్వేషను తీసివేయడం జరిగినట్లే అవుతుంది. జనరల్‌లో కలపడం ద్వారా గిరిజనులకు అన్యాయం జరుగుతున్నది.

ఉ.9.50

స్త్రీలు లేనప్పుడు అక్కడ పురుషులకు ఇచ్చినట్లయితే ఆ వర్గానికి సంబంధించిన వారికి న్యాయం జరుగుతుంది, చాలా మంది ఆవేదన చెందుతున్నారు. ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు మైనారిటీస్‌కు

సంబంధించిన విషయం వచ్చినప్పుడు మహిళల స్థానంలో పురుషులను నియమించే విషయంపై చర్య తీసుకున్నారు. అదే విధానాన్ని వీకర్ సెక్షన్‌లో భాగమైన గిరిజనులకు వర్తింప చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తక్షణమే చర్య తీసుకుంటాము.

جناب اکبر الدین اویسی- محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر برائے خواتین و اطفال کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ دو روز قبل اسی ایوان میں Compulsory Marriage Registration Act پاس کیا گیا تھا- جس وقت یہ ایکٹ پاس ہوا اس وقت مجلس اتحاد المسلمین کے اراکین ایوان میں موجود نہیں تھے کیونکہ برقی کی شرح میں اضافہ پر ہماری پارٹی ایوان میں احتجاج کر رہی تھی اس لئے ہمیں دن بھر کیلئے معطل کر دیا گیا تھا- میں منسٹر صاحبہ سے درخواست کرتا ہوں کہ ہمیں اس ایکٹ سے مکمل مستثنیٰ قرار دیا جائے-میں منسٹر صاحبہ کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ آندھرا پردیش میں تمام قاضیوں کو حکومت قاضی سنٹرل ایکٹ 1880 کے تحت تقرر کرتی ہے- ان تمام قاضیوں کو وقف بورڈ سیاہجات اور میر تیج بک لیٹ سپلائی کرتا ہے- ان سیاہجات کی خانہ پری نکاح کے وقت ہی کی جاتی ہے- اس مکمل ریکارڈ کی ایک ایک کاپی دولہا اور دولہن کو دی جاتی ہے-اور ریکارڈ کے طور پر ایک کاپی خود قاضی اپنے پاس رکھتا ہے ایک کاپی وقف بورڈ اور ایک کاپی ارکائیز Archieves Department میں داخل کی جاتی ہے- اسی ریکارڈ کی بنیاد پر وقف بورڈ میاریج صداقتنامہ اجرا کرتا ہے- قاضی تمام اضلاع، گاؤں اور مستقروں میں مذہبی امور کی انجام دہی کیلئے موجود رہتے ہیں--------------

The act was made two days ago. According to the act 5 copies of marriage registration documents are given. Out of which, one is given to the boy and one is given to the girl, one to the Wakf Board and one to the Archieves Department. It is used and it is accepted all over the country as the registration document. I request through you the Government to please bring an official amendment and please exempt the Muslims from this act because we have already a form and the one which is given in this Bill is exactly similar to what we have been following for the last 100 years. I request the Government to come up with an amendment so that we are exempted from this act.

శ్రీమతి ఎస్.సరస్వతి:అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వారు చెప్పిన విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నా నియోజకవర్గంలోని శాలిగౌరారం , నకిరెకల్లు మండలాలలో వడగండ్ల వాన పడి సుమారు కిలో సైజ్ ఉన్న వడగండ్లుపడి కోయడానికి తయారుఅయిన వరిపొలాలు మొత్తం నేల పాలు అయిపోయాయి. ఈ వడగండ్ల వానవల్ల ఆరుకాలం కష్టం చేసిననటువంటి పంట నేలపాలు అయినటువంటి పరిస్థితి. నిమ్మ, ఇతర తోటలు మొత్తం డ్యామేజి అయ్యాయి బాగా నష్టం వాటిల్లింది . ఇప్పటి దాకా జిల్లా అధికారులకు సమాచారం పోయినట్లు లేదు. ఇప్పుడు నేను ఫోను చేస్తే మాకు సమాచారం లేదు అంటున్నారు. గత సంవత్సరం ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈసారి అయినా సరే ప్రత్యేకమైన శ్రద్ధ వహించి చూడకపోతే వరి పంట చేతికి వచ్చింది, కరెంటు స్థంబాలు కూలిపోయాయి వీటిని రిప్లేస్ చేయించి వెంటనే సరిచేయకపోతే ఇప్పటికే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులతో మూలిగేనక్కలా ఉన్నారు, తాటిపండు పడి ఇబ్బంది

అవుతుంది . దయచేసి తమరి ద్వారా మనవిచేసేది తక్షణమే తగిన చర్యలు తీసుకోడానికి జిల్లా యంత్రాంగానికి తగిన ఆదేశాలు ఇచ్చి విద్యుత్‌కు సంబంధించిన, ఇతర డ్యామేజెస్ అయిన వాటిని రిప్లేస్ చేయాలని కోరుతున్నాను. దీని మీద రెవెన్యూ మంత్రిగారు బాగా స్పందించాలి, వ్యవసాయశాఖ మంత్రిగారు చూడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది తక్షణమే ఆ సమాచారాన్ని చెప్పి అవసరమైన నిర్ణయాలు తీసుకొని చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి జె. దుర్గాంబ(మాచెర్ల): అధ్యక్షా, మాచర్ల నియోజకవర్గంలో దుర్గి మండలంలో ఆత్మకూరు చెరువు 485 ఎకరాల విస్తీర్ణంలో వున్నది. 650 ఎకరాల ఆయకట్టు కలదు. ఆత్మకూరు, పాలేటిపల్లి, రాయవరం గ్రామాలకు సంబంధించిన భూములలో గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగి వంద వ్యవసాయ బోరు వెల్సు ఉపయోగ పడుతుంది. ఆ చెరువు ఊటతో మాచెర్ల చంద్రవంక నది జీవనదిలా ప్రవహిస్తూ వుంటుంది. ఈ చెరువు 100 సంవత్సరాల క్రితం నిర్మింపబడింది. కాలక్రమేణ ఈ చెరువు మేటవేసి 27 అడుగులు లోతు పూడిపోయింది. తత్ఫలితంగా లోగడ రెండు పంటలు వేసే మాగాణి ఇప్పుడు నీరు ఒక పంటకు కూడా సరిపోవడం లేదు. అందువల్ల రైతులు చాలా ఇంబ్బందులు పడుతున్నారు. అక్కడి రైతులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. గతంలో దుర్గి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారు. రైతులకు ఆర్థిక సహాయం చేయడం కూడా జరిగింది. అందువల్ల పూడికతీత కార్యక్రమానికి గత సంవత్సరం 64 లక్షల రుపాయలు శాంక్షన్ చేశారు. రైతులు ఆర్థిక స్థితిగతులు దిగజారి ఉండడంవల్ల రైతులు కంట్రిబ్యూషన్ కట్టి నీరు, మీరు కార్యక్రమం క్రింద చేపట్ట లేకపోతున్నారు. నేను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతగానో ప్రోత్సహించినా ఆర్థికంగా వెసలుబాటులేక రైతులు ముందుకు పోలేకపోతున్నారు. కనుక ప్రభుత్వమే ప్రత్యేకంగా ఈ పూడికతీత కార్యక్రమాన్ని చేయవలసిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్న చెరువుల్లో రెండవ స్థానంలో వున్నది.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. పూడిక తీసే కార్యక్రమం చేపడతామని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ పి.పుల్లారావు(చిలకలూరిపేట):అధ్యక్షా, చీరాల నుండి పిడుగురాళ్ల ఆర్ అండ్ బి రోడ్డులో పసుమర్రు, గంగన్నపాలెం లోలెవల్ బ్రిడ్జెస్‌ను హై లెవల్ బ్రిడ్జెస్‌గా మార్చేటటువంటి విషయం . ఎక్కువ వర్షాలు పడినప్పుడు వాగులు వచ్చి అనేక మంది లో లెవెల్ బ్రిడ్జెస్‌లో ప్రాణాలు కోల్పోవడం ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించడం కూడా జరిగింది. ఇంత ప్రాముఖ్యతగల ఈ రెండు లో లెవెల్ బ్రిడ్జెస్ గురించి ప్రభుత్వ అధికారులు అంచనాలు తయారు చేసి పంపించడం జరిగింది. ఎక్కువ ప్రాణ నష్టం జరిగేటటువంటి వాగులు వచ్చినప్పుడు ఈ రెండులో లెవెల్ బ్రిడ్జెస్‌ను గుర్తించి హైలెవెల్ బ్రిడ్జెస్‌గా తయారు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ కె.ఇ.ప్రభాకర్: మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయాన్ని ఆర్ అండ్ బి మినిస్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్య తీసుకోమని కోరడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీమతి సునీతా వి. లక్ష్మారెడ్డి(నర్సాపూర్)ః మేడమ్ స్పీకర్, నా నియోజక వర్గంలోని శివంపేట మండలం, శభాష్‌పల్లి గ్రామంలో వున్న సత్యం స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తున్న కార్మికులకు సంబంధించిన పిటిషన్ ఇది. గత ఆరు సంవత్సరాలుగా వారి జీతంలోనుండి పి ఎఫ్, ఇఎస్ఐ కట్ చేస్తున్నప్పటికీ దానికి సంబంధించిన బెనిఫిట్లు వారికి ఇవ్వడం లేదని విన్నవించుకున్నారు. ఆ పిటిషన్‌ను తగిన పరిష్కారం కోసం తమరికి పంపిస్తున్నాను.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ కె.సత్యనారాయణ గౌడ్(చొప్పదండి)ః మేడమ్ స్పీకర్, ఇది రెవిన్యూ శాఖా మంత్రి గారికి సంబంధించిన విషయం. మా జిల్లాలో మొన్న కురిసిన భారీ వడగళ్ల వాన వల్ల ప్రజలకు, రైతులకు ఎంతో నష్టం వాటిల్లింది. మా చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు 12 గ్రామాలలోనూ మరియు జిల్లా లోని హుజూరాబాదు, వీణవంక మండలాలలోని గ్రామాలలోనూ విపరీతమైన వడగళ్ల వానలు వచ్చిరైతులకు, ప్రజలకు చాలా నష్టం జరిగింది. దాని వల్ల వారు ఎన్నో ఇబ్బందులనెదుర్కొన్నారు. అందువల్ల అక్కడ నష్టపోయిన ప్రజలకు మరియు రైతులకు తగిన ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవలసిన అవసరముంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను సమగ్ర పంటల భీమా పథకం క్రింద ఆదుకొని ఆ మేరకు వారికి నష్టపరిహారం కల్పిస్తామని అభయమివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.వి.వి.సత్యనారాయణ(చింతపల్లి)ః మేడమ్ స్పీకర్, ఇది రెవిన్యూ శాఖా మంత్రి గారికి సంబంధించిన విషయం. మా విశాఖ జిల్లాలో ని చింతపల్లి, పాడేరు మరియు ఎస్.కోట తదితర ఏజన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న కొండకొమ్మర్లు అనే జాతి వారిని గిరిజన జాతుల్లో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదిక పంపడం జరిగింది. అయినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా వారిని ఇంతవరకు గిరిజన జాతుల్లో చేర్చలేదు. వారి జీవన విధానం కాని, ఆచారవ్యవహారాలు సాంప్రదాయాలు కాని అన్ని కూడా ఆ ప్రాంతంలోని గిరిజనుల పద్ధతులనే పాటిస్తున్నారు. వారి జనాభా దాదాపు 12 వేలు ఉంటుంది. కాబట్టి ఇప్పటికైనా వారిని గిరిజనుల జాతిలో చేర్చడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా.ఆర్.రవీంద్రనాథ రెడ్డి(అలంపూర్)ః మేడమ్ స్పీకర్, ఇది హోమ్ మినిస్టర్ గారికి మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గారికి సంబంధించిన విషయం. తేజ టీవీలో ఈమధ్య ఒక మహిళ ఆర్తనాదం చేస్తూ ఇద్దరు ఎమ్మెల్యేలు ఆమెను ఇబ్బంది పెట్టి నానా రకాలైన మానసిక హింసకు గురి చేస్తున్నట్లు చెబుతూ ఆవేదన చెందుతున్న దృశ్యం చూపించడం జరిగింది....... డబ్ల్యుటీసీపై ఇద్దరు పైలట్లు ఏవిధంగా దాడి చేశారో ఆవిధంగా.....

(ఇంతలో మైకు కట్ అయింది.)

డా.ఆర్.రవీంద్రనాథ రెడ్డిః మేడమ్ స్పీకర్, నేను చెప్పదలచుకున్న విషయానికి ఇంట్రడక్షన్ కూడా ఇంకా చెప్పలేదు....

మేడమ్ స్పీకర్ః మెన్షన్ చేశారుగా.... చాలు.... ఇక అయిపోయింది....

శ్రీ కె.మీనాక్షినాయుడు(ఆదోని)ః మేడమ్ స్పీకర్, ఇది పంచాయతిరాజ్ మినిస్టర్ గారికి సంబంధించిన విషయం. నా నియోజకవర్గంలో మూడు CPWS స్కీములున్నాయి. వీటి ద్వారా 47 గ్రామాలకు నీటిసరఫరా జరుగుతోంది. మా జిల్లాలో మొత్తం 19 CPWS స్కీములున్నాయి. వాటి ద్వారా 223 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతోంది. ఈ స్కీములన్నిటికి

అగ్రికల్చరల్ పవర్ టారిఫ్‌ను అమలు పరచడం జరుగుతున్నది. వాటికి జనరేటర్లున్నాయి. కాని మూడు సంవత్సరాల నుండి జనరేటర్లను రన్ చేయకూడదని గవర్నమెంటు ఆర్డర్లున్నాయని అంటున్నారు. దానివల్లఎక్కువ కరెంట్ బిల్లులు కట్టవలసివస్తున్నది. నీటి సరఫరాకు కూడా ఇబ్బందులెదురవుతున్నాయి. అందువల్ల వెంటనే ఆ స్కీములకు తక్కువ టారిఫ్‌కు కరెంట్ సరఫరా చేయించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI YOUNIS SULTAN(Khammam): Madam Speaker, this matter relates to the Revenue Minister. In 27th Ward in Khammam Town for the last 50 years 100 S.T families have been living. In 1960 pattas have been issued to them. Recently a private person is claiming this land for acquisition. The District Collector is washing off his hands. Therefore, the Government should direct the Collector to safeguard the interests of the said S.T families. Unless and until the Government goes to their rescue protection will not be there for them.

శ్రీ భద్రయ్య శ్రీరామ్(మహబూబాబాద్): అధ్యక్షా మా నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. అక్కడ రవాణా సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం 32 గ్రామాలకు ఎర్రబస్సు సౌకర్యం కూడా లేదు. అదేవిధంగా 57 గ్రామాలకు కనీసం తాగునీటి సౌకర్యం లేదు. ఈ విషయాన్ని పంచాయతిరాజ్ మంత్రి గారు కూడా స్వయంగా సందర్శించినప్పుడు తెలుసుకోవడం జరిగింది. కాబట్టి ఆ విషయాలలో వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు(కడియం): మేడమ్ స్పీకర్, పేద కాపు విద్యార్థుల స్కాలర్‌షిప్పుల నిమిత్తం ప్రభుత్వం 1994లోజీఓ ఎమ్ఎస్. నెం.30 ద్వారా రెండు కోట్ల రూపాయలను విడుదల చేసింది. అయితే యూనివర్సిటీ వారు ఇప్పటికే ఆ పద్దు క్రింద 16 లక్షల రూపాయల బకాయిలున్నాయి కాబట్టి అందులో కొత్తగా విద్యార్థులకు స్కాలర్‌షిప్పులిచ్చే అవకాశం లేదంటున్నారు. ఈ విషయాన్ని మేము క్రిందటి సంవత్సరం ఫిబ్రవరి నెల 25వ తేదీన కూడా మెన్షన్ చేయడం జరిగింది. అయినప్పటికీ దానిపై ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. కాబట్టి ఇప్పటికైనా వెంటనే సానుభూతితో స్పందించి తగు చర్య తీసుకోవలసిందిగా ఆర్థిక శాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీ చదలవాడ కృష్ణమూర్తి(తిరుపతి): మేడమ్ స్పీకర్, ఇది రెవిన్యూ శాఖామాత్యులకు సంబంధించిన అంశం. తిరుమలలో వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయి కాబట్టి వాటిని రిజిస్టర్ చేయడానికి తిరుమలలో ప్రత్యేకంగా ఒక రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నెలకొల్పడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే వివాహాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం శాసనం తెచ్చింది కాబట్టి ఈ విషయంలో తక్షణమే తగిన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి(బోధన్): మేడమ్ స్పీకర్, మా బోధన్ నియోజకవర్గంలో రెండు సంవత్సరాల క్రితం వంద పడకల ఆసుపత్రిని మూడు కోట్ల రూపాయలతో నెలకొల్పడం జరిగింది. అయితే ఆ ఆసుపత్రికి 16 మంది డాక్టర్లకు గాను కేవలం ఐదు మంది మాత్రమే పని చేస్తున్నారు. స్టాఫ్ కూడా తక్కువగా ఉంది. అదేవిధంగా ఆ ఆసుపత్రికి జనరేటర్ కూడా లేదు స్కానింగ్ యంత్రాలు కూడా లేవు. కాబట్టి వాటిని అన్నిటిని కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గతంలో నీటి ఏర్పాటు గురించి కమీషనర్ గారికి విన్నవించడం జరిగింది. సంబంధిత మంత్రి గారిని కూడా కలిసి విన్నవించడం జరిగినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

మేడమ్ స్పీకర్: సంబంధిత మంత్రి గారు దయచేసి నోట్‌డౌన్ చేసుకోండి.....

శ్రీ పి.వీరయ్య(ములుగు)ః మేడమ్ స్పీకర్, మా ములుగు నియోజకవర్గంలోని కమలాపూర్‌లో ర్యాన్స్ ఫ్యాక్టరీ ఉంది. ఆ ఫ్యాక్టరీ వదిలే వ్యర్థ పదార్థాల వల్ల ఆ ప్రాంతమంతా కలుషితమైపోయి అక్కడి ప్రజానీకం రకరకాల జబ్బులకు గురికావడం జరుగుతున్నది. రైతులు కూడా తాము వేసుకునే పత్తి, మిర్చి తదితర పంటలు నాశనం కావడం వల్ల ఎంతో నష్టపోతున్నారు. కాబట్టి ఈ విషయంలో అక్కడి రైతులకు న్యాయ చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.మహేందర్ రెడ్డి(తాండూరు)ః మేడమ్ స్పీకర్, రంగారెడ్డి జిల్లాలోని తాండూర్‌లో 200 పడకలతో డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఉంది. అక్కడ డాక్టర్స్ 8 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 16 మంది డాక్టర్ల అవసరముంది. అక్కడ రాత్రిపూట ప్రతిరోజూ ఆరు మంది డాక్టర్ల అవసరముంటుంది. అక్కడికి జిల్లా వాసులే కాకుండా ప్రక్కనున్న మహబూబ్‌నగర్ జిల్లా నుండి మరియు కర్నాటక నుండి నిత్యం అనేక వందల మంది పేషంట్లు వస్తుంటారు. కాబట్టి అక్కడ ఖాళీగా వున్న డాక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె.విజయమ్మ(బద్వేలు)ః అధ్యక్షా, మా బద్వేలు నియోజకవర్గంలో కాశినాయినిపల్లి మండలం కొత్తగా ఏర్పడి మూడు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అక్కడ ఎమ్.ఆర్.ఓ. కార్యాలయం మటుకే ఏర్పాటైంది. ఇంకా ఎమ్డీఓ ఆఫీసు, పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయలేనందు వల్ల వాటి కోసం దగ్గరలోని బి.కోడూరు మండలం కాని కలశపాడు మండలం కాని వెళ్లవలసి వస్తున్నది. అయితేఆయా మండలాలకు వెళితే అక్కడ కాదని ఇక్కడకు, ఇక్కడ కాదని అక్కడకు వాళ్లు తిప్పి పంపుతుండడం వలనతిరగలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అందువలన అక్కడ వెంటనే ఆ ఆఫీసులను ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతున్నాను.
ఉ.10.10

శ్రీ కె. సత్యనారాయణ : మెదక్ జిల్లాలోని నక్కవాగు పరిసర ప్రాంతాలు కాలుష్యానికి గురవుతున్న విషయం మీద సుప్రీంకోర్టు ఒక ఆర్డర్ జారీ చేసింది. ఒక పైప్‌లైన్ ద్వారా ఆ కాలుష్యాన్ని అంతా డైవర్ట్ చేయాలని ఆర్డర్ ఉంది. ఇండస్ట్రియల్ అసోసియేషన్ వాళ్లు డబ్బులు కూడ డిపాజిట్ చేయడం జరిగింది. మరి ప్రభుత్వం తరఫున కూడ డబ్బులిచ్చి, ఆ పైప్‌లైన్ కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేసి ఆ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ పొల్యూషన్ నుండి రక్షించమని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఖమ్మం జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో 1986-87 నుండి ఒక జూనియర్ కాలేజ్ నడపబడుతూ ఉండేది. దానిని ఖమ్మంలోని రిక్కా బజార్‌కు మార్చారు. దాని వల్ల గిరిజన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంకటాపురం, వాజేడు మండలాల్లోని హైస్కూల్స్‌లోనూ, ఆశ్రమ పాఠశాలల్లోనూ చదువుకొంటున్న విద్యార్థులకు దీని వల్ల ఇబ్బందులు కల్గుతున్నాయి. కాబట్టి వెంకటాపురంలో మరో జూనియర్ కాలేజ్ అవసరం ఉంది. దానిని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. దేవేందర్‌రావు (కరీంనగర్): కరీంనగర్ నియోజకవర్గంలో లోయర్ మానేరు డ్యామ్ క్రింద 15 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. స్థానికంగా మూడు మండలాలకు గాను లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఏపిఐడిసి క్రింద మంజూరు అయింది. దానిని వెంటనే టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్.పాపారావు (సిరిసిల్ల): కరీంనగర్ జిల్లాలో తీవ్ర కరవు పరిస్థితులేర్పడ్డాయి. కరవు నిధులు ఇంతవరకు విడుదల చేయలేదు. సిరిసిల్ల నియోజకవర్గంలో త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు కూడ త్రాగేందుకు నీళ్లు లేవు. కరీంనగర్ జిల్లా కొరకు ప్రత్యేకంగా 9 కోట్ల రూ.లతో రూపొందించిన యాక్షన్ ప్లాన్ ఏదయితే ఉందో ,

దానికి వెంటనే నిధులు విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వేములవాడలో బిందె నీళ్లు 5 రూ.లకు అమ్ముతున్నారు. అక్కడ కనీసం 50 బోర్లు అయినా వేయించాలని మీ ద్వారా పంచాయితీరాజ్ శాఖ మంత్రిని కోరుతూ పిటీషన్ పంపుతున్నాను .

( గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు )

శ్రీ బి. గోవర్ధన్ (ఆర్మూరు): అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. నిజామాబాద్ జిల్లాలో గుత్తిపాక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అంతకు ముందు విడుదల చేసిన జి.ఓ. ప్రకారం కాకుండా అలైన్‌మెంట్ ఛేంజ్ చేసి, టేకప్ చేస్తున్నట్లుగా ప్రజల్లో ఒక అపోహ వచ్చింది. ఆ అపోహ లేకుండా వెంటనే దానిని అనుకున్న విధంగా టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎ . విజయలక్ష్మి (వుయ్యూరు): అధ్యక్షా, ఇది షుగర్ మినిస్టర్‌కు సంబంధించినది. కృష్ణా జిల్లాలో 1996వ సంవత్సరం వరకు షుగర్ సబ్సిడీ రిలీజ్ అయింది. ఆ తరువాత 1996 నుండి 2001 వరకు 5 కోట్ల 48 వేల 195 రూ.ల నిధుల్ని వెంటనే రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లెందు): అధ్యక్షా, మా ఇల్లెందు నియోజకవర్గంలో 1991వ సం .లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఇవ్వడం జరిగింది. దానికి కావలసిన పక్కా బిల్డింగ్స్ కొరకు నిధులు అడుగుతూ ఉన్నాం . ఈ బడ్జెట్‌లో అయినా ఇస్తారనుకొంటే, అటువంటి ఆశలేవీ కనిపించడం లేదు. వెంటనే నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి : అధ్యక్షా, కంభాలపల్లి ఎం .పి.టి.సి. మెంబర్ కనకాని పెద్దబోడయ్య ఇంట్లో బాంబులు పేలి ఇల్లు ధ్వంసమయింది. వేరే ప్రాంతం నుండి వచ్చిన ప్రసాద్ అనే వ్యక్తి ఆ ఇంట్లో బాంబులు తయారుచేస్తూ ఉండగా, అవి పేలి అతను చనిపోయాడు. ఇప్పుడు దానిని కాంగ్రెస్ వాళ్లు మీద నెట్టాలనే ఉద్దేశ్యంతో మండల కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ అయిన ముత్యాల నరసయ్య మీద కేసులు నమోదు చేయడానికి ఎం .పి. ప్రయత్నం చేస్తున్నారు. మొన్ననే మంత్రిగారికి రిప్రజెంటేషన్ కూడ ఇచ్చారు. ఈ విధంగా తప్పుడు కేసులు బనాయించడం మంచిది కాదు.

శ్రీ జి.సాయన్న (సికింద్రాబాద్, కంటోన్మెంట్): అధ్యక్షా, సికింద్రాబాద్, కంటోన్మెంట్, మేడ్చల్, అదే విధంగా ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో తమిళనాడుకు చెందిన అరవ ఎస్.సి.లకు గతంలో ఎం.ఆర్.ఓ. ద్వారా క్యాస్ట్ సర్టిఫికేట్స్ ఇచ్చేవారు. ఇప్పుడు ఆర్.డి.ఓ. నుండి తీసుకోమని ఆదేశించడం వల్ల నెల రోజుల టైమ్ పడుతున్నది. దాని వల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఇబ్బంది కల్గుతున్నది . కాబట్టి తిరిగి ఎం.ఆర్.ఓ.ల ద్వారానే క్యాస్ట్ సర్టిఫికేట్లు జారీ అయ్యేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు) : అధ్యక్షా, గుంటూరులో గొండ సీతమ్మకు చెందిన భూమిని కాజేయడానికి థర్డ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన సరిపూడి నాగేశ్వరరావు తనకు ఉన్న పదవి సహాయంతో పోలీసుల ద్వారా ప్రయత్నం చేస్తున్నాడు. దీని విషయమై గత బడ్జెట్ సెషన్‌లో జక్కంపూడి రామ్మోహన్‌రావుగారు రేయిజ్ చేసినపుడు హోమ్ మినిస్టర్‌గారు నిందితుల మీద చర్యలు తీసుకొంటామని అస్యూరెన్స్ ఇచ్చారు. అయినా కూడ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల, పోలీసులు ఆమెను ఇంకా హర్రాస్ చేస్తూనే ఉన్నారు.

డా.ఎం.ఎస్.పార్థసారథి (కదిరి): అధ్యక్షా, కదిరి నియోజకవర్గంలోని 10 మండలాలకు సంబంధించిన సమస్య ఇది. కదిరిలో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే విషయమై ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. అక్కడ

సెంటర్‌లో జిల్లా పరిషత్‌కు చెందిన కార్యాలయ ఆవరణలో ఖాళీ స్థలం ఉంది. అక్కడ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.బ్రహ్మయ్య (రాజంపేట): కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు నుండి పోలి చెరువుకు నీటిని నింపేందుకు సప్లయ్ ఛానల్ కొరకు ఆరు నెలల క్రితం ఇరిగేషన్ మినిస్టర్‌గారు పర్మిషన్ ఇచ్చారు. దాని క్రింద 2500 ఎకరాల సాగులో ఉంటే, అదంతా ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఆ రైతుల్ని ఆదుకోవడానికి గాను గౌ.ఇరిగేషన్ మినిస్టర్‌గారు వెంటనే స్పందించి కేవలం 700 మీటర్ల పొడవు గల కాలువకు పర్మిషన్ మంజూరు చేస్తే, 2500 ఎకరాలను కాపాడిన వారవుతారు.

శ్రీ జె. రత్నాకరరావు : మా నియోజకవర్గంలో ధనపూర్ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గతంలో హోమ్ మినిస్టర్‌గారికి చెప్పడం జరిగింది. దానిని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. వేణుగోపాల్‌రెడ్డి (కావలి):ఇది ఆర్ అండ్ బి మినిస్టర్‌కు సంబంధించినది. గతంలో నేషనల్ హై వే మీద ఉన్న కావలి పట్టణానికి బైపాస్ రోడ్డు శాంక్షన్ అయింది. దానిని ముసునూరు, మద్దిలిపాడు గ్రామాలను కలుపుతూ వేయాలని అక్కడి ప్రజలు, అధికారులు కూడ కోరుతున్నారు. దీనిపై మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, నా నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం, గిరిజన ప్రాంతం, అదే విధంగా ఇండస్ట్రీయల్ ఏరియా. దాని వల్ల అక్కడ పెద్ద పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇక్కడ ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్ల 30,40 కి.మీల దూరంలో ఉన్న ఫైర్ ఇంజను పిలిపించాలంటే చాల కష్టంగా ఉంది . కాబట్టి వెంటనే ఒక ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయవలసిందిగా హోమ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

డా.ఎస్.అరుణ (గుంటూరు 2): రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, గుంటూరు 2వ నియోజకవర్గంలో కంకరగుట్ట రైల్వే బ్రిడ్జి ఉంది. దానిని ఇస్తామని ప్రభుత్వం చాలసార్లు వాగ్దానాలు చేస్తున్నది. దీని విషయమై ఆర్ అండ్ బి మినిస్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ ఇద్దరూ కలుసుకొని, దానిని తొందరగా శాంక్షన్ చేయించి, మా ప్రజలకు సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్): అధ్యక్షా, ఇది ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపల నష్టపరిహారం, పునరావాసం గురించి మెదక్ జిల్లా ఎం.ఎల్.ఏ.లను పిలిపించి 27 గాని 28 తేదీల్లో సమావేశం నిర్వహిస్తామని మొన్న మంత్రిగారు అసెంబ్లీలో చెప్పారు. ఇంతవరకు పిలవలేదు. ఈ రోజే అసెంబ్లీ సమావేశాల ఆఖరి రోజు.

శ్రీమతి పి. సుభద్ర (ఆసిఫాబాద్): అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని తిర్యాణి మండలం వద్ద లింగాల వాగు మీద బ్రిడ్జి నిర్మాణం కొరకు నాబార్డు క్రింద 67 లక్షల రూ.లు శాంక్షన్ అయింది. టెండర్లు కూడ పిలిచారు. కాని అనివార్య కారణాల వల్ల ఆ టెండర్లును క్యాన్సిల్ చేశారు.

శ్రీ. మహమ్మద్ ఫరీదుద్దీన్ (జహీరాబాద్): అధ్యక్షా, ఇది మున్సిపల్ మినిస్టర్‌కు సంబంధించినది. నా జహీరాబాద్ పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీ ఉంది. ఆ కాలనీలో ఉన్న ఇళ్లకు విపరీతంగా ట్యాక్స్ పెంచారు. ఈ కాలనీని గత సంవత్సరమే మున్సిపాల్టీ హ్యాండోవర్ చేసుకున్నది. కాని ట్యాక్స్‌ను మాత్రం ఆరు సంవత్సరాల నుండి ఇంపోజ్ చేస్తూ నోటీసులు ఇచ్చారు. ఇది అన్యాయం . ఎప్పటి నుండి హ్యాండోవర్ చేసుకున్నారో అప్పటి నుండే ట్యాక్స్ వసూలు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 10.20

డా. కె. రేవతీపతి(టెక్కలి): అధ్యక్షా, టెక్కలిలో 4 మండలాలున్నాయి. వాటన్నిటికీ కలిపి ఒకే ఒక సబ్ స్టేషన్ ఉంది. వజ్రపుకొత్తూరు, నందిగామం, సంతబొమ్మాళి మండలాలలో 286 గ్రామాలున్నాయి. ఒకే సబ్‌స్టేషన్ మీద వీరంతా ఆధారపడి ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫైలు గవర్నమెంటు వద్ద పెండింగ్‌లో ఉంది. ఇప్పుడు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. త్వరగా దానిని పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాజలింగం(చేర్యాల): అధ్యక్షా, చేర్యాలలో సి.పి. డబ్ల్యు స్కీము క్రింద 1999లో రు. 4 కోట్లు రిలీజ్ అయింది. దానిని వేరే స్కీముకు డైవర్ట్ చేసినట్లున్నారు. సి.పి.డబ్ల్యు కే కేటాయించాలని కోరుతున్నాను.

డా. జి. ఉమ( తెనాలి): తెనాలి పట్టణంలో మధ్యలో ఇరిగేషన్ కెనాల్ పోతుంది. దానికి రీటెయినింగ్ వాల్ లేదు. ప్రమాద పరిస్థితి ఉంది. ఆర్ అండ్ బి శాఖ వారు రీటెయినింగ్ వాల్ నిర్మాణం కోసం కార్యక్రమం చేపట్టి, ప్రమాదాల నుంచి తప్పించాలని కోరుతున్నాను.

శ్రీ వై.జి. శివరామి రెడ్డి: అధ్యక్షా, ఉరవకొండలో హాస్పిటల్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. డాక్టర్స్ లేరు. పోస్టింగ్స్ కూడా ఇవ్వలేదు. చర్య తీసుకోవాలి. ఆర్ అండ్ బి మంత్రి గారిని కోరుతున్నాను. రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందా. త్వరలో బాగు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. శారదాంబ(కల్యాణ్‌దుర్): అధ్యక్షా, అనంతపూరం జిల్లా, కల్యాణ్‌దుర్గ్‌లో ఆడొపిల్లల జూనియర్ కాలేజీ ఉంది. 300 మంది వరకూ అమ్మాయిలు ఉన్నారు. వారికి టాయిలెట్ ఫెసిలిటీస్ లేవు. ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): ఇందుర్తి నియోజక వర్గంలో సి.పి.డబ్ల్యు స్కీము రు. 35 కోట్లతో ఒకటి, బెజ్జంకిలో రు. 16.50 కోట్లతో ఒకటి మంజూరు చేశారు. 3 సంవతరాలయింది. డబ్బు రిలీజ్ అయిన తరువాత డైవర్ట్ అయింది. పేజ్డ్ మేనర్‌లో తీసుకుంటామన్నారు. పంచాయతీరాజ్ మంత్రి గారి దృష్టిలో ఉంది. రెండు సంవత్సరాలకు పెట్టారు. దానిని పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పి. రాజ్యలక్ష్మి(సిర్పూర్): ఇంటర్మీడియెట్ విద్యకు సంబంధించిన విషయం. మంత్రిగారు లేరు. కాగజ్‌నగర్ పట్టణంలో 50 శాతం మంది బాలికలు ఉన్నారు. గర్ల్స్ జూనియర్ కాలేజీ పెట్టాలని మేము కోరడం జరిగింది. కాగజ్‌నగర్‌కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారికి ప్రపోజల్స్ ఇచ్చాము. ఇస్తామన్నారు. తప్పకుండా మంజూరు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. బుద్ధప్రసాద్(అవనిగడ్డ): అధ్యక్షా, నా నియోజక వర్గంలో సముద్ర తీర గ్రామం దర్సిలో బండ్ నిర్మాణం చేశారు. అది శిధిలావస్థలో ఉంది. సముద్ర గట్టు అంటారు. ఇరిగేషన్ మంత్రి గారిని కోరుతున్నాను. దానిని వెంటనే పునఃనిర్మించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ః ఇది ఆర్ అండ్ బికి సంబంధించినది. వికారాబాదు డివిజనులో ఫుడ్ ఫర్ వర్క్‌కు రు. 5 కోట్లు ఇచ్చారు. టెండర్స్ 20 శాతం లెస్ ఆర్ ఎక్సెస్ అని టర్మ్ ఉంది. యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, నా నియోజక వర్గంలో ఎ.పి.ఇ.ఆర్.సి క్రింద జూనియర్ కాలేజీ కావాలి. పిటిషన్ పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః విద్యాశాఖకు సంబంధించినది. ఆముదాల వలస మునిసిపాలిటీలో టీచర్స్ ప్రమోషన్‌లో కొంత డిస్ట్రబెన్స్ ఉండడం వల్ల 48 రోజుల నుంచీ వారు ధర్నా చేస్తున్నారు. సరిచెయ్యండి.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఎం. ధర్మారావు(హనుమకొండ)ః హనుమకొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల చాలా అధ్వాన్న స్థితిలో ఉంది. వెంటనే రు. 2 కోట్లు కేటాయించి, మరమత్తులు చేయించాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ కె. వెంకట రెడ్డిః నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద గల రైతుల సమస్య. నీరు రాక ఇబ్బంది పడుతున్నారు.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీమతి జి. కుతూహలమ్మః ఇది హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినది. వెపంజేరిలో నర్సింగరాయపేటలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కావాలని అడుగుతున్నాము. మంజూరు చెయ్యాలి.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ డి. నాగేందర్ః హెల్త్ మినిస్టర్ గారికి సంబంధించినది. హైదరాబాద్ పాన్ షాప్ అసోసియేషన్ వారు రిప్రజంటేషన్ ఇచ్చారు. మీకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

డా. ఎం. తిప్పేస్వామి(పలమనేరు)ః పలమనేరు నియోజక వర్గంలో 100 సంవత్సరాల క్రితం బ్రిటిష్ కాలంలో కట్టిన హాస్పటల్ ఉంది. చాలా పాతది అయింది. రిపైర్స్ చేయించాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

Report of the Committee on Privileges is deemed to have been presented and adopted.

All the other reports of the Committees are deemed to have been presented.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

**1. 1992,1993** సంవత్సరాలకుగాను ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త /ఉపలోకాయుక్త యొక్క **8**వ మరియు **9**వ ఏకీకృత నివేదికల ప్రతులు

1. A copy in each of 8th and 9th consolidated reports of Lokayukta and Upa-Lokaykta of Andhra Pradesh for the years 1992 and 1993 respectively, as required under Section 12(6) of A.P.Lokayukta and Upa-Lokayukta Act, 1983,

**2. 1998**వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సరస్థ లిమిటెడ్ యొక్క వార్షిక నివేదిక మరి లెక్కల ప్రతి

2. A copy of the Annual Report and Accounts of A. P. State Minorities Finance Corporation Limited for the year 1998, in compliance with Section 619(A) of the Companies Act, 1956,

**3. 8.10.2001**వ తేదీ నుండి ఆరు**(6)** నెలలపాటు నిజాం వైద్య విజాన సంస్థలో సమ్మెలను నిషేధిస్తూ **4.10.2001** తేదీ నాటి ఆరోగ్య, వైదన్య, కుటుంబ సంక్షేమ **(**ఇ-**2)** శాఖవారి జి.ఓ.ఎం .ఎస్.నెం .**376**లోజారీ చేసిన నోటిఫికేషన్ ప్రతి

3. A copy of the Notification issued in G. O. Ms. No.376, Health, Medical & Family Welfare (2), dated 4.10.2001, prohibiting strikes in Nizam's Institute of Medical Sciences for a period of Six months with effect from 8.10.2001, as required under Section 2(2) of A. P. Essential Services Maintenance Act, 1971,

**4. 1983,** ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల **(**ప్రదేశాల క్రమబద్ధీకరణ, క్యాపిటేషన్ రుసుము నిషేధం**)** చట్టాన్ని సవరిస్తూ ఆరోగ్య, వైద్య, కుబుంబ సంక్షేమం **(**ఇ-**2)** శాఖవారి **9.7.2001** తేదీనాటి జి.ఓ.ఎం.ఎస్.నెం .**279**లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రతి

4. A copy of G.O.Ms. No.279, Health, Medical & Family Welfare (E2), dated 9.7.2001, with which an amendment is issued to the A. P. Educational Institution (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983, as required under Section 15(2) of the said Act,

**5. 2000-2001**వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ **41**వ వార్షిక పరిపాలనా నివేదిక ప్రతి

5. A copy of the 41st Annual Administration Report of A. P. State Road Transport Corporation for the year 2000-2001, as required under Section 35(3) of the Road Transport Corporation Act, 1950,

6. A copy in each of the following Reports as required under Clause (2) of Article 151 of the Constitution of India:

ఈ క్రింది నివేదికల ప్రతులు

**1. 2001,** మార్చి **31**వ తేదీతో ముగిసిన సంవత్సరానికి
భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక (సివిల్)

i) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2001(Civil),

**2. 2001,** మార్చి **31**వ తేదీతో ముగిసిన సంవత్సరానికి
భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక (రెవెన్యూ రాబడులు)

ii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2002 (Revenue Receipts), and

**3. 2001,** మార్చి **31**వ తేదీతో ముగిసిన సంవత్సరానికి
భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక (వాణిజ్య)

iii) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2001 (Commercial),

**7. 1987,** ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ మరియు హిందూమత సంస్థలు, దేవాలయాల చట్టం క్రింద జారీచేసిన
కొన్ని నియమాలను కలిగివున్న **1.8.2000**వ తేదీనాటి రెవెన్యూ (దేవాలయాలు-**1**) శాఖవారి
జి.ఓ.ఎం . ఎస్. నెం .**530** ప్రతి

7. A copy of G.O.Ms.No.530, Revenue (Endowments. I), dated 1.8.2000 in which certain Rules issued under A. P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, as required under Sub-Section (2) of Section 153 of the A. P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, and

**8. 1993,** ఆజామాబాద్ పారశ్రామిక ప్రాంత (లీజుల సమాపనము క్రమబద్ధీకరణ)
నియమాలకు జారీచేసిన సవరణలను కలిగియున్నట్టి **20.2.2002**వ తేదీ నాటి పరిశ్రమలు,

వాణిజ్య (ఐ.ఎఫ్.సెల్) శాఖ వారి జి.ఓ.ఎం .ఎస్.నెం .87 ప్రతి

8. A copy of G. O. Ms. No.87, Ind. & Co. (IF. Cell), dated 20.2.2002 with which an amendment to the Azamabad Industrial Area (Termination & Regulation of Leases) Rules, 1993 issued in compliance with Sub-Section (3) of Section 21 of the Azamabad Industrial Area (Termination and Regulation of Lease), Act, 1992.

## కమిటీల నివేదికల సమర్పణ

### 1. విశేషాధికారముల కమిటీ (2000-2002) రెండవ నివేదిక

SRI K. HARISHWAR REDDY, : Madam, I beg to move:

"To present the Second Report of the Committee on Privileges (2000-2002) on separate protocol for Government functions, local bodies and other functions in the State for the Legislators and other V. I. Ps. and that the recommendations contained in the Report be adopted."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the recommendations contained in the Second Report of the Committee on Privileges (2000-2002) on separate protocol for Government functions, local bodies and other functions in the State for the Legislators and other V. I. Ps. Report be adopted."

(Pause)

The recommendations contained in the report were adopted.

### 2. అనుసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ (2000-2002) రెండవ నివేదిక

SRI BOJJAPALLY RAJAIAH,: Madam, I beg to present:

"The Second report of the Committee on Welfare of Scheduled Castes (2000-2002) on the implementation of Rule of Reservation for SCs in Government Offices/Undertakings etc., and on the review of implementation of Developmental Programmes and economic betterment schemes and other welfare activities taken up for the benefit of SCs and other subjects taken up by the Committee ."

MADAM SPEAKER: Report presented.

### 3. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ (2000-2002) మొదటి నివేదిక

SRI N. GOPAL RAO: Madam, I beg to present:

" The First Report of the Committee on Welfare of Scheduled Tribes (2000-2002) be presented to the House."

MADAM SPEAKER: Report presented.

## 4. వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ (2000-2002) మొదటి నివేదిక

SRI K.ATCHANNAIDU: Madam, I beg to present:

"That the First Report of the Committee on Welfare of Backward Classes (2000-2002) on the implementation of Rule of Reservation for Backward Classes in Government Offices/Undertakings etc., and on the review of implementation of Developmental Programmes and economic betterment schemes and other welfare activities taken up for the benefit of Backward Classes and other subjects taken up by the Committee, be presented to the House."

MADAM SPEAKER: Report presented.

## ప్రకటన

## నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు సభా సమక్షంలో ఉంచుట గురించి (జాబితాలో చేర్చబడని)

MADAM SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 146 starred questions and 4 unstarred questions not included in the lists till 30.3.2002 are placed on the Table of the House. **They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnish replies direct to the Members in respect of notices under Rules 74 and 304 which were admitted and sent o them earlier and not included in the agenda.

There is also another announcement.

I am to announce to the House that working lunch has been arranged for the members near lobby of the Assembly building at 1.30 p.m. today, i.e., 30.3.2002. Press is also invited.

Now Tea Break for ten minutes.

(The House then adjourned at 10.28 a.m. for Tea-Break for ten minutes)

---

** Printed as Book No. 5-A, Volume-V

(టీ విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.10.50ని.లకు సమావేశమయినది.)

(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

CHAIRMAN: Statement by Power Minister.

## ఇంధన శాఖామంత్రి స్టేట్‌మెంట్
## రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌కు ముందు గౌరవ సభ్యులు అడిగిన దానికి క్లారిఫికేషన్ ఇస్తామని చెప్పాము. దాని మీద ప్రకటన చేస్తున్నాను.

ప్రధానంగా మనకు ఈ సంవత్సరం గతంలో ఎప్పుడూ లేనంతగా పవర్ డిమాండ్ బాగా పెరగడంతో రోజుకు 160 మిలియన్ యూనిట్స్‌కు డిమాండ్ రీచ్ అవుతున్న విషయం గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. 1994 వ సంవత్సరంలో మనకు ఉన్న పవర్ డిమాండ్ 80 మిలియన్ యూనిట్స్ ఉంటే, అది 2002 నాటికి 160 మిలియన్ యూనిట్స్ అయింది. అయినప్పటికీ పవర్ సప్లయ్‌లో ఎక్కువ అంతరాయం కలుగకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుని, ఎంత వరకూ చెయ్యగలమో అంత వరకూ జాగ్రత్తగా చేసుకుంటూ పోతున్నాము. ముఖ్యంగా పవర్ సప్లయ్ విషయంలో రోజుకు 160 మిలియన్ యూనిట్స్ మనం సప్లయ్ చేస్తుంటే, తమిళనాడులో 130 మిలియన్ యూనిట్స్, కర్నాటకలో 90 మిలియన్ యూనిట్స్, కేరళలో 35 మిలియన్ యూనిట్స్ సప్లయ్ అవుతోంది. ఈ రాష్ట్రంలో మనకు గల గ్రిడ్‌లో ఆ రాష్ట్రాలు కూడా అనుసంధానం కావడం వల్ల వారి వివరాలు చెబుతున్నాను. ఈ నాలుగు రాష్ట్రాలు కూడా గ్రిడ్ ఫ్రీక్వెన్సీని జాగ్రత్తగా మెయిన్‌టెయిన్ చేసుకోవలసిన బాధ్యత ఉమ్మడిగా ఉంది. దాని గురించి చెబుతున్నాను. హయ్యస్ట్ పర్ డే మనం 160 మిలియన్ యూనిట్స్ సప్లయ్ చేస్తున్నామనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మార్చిలో సింహాద్రి ప్రాజెక్టు 700 మిలియన్ యూనిట్స్ వస్తుందని అంచానా వేసుకున్నాము. అయితే గత నెలలో ప్రొడక్షన్‌కు వచ్చినా, కొన్ని మైనర్ డిఫెక్ట్స్ వల్ల ఇంకా ప్రాజెక్టు నిలకడగా పవర్ సప్లయ్ చెయ్యలేకపోవడం వల్ల, అందుబాటులో రాకపోవడం వల్ల అదనంగా ఇబ్బందులు వచ్చిన విషయం తెలియచేస్తున్నాను. అదే విధంగా హైడల్ పవర్ శ్రీశైలంలో 8600 మిలియన్ యూనిట్స్ జూన్‌కి చేసే అవకాశం ఉంటే, ఈ సంవత్సరం 5,700 మిలియన్ యూనిట్స్ చేసే అవకాశం ఉంది. గిత 30 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా వాటర్ ఇన్‌ఫ్లోస్ బాగా తగ్గిన విషయం మనవి చేస్తున్నాను. అయినప్పటికీ ఈ రాష్ట్రంలో రైతాంగానికి 9 గంటల పాటు కరెంటు ఇచ్చే విధంగా ఈస్టర్న్ గ్రిడ్ నుంచి ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ నుంచి కరెంటు కొని సప్లయ్ చేస్తున్నాము. ఉన్న పరిస్థితిని మెరుగుపరచడానికి చంద్రబాబు నాయుడు గారు

సురేష్‌ప్రభు గారితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్.టి.పి.సి ఛైర్మన్‌తో ప్రత్యేకంచి మాట్లాడారు. ఒ.ఎన్.జి.సి ఛైర్మన్‌తో పర్సనల్‌గా మాట్లాడారు. వీలయినంత వరకూ సింహాద్రి ప్రాజెక్టు 700 మిలియన్ యూనిట్స్ పవర్ సప్లయ్ చేసే విధంగా దానిని నియంత్రించాలని వారికి చెప్పడం జరిగింది. సురేష్‌ప్రభుగారిని కోరడం జరిగింది. అన్ని విధాలుగా ఎఫెక్టివ్‌గా మానిటర్ చేసి, పవర్ సప్లయ్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. గ్రిడ్ విషయంలో మినిమం ఫ్రీక్వెన్సీ 50 సైకిల్స్ మనకు ఉండాలి. ముందు చెప్పినట్లు నాలుగు రాష్ట్రాల వారు జాగ్రత్తగా మెయిన్‌టెయిన్ అవుతూ 50 సైకిల్స్ మెయిన్‌టెయిన్ చేస్తే తప్పు కాదు. ఆంధ్రప్రదేశ్‌లో కరెక్ట్‌గా మెయిన్‌టెయిన్ చేస్తున్నా, తమిళనాడు, కేరళ, కర్నాటకలలో ఎక్కువ డ్రా చేస్తే గ్రిడ్ ఫ్రీక్వెన్సీ పడిపోయే ప్రమాదం ఉంది. మాగ్జిమం 47.6 కు వస్తే, కర్నాటక కానీ, తమిళనాడు కానీ మనం కానీ ఎవరయినా సరే వెంటనే పవర్ షెడ్ రిలీఫ్ చెయ్యకపోతే తప్పకుండా గ్రిడ్ కొలాప్స్ అయ్యే పరిస్థితి ఉంటుంది. లాస్ట్ మంత్‌లో 11వ తేదీన టోటల్‌గా గ్రిడ్ కొలాప్స్ అయ్యే పరిస్థితి వచ్చిన విషయం మనకు తెలిసిందే. తరువాత మూడు సార్లు కర్నాటక, తమిళనాడులలో గ్రిడ్ కొలాప్స్ అయింది. మినిట్ టు మినిట్ అబ్జర్వ్ చేసుకుంటూ, మానిటర్ చేస్తుండడం వల్ల మనకు ఆ పరిస్థితి లేకుండా ఉంది. మనకు ఎక్కడా అఫిషియల్‌గా పవర్ కట్ లేదు. ఉద్దేశపూర్వకంగా పవర్‌కట్ లేదు. 160 మిలియన్ యూనిట్స్ డిమాండ్ ఉంటే రోజూ 150 మిలియన్ యూనిట్స్ వరకూ డైరెక్ట్‌గా మీట్ అవుతున్న విషయం గమనించాలి. ఇప్పటికి కూడా 150 మిలియన్ యూనిట్స్‌కు మించి ప్రతి రోజూ మెయిన్‌టెయిన్ చేస్తున్నాము. సింహాద్రి సెటిల్ అయితే, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పవర్ సప్లయ్ చెయ్యవచ్చును. ఈ సభ ద్వారా ఖచ్చితంగా చెబుతున్నాను. వారం, పది రోజులలో చిన్న ఇంటరప్షన్స్ కూడా లేకుండా డే టైంలో కూడా పవర్ సప్లయ్ చెయ్యడానికి అన్ని విధాలుగా అవకాశాలు ఉన్నాయి. సెకెండ్ క్రాప్‌కు కన్‌సంప్షన్ బాగా పెరగడం వల్ల, ఎండల వల్ల డొమెస్టిక్ కన్‌సంప్షన్ బాగా పెరగడం వల్ల టోటల్‌గా వాడకం పెరిగింది. రోజుకు 160 మిలియన్ యూనిట్స్‌కు రీచ్ కావడం వల్ల,ఈ వారం రోజులు గ్రిడ్ కొలాప్స్ కాకుండా మెయిన్‌టెయిన్ చెయ్యడానికి డే టైంలో కొంత ఇంటరప్షన్ కావచ్చును. నైట్ టైంలో 100 పర్సంట్ సప్లయ్ చేస్తున్నాము.

ఉ.11.00

అదే విధంగా రైతులకు ప్రయారిటీ యిచ్చి రోజుకు 9 గంటలు రైతులకు సప్లయ్ యిచ్చేవిధంగా మెయిన్‌టెయిన్ చేస్తామని, ఖచ్చితంగా రెండు ఎస్యూరెన్సులు యిస్తూ వున్నాను. గ్రిడ్ కొలాప్స్ కాకుండా మేనేజ్ చేస్తూ, ఒకేసారి అన్ని ప్రాంతాలలో కాకుండా, ఎక్కడైనా గంట , రెండు గంటలు పవర్ కట్, ఏరియావైజ్ మేనేజ్ చేసి , తప్పనిసరి పరిస్థితుల్లో లోడ్ లీవ్ తీసుకుంటాము తప్ప పవర్ కట్ అఫిషియల్‌గా చేయవలసిన పరిస్థితి మనకు లేదని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా విద్యుత్ లాసెస్‌కు సంబంధించి కాన్‌స్టిట్యుయెన్సీవైజ్ డిటెయిల్స్ కావాలని కోరారు. సభ పూర్తి అయ్యేలోపల సాయంత్రం లోపు డిటెయిల్స్ అందజేస్తామని సభకు తెలియజేస్తూ , సెలవు తీసుకుంటున్నాను.

**డాక్టర్ జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఈరోజు కాంగ్రెస్ పార్టీ పక్షాన వాయిదా తీర్మానం యివ్వడం జరిగింది. మొన్న జరిగినటువంటి విద్యుచ్ఛక్తి డిమాండ్‌పై చర్చలో, ఆ తరువాత జరిగిన పవర్ టారిఫ్ హైక్‌పై చర్చలో, గౌరవ ముఖ్యమంత్రిగారు, అదేమాదిరిగా గౌరవ ఇంధన శాఖా మంత్రిగారు ఇద్దరూ, కేవలం పట్టణాలలలోనే కాదు, రాష్ట్రంలో వున్న అన్ని గ్రామాలలో 24 గంటలు కరెంట్ సరఫరా చేస్తామని చెప్పారు. ఆ మాటలు చెప్పిన తరువాత, పత్రికల్లో దీని గురించి చదువుతున్నాము. పట్టణాల్లో 4 గంటలు కరెంట్ సరఫరా కట్. అధ్యక్షా, తమ ద్వారా అడుగుతున్నాను. మరొక 15 రోజులు గడుస్తే విద్యార్థుల పరీక్షలు పూర్తి అవుతాయి. అదేమాదిరిగా రైతులకు రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ సరఫరా అని చెబుతున్నారు. కానీ వాస్తవంగా తొమ్మిది గంటలు సరఫరా కావడంలేదు. పట్టణ ప్రాంతాలలోని , గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను దృష్టిలో వుంచుకొని , మరొక 15, 20 రోజులపాటు రాత్రిపూట కరెంట్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. పంటలకు సంబంధించి రోజుకు 9 గంటలు కరెంట్ సరఫరా మాట చెబుతున్నారు. అది సత్యదూరమైన మాట అనే విషయం తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా మంత్రిగారు

** As asterisk before the name indicates confirmation by the Member

జనార్ధనరెడ్డిగారు చాలా గొప్పగా , మహబూబ్‌నగర్ జిల్లాలో కరెంట్ సరఫరా చాలా గొప్పగా జరుగుతోందని చెప్పారు. వారు ముఖ్యమంత్రిగారితో కూడా చెప్పించారు. గౌరవమంత్రివర్యులు చెప్పినట్లుగా వాస్తవంగా మహబూబ్‌నగర్ జిల్లాకు 6.7 మిలియన్ యూనిట్స్ విద్యుత్ అవసరం వుండగా, కేవలం 3.54 మిలియన్ యూనిట్స్ మాత్రమే సరఫరా చేస్తున్నారు. అందువల్ల రైతాంగం తాము వేసిన రెండవ పంటను నష్టపోతున్నారు. రెండవ పంట ఎండిపోతోంది. ఈవిధంగా ఫరూఖ్ నగర్ మండలంలో 100 ఎకరాల్లో వేసిన వరి పంట ఎండిపోవడానికి సిద్ధంగా వుంది. వెలిదండ మండలంలో లోవోల్టేజ్‌తో రైతులు బాధపడుతున్నారు. షాద్‌నగర్ రూరల్ ఏరియాస్‌లో విద్యార్థులు, రైతులు బాధపడుతున్న మాట పత్రికల్లో చూడడం జరిగింది. వడ్డేపల్లి మండలంలో కరెంట్ సమస్య తీవ్రంగా వుంది. కోసిగి ప్రాంతంలో నెల రోజుల్లో 58 ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్ధం అయినాయి. రు. 45 లక్షల విలువైన పంట నష్టం వాటిల్లింది. 460 మోటర్స్ కాలిపోవడం జరిగింది. ఒకే ఒక గ్రామం భోగారంలో 158 మోటర్స్ కాలిపోయిన విషయం తమ ద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. జిల్లాకు చెందిన మరొక మంత్రి చంద్రశేఖర్ గారు రైతులు చాలా చోట్ల ధర్నాలు చేస్తూ వుంటే '' రైతులు కావాలని ధర్నాలకు దిగరు. వారం, పది రోజులు యిబ్బందులను ఎదుర్కుంటేనే వారు ధర్నాలకు దిగుతారు'' అని ఒప్పుకోవడం జరిగింది. మహబూబ్‌నగర్ రూరల్‌లో కరెంట్ దీపాలు లోవోల్టేజ్ వల్ల గుడ్డి దీపాలకంటే అధ్వాన్నంగా వెలుగుతున్నాయి. ఇవన్నీ మనం పత్రికల్లో ప్రతిదినం చూస్తున్నాము. నారాయణ్‌పేట్ మండలంలో , పొందూరు మండలంలో, మిగతా చాలా చోట్ల లో వోల్టేజ్ సమస్య వుంది. వనపర్తి రూరల్‌లో ఆర్‌డబ్ల్యుయస్ డిపార్ట్‌మెంట్ మోటర్స్ లో వోల్టేజ్ సమస్య వల్ల కాలిపోతున్నాయి. వెంకటాపూర్, కాశీనగర్, అంకూర్ మొదలైన చోట్ల మోటర్స్ కాలిపోయాయి. ఈనాడు ఉట్కూర్ మండల్, ధన్వాడ మండల్స్‌లో రైతన్నలు జాతీయ రహదారిపై భారీగా రాస్తా రోకోలు చేయడం మనం పత్రికల్లో చూస్తున్నాము. అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా యిదే పరిస్థితి వుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో పరిస్థితి చాలా బాగుందని చెప్పినందువల్ల యివన్నీ చెప్పవలసి వచ్చింది. దయచేసి వచ్చే 15, 20 రోజులు పట్టణాల్లో కానీ, గ్రామాల్లో కాని విద్యార్థులను దృష్టిలో వుంచుకొని కరెంట్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. రైతులకు రోజుకు కనీసం 9 గంటలు మనం కరెంట్ సరఫరా చేయగలుగుతే పంట యింటికి వస్తుంది. సభను తప్పు దోవ పట్టించకుండా ఆచరణలో, వాస్తవంగా విద్యుత్ సరఫరా సక్రమంగా వుండే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ 47 . 6 సైకిల్స్ వుంటే సరిపోతుంది అని చెప్పారు. 47. 6 సైకిల్స్ అనేది మేగ్జిమం ఆర్ మినిమం ? లేక వారు తప్పు చెప్పారా? నాకు అర్థం కావడంలేదు. నాకు తెలిసినంతవరకు 50 సైకిల్స్ వుండాలి. 47.6 సైకిల్స్ యిప్పుడు వుందని అంటున్నారు. 50 సైకిల్స్ కావాలంటే మనకు 2000 మెగావాట్లు కరెంట్ తక్కువ వుంది. 2000 మెగావాట్లు అడిషనల్‌గా లోడ్ చేస్తే తప్ప , లైన్స్‌లో యాడ్ చేస్తే తప్ప 50 సైకిల్స్ చేయలేము. సైకిల్స్ తక్కువ వుంటే గ్రిడ్ ఫెయిల్ అయ్యే అవకాశం వుంది. సబ్ స్టేషన్స్ ఫెయిల్ అయ్యే అవకాశం వుంది. 2000 మెగావాట్ల విద్యుత్తును ఎక్కడి నుండి కొనాలని ప్లాన్ చేస్తున్నారు? ఎట్లా కొంటారో చెప్పండి. నా నియోజకవర్గం సిటీ ఏరియా. కానీ వున్నట్లుండి రూరల్ ఏరియా అన్నారు. ఈనాడు మా దగ్గర హయత్‌నగర్ మండలంలోని గ్రామాల్లో మంచినీరు యివ్వలేకపోతున్నారు. ఇన్ని సంవత్సరాలుగా సిటీ ఏరియాలో వున్న దాన్ని రూరల్ ఏరియాగా కన్వర్ట్ చేసి కరెంట్ కోత విధించడంలో మీ వుద్దేశం ఏమిటి? ఆటోనగర్‌లో కూడా రెగ్యులర్ సప్లయ్ యివ్వకుండా, యిర్రెగ్యులర్ సప్లయ్ యిస్తున్నారు. ప్రకటిత కట్ ఒక రకంగా, అప్రకటిత కట్ మరొక రకంగా వుంటోంది. గ్రిడ్ మీ కంట్రోల్‌లో వుందా, లేదా? లేకపోతే చెప్పండి. ఇంతకుముందు కూడా నేను చెప్పాను. రైతులకు సంబంధించి సరియైన ఫ్రీక్వెన్సీ సరియైన ఫ్లో రాకపోవడం వల్ల , అనేక మోటర్లు కాలిపోతున్నాయి. హైదరాబాదు సిటీలో లో వోల్టేజ్, హై వోల్టేజ్‌ల వల్ల మొత్తం కాలనీస్‌వారీగానే ఫ్రిజ్‌లు, టివిలు కాలిపోతున్నాయి. మీరు ఏదయినా కాంపెన్‌జేషన్ యిచ్చే పద్ధతి పెడతారేమో,చెప్పండి. ఆయా ప్రాంతాలలోని ఆఫీసర్లను బాధ్యులుగా చేయండి. అప్పుడు ఎటువంటి సమస్య వుండదు. రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు బదనాం అవుతారో, తగు చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవమంత్రివర్యులు సుబ్బారాయుడు గారికి ధన్యవాదాలు చెబుతున్నాను, ఎందుకంటే వారు అఫిషియల్ కట్ లేదని చెప్పారు. విద్యుత్‌ను అఫిషియల్‌గా కట్ చేయడంలేదని చెప్పారు. నాయనా, అన్‌అఫిషియల్ కట్ వుంది మహాప్రభూ. మా జిల్లా మంత్రిగారు యిక్కడే వున్నారు. ఉమామాధవరెడ్డిగారి నియోజకవర్గంలోని చౌటుప్పల్‌తో సహా, నార్కెట్‌పల్లి దాకా రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు కరెంట్ వుండడంలేదు. విద్యార్థుల చదువు నాశనం అవుతోంది. ఒక్క విషయం క్లారిఫై చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు చూశారో, లేదో కాని నిన్న ఒక విషయం పత్రికల్లో చూశాము. ట్రాన్స్‌కో అధికారులు ఒక మాట చెప్పారు. డిమాండ్ కంటే 11 మిలియన్ యూనిట్స్ విద్యుత్ తక్కువ వుందని, అందువల్ల కరెంట్ కట్ అనివార్యమని వారు చెబుతున్నారు. అఫిషియల్‌గా కరెంట్ కట్ చేయము అని చెబుతారు. మంత్రిగారికి మంచి వాక్చాతుర్యం వుంది. మీ వాక్చాతుర్యంతో మమ్ములను ఎందుకు చంపుతారు? దయచేసి వాస్తవాలు చెప్పండి. మిత్రులు చిన్నారెడ్డిగారు చెప్పారు, నా పరిస్థితీ అదే. మీరు యిస్తున్న 9 గంటల విద్యుత్ సరఫరా రెండు స్పెల్స్‌లో వస్తోంది. ఓవర్‌లోడ్ కారణంగా రెండు స్పెల్స్‌లో యిస్తున్నామని చెబుతున్నారు. ఇందువల్ల రైతులు సరి అయిన పద్ధతుల్లో వాడుకోలేకపోతున్నారు. 15 రోజులు ఆదుకుంటే రైతులు అంతో, యింతో బైటపడతారు. విద్యార్థులు పరీక్షల పోరాటంలో వున్నారు. వారికి కూడా యిందువల్ల లాభం జరుగుతుంది. ఈ రెండింటిని మనసులో పెట్టుకుంటారా, లేదా మంత్రిగారు? విద్యార్థులు లోవోల్టేజ్, కరెంట్ కట్, రెండింటి వల్ల నష్టపోతున్నారు. మీ ల్యాప్ టాప్ పెద్దది. మీరు అన్నీ చూడగలరు. పరిస్థితులను గమనించి రెగ్యులరైజ్ చేస్తారా, లేదా? 15 రోజులపాటు రైతులను ఆదుకుంటారో, లేదో చెప్పండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్ధిపేట): అధ్యక్షా, విద్యుత్ సరఫరాకు సంబంధించి నేను గతంలో కూడా చాలాసార్లు చెప్పాను. ప్రభుత్వం చెబుతున్నది ఒకటి, క్రింద గ్రౌండ్ లెవెల్‌లో జరుగుతున్నది మరొకటిగా వుంది. ప్రభుత్వం చెప్పే విషయానికి, క్రింద లెవెల్‌లో జరిగే దానికి ఎక్కడా పొంతనలేకుండా వుంది. సాంకేతికపరమైన కారణాలు కానివ్వండి, గ్రిడ్ ఫెయిల్యూర్ కానీయండి, కారణాలు ఏవయినప్పటికీ , విద్యుత్ యిబ్బందితోపాటు మంచినీటికి కూడా యిబ్బంది కలుగుతోంది. నష్టపోయిన పంటలకు సంబంధించి ఫోటో ఐటమ్స్ యిదే అసెంబ్లీలో చూపించాము. 10, 15 రోజులు కరెంట్ సక్రమంగా యిస్తే పంట చేతికి వస్తుంది. లిఫ్ట్ ద్వారా వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. వారి పరిస్థితి చాలా దారుణంగా వుంది. మంత్రిగారు సభను సంతృప్తిపరిచే విధంగా కాకుండా, రాష్ట్రంలోని ప్రజలను సంతృప్తిపరిచే విధంగా , అవసరమైతే ఎక్కడినుండయినా కరెంట్‌ను కొనుగోలు చేసి అయినా సరే, 15, 20 రోజులపాటు రైతులను ఆదుకుంటే మంచిది. ఎంతచెప్పినా సమర్థించుకునే ప్రయత్నంలో ప్రభుత్వం వుంది తప్ప , వాస్తవంగా విద్యుత్ సరఫరాను మెరుగుపర్చడానికి సరియగు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా సరే భేషజాలకు పోకుండా , మొత్తం రాష్ట్ర ప్రజల సమస్య కాబట్టి పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా కరెంట్‌పై వ్యవసాయం చేసే ప్రాంతాలలో చాలా కేయాస్ వుంది. మంచి నీటికి యిబ్బంది వుంది. ఇప్పటికైనా అదనంగా విద్యుత్‌ను కొనుగోలు చేసి, రైతాంగానికి, చదువుకునే పిల్లలకు, మంచినీటి యిబ్బందులను అనుభవిస్తున్న ప్రజలకు మేలు చేయడానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.11. 10

చైర్మన్: ఎక్కువ క్లారిఫికేషన్స్ అనుమతించబడవు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల): గౌరవమంత్రిగారు ప్రభుత్వపరంగా చేపట్టిన చర్యలను గురించి చెప్పారు, బాగుంది. రాష్ట్రంలోని రైతాంగానికి రోజుకు 9 గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఎప్పుడూ 9 గంటలు సరఫరా జరగడంలేదు. 6 గంటలు సరఫరాను రాత్రి కాంపెన్‌జేట్ చేస్తామన్నారు. రాత్రి సరిగా వస్తుందో, రాదో గమనించినవారు లేరు. దానికితోడు విద్యార్థులకు ఒకటవ తరగతి మొదలుకొని, ఉన్నత విద్యవరకు పరీక్షలు జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఒకవైపు ప్రకటిత కోత, మరొకవైపు అప్రకటిత కోత వల్ల భావి భారత పౌరులైన విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. రైతాంగానికి ఉదయం కరెంట్ కోత పెట్టి రాత్రిపూట యిస్తామని అంటున్నారు. విద్యార్థులకు

రాత్రిపూట కోత పెట్టి ఉదయం కాంపెన్‌జేట్ చేస్తారా? 26 వ తేదీ నాడు ఈ సమస్యను గురించి యావత్ ఆంధ్ర రాష్ట్రంలో చర్చ చేయడమే కాకుండా , స్వయంగా గౌరవ మంత్రివర్యులు సుబ్బారాయుడు దృష్టికి ఈ విషయం నేను తీసుకువెళ్లాను. జగిత్యాలలో ప్రకటిత కోత పెట్టడంవల్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్న విషయం వారి దృష్టికి తీసుకువస్తే, విద్యార్థుల పరీక్షల దృష్ట్యా కోతలేకుండా చేస్తామని అన్నారు. మంత్రిగారు వుండడంవల్లనేమో 27వ తేదీనాడు సరఫరా బాగానే వుంది. 28వ తేదీనాడు మొత్తంవ నేషనల్ హైవే 16 లో జగిత్యాలలో ఆరు గంటలపాటు ధర్నా చేస్తే మొత్తం జాతీయ రహదారిలో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. రైతాంగానికి రోజుకు 9 గంటలు, అలాగే విద్యార్థులకు రాత్రివేళలలో అంతరాయం లేకుండా సాయంత్రం ఆరు గంటలనుండి ఉదయం ఆరు గంటల వరకు కరెంట్ యిస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. జీరో అవర్‌లో అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను రూల్ 63 క్రింద యిచ్చారు. తమరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను రిజెక్ట్ చేస్తూ క్లారిఫికేషన్ కొరకు అవకాశం యిస్తామన్నారు. మంత్రిగారు క్లారిఫికేషన్ యిచ్చారు. వారి పార్టీ తరఫున ఒకరు సప్లిమెంటరీ అడుగుతే there is a meaning. But this cannot be converted into a debate. Any way, we are going to have a debate on Appropriation Bill. He can speak at that time.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, రాత్రిపూట అంతరాయం లేకుండా కరెంట్ యిస్తామని చెప్పమనండి.

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్): అధ్యక్షా, నేను దీనికి సంబంధించి చర్చకు తయారుగాలేను. చిన్నారెడ్డిగారు, జీవన్‌రెడ్డిగారు, నర్సింహయ్యగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. రైతుల యొక్క యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని వచ్చే 15 రోజులు కరెంట్ యివ్వవలసిన అవసరం వుంది. అప్పటికి కొంతవరకు కోతలు అయిపోతాయి. ప్రభుత్వం కమిట్ అయింది కనుక ఆ రకంగా అందించవలసిన అవసరం వుంది. పిల్లలకు కూడా పరీక్షల సమయం . సిటీలలో కూడా కరెంట్ వుండడం లేదు. నిజామాబాద్ పట్టణంలో రోజూ ఉదయం 5.30 గంటలనుండి 8. 00 గంటలవరకు కరెంట్ వుండడం లేదు. దానివల్ల pumping of water from Ali Sagar Reservoir has become very difficult for the past one week. గత వారం రోజులుగా నిజామాబాదు వాసులు మంచినీటి ఎద్దడిలో వున్నారు. బోధన్‌లోని పవర్ ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్‌కు సంబంధించి , వాటర్ పంపింగ్ కెపాసిటీ సరిపోకపోవడంవల్ల మోటర్స్ కాలిపోతున్నాయి. అందువల్ల బోధన్ పట్టణంలో మంచినీటి ఎద్దడి వుంది. బోధన్, నిజామాబాద్ పట్టణాలలోని నీటి ఎద్దడిని తగ్గించడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఉదయంపూట 6 గంటలనుండి 8 గంటలవరకు నిజామాబాద్ పట్టణంలో కరెంట్ కట్ లేకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. అఫిషియల్ కట్ టైమ్ వేరుగా పెట్టండి. నీటి ఎద్దడికి పరిష్కార మార్గం చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు, ఇంద్రసేనారెడ్డిగారు, లక్ష్మయ్యగారు, చంద్రశేఖరరావుగారు, శ్రీనివాస్‌గారు నా క్లారిఫికేషన్‌కు వివరణ అడిగారు. ముఖ్యంగా గౌరవసభ్యులందరూ కోరింది రైతులకు 9 గంటలు కరెంట్ యివ్వాలని, విద్యార్థులకు రాత్రిపూట కరెంట్ కోత లేకుండా చూడాలని. డ్రింకింగ్ వాటర్ గురించి కూడా వారు అడిగారు. గౌరవముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు , రైతులకు తప్పకుండా రోజుకు తొమ్మిది గంటలు కరెంట్‌ను రెండు స్పెల్స్‌లో సప్లయ్ చేయాలని నిశ్చయంతో వున్నారు. నైట్ సప్లయ్ నూటికి నూరుపాళ్లు చేయాలని, డ్రింకింగ్ వాటర్ విషయంలో అవసరమైతే ఎమర్జన్సీ లైన్స్ వేసి డ్రింకింగ్ వాటర్ సప్లయ్‌కి యిబ్బందిలేకుండా చేయాలని ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా ఆదేశించడం జరిగింది. మీరు కోరినవి నూటికి నూరు పాళ్లు యింప్లిమెంట్ చేయడానికి చిత్తశుద్ధితో మేము కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. మీరు కోరిన వాటికి సంబంధించి ప్రభుత్వం తరఫున ప్రయత్నాలను తెలియజేస్తున్నాను. గ్యాస్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు స్వయంగా గ్యాస్ అథారిటీతో మాట్లాడారు. మనకు వచ్చే గ్యాస్ కాకుండా 15 శాతం అదనంగా , ముఖ్యమంత్రిగారు స్వయంగా మాట్లాడడం వల్ల , వారు యిస్తున్నారు. దీనివల్ల కరెంట్‌ను అదనంగా జనరేట్ చేయడానికి

అవకాశం వుంటుంది.  ఈస్టన్ రీజియన్ నుండి , ముఖ్యమంత్రిగారు స్వయంగా మాట్లాడడం వల్ల  50  మెగావాట్ల విద్యుత్ అదనంగా వస్తుంది.  అదేవిధంగా మాచ్ఖండ్ నుండి , ప్రత్యేకంగా మాట్లాడడం వల్ల, 50 మెగావాట్లు వస్తుంది.  యన్టిపిసి విషయంలో చైర్మన్తో, సురేష్ప్రభుతో స్వయగా మాట్లాడడంవల్ల దానికి వచ్చిన ప్రాబ్లమ్స్ను సార్ట్అవుట్ చేయగలిగాము. ఇమీడియేట్గా పవర్ను జనరేట్ చేసే విధంగా సాంకేతికపరంగా ఢిల్లీనుండి టెక్నీషియన్స్ను పంపించవలసిందిగా మన సియం రిక్వెస్ట్ చేయడం, అదేవిధంగా వారు పంపడంవల్ల  , అక్కడినుండి 100 మెగావాట్ల విద్యుత్ వస్తున్న విషయం గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.  జీవన్రెడ్డిగారు నాతో పర్సనల్గా మాట్లాడారు.  వారు చెప్పిన ఏరియాను మా యస్ఇ గారు యిన్స్పెక్ట్ చేశారు.  ఆ జిల్లాలో బాగా గాలులు వీచడంవల్ల ఒకరోజు 120 స్థంభాలు విరగ్గా , వాటిని రిస్టోర్ చేసే సమయంలో , ఆ జిల్లాలో కొద్దిగా అంతరాయం వచ్చిన విషయం నిజం .  ప్రాక్టికల్గా వున్న పరిస్థితిని తెలియజేస్తున్నాను.  జీవన్రెడ్డిగారికి ఆ విషయం చెప్పడానికి ప్రయత్నం చేశాను.  వారు దొరకని విషయం తెలియజేస్తున్నాను.  గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు గ్యాప్ విషయం అడిగారు .  సింహాద్రి పవర్ స్టేషన్ను సురేష్ప్రభు ఓపెన్ చేశారు. దానివల్ల అడిషనల్గా 10 మిలియన్ యూనిట్స్ పవర్ వస్తుందని అనుకున్నాము.  కానీ ఆ రకంగా రాకపోవడంవల్ల  కొంత యిబ్బంది వస్తోంది.  150 మిలియన్ యూనిట్స్ విద్యుత్ ఎవైలబుల్గా వుంది. ఇబ్బంది ఏమీ లేదు.

ఉ.11.20

ఫ్రీక్వెన్సీ గురించి అడగడం జరిగింది.  50సైకిల్స్    ఫ్రీక్వెన్సి ఉంటే కరెక్టుగా ఉంటుందని క్లారిఫికేషన్లో కూడా చెప్పాను.   47. ఫ్రీక్వెన్సీ  మినిమమ్ ఉండాలి.  ఈ రోజు నాలుగు రాష్ట్రాలకు కలిపి ఉంది.  గ్రిడ్ ఫ్రీక్వెన్సీ విషయంలో మన రాష్ట్రం ఒక్క చేతిలో లేదు. పదకొండవ తేదిన ఒకే ఒక్క రోజున గ్రిడ్ కొలాప్స్ అయింది.  కర్నాటకలో, తమిళనాడులో మూడు సార్లు గ్రిడ్ కొలాప్స్ అయింది. మనం జాగ్రత్తగా ఉండడం వల్ల గ్రిడ్ కొలాప్స్ కాకుండా మేనేజ్ చేస్తున్నాము.  గౌరవ సభ్యులు నైట్ టైమ్ పవర్ కట్ లేకుండా చూడమని అన్నారు.  వందశాతం దానిని ఇంప్లిమెంట్ చేస్తాము.  స్టూడెంట్సుకు పవర్కట్ లేకుండా చేస్తాము.  అగ్రికల్చర్కు పది, పదిహేను రోజుల వరకు తొమ్మిది గంటలు పవర్ సప్లై ఏ విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నాము. యుద్ధం జరిగితే ఆర్మీ ఏ విధంగా కార్యక్రమాలు నిర్వహించి, దేశాన్ని కాపాడడానికి చర్యలు తీసుకుంటుందో ఆ విధంగా రైతులను కాపాడడానికి , పవర్ సప్లై చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ  ముందుకు వెళతామని అస్యూరెన్సు ఇస్తున్నాను.  నైట్ టైమ్ పవర్ కట్ లేకుండా చేస్తాము.  రైతులకు రెండు స్పెల్స్లో తొమ్మిది గంటలు కరెంటు సప్లై చెస్తామని, ఈ పదిహేను రోజులు చిన్న అంతరాయం లేకుండా  చేస్తామని, ఆ విధంగా ముందుకు వెళతామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.   దీనికి మీరు అందరూ సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ః నిజామాబాద్ పట్టణంలో 6-8 గంటలు కరెంట్ ఉండకపోవడం వల్ల వాటర్ పంపింగ్ ప్రాబ్లం అవుతుంది.

శ్రీ కె.సుబ్బారాయుడుః శ్రీనివాస్గారు మీతో పర్సనల్గా మాట్లాడుతాను.  మా గ్రిడ్ డైరెక్టరుతో మాట్లాడడం జరిగింది. ఆ రోజు క్లారిఫై చేశాము. ఇంకా డౌట్ ఉంటే మరొక్కసారి క్లారిఫై చేసి మీకు చెబుతాను.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి(కమలాపురం): రైతులకు తొమ్మిది గంటలు రెండు స్పెల్స్‌లో కరెంటు ఇస్తామని అంటున్నారు. ఒక ఫీడర్‌కు ఒకసారి, ఇంకొక ఫీడర్‌కు ఒక మారు ఇస్తామంటున్నారు. తొమ్మిది గంటలు నిరంతరాయంగా కట్ లేకుండా ఇస్తారా, లేదా? గతంలో ఈ ప్రక్క మీరే ఉన్నారు. ఆరోజు పదమూడు గంటలు అంటే 15 గంటలు లేదా 18 గంటలు కావాలని అడిగారు. అప్పుడు రెండు ఫీడర్సు లేవు. ఒకటే ఫీడర్ ఉండేది. అప్పుడు ఆవిధంగా అడిగారు. ఇప్పుడు రెండు ఫీడర్సు ఉన్నా తొమ్మిది గంటలే ఇస్తామంటున్నారు. రెండు ఫీడర్లు ఉన్నాయి కాబట్టి ఈచ్ ఫీడర్‌లో తొమ్మిది గంటలు ఇస్తారా?

శ్రీ పి. గోవర్థన్ రెడ్డి: వన్ ఇంపార్టెంట్ పాయింట్ మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. అగ్రికల్చర్‌కు మూడు గంటలు కూడా కరెంట్ రావడం లేదు. రాత్రిపూట కరెంటు లేదు. రెండు గంటలు ఉదయం, రాత్రిపూట ఒక గంట కరెంటు వస్తుంది. అందువల్ల పొలాలు ఎండిపోతున్నాయి. మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలో పరిస్థితి హారిబుల్‌గా ఉంది. తొమ్మిది గంటలు కాకుండా కనీసం ఆరు గంటలైన ప్రతిదినం ఇస్తారా? పైర్లు అన్నీ ఎండిపోతున్నాయి.( సభకు పేపర్ చూపించారు.)

(అంతరాయం)

శ్రీ ఆర్.పాపారావు: అధ్యక్షా, వేములవాడ గుడి తాలుకూ వాటర్ సప్లైకి సంబంధించి సెపరేట్ ఎలక్ట్రిక్ లైన్ వేయవలసిన అవసరం ఉంది. సెపరేట్ ఫీడర్ వేసినట్లయితే అన్ ఇంటరప్టెడ్ వాటర్ సప్లై ఉంటుంది. ఈ విషయంలో మంత్రిగారు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో పవర్ కమిటీ ఛైర్మన్‌గా ఎమ్.ఎల్.ఎ.లను వేశారు. మా దగ్గర కోపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ పని చేస్తుంది. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఉన్నాను. కొత్త ఫీడర్ లైన్ టెంపుల్‌కు సంబంధించి వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు: డైరెక్టర్స్ విషయంలో అన్ని రకాలుగా చర్య తీసుకుంటాము. మైసూరా రెడ్డిగారు మాట్లాడుతూ తొమ్మిది గంటలు సింగిల్ స్పెల్‌లో ఇవ్వాలని కోరడం జరిగింది. తొమ్మిది గంటలు రెండు స్పెల్స్‌లో ఖచ్చితంగా చెప్పాను. ఆరు గంటలు ఒకసారి, మూడు గంటలు ఒకసారి ఇస్తామని క్లారిఫికేషన్సులో కూడా చెప్పాను. మొట్టమొదటి సారిగా పవర్ ఉన్న స్టేషన్సు ను ఇంప్రూవ్ చేసుకోవాలని చూస్తున్నాము. వాటి గురించి 400 కెవి సబ్ స్టేషన్సును , 133 సబ్‌స్టేషన్సును ఏర్పాటు చేయాలని చూస్తున్నాము. నెక్స్ట్ ఇయర్‌కి ఆ విషయంలో అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తాము. ఎబి గ్రూపులలో కొన్ని ప్రాంతాలలో అక్కడున్న పరిస్థితులలో ఎస్‌సిలను లోకల్‌గా మేనేజ్ చేసుకోమని చెప్పడం జరిగింది. గోవర్థన్ రెడ్డిగారు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మూడు గంటలు కూడా పవర్ సరిగా సప్లై కావడం లేదన్నారు. నల్గొండ జిల్లాలో పవర్ లేకుంటే 7.78 మిలియన్ల పవర్ సప్లై చేస్తున్న విషయం గురించి గోవర్థన్ రెడ్డిగారు తెలుసుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు కర్నాటకలో ఆరు గంటలు కూడా పవర్ సప్లై లేదు. రాజకీయంగా పోకూడదు. ఉన్న విషయాలలో రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తుంది. దానికి మీరు కూడా సహకరించాలి. ఈ వారం రోజులలో ఉన్న సోర్సులన్నిటిని జనరేట్ చేసి కరెంటు సప్లై చేయడానికి , అన్ని రకాలుగా ప్రభుత్వ పరంగా, ట్రాన్స్‌కో పరంగా సహాయం అందచేస్తామని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

CHAIRMAN: The statements to be made under Rule 74 and Rule 304 are deemed to have been made.

# ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## 1. పదహారవ విడత జన్మభూమిలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. ఆవాసాలు మరియు గ్రామల కొరకు చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలను గురించి

**SRI Y. RAMAKRISHNUDU:** Chairman sir, the 16th round of Janmabhoomi was held in the State from 2nd to 11th January, 2002. Large number of proposals for execution of community works has been received in the gramsabhas held during the 16th round. Guidelines have been issued to sanction such proposals under the normal schemes of the Government including SGRY, Decentralised Planning and Food for Work.

In addition to the funds available under the normal schemes and programmes implemented by various government departments and local bodies for execution of community works at the district level, government have decided to release funds under Decentalised Planning and Janmabhoomi.

Rs.75 crores in shape of cash and 1.99 lakh MT of food grain under Food for Work programme valued at Rs.112.50 crores have been allocated under Decentralised Planning to the districts. 40% of the cost of the works will be met in shape of cash and the balance 60% will be met in the shape of food grain giving preference to labour intensive and drought proofing works like checkdams, rock filling dams and water harvesting structures. 30% of the above funds will have to be compulsorily used for creation of assets in SC, ST localities without insisting on people's contributions from them.

Rs.102.90 crore have been allocated at the rate of Rs.35 lakhs for each Assembly Constituency as cash component under Janmabhoomi, out of which Rs.12 lakhs will have to be compulsorily used for works in SC, ST localities without insisting on people's contributions and Rs.23 lakhs will be utilized in non SC/ST localities along with people's contributions of atleast 30% of the cost of the work. In addition to Rs.35 lakhs released in shape of cash, food grains allotted to the districts under Food for Work programme will be dovetailed towards the wage component for the works sanctioned under Janmabhoomi. Guidelines have been issued for receiving people's contribution upto 15th March, 2002.

The total government share required in municipal areas will be shared equally by the municipality/corporation out of the funds available with them with the government share in cash of Rs.35 lakhs allocated for each Assembly Constituency. Wherever municipal share is not forthcoming, the total government share in cash of Rs.35 lakhs allocated per Assembly Constituency will be utilized to match the people's contributions received without linking to food grains under Food for Work programme.

There is no people's contribution stipulated for works in SC, ST localities. However, people's contributions forthcoming in SC, ST localities will be preferred giving priorities to those localities giving higher percentages of people's contributions. Similarly, in non-SC/ST localities, priority will be given to such of the habitations/wards, wherever people's contributions are received more than the prescribed percentage of 30% in the descending order for sanction of works.

## 2. శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం నియోజకవర్గంలోని హీంమండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గురించి

**DR. N. JANARDHAN REDDY:** Chairman sir,

1. There is one Primary Health Centre functioning at Subulai Colony of Hiramandalam in Pathapatnam constituency. Presently it is in a rented building. The site for construction of

Primary Health Centre building was alienated and handed over to Medical and Health Department on 26.11.1991.

2. The Government has received proposal for construction of a new Primary Health Centre building at Hiramandalam in Srikakulam district at a cost of Rs.18.00 lakhs. The construction of Primary Health Centre will be taken up according to budget availability.

3. There is no proposal to upgrade the Primary Health Centre, Hiramandalam to a 30 bedded institution as a 30 bedded Community Health Centre at Pathapatnam is already functioning as a Referral Institution in Pathapatnam Assembly Constituency.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1. ప్రభుత్వం స్వాధీనంలోని పిల్లలను అర్హతలేని వ్యక్తులకు దత్తతకు ఇచ్చుట గురించి

**SMT. S. SARASWATHI:** The Government has acted in a prompt and systematic manner since April, 2001 to streamline the procedure of adoption, duly protecting the child reights and ensuring her/ his welfare and to penalise the guilty. As per the rules issued under A.P. Orphanages and other Charitable Homes (Supervision and Control Act, 1956) it has been made mandatory to register every abandoned child with the Project Director, DW & CDA, at the District. The department rescued 226 children. The Government has given paper notification in leading Newspapers including announcements in Doordharshan / Cable T.V. Network, beat of Tom Tom in Thanda areas in order to restore back these children to their biological parents. 18 children have been restored successfully. 15 Mentally Retorted and Physically Handicapped Children and 9 Grownup children are given to NGO's running recognized Orphanages, 177 children were found free for adoption. 38 are processed for Inter-country adoption. Out of balance 139, 117 children have been placed for in-country. For balance 22 children there are 211 pending applications which are being processed expeditiously.

As per the Supreme Court judgement in order to encourage the in-country adoptions Government decided to place rescued children for in-country adoption on priority. The selection of adoptive parents is done after proper Home Study. As per G.O.Ms.No.16 the Government will do the follow up of each and every child in adoption for six years till the child is admitted in primary school.

The State Government decided to process cases of 42 children for inter-country adoption through Guild of Service, Hyderabad. Since No Objection Certificate was already issued to them by Central Adoption Resource Agency. Subsequently, four cases were withdrawn. Cases of 36 children have been filed. As against these cases of 32 children the court has pronounced the court orders, the guardianship certificate has been issued for 29 children. 13 children have left the country. 16 children with guardianship certificates have not left the country. In five cases the department has filed revision petition in the Hon'ble High Court. One case was dismissed and other four cases are pending in High Court.

**Procedure for adoption:**

- Firstly, prospective adoptive parents should register themselves with Project Director, District Women and Child Development agency, Department of Women Development & Child Development. (These offices are located at all 23 District Head Quarters) or in Adoption Cell, Directorate of Women Development & Child Welfare Department, Amirpet, Hyderabad.
- The prospective adoptive parents should submit the original documents related to their health, financial and social status along with the application form.
- The concerned officer / Extension Officer, office of the Project Director, District Women Development and Child Welfare Agency, Women Development & Child Welfare Department, will conduct a home study of the prospective adoptive parents.
- Directorate of Women Development & Child Welfare Department will match the baby to the prospective adoptive parents meeting the description, if any desired by the parents.

- After selection by prospective adoptive parents a child is shown.
- Once a successful matching has been done and if parents are willing to take the baby in Foster Care, on producing Rs.100/- bond agreement, baby will be given to the prospective adoptive parents immediately.
- Subsequently, the prospective adoptive parents file the petition in Family Court for obtaining the necessary orders under Hindu Adoption & Maintenance Act, 1956 or Guardian & Wards Act, 1890.

## 2. రాష్ట్రంలో ఇ-సేవా కేంద్రాలను నెలకొల్పుట గురించి

SRI B. GOPALA KRISHNA REDDY: The Government of Andhra Pradesh has taken up several key initiatives in the area of e-Governance with a view to take the benefit of Information Technology to the common man. E-Seva, one of the e-governance initiatives, offers a wide spectrum of citizen-friendly services to facilitate the citizen of getting several services of Government at a single point and thus avoid the botheration of running around various departments for such services. E-Seva ensures a one-stop venue for services of various state and central government departments in an efficent, reliable, transparent and integrated manner on a sustained basis through a chain of computerized Integrated Citizen Service Centres (ICSCs). These services to the citizen are available not only through ICSCs but al through Internet @ www.esevaonline.com.

e-Seva, a new paradigm in Citizen Services, provides online transaction processing of payments, issue of certificates, pemits & licenses and many other services. It covers various departments like AP TRANSCO, BSNL, HMWS&SB, Regional Passport Office, MCH, APSRTC, Registration & Stamps, Commercial Taxes, Small Savings, Transport, Tourism and Medical & Health of both State Government and Central Government.

**The Salient Features of e-Seva:**

- Real time online transactions
- Operates from 9 AM to 7 PM on all working days and is open on Sundays and Second Saturdays also from 9 AM to 3 Pm
- Electronic queuing system
- All services at any counter at any place in the city

**Service Centres**

There are 17 e-Seva centres spread across twin cities with 129 counters @ 8 to 10 for each centre. Twenty services pertaining to 8 departments are made available through e-Seva at present. As of now, 12,000 citizens approximately are utilizing the services of e-Seva everyday. Each transaction is taking approximately 1 ½ to 2 minutes and the maximum waiting time during peak hours is 20 to 25 minutes. Since inception (25.8.2001) upto 20.3.2002, 7,15,398 transactions have taken place and the revenue collected is Rs.85, 33,10,591-00. Thus, e-Seva collected 40% of the total demand of APCPDCL and 37% of total demand of HMWS&SB.

It is proposed to extend the e-Seva facilities to 3 more centres in the twin cities and 12 centres in Rangareddy District. Above Centres will be operational very soon.

**Extension to Districts**

For replication of e-Seva in all the Municipalities in the State, a draft Request for Proposal (RFP) was prepared and approved by the Government and the plan of action decided upon is to expand the e-Seva services to all the 117 Municipalities in the state in two phases over two financial years. In the first phase it is proposed to extend the e-Seva facility to 56 Municipalities including Municipal Corporations, Selection grade, Spl. Grade, First Grade Municipalities covering a populatioin of more than 80% of the total municipal population.

In all 146 centres having 1460 counters will be established in the first phase of 56 Municipalities. The Joint Collectors will be the nodal officers at the District level and at the Municipal level the Commissioner, Municipal Corporation / Municipal Council will be directly responsible for the establishment and smooth functioning of the e-Seva centres. Following are the District wise number of Municipalities and households proposed to be covered along with the number of proposed centres:

| Division | Dists. Covered | No. Of Municipalities | Total No. of Households | No. Of Municipalities | No. Of Households | No. Of Centres |
|---|---|---|---|---|---|---|
| I | Srikakulam, Vijayanagaram, Visakhapatnam | 12 | 318981 | 6 | 239352 | 17 |
| II | East Godavari, West Godavari, Krishna | 23 | 584417 | 11 | 473144 | 30 |
| III | Guntur, Prakasam, Nellore | 17 | 409090 | 7 | 292685 | 19 |
| IV | Chittoor,Cuddapah Anantapur, Kurnool | 18 | 464037 | 13 | 394242 | 32 |
| V | Khammam, Warangal, Karimnagar, Adilabad | 18 | 410920 | 6 | 262782 | 16 |
| VI | Mahbubnagar, Medak, Nalgonda, | 28 | 612174 | 13 | 440895 | 32 |
| | **TOTAL** | 116 | 2799619 | 56 | 2103100 | 146 |

Following are the services made available under e-Seva at present:

**Payment of Utility Bills**

- Electricity bills
- Water and sewerage bills

- Telephone bills
- Property Tax

**Certificates**

- Registration of births / deaths
- Issue of birth / death certificates

**Permits / Licenses (available at Banjara Hills Centre)**

- Change of address of a vehicle owner
- Transfer of ownership of a vehicle
- Issue of learners' licenses
- Issue / renewal of driving licenses (non-transport vehicles)
- Registration of new vehicles

**Information (available at Banjara Hills Centre and also over Internet0**

- Transport Department Procedures

**Reservation**
- Reservation of APSRTC bus tickets
- Reservation of water tanker

**Other Services**
- Sale of passport application forms
- Receipt of passport applications
- Receipt of applications for new telephone connections
- Sale of non-judicial stamps
- Commercial Taxes (A2 Returns)

**Internet Services**
- Internet-enabled electronic payments
- Downloading of forms and Government Orders
- Filing of applications on the web
- Receipt of complaints or requests in connection with citizen services

B2C Services (available at Vijaya Nagar Colony Centre)

- Collection of Mutual Fund applications
- Transfer of shares

New Services:

In the pipeline:

1. Tata Teleservices by the end of February, 2002

At discussion stage:

1. Railway reservation
2. Sale of Indira Vikas Patras
3. Renewal of Drug licenses
4. Online reservation of darshan tickets of Lord Venkateswara at Tirumala
5. Additional services of BSNL like new telephone connection, Phone plus facility, Caller Line Identification Presentation (CLIP) Transfer of phone.
6. Reservation of cinema tickets

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2002, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.7/2002)

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (నెం.2)

**(ఎల్.ఎ.బిల్లు నెం.8/2002)**

**SRI Y. RAMAKRISHNUDU:** Chairman sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2002(L.A.Bill No.7 of 2002)."

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2002 9L.A.Bill No.8 of 2002)."

**CHAIRMAN:** Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2002(L.A.Bill No.7 of 2002)."

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2002 (L.A.Bill No.8 of 2002)."

(PAUSE)

The motion was carried and the Bills were introduced.

**SRI Y. RAMAKRISHNUDU:** Chairman sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriate Bill, 2002 be taken into consideration."

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2002 be taken into consideration."

**CHAIRMAN:** Motion moved. The discussion on the two bills will be taken up together.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, మీకు, ప్రతిపక్ష లీడర్‌గారికి ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ప్రభుత్వం వారు అప్రాప్రియేషన్ బిల్ ఇంట్రడ్యూస్ చేయడంలో ఒక వినూత్న పద్ధతిని ఏర్పాటు చేశారు. ఇదంతా హై డ్రామాలాగ ఉంది. కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉంది కాబట్టి హౌస్‌లో పెట్టడం జరిగింది.

ఉ.11.30

వాస్తవంగా ఇది ప్రజల దగ్గరకు పోయి, వర్కు షాపు పెట్టి, పబ్లిక్ ఒపీనియన్ తీసుకుని ఫిస్కల్ ఫ్రేం వర్కు గురించి డిస్కస్ చేశాక చేయాలి. ఇది మొదట, జనవరి 30వ తేదీన ఫైనాన్సు డిపార్టుమెంటు నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ గారు అందరు జిల్లా కలెక్టర్లను

ఆదేశించి, అక్కడ వారు పబ్లిక్ మీటింగ్సు పెట్టి, వర్కుషాపులు పెట్టి, పబ్లిక్ ఒపీనియన్ తీసుకున్నాక, బడ్జెటు సెషను మొదలయ్యే ముందు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన శాసనసభ్యులందరికీ ఒక కాపీని కూడా ఇవ్వలేదు. ప్రజలలో మేధావులు, విద్యార్థులు, గృహిణులు, కార్మికులు, శ్రామికులు, రైతులు వారందరి అభిప్రాయాలను తీసుకోవడంలో మాకు అభ్యంతరం లేదు. తీసుకున్నాక ప్రజాప్రతినిధులమైన మాకు ఒక కాపీ ఇవ్వకుండా చర్చకు, పిలవకుండా చేయడం శాసనసభ్యులను కించపరచే పద్ధతిగా ఉంది. ఇందుకు మేము ఆక్షేపణ చెబుతున్నాం. దీనికి ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉంది.

మొదట ,విజన్ 2020 అని పెట్టారు. దాదాపు జనవరి 1999లో విజన్ 2020 పెట్టాక అప్పటి నుంచి ఇప్పటి వరకూ చూస్తే, ఈ విజన్‌లో Visibility developing is poor. విజిబిలిటీ తక్కువ కనబడుతోంది. ఎందుకంటే this Vision 2020 is mainly aimed for tremendous opportunity to achieve prosperity well-being and high quality of life. To achieve this goal, A.P. economy will have to stimulate - to grow 9 to 10 per cent a year on an average in real terms whereas the GSDP during first five years of the Vision 95 to 2000 worked out to 5.5 per cent only on annual growth. After 99 the Vision 2020 విజువలైజ్ చేసినట్లు 9 నుంచి 10 శాతం కూడా గ్రోత్ లేదు. విజన్ 2020 ప్రాక్టికల్‌గా ఫెయిలయిందని చెప్పాలి. దానిమీద ఆధారపడి చేసిన కార్యక్రమాల గురించి ఒక విధంగా చెప్పాలంటే ప్రభుత్వం కూడా స్పందించలేకపోతోంది. ఆ యొక్క ప్రభుత్వం యొక్క పరిపాలన స్వచ్ఛంగా ఉందా లేదా, ప్రజలు సంతుష్టులయ్యారా లేదా అని చెప్పడానికి దాని పెర్‌క్యాపిటా ఇన్‌కం చాలా ఇంపార్టెంటు. Per capita income means growth as per the expected standards of Vision 2020. ఆ ప్రకారం చూస్తే, ఇప్పుడు పెర్‌క్యాపిటా ఇన్‌కం ఏ మాత్రం పెరగలేదు. విజన్ 2020లో ఒక భాగంగా , Old wine new bottle లాగా జన్మభూమి కార్యక్రమాలు 1997లో పెట్టారు. అందులో 16 రౌండ్సు జన్మభూమి ప్రోగ్రామ్సు చేశారు. ఈ జన్మభూమి మెయిన్ కాన్‌సెప్ట్ ఏమిటంటే కోర్ ఏరియాస్‌లో, కమ్యూనిటీ వర్క్సు, ప్రైమరీ ఎడ్యుకేషన్, ఎన్‌వైరన్‌మెంటల్ కన్సర్వేషన్, రెస్పాన్సివ్ గవర్నెన్స్. ఈ 16 రౌండ్సు జన్మభూమిలో ప్రజలు విద్యార్థుల కొరకు అడిషనల్ క్లాస్‌రూమ్సు పాఠశాలలకు కావాలని కోరారు. బాయిస్ అండ్ గరల్స్ కంబైండ్ గా ఉన్నచోట బాత్రూమ్సు, కాంపౌండ్ వాల్సు కావాలన్నారు. టీచరు పోస్టులు ఖాళీగా ఉన్న చోట్ల ఫిలప్ చేయాలన్నారు.

ఇక కౌన్సిలింగ్ సిస్టం చాలా బాధాకరంగా ఉంది. ఈ కౌన్సిలింగ్ సిస్టంలో టీచర్సు యూనియన్సును ఇన్‌వాల్వు చేశారు. అది చాలా అసంప్రదాయక విధానం. ఒక జడ్‌పిలో సిఇఓను, డిఇఓను, జడ్‌పి ఛైర్మన్ ఈ ముగ్గుర్ని టీచర్సు పోస్టులు ఫిలప్ చేయడానికి, ట్రాన్స్‌ఫర్స్ చేయడానికి వేసి, 7 – 8 రికగ్నయిజ్డ్ టీచర్సు యూనియన్సు నుండి ఇద్దరు ముగ్గురు టీచర్సును కూడా ఇన్‌వాల్వు చేయడం వల్ల అది ఫిష్ మార్కెట్‌లాగా తయారైంది. వీళ్లు 15–20 మంది కౌన్సిలింగ్ చేసే వాళ్ల మీద పడి నియరెస్ట్ పోస్టులు కావాలనే తప్ప రిమోట్ ఏరియాస్‌కు, ట్రైబల్ ఏరియాస్‌కు, వీకర్ సెక్షన్సున్న ఏరియాలకు వెళ్లే ఆలోచన లేకుండా, ఆ ప్రాంతాల గురించి పట్టించుకోకుండా టీచర్సు యూనియన్సు అధికారులను సరైన పద్ధతిలో పనిచేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నారు. దానిలో ప్రజాప్రతినిధులను కన్‌సల్ట్ చేయకపోవడం ఘోరమైన తప్పు. ప్రభుత్వం ఆ విధంగా చేస్తున్నందుకు దానిపై బాధ్యత వహించాల్సివస్తుంది. వాళ్ల పరిస్థితి ఏమిటంటే ట్రైబల్ ఏరియాస్‌లో, రిమోట్ ఏరియాస్‌లో టీచరు పోస్టులు ఫిలప్ కావడం లేదు. అక్కడ పోస్టింగ్ చేసినా వారుండటం లేదు. ఈ మధ్య 'మా ఊరికి రండి' అనే కార్యక్రమం టీచర్సు మీద, ఎన్‌జీఓల మీద చేపట్టడం జరుగుతోంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో పోస్టింగ్సు చేసి వుంటే ఈ కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం ఉండేది కాదు. కాబట్టి ఆ పద్ధతికి స్వస్తి చెప్పాలని కోరుతున్నాను.

ఈ జన్మభూమిలో ఓల్డ్ ఏజ్‌డ్ పెన్షన్సు, విడో పెన్షన్సు, ఇండివిడ్యువల్ హౌస్ పట్టా సర్టిఫికెట్సు, కిర్సనాయిలు కూపన్సు, న్యూ రేషన్‌కార్డ్సు మొదలైనవి ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. దీనిని ఏ రకంగానూ విచారించడం లేదు. విడో పెన్షన్సు, ఓల్డ్ ఏజ్ పెన్షన్సుల కొరకు ఉదయం నుంచి సాయంత్రం 5–6 గంటల వరకూ వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆపి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసం, జన్మభూమి సక్సెస్ కావడం కోసం చేసిన పద్ధతి. దయచేసి దీనిని పునరాలోచించి, ఇటువంటి పద్ధతికి స్వస్తి చెబితే బాగుంటుంది.

ప్రైమరీ హెల్త్ సెంటర్సులో బిల్డింగ్సులేవు, పేరామెడికల్ స్టాఫ్ లేరు, డాక్టర్సున్నా పనిచేయడం లేదు. మందులుండటం లేదు. ఎక్స్‌ట్రా ఫెసిలిటీస్ కావాలంటే ఆ పరిస్థితి ఉండటం లేదు. దయచేసి వీటిని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వం వారు ' క్లీన్ అండ్ గ్రీన్' ప్రోగ్రాం పెట్టారు. ప్రతి సెప్టెంబరు 10వ తేదీన, ప్రతి శనివారం అని 1998లో దీనిని ఇంట్రడ్యూస్ చేశారు. Major areas of water supply, sanitation, tree plantation, health awareness ఇంతవరకూ 40 రౌండ్సు ఈ క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాము జరిగింది. కాని ప్రతి శనివారం క్లీన్ ఎవరు చేస్తున్నారు? గ్రీన్ ఎక్కడవుతోందో దేవుడికే తెలియాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

ఈ మధ్య ల్యాండ్, వాటర్, ట్రీస్ హౌస్ కమిటీలో దీనిని చర్చించడం జరిగింది. ఇందులో 2 శాతం ఎక్స్‌ట్రా బడ్జెటు కాకున్నా కనీసం ఉన్న దానిలోనైనా 2 శాతం చెట్లు పెట్టడానికి, ఎఫారెస్టేషనుకు, ఆఫీసు ప్రెమిసెస్‌లోను, స్కూల్సు కాలేజెస్ ప్రెమిసెస్‌లోను, సెక్రటేరియట్ ప్రెమిసెస్ లోను, ఇంకా ఇతర గవర్నమెంట్ ఆఫీసుల్లోనూ ఎక్కడైతే అధికారులు ఇన్‌వాల్వు అయివుంటారో అక్కడ, ప్రభుత్వం ఇన్‌వాల్వు అయిన చోట చెట్లు పెట్టడానికి ఉన్న బడ్జెటులోనే 2 శాతం ప్రావిజన్ పెట్టాలని, అది కూడా వరల్డు బ్యాంకు నుంచి గాని, నాబార్డు నుంచి గాని, ఆర్ అండ్ బి నుంచి గాని పెట్టాలని చర్చించాం. కాని దురదృష్టవశాత్తు చెట్ల గురించి ఎవరూ ఆలోచించడం లేదు. దీనిని గురించి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను మంత్రి గారు, పంచాయతీరాజ్ మంత్రి గారు, రెవెన్యూ మంత్రి గారు, ఇంకా ఫారెస్టు మంత్రి గారు ఉన్న కమిటీలో చెబితే, వాళ్లు అయ్యా, మేము చెబుతున్నాం, ఫైనాన్సు డిపార్టుమెంటు వాళ్లు వినడం లేదు, అంటే, ఫైనాన్సు డిపార్టుమెంటు అంటే అది వేరే గవర్నమెంటా? లేక గవర్నమంట్ ఆఫ్ ఇండియానా? వాళ్లు చెప్పేది వినరా? నలుగురు బాధ్యత కలిగిన మంత్రుల కమిటీ చెప్పేక కూడా 2 శాతం కాకున్నా కనీసం 1 శాతం అయినా పెట్టకపోతే కొత్త చెట్లు ఎట్లా వస్తాయి? లక్షల చెట్లు పెడుతున్నామని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు హెలికాప్టరులో పోయి లక్ష చెట్లు పెట్టిన సందర్భాలున్నాయి. ఎన్నిచెట్లు పెట్టామని కాదు, ఎన్ని బ్రతుకుతున్నాయి? ఎంత గ్రీనరీ డెవలప్ చేశాము? వీటిని గురించి ఆలోచించాలి. చెట్లు చాలా మంది పెట్టారు. ది గ్రేట్ అక్బర్. అశోకా ది గ్రేట్. వారు చెట్లు పెట్టారు.

చెట్లు పెట్టాక ఫారెస్టు కటింగ్ చేస్తున్నారు మెర్సిలెస్‌గా. ఇలా చేస్తే డ్రింకింగ్ వాటర్ తో బాటు ఇరిగేషను వాటర్‌కుకూడా ప్రాబ్లెంవచ్చే పరిస్థితి వస్తుంది. కాబట్టి చెట్లు పెంచే కార్యక్రమాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. తగిన బడ్జెటు కేటాయింపు లేకుండా కేవలం ప్రజల గేలరీ కన్సంప్షన్ కోసం, ప్రజలు వింటున్నారు కదా అని, అమాయకులను చేసి, సత్యదూరమైన మాటలు చెప్పి, ప్రాక్టికల్‌గా ఏమీ చేయకుండా ఉండటం మంచిది కాదు. ప్రభుత్వం దయచేసి 2 శాతం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో చెట్లు పెట్టడం కొరకు వరల్డు బ్యాంకు రోడ్సు, నాబార్డు రోడ్సు, ఆర్ అండ్ బి రోడ్సు, చిన్న చిన్న రోడ్సు, ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో పెట్టడం అవసరమని మీ ద్వారా మనవి చేస్తున్నాను.
ఉ 11 . 40

దీనికి ఎలాంటి ప్రావిజన్ లేదు . క్లీన్ చేస్తున్నాము అంటున్నారు . సీనియర్ ఐఏఎస్ అధికారులు గానీ, సీనియర్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ గానీ, చీపుర్లు పట్టుకుని వుడ్చాల్సిన అవసరం లేదు . పనిచేయించడం గొప్పగానీ, పనిచేయించడం చేతకాని వాళ్లు, క్లియర్ మేనేజిరియల్ కెపాసిటీ అంటే పనిచేయించడం తప్ప పనిచేయడం కాదు . ఆ రకంగా చేయాలంటే, ఎన్ని దేశాలు వూడుస్తాము ? ఎన్ని రాష్ట్రాలు వూడుస్తాము . పనిచేయించే పద్ధతి నేర్చుకోవాలి .

జిల్లా కలక్టర్లను, మంత్రులను ఇన్‌వాల్వ్ చేయించి కుంచె పట్టుకుని బిల్డింగుకు సున్నం వేసినట్లు ఫోటో తీయడానికి చేసే కార్యాక్రమాలు గా ఇవి ఉంటాయి తప్ప, చిత్తశుద్ధి లేదు . ప్రజలకు ఆదర్శవంతంగా చేసే కార్యక్రమాలు కొన్ని ఉంటాయి . దయచేసి ఆ విధంగా చేయాలి . వారానికి ఒకసారి, 15 రోజులకు ఒకసారి క్లీన్‌చేసి, మిగతారోజులు అన్‌క్లీన్‌చేసి , పట్టించుకోకుండా, క్లీన్ అండ్ గ్రీన్ చిత్తశుద్ధి ఆచరించే విధానంలో ఉండాలి . ఆ విధంగా ఒక మంచి పద్ధతిలో ముందుకు తీసుకుపోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . సెక్రటేరియట్ చూచినపుడు, కారిడార్స్ కానివ్వండి, లేకుంటే మూలల్లో , డార్క్ ఏరియాలలో ఎంతో అవాంఛనీయమైన పరిస్థితి ఉంది . అక్కడ నుండి గవర్నెన్స్ ఇస్తున్నా రు, సీనియర్ సెక్రటరీలు ఉంటున్నారు, మంత్రులు ఉంటున్నారు, ముఖ్యమంత్రి ఉంటారు . అసెంబ్లీ ప్రిమిసెస్ చూస్తే, మీటింగ్స్ జరిగేప్పుడు మెయిన్‌టెయిన్ చేస్తారు . నార్మల్‌కోర్సులో చూస్తే దానిసంగతి కనిపిస్తుంది . దీనికి తగిన బడ్జెట్ లేదు . బడ్జెట్ లేకుండా, డబ్బు ఖర్చుకాకుండా ప్రజల మీద ఇంప్రెషన్ చేయడానికి, ఎట్రాక్టివ్ స్కీములు పెట్టాలనే ఆలోచన తప్ప , ప్రభుత్వం పేరులో మార్చడం తప్ప ఏమీలేదు . గతంలో చెట్లుపెట్టే కార్యక్రమం సంజయ్‌గాంధీగారు కూడా చేశారు . పేర్లు మార్చడం తప్ప కొత్తదనం ఏమీలేదని మీద్వారా మనవిచేస్తున్నాను . అదేవిధంగా నీరు మీరు అనే కార్యక్రమం ఏప్రిల్ 2000 సంవత్సరంలో పెట్టారు . దానికి పేరు మార్చడం జరిగింది . నాకు తెలిసినంతవరకు తెలంగాణాలో గాని, మిగతా ప్రాంతాలలో గానీ కోస్తా ఆంధ్రలో గానీ రాయలసీమలో గానీ ఈ కార్యక్రమం గురించి చరిత్ర చెబుతోంది, వందల వేల సంవత్సరాల నుండి చెరువులు త్రవ్వే కార్యక్రమం, మట్టి తీసే కార్యక్రమం, గట్టు మరమ్మతు, కొత్తచెరువు త్రవ్వకం వీటన్నింటికీ కొత్తపేరు పెట్టారు తప్ప ఇంకొకటి కాదు . మెయిన్ ఆబ్జక్ట్ ఏమిటంటే, ( టు అబ్జెక్ట్ ) గ్రౌండ్‌వాటర్ ఇంప్రూవ్ చేయాలని, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుండి చాలా డిపార్ట్‌మెంట్స్ ఇందులో ఇన్‌వాల్వ్ అయివున్నాయి . వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ వాటర్‌షెడ్ ప్రోగ్రాం ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఆర్‌డిఏకు సంబంధం ఉంది . పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి చెరువులు, ఇరిగేషన్‌కు సంబంధించి ఉన్న నాలుగయిదు శాఖల మధ్య కో ఆర్డినేషన్ లేదు . వాటర్ షెడ్ మేనేజ్‌మెంటు వారు పిలిస్తే వారు రారు . వాళ్లు పిలిచింది కూడా తెలియదు . అదేవిధంగా కానిస్టిట్యుయెన్సీ లెవెల్లో ఎంఎల్‌ఏను ఛైర్మన్ చేశారు . ఆయనకు ఛైర్మన్ అని తెలియడంలేదు . తెలిసినా మీటింగ్ పెడితే వాళ్లు రావడంలేదు . వచ్చినా ప్రతిపాదనలు ఇవ్వడంలేదు . ఇచ్చినా వారి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ప్రతిపాదనలు పెట్టుకుంటున్నారు . ఈ నీరు మీరు కార్యక్రమం ఇంప్లిమెంట్ చేసే ఏజెన్సీ దీనికి సమాధానం ఇవ్వడంలేదు . కంట్రాక్టులు చేసుకుని, ఎన్‌జివోలు చేసుకుని, వారు తయారుచేసే కార్యక్రమం తప్ప ప్రజాప్రతినిధుల కాన్‌సెప్ట్ తీసుకోరు . వాళ్ల సలహా తీసుకోరు ప్రజలను విచారించరు . పంచాయతీరాజ్ చెరువులు గానీ, మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ చెరువులు గానీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఎఫారెస్టేషన్, వన సంరక్షణ సమితులను , వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ అందరినీ ఒకే అంబరిల్లా క్రిందకు తెచ్చి నీటి కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉంది . ఇవన్నీ చేస్తున్నామని చెప్పేదాని కోసం తప్ప , ప్రభుత్వం అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము అని అంటున్నారు . వారు ఇచ్చిన స్టాటిస్టిక్స్ ప్రకారం 80 శాతం నీరు ఈనాడు సముద్రంలో కలుస్తున్నది . దీనికి ఎటువంటి కార్యక్రమాలు చేయాలి, ఏ విధంగా ఆపడానికి , సద్వినియోగం చేయడానికి, ఆనకట్టలు కట్టడానికి, చెక్‌డ్యాంలు కట్టడానికి చెరువులు నింపుకుని వాటర్ టేబుల్ పెంచుకోడానికి ఎటువంటి కార్యక్రమాలు చేయడంలేదు . దానికి సరైనవిధంగా డబ్బు ఎలొకేట్ చేయాలి . ఈ కార్యక్రమం మంచిదే అయినా మనం పెట్టిన కార్యక్రమం కాదు . ప్రభుత్వం చేస్తున్న కొత్త కార్యక్రమం కాదు . పేరు మార్చడం తప్ప డీ సిల్టేషన్ కార్యక్రమం క్రింద చెరువులు చేస్తున్నారు . ప్రభుత్వం ఇచ్చే ప్రొక్‌లైనర్లు సరైన సమయంలో ఇవ్వకపోవడం వలన, ఏప్రిల్ చివర గానీ మే నెలలో గాని ఇవ్వడం వలన జూన్ నుండి వర్షాలు ప్రారంభమై మేము ఇచ్చాము, వాడుకోలేదు అనడానికి తప్పించి , చిత్తశుద్ధి ఉంటే ఫిబ్రవరి నుండి ప్రొక్ లైనర్లను ఇవ్వకపోవడం వలన, రైతులు ట్రాక్టర్లు పెట్టుకుని స్వంత ఖర్చులతో తీసుకుని పోతున్నారు . మెట్టప్రాంతాలయిన తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో డీ సిల్టేషన్ మంచి కార్యక్రమం . దీనిని మే ము వ్యతిరేకించడంలేదు . దీనికి ప్రభుత్వం అవసరమైన డబ్బు పెట్టడంలేదు . ప్రాధాన్యత ఇవ్వడంలేదు . దీని గురించి ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను . జిల్లాస్థాయిలో, పబ్లిక్, రైతులు ఇన్‌వాల్వ్ చేయాల్సిన అవసరం ఉంది . వారి సలహా

తీసుకోవలసిన అవసరం ఉంది . 80 శాతం వాటర్ వేస్ట్ అవుతోంది . కృష్ణా రివర్‌కు సంబంధించి 100 శాతం వాటర్ యుటిలైజ్ చేశామని మీ స్టాటిస్టిక్స్ చెబుతున్నాయి . గోదావరి జలాలు 50 శాతం కూడా యుటిలైజ్ కావడంలేదు . గోదావరి, కృష్ణా పెండింగ్ ప్రాజెక్టులు ఎస్ ఆర్ ఎస్ పి సెకండ్ ఫేజ్, ఫ్లడ్ ఫ్లో కెనాల్, వంశధార సెకండ్ ఫేజ్, పోలవరం, ఇచ్చంపల్లి, దుమ్మగూడెం, దేవాదుల, జంజావతి, పెన్నా రివర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టు, కృష్ణా నది క్రింద తెలుగుగంగ, ఎస్ ఆర్ బిసి, ఎస్ ఎల్ బిసి,, వెలిగొండ, పులిచింతల, వీటన్నింటిపై ప్రభుత్వం స్పందించవలసి ఉంది . నామమాత్రంగా ఏ మాత్రం లేకుండా డబ్బు పెట్టినట్లు పెడుతున్నారు . బడ్జెట్ సెషన్ వస్తే దీనికి బడ్జెట్ ఎలాట్ చేసినట్లు చేస్తున్నారు , చివరకు యుటిలైజ్ కావడంలేదు . దయచేసి మేజర్ ఇరిగే షన్ గానీ , మైనర్ ఇరిగేషన్ గాని మంత్రివర్యులపై ఎలాంటి ఆక్షేపణ లేదు . మంత్రు మారినంత మాత్రాన ప్రాజెక్టులు వస్తాయని అనుకోను . మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి చిత్తశుద్ధి ఉందనే భావిస్తున్నాను . గతంలో వున్న వెం కటేశ్వర రావుగారికి కూడా తెలుసు . నాలుగయిదు జిల్లాలు నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ లకు ఎస్ ఆర్ ఎస్పి సెకండ్ స్టేజి ఫ్లడ్ ఫ్లో కెనాల్ పని ప్రారంభించకపోవడం వలన ఇబ్బందికరంగా ఉంది . ప్రత్యేక తెలంగాణా కావాలని, రాష్ట్రానికి డిసింటిగ్రేట్ చేయాలనే ఆలోచన ఎవరికీ ఉండకపోవచ్చు . కాని కంప్లయింట్‌గా ఉన్న చోట్ల గ్రీవెన్స్ ఉన్నచోట దానిని దూరం చేయాల్సిన బాధ్యత ఉంటుంది . తండ్రికి నలుగురు కొడుకులు ఉంటే ఒకరికి అన్యాయం జరుగుతుంటే తండ్రిబాధ్యత అన్యాయం ఎవరికి జరుగుతుంది, అన్యాయానిన దూరం చేయాల్సిన అవసరం ఉంది . ఈ ప్రాంతంలో 40, 50 సంవత్సరాల నుండి అన్యాయానికి గురి అవుతున్నాము . మెట్టప్రాంతాలకు వ్యవసాయం సరిగా లేదు . ఎలక్ట్రిసిటీ సప్లయి సరిగా లేదు . నీటి సదుపాయాలు సరిగా లేదని ప్రతిసారి చెబుతున్నాము . పరిస్థితి ఎంత దూరం వచ్చిందంటే మీరు చేస్తారా మమ్ములను చేసుకోమంటారా అనేవరకు వచ్చింది . ఇటువంటి పరిస్థితి కలుగకుండా చూడాల్సిన బాధ్యత మీకు ఉంది . దీనికి ఇంకా డబ్బు ఎక్కువగా కేటాయించవలసి ఉంది . సీనియర్ మంత్రిగా మిమ్ములను ఎంచుకోవడం జరిగిందంటే మాటి మాటికి ముఖ్యమంత్రి గారిని విచారించి, ఎవరిని ఏమిచేయాలనే విషయానికి కాదు . స్వంత నిర్ణయాలు తీసుకుంటారనే విశ్వాసంతో పెట్టారు . నిర్ణయం తీసుకుంటే ఎవరన్నా ఏమనుకుంటారు అని బాధపడే కంటే, మేము కూడా బాధ పడుతున్నాము అనే పరిస్థితిగా ఆలోచించాలి . కాబట్టి పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి వాటర్ పూర్తిస్థాయిలో యుటిలైజ్ చేసుకునే విధంగా శ్రద్ధ వహించి అవసరం వస్తే రెండు మూడు రోజులు మీటింగ్ పెడతామని అన్నారు . మళ్లీ మీటింగ్ పెట్టి దీనికి తగినచర్యలు తీసుకోండి . ఉ.11.50

అదే విధంగా పెన్నా రివర్ క్రింద కాని, కృష్ణా రివర్ క్రింద కాని, పెండింగ్ ప్రాజక్ట్‌లు వున్నాయి. ఈ రాష్ట్రంలో 37 నదులు వున్నాయి. మన రాష్ట్రం 'స్టేట్ ఆఫ్ రివర్స్' అని పిలవబడుతోంది. ఆ రివర్స్‌లోని వాటర్‌ను వేస్ట్‌గా పోనీయకుండా చూడవలసిన ధర్మం మన పైన వుంది. దాని గురించి ఏ విధంగా చేస్తారు, ఎంత డబ్బు ఎలొకేట్ చేసారు, ఎంత ఖర్చు చేస్తారు అనే స్టాటస్టిక్స్ లోకి నేను పోవడం లేదు. ఆ స్టాటిస్టిక్స్ మీ దగ్గర వుంటాయి. ఎంత బడ్జెట్ కేటాయించారు, ఎంత వాడుతున్నారు అనేది విమర్శగా కాకుండా, ఒక సూచనను చేయాలనే సదుద్దేశ్యంతో నేను చెబుతున్నాను.

ఇప్పుడు మీరు కేటాయించిన డబ్బు ఏ మాత్రం సరిపోదు. ఈ లెక్కల ప్రకారం చూస్తే, ఇంకొక 15, 20 సంవత్సరాలలోనైనా వాటిని పూర్తి చేస్తారనే విశ్వాసం కలగడం లేదు. ఈ ప్రాజక్ట్‌లకు ఇనీషియేషన్ తీసుకుని, సక్రమమైన కార్యక్రమాలు చేస్తారనే విశ్వాసంతో వున్నాను. మా విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చూడవలసిన అవసరం వుంది. మన రాష్ట్రం యొక్క ఎకానమీ 75 నుంచి 80 శాతం వ్యవసాయం మీద ఆధారపడి వుంది. మన రూరల్ ఎకానమీ మన రాష్ట్రం యొక్క ఎకానమీని డిసైడ్ చేస్తుంది. రూరల్ ఏరియాలలో అగ్రికల్చర్ మీద ఆధారపడిన పాప్యులేషన్ 75% వుంది. వారి గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది.

(బెల్)

ఇండస్ట్రీస్ గురించి చూసినట్లయితే, డిస్ట్రిక్ లెవెల్‌లో ఇండస్ట్రీస్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసారు. ఇవి కేవలం నామమాత్రంగా, కలెక్షన్ సెంటర్స్‌గా మిగిలిపోయాయి. ఎవరైనా కష్టపడి ప్రైవేటుగా సిమెంట్ ఇండస్ట్రీని కాని, స్పిన్నింగ్ ఫాక్టరీని కాని, జిన్నింగ్ ఫాక్టరీని కాని, రైస్ మిల్స్ కాని పెట్టుకుంటే, పర్సంటేజ్ తీసుకుని స్టాంప్ వేసి ఇవ్వడానికి పనికొస్తున్నాయి తప్ప, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ సరిగా ఫంక్షన్ కావడం లేదు. ఇండియా సిమెంట్స్ లాంటి పెద్ద ఇండస్ట్రీలకు రు.200 కోట్లు కన్‌సెషన్స్ ఇచ్చే విధంగా పనిచేస్తున్నాయి తప్ప మరొకటి కాదు. విజన్–2020 క్రింద ఆగ్రో బేస్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ ఇండస్ట్రీ కాని, బల్క్ డ్రగ్స్, ఫార్మాసూటికల్ ఇండస్ట్రీ ఇన్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ కాని, టెక్స్‌టైల్స్ అండ్ లెదర్ ఇండస్ట్రీ కాని, ఫైనాన్స్ అండ్ ఇన్‌సూరెన్స్ ఇండస్ట్రీ కాని, మైనింగ్ అండ్ మినరల్స్ ఇండస్ట్రీ కాని, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్, టెలికామ్ ఇండస్ట్రీ కాని, ఇలా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ లాంటివి చేయాలన్న విజన్‌ను ప్రభుత్వం పెట్టుకున్నదా?

నాకు తెలిసినంతవరకు ప్రభుత్వానికి వన్ పర్సెంట్ కూడా చిత్తశుద్ధి లేదు. ఇండస్ట్రీలను ఎంకరేజ్ చేయడం లేదు. ఏ రాష్ట్రమైనా, పర్టిక్యులర్‌లీ ఆగ్రోబేస్డ్ స్టేట్ అయిన ఆంధ్ర ప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. 2001–02 లో మీ టార్గెట్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ క్రింద 31,944 అయితే, అందులో మీరు అచీవ్ చేసింది, 17,634 యూనిట్లు మాత్రమే. అంటే 50 % కూడా అచీవ్ చేయలేకపోయారు. అలాగే, 1,89,371 మందిని ఎంప్లాయ్ చేయాలని టార్గెట్ పెట్టుకుంటే, అందులో 86,156 మందికి మాత్రమే ఎంప్లాయ్‌మెంట్ ప్రొవైడ్ చేసారు. అది కూడా ప్రభుత్వం తరపు నుంచి ఇచ్చే కంట్రిబ్యూషన్ నామమాత్రంగానే వుంది. అసలు ఏ మాత్రం లేదని చెప్పినా అతిశయోక్తి లేదు.

మీ అచీవ్‌మెంట్ రష్లీ 45 నుంచి 50 శాతం వుంది. ఈ విధంగా చూస్తే, మీరు విజన్–2020ను ఏ విధంగా అచీవ్ చేయగలుగుతారు? మీకు విజిబిలిటీ వుందా లేదా అనేది నేను చెప్పవలసిన అవసరం లేదు. అన్ని రంగాలలో చూస్తే, ఎక్కడా 50 శాతం కంటె ఎక్కువ అచీవ్‌మెంట్ లేదు. విజన్–2020ను పెట్టిన తరువాత, 2 సంవత్సరాల తరువాత మీరు సగం మందికి కూడా ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వలేకపోయారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నుంచి సగం శాతం కూడా అచీవ్ చేయలేకపోయారంటే, ఇక మేజర్ ఇండస్ట్రీస్ గురించి చెప్పుకోనక్కర లేదు. ఇండియా సిమెంట్స్‌కు కన్‌సెషన్స్ ఇచ్చినపుడు, మేము అన్నది, వారికి కన్‌సెషన్స్ ఇచ్చినందుకు అభ్యంతరం చెప్పడం కంటే, 'ఈక్వాలిటీ బిఫోర్ లా' ప్రాతిపదికన అందరికీ సమాన ట్రీట్‌మెంట్ వుండాలి. ఒక పెద్ద ఇండస్ట్రీకి కన్‌సెషన్స్ ఇస్తే, చిన్న చిన్న ఇండస్ట్రీస్ మూత పడకుండా చూడవలసిన బాధ్యత మీ పైన వుంది.

నల్గొండలో 20 చిన్న చిన్న సిమెంట్ ఇండస్ట్రీస్ వున్నాయి. వాటిలో దాదాపు 4 నుంచి 5000 వరకు డైరక్ట్‌గా, ఇంకొక 10 నుంచి 20,000 మందికి ఇన్‌డైరక్ట్‌గా ఎంప్లాయ్‌మెంట్ వుంది. ఇప్పుడు వారినందరినీ తీసివేసే కార్యక్రమం జరుగుతోంది. ఒక మేజర్ ఇండస్ట్రీని ఎంకరేజ్ చేస్తున్నారు, 20 స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను క్లోజ్ చేస్తున్నట్లుగా వుంది. వాటిని ఎంకరేజ్ చేయడమా, వీటికి క్లోజర్ నోటీసులు ఇవ్వడమా అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ఒక ఇండస్ట్రీకి కన్‌సెషన్ ఇస్తే, అది యూనిఫామ్ రేట్‌లో వుండాలి. అది స్టేట్‌వైడ్ అప్లయ్ కావాలి.

బాక్‌వర్డ్ ఏరియాలలో కాని, లేకపోతే అన్ డవలప్డ్, అండర్ డవలప్డ్ ఏరియాలను కాని డవలప్ చేయవలసిన అవసరం వుంది. ఆ పద్ధతిలో కాకపోయినా, మన దగ్గర వారికీ, హై ప్రెజర్స్ తెచ్చిన వారికీ ఇవ్వాలనే పద్ధతిలో కాకుండా, ప్రభుత్వానికి అకౌంటబిలిటీ, ట్రాన్స్‌పరెన్సీ వుందని అనుకుంటున్నారు. మీకు ఇష్టం వున్న వారికి ఇచ్చుకునే పద్ధతిలో కాకుండా, అది ఒక యూనిఫామ్ పద్ధతి అందరికీ అప్లయ్ అయ్యేటట్లు చేస్తే ఎవరూ విమర్శించరు. మేము చెప్పే వాటిని విమర్శలుగా కాకుండా, కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్‌లాగ, ప్రభుత్వం సరిగా నడిచే విధంగా ఉపయోగపడేందుకు ఇచ్చే సూచనల లాగ ఆలోచించాలి. మీరు అక్కడ

కూర్చున్నారు కాబట్టి ప్రజలపై మీకు నమ్మకం లేదు, మేము ఇక్కడ కూర్చున్నాము కాబట్టి ప్రజలు నమ్ముతారు, మేము ఏమి చేసినా ప్రజలు హర్షిస్తారు అనే పద్ధతి మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

ఇక లేబర్ ఫీల్డ్‌కు వస్తే, ఇందులో అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ వుంది, అగ్రికల్చర్ లేబరర్స్ కాని, కాంట్రాక్ట్ లేబరర్స్ కాని, హోటల్ లేబరర్స్ కాని, బిల్డింగ్ లేబరర్స్ కాని, రోడ్లు వేసే వర్కర్లు కాని వున్నారు. ఇంతవరకూ అసంఘటిత సెక్టార్‌కు ఒక చట్టం తయారు చేయలేదు. మేము వీలైనప్పుడల్లా ప్రభుత్వానికి చెప్పడం జరుగుతోంది, ఇక్కడ అన్యాయం జరుగుతోంది, ఎక్స్‌ప్లాయిటేషన్ జరుగుతోంది, దాదాపు 50 % మంది అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో వున్నారు, ఆ సెక్టార్లను ఆర్గనైజ్ చేయవలసి వస్తుంది, వీటిని ఒక చట్టం పరిధిలోకి తీసుకురావాలి, యజమానులను చట్టానికి బద్ధులను చేసి, వీరికి రక్షణ కల్పించవలసిన బాధ్యత మనపైన వుందని చెప్పాను. ఈ మధ్యన బీడీ కార్మికుల గురించి చెప్పడం జరిగింది. వారి వెల్ఫేర్ స్కీమ్స్ కాని, వారి హెల్త్ ఫెసిలిటీస్ కాని, వారికి ఇచ్చే హౌజింగ్ ఫెసిలిటీస్ కాని, ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ కాని, కల్చరల్ ప్రోగ్రామ్స్ కాని, వారికి ఇచ్చే మెటర్నిటీ ఫెసిలిటీస్ కాని, వీటన్నిటి గురించి మీరు ఆలోచించవలసిన అవసరం వుంది.

కేంద్ర ప్రభుత్వం నుంచి బీడీ వర్కర్లకు ఎన్నో సంక్షేమ పథకాలు వున్నాయి. వాటిని మనం వాడుకోవడంలో మన రాష్ట్రం వెనుకబడి వుంది. రాష్ట్రంలో వుండే 60% మంది బీడీ వర్కర్లు కరీంనగర్, నిజామాబాదు, అదిలాబాదు, వరంగల్లు జిల్లాలలో ఎక్కువగా వున్నారు. మిగతా జిల్లాలలో 40 శాతం మంది వున్నారు. వీరి సంక్షేమం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే వేల కోట్ల రూపాయలను వాడుకోవాలి. కాని అలా వాడుకోవడం లేదు. హౌజ్ కన్‌స్ట్రక్షన్స్‌కు లెంగ్థీ ప్రొసీజర్స్ పెట్టారు. ఐ.ఎ.వై. నుంచి కాని, శాసన సభ్యుల కోటా నుంచి కాని, హౌజింగ్ కార్పొరేషన్ నుంచి కాని, జిల్లా కలెక్టర్లు ఇచ్చే శాంక్షన్స్ నుంచి కాని ఇచ్చేవి చూసుకుంటే, లెంగ్థీ ప్రొసీజర్లు వున్నాయి. వాటిని సింప్లిఫై చేసుకున్నట్లయితే ఈ కార్యక్రమం దిగ్విజయం అవుతుంది. అలాగే కేంద్ర ప్రభుతం నుంచి వచ్చే డబ్బులను వీలైనంత ఎక్కువగా తీసుకుని, మన రాష్ట్రంలోని బీడీ కార్మికులను ఎక్కువ సేవ్ చేయగలుగుతామనే విశ్వాశం నాకు వుంది. కాని ఎందుకో ప్రభుత్వం స్పందించడం లేదు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. బీడీ వర్కర్లలో 85% మంది గృహిణులు, మధ్య తరగతి గృహిణులు, లోయర్ మిడిల్ క్లాస్ మహిళలు తమ సంసార బాధ్యతలను నిర్వర్తించుకుంటూ ఇంట్లో ఈ బీడీలను చుట్టే పనులను చేస్తూ వుంటారు. వారు క్షయ, క్యాన్సర్ వంటి రోగాలకు లోనవుతూ వుంటారు. అటువంటి వారి సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానం చేసి, రాష్ట్ర ప్రభుత్వం నామ మాత్రంగా ఇన్‌వెస్ట్ చేసే విధంగా వుంటే సంక్షేమ కార్యక్రమాలు వారికి ఎక్కువగా వస్తాయి.

ఇది కాన్‌కరెంట్ సబ్జక్ట్. రాష్ట్ర ప్రభుత్వానికీ, కేంద్ర ప్రభుత్వానికీ కూడా సంబంధం వుంది. కేంద్ర ప్రభుత్వంలో డబ్బు ఎక్కువగా వుంది. కరీంనగర్‌లో ఎక్కువ మంది లేబర్ వుంటారు. వారిని గురించి లేబర్ మినిస్టర్ గారితో మేము చెప్పడం జరిగింది, వారు ఆలోచిస్తామని చెప్పడం జరిగింది. ఒక రీజినల్ హెల్త్ సెంటర్‌ను కూడా పెట్టమని కోరాము, కాని ఇంకా పెట్టలేదు. అగ్రికల్చర్ లేబరర్స్, బిల్డింగ్ లేబరర్స్‌కు కూడా పెట్టవలసిన అవసరం వుంది. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ క్రింద వున్న చట్టాలు కూడా సరిగ్గా ఇంప్లిమెంట్ కావడం వలేదు. కూలీలకు జీతభత్యాలు సరిగ్గా ఇవ్వడం లేదు. వారికి కూడా హౌజ్ సైట్లు ఎలాట్ చేయవలసిన అవసరం వుంది.

మ.12.00

విద్యకు సంబంధించి చూసినట్లయితే , ఇందులో డిస్‌ప్యూట్ లేదు. It is universally accepted formula. Whether we are sitting in Opposition or in Ruling, it does not make any difference. Education must be provided to everybody so as to make them courageious and self-reliant. కానీ డెవలప్డ్ కంట్రీస్‌లో

చూసినట్లయితే, లిటరసి పర్సంటేజ్ 98.7 ఉంది. యావరేజ్‌గా భారతదేశంలో చూసినట్లయితే 65.38 శాతం ఉంది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం ఎన్ని స్కీమ్స్ పెట్టినా, ఆంధ్రప్రదేశ్ నేషనల్ యావరేజ్‌కన్నా తక్కువ ఉంది. 61.11 శాతం ఉంది. ఇందులో ముఖ్యంగా 37 శాతం ప్రైమరి స్కూల్ లెవెల్‌లో డ్రాపౌట్ ఉంది. ప్రభుత్వం చాలాచాలా స్కీములను పెడుతున్నది. వీటిలో చాలా కన్‌ఫ్యూషన్ ఉంది. ప్రభుత్వ సెక్టార్‌లో 3/4వవంతు ఆల్‌రెడి ప్రైవేట్ సెక్టార్ క్రిందకు ఈ విద్య పోయింది. కొంత మున్సిపాలిటి లిమిట్స్‌లో ఉంది. కొంత అర్బన్, పంచాయితీరాజ్ క్రింద ఉంది. కొంతవరకూ సిఇవో క్రింద ఉంది. కొన్ని యంపిడివోల క్రింద ఉంది. టీచర్స్ కౌన్సిలింగ్ పద్ధతిలో చూస్తే, నిజంగా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ పని చేయడం లేదు. అదే విధంగా స్కూల్స్ ప్యాట్రన్ చూసినట్లయితే, పే స్కూల్స్ , రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకుల స్కూల్స్ , అడల్ట్ ఎడ్యుకేషన్, డిఫెన్స్ స్కూల్స్, సిబిఎస్ స్కూల్, బడికి పోదాంరా, నేర్చుకుందాం రా ఈ విధంగా మొదలైనవన్నీ ఉన్నాయి.

ఇవన్నీ చూస్తే చాలా కన్‌ఫ్యూషన్ ఉంది. ఎవరు ఎక్కడికి పోవాలి, ఏ విధంగా అర్ధమవుతుంది. ఇంతకుముందున్న ఎడ్యుకేషన్ మినిస్టర్ కడియం శ్రీహరిగారు కూడా చెప్పడం జరిగింది. ఈ విషయంలో శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. ఇందులో ఎస్‌సి,ఎస్‌టి,బిసి, చైల్డ్ లేబర్ స్కూల్స్‌అని అన్నారు. ఒకవైపేమో కులం, మతం అబాలిష్ చేయాలని అంటున్నాము. కులాంతర వివాహాలను ఎంకరేజ్ చేయాలని అంటున్నాము. ఈ విధంగా పేర్లు పెట్టి వారి పుట్టుక నుండి వారి కులాలను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఏముంది? ఎస్‌సి,ఎస్‌టి, బిసి బాలబాలికలకు స్కూల్స్ పెట్టి బాగానే చేస్తున్నారు. కానీ ఈ రాష్ట్రంలో ఎన్ని స్కూల్స్ ఉన్నాయనేది చూసినట్లయితే అది సమాంతరంగా డిస్ట్రిబ్యూట్ కాలేదు. కొన్ని జిల్లాల్లో , కొన్ని నియోజకవర్గాల్లో ఎక్కువగా వచ్చాయి. నాకు తెలిసినంతవరకూ ఇందుర్తి నియోజకవర్గంలో , పెద్దింటి మండలం, చిగురుమామిడి బి.సి స్కూల్ ఉంది. దానికి సంబంధించి అప్పుడున్న మంత్రిగారు కడియం శ్రీహరిగారు సర్వే చేయించారు. అందులో తేలింది ఏమంటే, బి.సి స్కూల్స్‌కి పొటెన్షియాలిటి ఉందన్నారు. బి.సి. పాప్యులేషన్ ఎక్కువగా ఉందని తేలింది. రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరిగారు రెకమెండ్ చేశారు. తరువాత ప్రిన్సిపల్ సెక్రటరి, మంత్రిగారు చూశారు. ముఖ్యమంత్రిగారి దగ్గర ఫైల్ ఏమయ్యిందో తెలియదు. కానీ అక్కడ పొలిటికల్ కన్సిడరేషన్‌తో చేశారు.

వెల్‌ఫేర్ స్కీమ్స్‌లో ఎడ్యుకేషన్ ఫీల్డ్‌లో మనందరం కలిసి పని చేయాలి. ఫ్యామిలి ప్లానింగ్‌లో ఎడ్యుకేషనల్ తారతమ్యాలు లేకుండా తరతమ భేదాలు లేకుండా డిజర్వింగ్‌నెస్‌ని బట్టి, మెరిట్‌నిబట్టి, అవసరాన్నిబట్టి చేయాలన్న కోర్కె వారికుంది. మాకూ ఉంది. కాంగ్రెస్ ఎంఎల్ఏ అయితే అక్కడి ప్రజలు ఏమి పాపం చేశారు. అక్కడ ఇవ్వకుండా చేయడం అన్యాయం.ఎస్.సి, ఎస్.టి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. మా దగ్గర కోయెడ, హుస్నాబాద్‌లో బాలుర పాఠశాల ఉంది. 1999లో మొట్టమొదట శిలాఫలకం పెట్టారు. అప్పటి నుండి ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వడం జరగలేదు. ప్రిన్సిపల్ సెక్రటరి, సోషల్ వెల్‌ఫేర్, రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరి, మంత్రిగారు స్వయంగా స్పందించి దాని మీద వ్రాసినా ఒక్క రూపాయి కూడా లేదు. మేము ఏమి చేయాలని వారు కిరాయి ఇంట్లో ఉంటున్నారు.

పొలాలలోపోయి పిల్లలు స్నానాలు చేస్తున్నారు. పొలాల ఓనర్స్ రానివ్వడం లేదు. ఇంటి ఓనర్ తక్కువ కిరాయి ఇస్తున్నారు, రెంటల్ వాల్యుయేషన్ రివైజ్ చేశారు కాబట్టి బాత్‌రూమ్స్ కట్టి ఇవ్వలేదు, ఉన్న బాత్‌రూమ్స్ కూలకొడుతున్నారు. మొగపిల్లలు, ఎదిగిన పిల్లలు. హైస్కూల్ పిల్లలు వారికి సరయిన ఫెసిలిటీస్ లేవు. కాన్సెప్ట్ అక్కడ బాగా ఉంది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఉన్న రిజల్ట్‌కన్నా కోయెడ, హుస్నాబాద్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో రిజల్ట్ బాగా ఉంది. అక్కడ దాదాపు 85 నుండి 90 శాతం వరకూ రిజల్ట్ ఉంది. వారిని చూస్తే నిజంగా ఆశ్చర్యం వేస్తుంది. అవకాశాలు, కల్పించి సరయిన సదుపాయాలు కల్పిస్తే, కులాలతో అతీతంగా మెరిట్ తెచ్చుకోగలిగే కెపాసిటి వారికిఉంది. దానిని వారు ప్రూవ్ చేయగలుగుతున్నారు.

చిత్తశుద్ధితో దేనినైనా మొదలుపెట్టాలి. ఆరంభశూరత్వం కాకుండా కేవలం ప్రజాకర్షణ పద్ధతులకు పోకుండా మనఃస్ఫూర్తితో చిత్తశుద్ధితో నడుపుతున్న రెసిడెన్షియల్ స్కూల్స్‌కి డబ్బు కేటాయించాలి. తగిన బిల్డింగ్ ఇచ్చి, అధునాతన సౌకర్యాలు కల్పించాలి. ఎడ్యుకేషన్ సిస్టంను యూనిఫార్మ్ చేసి ఎక్కడెక్కడ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో మౌలిక సదుపాయాలు, రూమ్స్, బాత్‌రూమ్స్, మరుగుదొడ్లు కావాలని అన్నారో, అక్కడంతా ఇంప్రూవ్ చేసి, టీచర్ పోస్టుల వెకెన్సీలను భర్తీ చేయాలి. సరయిన బాధ్యతను తీసుకోవాలి. పెద్ద పెద్ద అధికారుల పిల్లలు ప్రైవేట్ స్కూళ్లలో , రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అర్ఫన్ హోమ్స్‌గా తయారవుతున్నాయంటే, మనం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నామో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు యువత ఎటో పోతోంది. చదువుకొన్నవారు ఎక్కువైయ్యారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మొదలైన వారు అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు. విద్యా సిస్టంను పెంచాము. ఎడ్యుకేటెడ్ యూత్‌కి ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీస్ ఏమున్నాయి. ఎన్ని క్రియేట్ చేస్తున్నాము. గత 10, 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ రంగంలో రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి ఆల్‌మోస్ట్ బ్యాన్ ఉంది. ఉన్నవారికి వి‌ఆర్‌ఎస్ పెట్టి తీసివేస్తున్నాము. కొత్తగా ఎంప్లాయిమెంట్ వచ్చే పరిస్థితి లేదు.

ప్రైవేట్ రంగాలలో కూడా ఈ చట్టాన్ని తీసుకువచ్చి రిజర్వేషన్‌ను ఇంప్లిమెంట్ చేయాలంటే ప్రభుత్వం ఎందుకు వెనకాముందు అవుతోంది. మేము అడిగాము కాబట్టి వారు చేయరు. వారు చేస్తే అవి సంక్షేమ పథకాలు అవుతాయి. మేము చెప్పినప్పుడు చేస్తే అవి సంక్షేమ పథకాలు కావు. ఎట్టి పట్టింపులకు పోకుండా పనులు చేయాలి. విద్యా, వైద్యం దాదాపు ప్రైవేట్ అయినట్లే అయ్యింది. మన చేతుల్లో ఏమీ లేదు. పాఠశాలలకు, హాస్పిటల్స్‌కు, ఇండస్ట్రీస్‌కి ప్రభుత్వం సబ్సిడీ, రిబేట్ ఇస్తున్నది. ఎస్.ఎఫ్.సి నుండి లోన్స్ ఇవ్వడం జరుగుతోంది. అందరిని ప్రభుత్వ చట్టం క్రిందకు తీసుకువచ్చి రిజర్వేషన్‌ను అమలుచేయాలని మనవిచేస్తున్నాను. రిజర్వేషన్ లేకపోతే యువత ఎక్కడ నుండి ఎక్కడికి పోతుందో. యూత్‌కి ఎంప్లాయిమెంట్ పదుపాయాలు కల్పించవలసిన బాధ్యత , వారికి జీవన సరళిని పెంచే అవకాశాలు వారికి అందించాలి. లేనట్లయితే యువత పెడదారి పట్టే అవకాశం ఉంది. వారంతా ఎక్స్‌ట్రిమిజమ్‌వైపు పోతే ఇబ్బంది. ఎక్స్‌ట్రిమిజం పెరిగిన తరువాత దానిని కంట్రోల్ చేయడానికి వేల, కోట్లాది రూపాయలు పోలీసు శాఖకు కేటాయించడం సమంజసమా? లేదా ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీస్ పెంచి యువతకు జీవనోపాధిని కల్పించడం మంచి పద్ధతాఅనేది ఆలోచన చేయాలి.

కాబట్టి రిజర్వేషన్ అనేది ప్రైవేట్ రంగంలో రావలసిన అవసరం ఎంతయినా ఉంది. సియంఇవై ప్రోగ్రామ్ పెట్టారు. ఎస్‌జిఎస్‌వై ప్రోగ్రామ్ పెట్టారు. ఎస్‌జిఎస్‌వైలో ఐఆర్‌డిపి, ట్రైసమ్ టూల్ కిట్స్ ఇవ్వడం, డ్వాక్రా, జికెవై అండ్‌అ యండబ్ల్యుఎస్ ఇవన్నీ మెర్జ్ చేసి కొత్త పేర్లు పెట్టారు. కానీ పియంజిఎస్‌వైకానీ, సియంఇవై క్రింద కానీ నాలుగు సంవత్సరాల నుండి ఒక్క రూపాయి కూడా ఏ యూనిట్‌కి ఇవ్వలేదు. లోన్ స్పాన్సర్ చేసినట్లు బ్యాంక్‌కి పంపుతారు వారు రెకమెండ్ చేస్తే మేము ఇస్తామని వీరంటారు. వీరేమో బ్యాంక్ మేనేజర్ చెబితే మేము ఇస్తామంటారు. ఇటు నాయకుల దగ్గర, అటు అధికారుల దగ్గర తిరిగి తిరిగి వేసారి యువత నిస్సహాయ స్థితికి గురవుతున్నారు. ప్రైవేట్ సెక్టార్‌లో రిజర్వేషన్ చేయవలసిన అవసరం ఉంది. అవసరమయితే కొంత బడ్జట్‌నుపెట్టి ఈ విఆర్‌ఎస్ స్కీమ్‌ను అప్లయి చేయకుండా ఉండాలి. ఆర్‌టిసిలో కానీ, డైరీ డెవలప్‌మెంట్‌లో కాని ఇతరత్రా సంస్కరణలు తెచ్చి ప్రైవెటీకరణ చేసి రైతులను మిగతా సామాన్య జనాన్ని ఇబ్బంది పెట్టకుండా కొన్ని నష్టాలకైనా ఓర్చుకొని విఆర్‌ఎస్ స్కీమ్‌ను పెట్టకుండా ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీస్ పెంచి చేసినట్లయితే అవి మంచి వెల్‌ఫేర్ స్కీమ్స్ అవుతాయని నేను భావిస్తున్నాను.

మ.12.10

హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్కీమ్ లో ఒక్కో ఆపరేషన్‌కి రూ.500లు ఇన్‌సెంటీవ్ ఇస్తున్నారు. అది సరిపోకపోవడం వల్ల జిల్లా కలక్టరు గానీ, ఆరోగ్య శాఖాధికార్లు గానీ ఒక ఇత్తడి బిందో, బంగారు గొలుసో లేక పట్టు చీరో ఇస్తున్నారు. ఇన్‌సెన్టీవ్ ఇస్తూ ఈ

కార్యక్రమాన్ని ప్రోత్సహించడం మంచిదే. కానీ, ప్రభుత్వ పరంగా ఇచ్చే ఇన్‌సెన్టీవ్‌లు సరిపోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలని, ఆ తరువాత ఇద్దరు ఆడపిల్లలైనా చాలని అన్నారు, నేడు ఆడైనా, మగైనా ఒక్కరే చాలని అంటున్నారు. ఈ కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమానికి వివిధ పేర్లు పెట్టారు. Reproductive health for the Child and health Projects అన్నారు. Round the clock Health Centres for Women అన్నారు. సుఖీభవ, జననీ కార్యక్రమము అని అన్నారు. అBill and Melinda gates programme, Sector reforms అని అన్నారు. ఇన్నేసి పేర్లు పెట్టి ప్రజలను కన్‌ఫ్యూజ్ చేయకండి. ఫ్యామిలీ ప్లానింగ్ పైన, హెల్త్ పైన డబ్బుని సక్రమంగా ఖర్చు చేసే ప్రయత్నం చేయాలన్సినదిగా కోరుతున్నాను. మీరు ప్రజల వద్దకు, మేధావుల వద్దకు, నిపుణుల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తీసుకొన్నారు. కానీ వాటికి విలువ ఇవ్వలేదు. వారు ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లో వారు చెప్పిన వాటికి విలువ ఇవ్వకుండా,మీ బడ్జెటు ముసాయిదా తయారైంది. బడ్జెటులో ఒక్క పైసా కూడా పెంచే ప్రయత్నం చేయలేదు. కేవలం మభ్య పెట్టడానికి అలా చేశారు. మీరు ఎమ్.ఎల్.ఏల గౌరవం, సభా గౌరవం తగ్గించడానికి అలా చేశారు. ప్రభుత్వం ప్రజలకు దగ్గర ఉందని చెప్పడానికి ప్రజలతో సంప్రతించి పనులు చేస్తున్నానమన్న ఇంప్రెషన్ కలుగజేయడానికి ఈ కార్యక్రమం చేశారు. ప్రజలు చెప్పిన సెక్టరులో ఒక పైసా కూడా సొమ్ము ఇవ్వలేదని తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగంలో, మెట్ట ఆయకట్టుకి, కెనాల్ ఆయకట్టుకి తేడా ఉంది. కెనాల్ ఆయకట్టు క్రింద వ్యవసాయం చేసుకొంటే ఎకరానికి వెయ్యి నుండి పదిహేను వందల రూపాయల లోపు ఖర్చు అవుతోంది. అదే మెట్ట ప్రాంతములో బోర్సు వేసుకొని, ఓపెన్ వెల్స్ వేసుకొని, కరెంటు కనక్షన్ తీసుకొని, కనెక్షన్ లేకపోతే దొంగ కనెక్షన్ తీసుకొని, రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అన్నారు కాబట్టి దొంగతనం కాదు, ఇవన్ని చేస్తే ఎకరానికి వచ్చే ఈల్డ్‌కి దాదాపు 5,6 వేల రూపాయల ఖర్చు వస్తుంది. వీరు మార్కెటుకి తీసుకువెళితే అక్కడ మినిమం సపోర్టు ప్రైస్, కాలువ ఆయకట్టు వారికి, వీరికి ఒకటేవిధంగా ఇస్తున్నారు. మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాల్సిన అవసం ఉంది. వాటర్ ఫెసిలిటీలు ఇంప్రూవ్ చేయాలి. వీరికి ఎలక్ట్రిసిటీ ట్యారిఫ్‌లో కన్‌సెషన్ ఇవ్వాలి. ఇటువంటివి చేయడం లేదు. ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ (టి.డి.) మన రాష్ట్రములో 40 శాతం వరకు ఉన్నాయి. మా మిత్రులు కోపానికి రారని అంటే ఒక విషయం చెపుతాను. డిస్ట్రిబ్యూషన్ లాసెస్, టి.డి. లాసెస్ అంటే తెలుగుదేశం లాసెస్ అని అర్థం. వీరి మిస్‌మేనేజ్‌మెంట్ వల్ల ఇవి వస్తున్నాయి. వీటిని కర్బ్ చేయాలి. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లాసెస్ అన్నారు. That is the beautiful description given by the technical authorities. ఈ లాసెస్‌ని కవర్ చేయడానికి reforms పేరుతో పేద ప్రజలపై ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచుతున్నారు. ఈ డిస్ట్రిబ్యూషన్ లాసెస్,ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లాసెస్ ని తక్కువ చేయాలి. మెట్ట ప్రాంతం ఆయకట్టు వారికి ఈ అందుబాటులో ఉండేట్లు ట్యారిఫ్‌ని సవరిస్తే బాగుంటుంది. మేము అధికారంలోకి వస్తే ఉచితగా విద్యుత్ సరఫరా చేస్తామని ఆనాడు చెప్పాము, నేడు చెపుతున్నాము. మీరు ఎలక్షన్ ముందు చెప్పే మాటాలు వారి స్థాయికి తగునో లేదో నాకు తెలియదు. నేను ముఖ్యమంత్రి గార్ని విమర్శించే స్థాయిలో లేను. వారు హౌస్‌లో మాట్లాడుతూ, మేము ఎలక్షన్స్ ముందు చెప్పిన మాటలు వేరే ఉంటాయి, తరువాత చెప్పే మాటాలు వేరే ఉంటాయి అన్నారు. ముఖ్యమంత్రి గార్కి మనవి చేస్తున్నాను. మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ఈ ప్రభుత్వానికి ఈ సభకి అధినేత. మీరు త్రీ ఇన్ వన్ గా ఉన్నారు. తెలుగుదేశం అధినేతగా అన్నారు. మీరు ఎన్నికల్లో తెలుగుదేశం అధినేతగా మాట్లాడాలనుకొంటే, ఆ పోస్టుకి చాలా మంది నమ్మదగ్గ వాళ్లు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంటు పదవి ఎవరికైనా ఇచ్చి వారు ఆ స్టేట్‌మెంట్ ఇస్తే మాకు అభ్యంతరం లేదు. బాధ ఉండేది కాదు. కానీ మీరు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ సభానాయకుడిగా ఉండి మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రములో నెం.1 పర్సన్ మీరు. ప్రతి శాసనాన్ని ప్రజల శాసనంగా భావిస్తాము. మూడు పోస్టులను మీరే నిర్వర్తిస్తూ, దానవీరసూర కర్ణ లాగా ఉండి చెపుతున్నారు. ఒక వేషం వేసినప్పుడు, ఒక డైలాగు, మరో వేషం వేసినప్పుడు మరో విధంగా డైలాగు చెప్పడమన్నది మంచిది కాదు. ఎన్నికల్లోకి వెళ్లినప్పుడు, బై ఎలక్షన్స్ కానీయండి, జనరల్ ఎలక్షన్స్ కానీయండి, మున్సిపల్ ఎలక్షన్స్ కానీయండి, మీరు రాష్ట్ర

ముఖ్యమంత్రిగానే వెళుతున్నారు. మీ మాటకు ప్రతిపక్షం వారమైనా మేము విలువ ఇస్తున్నాము. అలాగే మీరు ఇవ్వాల్సిన అవసరం ఉందా? లేదా? ఆలోచించండి.

(బెల్...... బెల్.....)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి ముగించండి.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ :- సెరికల్చర్ శాఖ ప్రస్తుతం ప్రశాసన్ నగర్‌లో ఉంది. ఉళ్ల నుండి వచ్చిన రైతులు ఆ కార్యాలయాన్ని కనుగొనడానికి చాలా ఇబ్బందిపడుతున్నారు. పేద రైతులు, ప్రశాసన్ నగర్ వెళ్లడానికి గాను, ఆటోకి రూ.150 వరకు ఖర్చు అవుతోంది. దేనిని ఉద్దేశించి ఆ కార్యాలయాన్ని అక్కడ పెట్టారో అర్థం కావడం లేదు. ఈ శాఖలో ఒక కమీషనర్, ఒక డైరెక్టరు, మూడు నాలుగు జిల్లాలకు కలిపి ఒక జాయింట్ డైరెక్టరు, జిల్లాకొక డెప్యూటీ డైరెక్టరు, ఇద్దరు ముగ్గురు అసిస్టెంట్ డైరెక్టర్లు అక్కడ పనిచేస్తున్నారు. నాకు తెలిసినంత వరకు, వారి కార్యక్రమాలు చిత్తూరు, అనంతపూర్ జిల్లాలో, బెంగుళూరు మార్కెటింగ్‌కి సంబంధించి తప్ప ఎక్కడా ఏ జిల్లాలోనూ కనిపించడం లేదు. తెలంగాణాలోని పది జిల్లాల్లో ఒక్క రూపాయి ఖర్చు చయడం లేదు. సెరికల్చర్ శాఖ వారు మండలస్థాయి మీటింగ్స్‌కి, జిల్లా స్థాయి మీటింగ్స్‌కీ హాజరు కావడం లేదు. ఈ శాఖకి వచ్చే ఫండ్స్‌ని మెట్ట ప్రాంతాల వారికి ఇవ్వాలి. వీరు వివిధ ప్రోగ్రామ్స్ చేయాల్సి ఉంది. ట్రెయినింగ్ క్యాంపులు, షెడ్ కన్‌స్ట్రక్షన్, సప్లయి ఆఫ్ లూజ్ ఎగ్స్, కోకూన్స్, మల్బరీ గార్డెన్స్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ ఉంటాయి. ఎంట్రప్రెనర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ఉంటాయి. మల్టీ సిల్క్ రీలింగ్స్ ఉంటాయి. ప్రాసెసింగ్ యూనిట్స్ ఉంటాయి. దురదృష్టకరమేమంటే, ఒక్క స్కీమ్ కూడా మా ప్రాంతములో చేసిన పాపాన పోలేదు. అసలు డిపార్ట్ మెంట్ వారు రావడం లేదు. ఈ కార్యక్రమాలన్నింటిని మెట్ట ప్రాంతాలకు విస్తరింపజేయాలని కోరుతున్నాను.

ఆనిమల్ హజ్‌బెండరీ శాఖ విషయానికి వస్తే, వెటర్నరీ ఆసుపత్రులను నిర్మించడం లేదు. డాక్టర్లు, ప్యారా మెడికల్ సిబ్బంది నియామకాలు జరగడం లేదు. ప్రిన్సిపాల్ సెక్రెటరీ, డెరెక్టర్ల దగ్గరకు వెళితే వారు ఒక్క రూపాయి కుడా ఈ శాఖలో లేదని, డాక్టర్లను, సబ్ సెంటర్లను ఇవ్వలేమని చెపుతున్నారు. ప్యారా మెడికల్ సిబ్బంది లేకపోతే ఏ విధంగా పశు సంపదను, డెయిరీ డెవలప్‌మెంట్‌ను, పౌల్ట్రీని అభివృద్ధి చేస్తారని అడుగుతున్నాను. విజన్ 2020ని ఏ విధంగా ఎఛీవ్ చేస్తారో అర్థం కావడం లేదు. కేవలం గోపాల మిత్ర కార్యక్రమం పెట్టి సర్వస్వం అయిపోయిందని చెప్పడం సరికాదని తెలియజేస్తున్నాను.
మ. 12..20

దానికి ప్రభుత్వ పరంగా ఏమీ ఖర్చు జరగడం లేదు. ఈ శాఖను పూర్తిగా అక్కడ వుండేది మనుషులు కాదని అనుకుంటున్నారు. పశువులు కావచ్చు, కానీ cruelty to animals కు మనం చట్టం తెచ్చుకున్నాము. క్రుయాలిటీ – యానిమల్స్ కింద ప్రభుత్వం వారు నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వం వారు కూడా ప్రాసిక్యూట్ చేయబడతారేమోనని నాకు అనుమానంగా ఉంది . నా ఉద్దేశ్యం ప్రభుత్వాన్ని ప్రాసిక్యూట్ చేయాలని కాదు. అటువంటి చట్టాలను చేసినప్పుడు పశువులను గురించి, పశు సంపదను గురించి, పశుసంపదను కాపాడటానికి సంబంధించి , వాటి ఆరోగ్యం కోసం వైద్య సౌకర్యాలు ఏమాత్రం చేయడం లేదని కూడా నేను చెప్పదలచుకున్నాను. నే చెప్పిన దానిని సదుద్దేశంగా తీసుకుని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

ప్రొక్యూర్‌మెంట్ మరియు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో చూస్తే 1992-93 లో 33.5 లక్షల టన్నులు రైస్ ప్రొక్యూర్ చేశారు. అదే విధంగా 2000-01 లో చూసినట్లయితే 69.88 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేశారు. కానీ ఇప్పుడు చూసినట్లయితే డిస్ట్రిబ్యూషన్ 1992-93లో చూస్తే 19.86 లక్షల టన్నులు చేశారు. అంటే 33.5 లక్షల టన్నులు ప్రొక్యూర్

చేస్తే 60 శాతం కంటే ఎక్కువ డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇప్పుడు 2000-01లో 69.88 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేస్తే కేవలం 17.39 లక్షల టన్నులు డిస్ట్రిబ్యూషన్ చేశారు. అంటే 32 శాతం డిస్ట్రిబ్యూట్ చేశారు. ఈ వ్యత్యాసాలను గమనించి ప్రొక్యూర్‌మెంట్ ఇంకా ఎంత చేయాలో ప్రభుత్వం చూడాలి. రైతులకు గిట్టుబాటు ధర ఎంత ఇవ్వాలో అంత ప్రభుత్వం ఇవ్వడం లేదు. ప్రతి రైతులకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని ఈ సంవత్సరం పోయిన సంవత్సరం ప్యాడీకి సరైన గిట్టుబాటుధర లేదని, పోయిన సంవత్సరం రైతులు కరీంనగర్, వరంగల్ జిల్లాలో ఆందోళన చేయడం జరిగింది. ఆ కార్యక్రమానికి స్పందించి ప్రభుత్వం మినిమం సపోర్ట్‌తో ధర ఇస్తుందని మేము అనుకోవడం జరిగింది. కానీ అలా ఇవ్వడం జరగలేదు.

నిన్న మొన్న ఈ సభలో ప్రతి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదు. ప్రైవేటు వాళ్లను మనం ఎంకరేజ్ చేయడం మాని వేసి , ప్రభుత్వ పరంగా ముందుకు వచ్చి ప్రొక్యూర్ మెంట్ ఇంకా ఎక్కువ చేసి , ప్రొక్యూర్ చేసిన రైస్‌ను డిస్ట్రిబ్యూట్ చేయాలని కోరుతున్నాను. ఈ సిస్టమును కేవలం నామమాత్రంగా పెట్టినట్లు ఉంది. ప్రొక్యూర్ చేసిన మధ్యదళారుల కోసం దీనిని పెట్టి రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేసి, వాళ్ల ఖజానాలను నింపుకునే విధంగా రైస్ మిల్లర్స్‌ను ఎంకరేజ్ చేసే పద్ధతులను ప్రభుత్వం మానివేయాలి. సామాన్య జనానికి డిస్ట్రిబ్యూట్ చేసే విధానంలో ఎంకరేజ్ చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

సోషల్ వెల్ఫేర్ విషయంలో, విమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ గురించి మనం ఎంత మాట్లాడినా తక్కువే. రాష్ట్ర జనాభాలో విమెన్ అండ్ ఛైల్డ్ లెక్క కడితే 74.3 శాతం పాప్యులేషన్ ఉంది. ఎక్కడయితే , ఏ సొసైటీలో అయితే మహిళలను గౌరవిస్తారో, ఆ సొసైటీకి గౌరవం పెరుగుతుంది. అక్కడ సుఖశాంతులు ఉంటాయన్న సంగతి నేను వేరేగా చెప్పనవసరం లేదు. ఎక్కడైతే తల్లి ఉంటుందో, అక్కడ పిల్ల ఉంటుంది. ఇప్పుడు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు పెట్టి పరిమిత కుంటుంబాన్ని చేయాలన్నా, పిల్లల ఆరోగ్యం గురించి, చదువు గురించి మనం శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది . గతంలో నలుగురు పిల్లలు వుంటే వాళ్లకు తగిన విధంగా జరిగేది.

1991 సెన్సెస్ ప్రకారం పాప్యులేషన్ చూస్తే ఏ విధంగా చూసినా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు గానీ, డిసేబుల్డ్ గానీ అందరినీ కవర్ చేయడంతో ఒక్కరిద్దరు తప్ప మిగిలిన అందరూ కవర్ అవుతారు. వాళ్ల సంక్షేమాన్ని నెగ్లెక్ట్ చేసి నామమాత్రంగా మనం చేస్తున్నాము. వారికి కావలసిన విధంగా మనం డబ్బు ఇవ్వడం లేదు. బిసిలు జనాభాలో సగానికన్నా ఎక్కువ ఉన్నారు. కోస్టల్ ఆంధ్ర ఉంది . నెల్లూరు నుంచి శ్రీకాకుళం దాకా సీకోస్ట్ ఉంది. అక్కడ ఫిషర్‌మెన్ చేపలు పట్టే వారు ఉన్నారు. వారిని గురించి మనం ప్రాక్టికల్‌గా ఆలోచించడం లేదు. బిసిల గురించి మాట్లాడాలి అంటే కొందరు బిసి మంత్రులను ముందు పెట్టారు. వాళ్లు మంచితనాన్ని గుడ్‌విల్‌ను మా మీద పెట్టి వాళ్లతో సమాధానాలు చెప్పిస్తున్నారు. ఆ విధంగా కాకుండా బిసిల సంక్షేమం మనం కోరాలి. అసలు బిసి లకొరకు ఎన్నిహాస్టల్స్ ఉన్నాయి? ఎన్ని స్కాలర్‌షిప్స్ వారికి ఇస్తున్నారు? పోస్ట్‌మెట్రిక్యులేషన్స్ స్కాలర్‌షిప్స్ ఎన్ని ఇస్తున్నారు? ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఎన్ని ఇస్తున్నారు? హాస్టల్‌లో ఉండే వారికి ప్రస్తుతం రూ.300, పోస్ట్ మెట్రిక్ వారికి రూ. 330 ఇస్తున్నారు. ఇప్పుడు అది ఏ విధంగా వారికి సరిపోతుంది? మాల్‌న్యూట్రీషన్ వల్ల పిల్లలు ఏ విధంగా చదువుకోగలుగుతారు?

ఇక విమెన్ అండ్ ఛైల్డ్ గురించి ఆలోచించడం లేదు. మీరు దానిని పట్టించుకోవడం లేదు. గొడ్లకాపరులు, యాదవులు, గీతకార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, మత్స్యకారులు , చేనేత కార్మికులు, బుట్టలు అల్లే వారు, మంగలి పని వారు, బట్టలు కుట్టుకునే వారు, రంగులు వేసే వారు అందరిని గురించి చూసినట్లయితే వారి సంఖ్య జనాభాలో ఎక్కువ సంఖ్య ఉంది. అయినప్పటికీ వారందరిని గురించి ఆలోచించే శక్తి మనకు లేదు. ఇది మీ ప్రభుత్వమే కాదు. గతంలో ప్రభుత్వాలు కూడా కొంత నెగ్లెక్ట్ చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కేవలం నలుగురైదుగురు ఎమ్.ఎల్.ఏలు కాగలగడం, కొందరిని మంత్రులుగా చేసినంత మాత్రాన వారి సంక్షేమం జరగడం పూర్తి కాదు. కాలేదు. దయచేసి మీరు అందరినీ

ఉద్ధరించడానికి  వారి సంక్షేమ పథకాలకు,  వారికి చదువు ఎక్కువ చెప్పించడానికి  హాస్టల్ ఫెసిలిటీస్ ఇవ్వడానికి , డిసేబిల్డ్ లను, విమెన్ అండ్ ఛైల్డ్ ను, బిసి, ఎస్సి, ఎస్టిల వారికి మీరు సంక్షేమ పథకాలు పెట్టడానికి గాను  ఎక్కువ సంఖ్యలో డబ్బు కేటాయించవలసిన అవసరం ఉంది.

జుడీషియరీ గురించి, కోర్టుల గురించి  నల్సార్ గురించి  ఇప్పుడు మీరు ఈ రాష్ట్రంలో కేవలం  ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి  జుడీషియరీకి  direct reruitment without enrolling themselves into Employment Exchange అధికారాలు ఇచ్చారు.  అది  ఎందుకు ఇవ్వడం జరిగింది?   ఏ పరిస్థితిలో ,  దేనిని దృష్టిలో పెట్టుకుని దానిని  ఇచ్చారన్న విషయాలు  మాకు  తెలియవు.   ఈ  మధ్య  ప్రభుత్వం వారు ఒక నల్సార్ అని  లా గ్రాడ్యుయేట్స్కు సంబంధించిన  లీగల్ ప్రొఫెషన్కు సంబంధించి యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేశారు.  దానికి  విసిని పంజాబ్ నుంచి  తెచ్చారు.  ఆయన లా  మంత్రి గారిని  కన్సల్ట్ చేస్తున్నారో లేదో తెలియదు. స్థానికేతరులను తెచ్చి రిక్రూట్ చేస్తున్నారు. ఇక్కడ కులంగానీ, వ్యవస్థను గురించి , ఇక్కడి  పరిస్థితులు , ఇక్కడి  కండిషన్స్ గానీ  ఆయనకు తెలియవు.   ఆయన రూల్ ఆఫ్ రిజర్వేషన్ను ఫాలో చేయడం లేదు. అదే విధంగా గవర్నమెంట్  హై కోర్ట్, జిల్లా కోర్ట్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ను   ఫాలో చేయడం లేదు.    లా ఆఫ్ అపాయింట్మెంట్స్గానీ,  మెజిస్ట్రేట్స్ అపాయింట్మెంట్, డైరెక్ట్ సెషన్స్  జడ్జ్ రిక్రూట్మెంట్లో గానీ , ఇవెన్  హై కోర్ట్ జడ్జ్ల రిక్రూట్మెంట్ లో గానీ మరి  ఎస్సి, బిసి లకు రిజర్వేషను ఇస్తున్నాము కదా అంటున్నారు.   కానీ  ఆ డిఫెషన్ను  వాళ్లు ఇంటర్ప్రిట్ చేసి, డిఫినిషన్ను  తెచ్చినట్లయితే ,   మంత్రులు కోపానికి రాకపోతే నేనొక విషయం  చెబుతాను.   ఎస్. సి అంటే సేమ్ కాస్ట్, బి.సి అంటే బాబు కాండిడేట్ అట.  అటువంటిది కాకుండా అయ్యా, నిజమైన ఎస్సి, బిసిలకు నిజమైన వీకర్ సెక్షన్స్ వారికి మీరు దయచేసి అవకాశాలు  ఇవ్వండి .  ఎలిజిబిలిటీ ఉన్న వాళ్లు చాలా మంది  ఉన్నారు.   క్వాలిఫైడ్  అయిన వారు ఉన్నారు. వారికి  మెరిట్ కూడా  వుంది.  కేవలం రాజకీయాన్ని దృష్టిలో పెట్టుకుని , వ్యక్తిగతంగా  ఫంక్షన్  చేసి జ్యుడీషియరీను పొల్యూట్ చేసి, అక్కడి   వాతావరణాన్ని నాశనం చేసి, వాళ్లకు  కేవలం హైకోర్ట్ జడ్జిలకు పెద్దపెద్ద కార్లను కొని  ఇచ్చే వాళ్లకు అపాయింట్మెంట్స్ ఇవ్వడం విడిచి పెట్టి  జ్యుడిషియర్లో  లా  ఆఫీసర్స్ అపాయింట్మెంట్స్,  మెజిస్ట్రేట్  రిక్రూట్మెంట్లో యూనివర్సిటీ అపాయింట్మెంట్స్లలో గానీ రూల్ ఆఫ్ రిజర్వేషన్  ఫాలో చేయవలసిన  అవసరం  ఉంది.   అదే విధంగా **preference must be given.** లా మంత్రి గారిని మనస్ఫూర్తిగా  కోరుతున్నాను. మీ చిత్తశుద్ధిని  శంకించడం లేదు.   మీరు లా మంత్రి గా ఉన్నప్పుడు  ఈ విధంగా  అన్యాయాలు జరుగుతూ ఉంటే  మేము ఇంకోళ్లను అడగలేక మిమ్ములను అడుగుతున్నాను.  ఈ నల్సార్ యూనివర్సిటీ ఏమవుతోంది?  విసి ఏమి చేస్తున్నారు?  ఆయన వలన ఇక్కడ స్థానికేతరులు రిక్రూట్ అవుతున్నారు.  మీరు లా మినిస్టర్  అని  వారు గుర్తిస్తారో  లేదో మాకు తెలియదు.   గుర్తుంచుకునేలా  మీరు హంటర్ పట్టి ప్రయత్నం చేయాలి.   లా రిక్రూట్మెంట్ మీరు చేయండి.  అది  ఇండిపెండెంట్ ఫంక్షనరీ.   అయినా బడ్జెట్ యిచ్చేది మనమే .  డబ్బు శాంక్షన్  చేసేది  మనమే, స్టేట్ గవర్నమెంట్  రెకమెండ్ చేస్తుంది . కాబట్టి   మీరు  రూల్ ఆఫ్ రిజర్వేషన్ను అమలు చేయండి.

ఒక చిన్న ఉదాహరణ.   కరీంనగర్ జిల్లాలో  నరసింహ  అనే సెషన్స్ జడ్జి  ఉండేవారు.  అతను కోస్టల్ నుండి ఇక్కడికి రావడం జరిగింది.   ఆ ప్రాంతంలో  12 క్లరికల్ పోస్టులు ఖాళీగా వుండేవి.  అందులో ఆయన కులానికి సంబంధించిన , అతని జిల్లాకు సంబంధించిన 10 మందిని  అపాయింట్  చేసుకోవడం జరిగింది.   ఇద్దరు స్థానికులను, ప్లీడర్ కులానికి,  ఎంప్లాయీస్ లీగల్ హేర్స్ను , అక్కడ పనిచేసే  అటెండర్స్ పిల్లలను తీసుకొనమని  చెప్పినా ఆయన తీసుకోలేదు.   అటువంటి పరిస్థితులలో మీరు  అన్యాయం జరుగుతున్నా ఊరుకోమంటారా?  మేము అన్యాయాలకు అలవాటుగా ఫిక్స్  అయిపోయాము.   మీరు ట్రాన్స్పరెన్సీ,  అకౌంటబిలిటీ అని అంటారు.   అన్యాయం జరుగకుండా  చేస్తామంటారు.  మరి న్యాయం చేసే న్యాయ సంస్థలో అన్యాయం జరుగుతూ ఉంటే  మీరు న్యాయ శాఖ మంత్రిగా ఉండగా , మీరు  అడ్వకేట్గా ప్రాక్టీస్ చేశారు కనక  మీకు నేను చెప్పనవసరం లేదనుకోండి.  ఈ అన్యాయాలను  జరుగకుండా తమరు   చూడాలి.   జరిగిన వాటికి  ఏమి చేస్తారో గానీ, ఇక

ముందు జరగకుండా చూడవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.30

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఆర్థిక శాఖ మంత్రిగారు రాష్ట్ర శాసన సభలో బడ్జెటు ప్రవేశపెట్టేముందు వారు ఒక ముసాయిదా బడ్జెటును తయారుచేసి ప్రజలలో ఆ ముసాయిదా మీద చర్చించి వివిధ వర్గాల ప్రజలయొక్క అభిప్రాయాలను సేకరించి, మేధావులు, ఆలోచనాపరులు, ఆర్థిక వేత్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పి వారు చెప్పడం జరిగింది. వారు ప్రణాళికేతర వ్యయం క్రింద 28,120.5 కోట్లు, ప్రణాళిక పద్దు క్రింద 11,299.5 కోట్ల రూపాయలు ప్రవేశపెట్టారు. ప్రజాఅభిప్రాయానికి నేను ప్రాధాన్యతను ఇచ్చాను, ప్రజలు వ్యక్తం చేసే దానికి అనుగుణంగా ముసాయిదా బడ్జెటులో పలుమార్పులు తీసుకొచ్చి ప్రాధాన్యత రంగాలలో అదనపు బడ్జెటును కేటాయించడం జరిగిందని చెప్పి వారు తనయొక్క బడ్జెటు ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. ముసాయిదా ప్రతిపాదనలో పేర్కొనటువంటి బడ్జెటు ఆ శాఖలకు కేటాయించడం జరిగింది. ప్రధానంగా నీటిపారుదల, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు వారు ముసాయిదా బడ్జెటు కంటే అదనంగా దాదాపు250 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. వ్యవసాయానికి అదనంగా75 కోట్ల రూపాయలు, నీటిపారుదలకు 100 కోట్లరూపాయలు, ఆదరణకు 15 కోట్ల రూపాయలు, కొత్తగా వినియోగదారుల చైతన్యం కార్యక్రమం క్రింద కోటి రూపాయలు కేటాయించాని చెప్పి వారు తెలియచేయడం జరిగింది. ఈ యొక్క అదనపు కేటాయింపులను ప్రజల మీద పన్నులు విధించకుండా నాన్‌టాక్సీ రెవెన్యూ ద్వారా సమకూర్చుకుంటామని ప్రధానంగా సీలింగ్ భూములను అమ్మకం ద్వారా యూజర్సు చార్జీస్‌యొక్క వసూలు ద్వారా 400 కోట్ల రూపాయలు అదనంగా రావచ్చు అని వారు అంచనాలు వేయడం జరిగింది. ఈ సీలింగ్ భూముల విషయాన్ని ప్రస్తావించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యొక్క సబ్ కమిటిని వేయడం, కేంద్ర ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని పూర్తిగా రిపీల్ చేయాలని చెప్పి చాలా1999 బిల్లు తీసుకొవచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్, వెస్టుబెంగాల్, మహారాష్ట్ర మినహాయిస్తే అన్నీ రాష్ట్రాలు కూడా యధావిధిగా రిపీల్ చేసి పట్టణాలలో ప్రధానంగా పేద ప్రజల కోసం గృహ నిర్మాణానికి సద్వినియోగానికి అవకాశం కల్పించాలని ఆ విధంగా భూస్వాములు, బూర్జువాలు పట్టణాలలో భూమిని స్వాహాచేసే నెపంతో అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని అడ్డం పెట్టుకొని కొనసాగుతున్నారు. వారికి ఈచట్టం ద్వారా వెసులుబాటు కల్పించకుండా యధావిధిగా అమలు చేయాలని కోరినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఒక సబ్ కమిటిని నియమించి కొన్ని రికమెండేషన్సు ఇవ్వడం జరిగింది. వాస్తవంగా ఆచరణ సాధ్యం కాని రికమెండేషన్సు ద్వారా అది అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం ఏ మాత్రం కూడా అది న్యాయం చేకూర్చదని యధావిధిగా దానిని తొలగించి పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలలో ఉన్న వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. విజన్ 2020 లక్ష్యాలను పెట్టుకొని గత రెండు సంవత్సరాలకు పైగా కార్యక్రమాలు నిర్దేశించుకొని ముందుకుపోతున్నది. విజన్ 2020 డాక్యుమెంటును తయారు చేసి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని బీడు భూములుగా ఉన్న లక్షలాది ఎకరాలను సాగులోకి తీసుకొని రావాలని దానికి కావలసినటువంటి సాగునీటిని సమకుర్చేడానికి అనేక ప్రాజెక్ట్సును నిర్మాణం చేసుకొని ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేయాలని ఒక దృక్పధంతోను, లక్ష్యంతో ఈ డాక్యుమెంటు తయారు చేసుకొని ఆ డాక్యుమెంటు ఆధారంగా ఒకసారి దానిని పరిశీలించినట్లయితే కొన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తే సాధ్యం అవుతుంది. 1999 నుండి డాక్యుమెంట్సు ఆధారంగా ఇప్పటివరకు విజన్2020 ప్రకారం మనం ముందుకుపోవాలంటే నిర్దేశించుకొన్న లక్ష్యాన్ని మనం చేరుకోవాలంటే కనీసం రెండు సంవత్సరాలలో 70 వేల కోట్ల రూపాయల పైచిలుకు వెచ్చించాల్సినటువంటి అవసరం ఉన్నది. కాని ఒకసారి చూసినట్లయితే ప్రభుత్వం ఇప్పటివరకు దాని మీద వెచ్చించిన డబ్బు కేవలం 6 కోట్ల రూపాయాలు మాత్రమే అని చెప్పి చూసినట్లయితే లక్ష్యానికి గమ్యానికి మనం ఆచరణలో చేపట్టే దానికి ఎంత వ్యత్యాసం వుందో ఒకసారి తెలుసుకొనే అవసరం వున్నది. ఆర్థిక మంత్రిగారు

ప్రధానంగా బడ్జెటులో ద్రవ్యలోటు 7,499 కోట్ల రూపాయలు, రెవెన్యూ లోటు 2,481 కోట్ల రూపాయలని వారు చూపించడం జరిగింది. ద్రవ్యలోటుకు, రెవెన్యూ లోటుకు ఉన్నటువంటి తేడా అల్లా ద్రవ్యలోటు అంటే మనం తీసుకొచ్చే అప్పులు, క్యాపిటల్ ఇన్‌వెస్టుమెంటు ద్వారా కొత్త ప్రాజెక్టులు పరిశ్రమలు ఇన్‌వెస్టుమెంటు చేసి తద్వారా ఆస్థుల రూపంలో మనకు కనపడేటటువంటిది దాని మీద వెచ్చించి భవిష్యత్ పెట్టుబడి భావించే దానికి పరిగణలోకి తీసుకొచ్చి , మనం తీసుకొచ్చేటటువంటి అప్పులు అన్నీ జీతభత్యాల కోసం అనుత్పాదక రంగంలో మనం దానిని ఖర్చు పెట్టడం ద్వారా అప్పులు పెరుగుతున్నాయి. అప్పులు తీసుకోవడంమే కాకుండా వడ్డీలు పెరుగుతున్నాయి . వడ్డీలను,అప్పులను చెల్లించడానికి మళ్లీ రుణాలను సేకరించవలసిన అవసరం వస్తుంది. మనం రుణాలు తీసుకురావడం అభివృద్ధికి కాకుండా ద్రవ్యలోటు, రెవెన్యూ లోటు, అన్నీ లోట్లను భర్తీ చేయడానికి రుణాలు తీసుకురావడానికి మన పరిస్థితి మారింది అంటే అప్పులు జాస్తీగా మారిపోయాయి, ఆస్థులు నాస్తిగా మారుతున్నాయి. మనం తీసుకొన్న అప్పులు పరిగణలోకి తీసుకొన్నట్లయితే 199495 సంవత్సరంలో 11,670.73 కోట్ల రూపాయాల రుణాల భారం మీద వుంటే 199596 వచ్చేసరికి 13,564.80 కోట్ల రూపాయలకు చేరింది. 200102 సంవత్సరం వచ్చేసరికి 42,556 కోట్ల రూపాయలకు చేరడం జరిగింది. గత 10 సంవత్సరాలలో నుంచి అప్పులను పరిగణలోకి తీసుకొన్నట్లయితే అనూహ్యంగా అప్పుల భారంపెరగడం జరిగింది. ఈ సంవత్సరం రుణ భారం కనీసం 49,912 కోట్ల రూపాయలకు పెరిగే అవకాశం వున్నదని చెప్పి మనకు వివరాలు తెలియచేస్తున్నాయి. ఈ రోజు రాష్ట్ర జనాబా 7 కోట్ల 50 లక్షలకు పైగా ఉన్నటువంటి జనాభాలో ప్రతి కుటుంబానికి రమారమి చూసినట్లయితే 51 వేల రూపాయలు అప్పును భరించే పరిస్థితి వస్తుందన్న విషయాన్ని గమనించాల్సిన అవసరం వుంది. అప్పులు పెరుగుతున్నాయి ఆస్థులు పెరగడం లేదు మనం రుణాలు తీర్చుకోడానికి ఈ విధంగా రుణాలు సేకరించడం ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఏ మాత్రం ఆరోగ్యకరం కాదు అది. ఆ విధంగా రాష్ట్రం ఆర్థికంగా దివాలతీసేటటువంటి ప్రమాదం కూడా ఏర్పడుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. 2001 సంవత్సరంలో తీసుకొన్న అప్పుల ద్వారా వడ్డీ రూపేణా ఏ విధంగా చెల్లిస్తున్నామో ఒకసారి గమనించినట్లయితే 20002001 సంవత్సరంలో 5,406 కోట్ల రూపాయలు వడ్డీ రూపేణా చెల్లిస్తావుంటే 20012002 సంవత్సరం వచ్చేసరికి 5,461 కోట్ల రూపాయలు మనం వడ్డీ రూపేణా చెల్లిస్తున్నాము. మ.12.40

ఈ సంవత్సరం ప్రపంచ బ్యాంకుకు చెల్లించవలసిన రుణాలపై వడ్డీ గురించి బడ్జెట్‌లో తెలియజేయనప్పటికీ దాదాపు ఆరున్నర వేల కోట్ల రూపాయలు వడ్డీగా ఈ సంవత్సరం చెల్లించవలసి వస్తుంది. ప్రపంచబ్యాంకు నుండి ఈవిధంగా అప్పులు తీసుకువస్తున్నప్పటికీ వాటిని సరియైన విధంగా సరియైన సమయంలో ఖర్చు పెట్టలేకపోవడం వలన అవి అప్పులు జాస్తి–అభివృద్ధి నాస్తి అన్నచందంగా మారిపోయింది. దీనికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మనం ప్రపంచబ్యాంకు నుండి తెచ్చిన రుణంలో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ ప్రాజక్ట్‌ను రు.358.75 కోట్లతో అభివృద్ధి చేయాలని సంకల్పించడం జరిగింది. దాని క్రింద ప్రపంచబ్యాంకు నుండి రు.312.11 కోట్లు రుణంగా సేకరించి దానికి మన రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రు.46.64 కోట్లు వెచ్చించి నాలుగు సంవత్సరాల క్రితం ఆ ప్రాజక్టును ప్రారంభిస్తే దాదాపు నాలుగైదు సంవత్సరాలైనప్పటికీ దాని క్రింద ఒక్క సెంటు అడవి కూడా పెరగడం కాని, అభివృద్ధి కాని చెందలేదంటే మనం ప్రపంచబ్యాంకు నుండి తెస్తున్న అప్పులు ఏమేరకు వృథా అవుతున్నాయో అర్థమవుతుంది. ఈ ప్రాజక్టును టేకప్ చేయకముందు మన రాష్ట్రంలో వున్న అడవుల విస్తీర్ణం 61.99 లక్షల హెక్టార్లయితే ప్రపంచబ్యాంకు నుండి ంతెచ్చిన రుణం దాదాపు రు.350 కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ అడవుల విస్తీర్ణం 62.45 లక్షల హెక్టార్లు మాత్రమే ఉందంటే తెస్తున్న అప్పులు ఎంతవరకు సద్వినియోగం అవుతున్నాయన్న విషయం మనకు స్పష్టంగా విశదమవుతుంది. అంటే పరిపాలనా రంగంలో వున్న లోపాల వల్ల కానీ అధికార యంత్రాంగంలో వున్న నిర్లక్ష్యవైఖరి కారణంగా కాని ప్రభుత్వ డబ్బు ఏవిధంగా దుర్వినియోగం పాలవుతుందో, దానిపై ప్రభుత్వం యొక్క అజమాయిషి ఏమేరకుందో మనం అర్థం చేసుకోవచ్చు. మన దేశంలో అతి ప్రధానమైన రంగం వ్యవసాయ రంగం. ఆ వ్యవసాయ రంగానికి అతి కీలకమైనది నీటిపారుదలఇంతటి కీలకపాత్రలను పోషిస్తున్నటువంటి ఈ నీటి పారుదల రంగానికి ప్రభుత్వం ఇస్తు న్నటువంటి ప్రధాన్యతను చూస్తుంటే అనేక

సంవత్సరాల నుండి పెండింగ్ ప్రాజెక్టులకు కేవలం అర కొర నిధులు కేటాయిస్తున్నది. వాటి మీద హెచ్చు నిధులు కేటాయించి , కేటాయించిన ఆ నిధులను వెచ్చించి ఆ ప్రాజక్టుల ద్వారా ఆశించిన ఫలితాలను రాబట్టకుండా కాలయాపన చేయడం వల్ల నదులలోని నీరు వృథా సముద్రంలో కలిసిపోతున్నది. ఈవిధంగా మనం గోదావరి నదీజలాల ప్రాజక్టులను పూర్తి చేసుకోలేకపోతున్నందువల్ల వెయ్యి టి.ఎమ్.సి.ల నీరు వృథాగా సముద్రం పాలవుతున్నది. అలా వృథాగా పోతున్న నీటిని వినియోగంలోకి తెచ్చుకోడానికి కేటాయించిన నిధులను పరిమితమైన సమయంలో ఖర్చు చేసి తద్వారా వాటి వినియోగానికి అవసరమైన చర్యలు తీసుకుంటే దానవల్ల అపరిమితమైన లబ్ధి పొందగలిగే విధంగా వాటి మీద డబ్బు కేటాయించి , కేటాయించిన డబ్బులను ఖర్చు చేయవలసిన అవసరముందని నేను కోరుతున్నాను. అలా కాకుండా పోటీలు పడి ప్రాజక్టులకు శంఖుస్థాపనలు చేయడం, అసలు సర్వేలు కూడా చేయకుండానే శంఖుస్థాపనలు చేస్తున్నారు. ఈవిధంగా ఏదో మొక్కుబడిగా ఆ ప్రాజెక్టులను మేము ప్రారంభించామని చెప్పుకోవడానికి శంఖుస్థాపన చేసి వదలేస్తే ప్రజలకు దాని వల్ల ఏమి ప్రయోజనం వుంటుందని నేను ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల అనుకున్న మేరకు ప్రయోజనాలు కలుగక సంబంధిత ప్రజల్లో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిపై అనుమానాలు కలిగే పరిస్థితి ఏర్పడింది. ఈ నీటిపారుదల రంగానికి గతంలో చేసిన కేటాయింపులను, చేసిన ఖర్చులను చూస్తే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏమేరకుందో అర్థం అవుతుంది. 1996-97లో రూ. 1724.90 కోట్లు కేటాయిస్తే రూ. 1561.14కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా 1997-99లో రూ. 2178.25కోట్లు కేటాయిస్తే, రూ. 1926.87కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈవిధంగా కేటాయించిన డబ్బును కూడా సకాలంలో ఖర్చు చేయకుండా వుంటే ఈ రంగం అభివృద్ధికి ఆనిధులు ఏవిధంగా దోహదం చేస్తాయో ఆలోచించాలని కోరుతున్నాను. ఈసారి బడ్జెటులో రూ. 2091.65కోట్లు కేటాయించారు. కాబట్టి దానినైనా పూర్తిగా ఖర్చు చేయవలసిందిగా కోరుతున్నాను. దాని వల్ల గోదావరి జలాల వినియోగం పై ప్రతిపాదించిన ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం, ఇచ్చంపల్లి మొదలగు ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడానికి, తద్వారా సేద్యపు నీటిని అందించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా కృష్ణా జలాల వినియోగానికి సంబంధించిన ప్రాజెక్టులైనటువంటి హంద్రీ-నీవా, గాలేరు-నగరి, కల్వకుర్తి, నెట్టెంపాడు, వెలిగొండ, భీమా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్-2 ఆఫ్ ఫేజ్-1 ఇవన్నీ పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకరావాలంటే నిర్థిష్టమైన కాలపరిమితిలో కావలసిన కేటాయింపులు చేసి ప్రతి సంవత్సరం కనీసం ఒకటి, రెండు ప్రాజెక్టులైనా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పరిశ్రమల రంగానికి సంబంధించి గతంలో జనవరి, 2001 లో భాగస్వామ్య సదస్సు జరిపినపుడు రూ. 36వేల కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు వస్తాయని, దానికి సంబంధించిన ఎంఓయు లపై సంతకాలు పెట్టడం జరిగిందని చెప్పారు. వాస్తవానికి చూస్తే అందులో ఎన్ని ఎంఓయులు ఆచరణలోకి వచ్చాయన్నది అనుమానాస్పదమే. ఈ పరిశ్రమల అభివృద్ధికి మీరు కేటాయిస్తున్న నిధులు ఏమేరకు దోహదపడుతున్నాయో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మన రాష్ట్రంలో సహజవనరులు మరియు మానవ వనరులు పుష్కలంగా వున్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాం . కాబట్టి ఈ రెండింటినీ సమన్వయం చేసి సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మన రాష్ట్రంలో వున్న ఖనిజ సంపద ఆధారంగా అనేక జౌళి పరిశ్రమలు, రసాయనిక పరిశ్రమలు అదే విధంగా టెలికమ్యూనికేషన్ రంగానికి సంబంధించిన పరిశ్రమలపై దృష్టిని సారించి వాటిని ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ పరిశ్రమల స్థాపనకు కావలసిన మౌలిక సదుపాయాలు, రహదారి, రవాణా సౌకర్యాలు ఎంతో అవసరం . ఈ రెండు రంగాలు పరిశ్రమలు రావడానికి దోహదపడతాయి. కాబట్టి వాటికోసం సరైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అదే విధంగా ఖాయిలా పడిన పరిశ్రమల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. డిసెంబర్ 2000 సంవత్సరం నాటికి 555 భారీ మధ్య తరహా పరిశ్రమలు ఖాయిలా పడితే వాటిలో 194 పూర్తిగా నష్టాలు చూపించిన పరిశ్రమలు. అందులో 350 పరిశ్రమలను బిఐఎఫ్ఆర్‌కు నివేదించడం జరిగింది. మిగిలిన వాటిలో 39 పరిశ్రమలను ఎపిఎస్ఎఫ్‌సి ఆర్థిక సహకారంతో నడపడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. అదే విధంగా 155

పరిశ్రమలను ఎపిఐఐసి సహకారంతో నష్టాల ఊబిలోకి పోకుండా కాపాడడం జరిగింది. ఈ పరిశ్రమల పరిస్థితి ఈవిధంగా వుంటే, ఇవి రాష్ట్ర అభివృద్ధికి ఏమేరకు దోహదం చేస్తాయో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన కోసం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. గతంలో 95 నుంచి 99 వరకు ఈ రాష్ట్రంలో రూ. 170కోట్ల విలువైన 21 పరిశ్రమలు మాత్రమే రావడం జరిగింది. నాలుగు సంవత్సరాల క్రితం సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో వున్న పరిశ్రమల పరిస్థితిని ఈనాటితో పోల్చి చూస్తే ఎన్ని పరిశ్రమలు కొనసాగుతున్నాయో, ఎన్ని మూత పడ్డాయో, ఆ పరిశ్రమలు మూత పడడానికి గల కారణాలను అన్వేషించి ఆ పరిశ్రమలను కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అటు తర్వాత ముఖ్యమైన రంగం విద్యారంగం . ఈ రంగానికి సంబంధించి ప్రభుత్వం యొక్క లక్ష్యం ఘనంగా వుంది. కాని దానిని సాధించడానికి కేటాయించిన నిధులు మాత్రం స్వల్పంగా వున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నిర్ధేశించుకున్న 2005 నాటికి వంద శాతం అక్షరాస్యత అన్నది ఏవిధంగా సాధ్యమవుతుందో ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అక్షర క్రమంలో మొదటి స్థానంలో వున్న మన రాష్ట్రం, అక్షరాస్యతలో 29 వ స్థానంలో వుందంటే ఎంతో విచారించవలసిన విషయం . ఈనాడు రాష్ట్రంలోని బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించడం కోసం ప్రాథమిక స్థాయిలోనూ పిల్లలకు విద్యాభ్యాసం కల్పించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం సంతృప్తికరంగా లేవు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలోని విద్యార్థులకు ఈవిషయంలో అందుతున్న విద్య అనుమానాస్పదమే. కాబట్టి ఏజన్సీ ప్రాంతాల బాలల విద్య కోసం అత్యంత ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసరం వున్నది. ఈనాడు మన రాష్ట్రంలో వున్న అక్షరాస్యతా శాతం చూసినట్లయితే 61 శాతానికి చేరుకున్నాం . 1991లో 44 శాతం వుంటే, పది సంవత్సరాలలో అది 61 శాతానికి చేరింది. అంటే ఈ పది సంవత్సరాల కాలంలో 17 శాతం మాత్రమే పెరిగిందంటే మన నిర్ధేశిత లక్ష్యం వంద శాతం చేరుకోవాలంటే ఇంకా 39 శాతం సాధించవలసి వుంది. పదేళ్లలో కేవలం 17 శాతం మాత్రమే కావించి రాబోయే మూడేళ్లలో 39శాతం సాధించడానికి అవసరమైన నిధులు ఏమేరకు కావాలో అన్ని కేటాయించకుండా మీరు కేటాయించిన ఈ అరకొర నిధులతో 2005 నాటికి వంద శాతం అక్షరాస్యత ఏవిధంగా సాధిస్తారో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుందని కోరుతున్నాను.

మ.12.50

ఈ పది సంవత్సరాలలో 17 శాతం సాధిస్తే 2005కు వంద శాతానికి చేరాలంటే , ఏ మేరకు నిధులు చేకూరాలో చూడాలి. విద్యాశాఖకు 2000-01 సంవత్సరానికి రు.3619.52కోట్లు కేటాయిస్తే, 2001-02 సంవత్సరంలో రు.4084.16కోట్లు, ఈ ఏడాది 2002-03కి రు.4449.43కోట్లు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రు.365.27కోట్లు మా త్రమే పెంచడం జరిగింది. రాబోయే మూడు సంవత్సరాలలో విద్యాశాఖకు నిర్ణయించిన లక్ష్యాలను చేరాలంటే కనీసం రు.6వేల కోట్లు అవసరం అవుతాయి. ఆవిధంగా ప్రతి సంవత్సరం రు.2వేల కోట్లకు బదులుగా రు. కేవలం రు.365కోట్లు మాత్రమే కేటాయించి అక్షరాస్యతను పెంపొందించాలని, విద్యా శాఖ ముందుకు వెళ్లాలని, ఈ సమాజం అంతా విజ్ఞాన సమాజంగా మారాలని రాష్ట్రంలో అంతా విద్యావంతులు కావాలని, తద్వారా నాలెడ్జ్ సొసైటీని సాధించాలని కలలు కంటున్నాము. ఆ కలలు కల్లలుగా మిగిలే ప్రమాదం ఉంది. కాబట్టి బడ్జెట్‌ను ఆ విధంగా పెంచాలని కోరుతున్నాను. ఐదు సంవత్సరాలనుండి పద్నాలుగు సంవత్సరాల వయస్సుల గల పిల్లలు 30లక్షల మంది బాల కార్మికులుగా చెలామణి అవుతున్నారు. గతంలో బాల కార్మికులు కార్మిక శాఖ క్రిందకు వచ్చే వారు. ఈ మధ్యనే ఈ చట్టాన్ని విద్యాశాఖకు మార్చారు. అయినా బాల కార్మికుల విషయంలో మార్పు లేదు. కనీసం 80లక్షల మంది వయోజనులు నిరక్షరాస్యులుగా ఉన్నారు. వారందరిని అక్షరాస్యులుగా చేయడానికి

అవసరమైనంత బడ్జెట్ ఉందో, లేదో మంత్రిగారు ఒకసారి ఆలోచన చేసుకోవాలి. ఎయిడెడ్ పాఠశాలల్లో వారికి సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. వారికి మూడు లేక నాలుగు నెలలకు ఒకసారి జీతాలు చెల్లించే పరిస్థితి ఉంది. వారికి ఆ విధంగా జీతాలు ఇస్తే, వారు ఏ విధంగా పనిచేస్తారో ఒకసారి ఆలోచన చేసుకోవాలని కోరుతున్నాను. గ్రామాలలో, పట్టణాలలో ప్రయివేటు విద్యా సంస్థల కోసం ధరఖాస్తు చేసుకుంటే , ఏదో ఒక కారణం చేత పెండింగు పెట్టి వారికి అవకాశం కల్పించకపోవడం సబబు కాదని తెలియచేస్తున్నాను. విద్యావిధానంలో కూడా మార్పులు తేవలసిన అవసరం ఉంది. గిరిజన ప్రాంతాలలో ఉండే వారికి వారి జీవన విధానాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను జోడించి ఆ విధంగా చేస్తే తప్ప వారు అక్షరాస్యులుగా అయ్యే అవకాశం లేదు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలలో మహిళలలో దాదాపు 61 శాతం ప్రాధమిక స్థాయిలో డ్రాప్ అవుట్సు ఉంటున్నాయంటే విద్యా పరిస్థితి ఎలా ఉందో తెలుస్తుంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్‌ను పెంచాలి.

ఇంటర్మీడియెట్‌లో కొనసాగే విద్యావిధానానికి, ఎమ్‌సెట్‌లో ఉండే విధానానికి పొంతన లేకుండా, డూప్లికేషన్ ఎగ్జామ్ జరగడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడులకు గురై వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆనాడు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్‌ను కేవలం 30 కళాశాలలను దృష్టిలో పెట్టుకొని దానిని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈనాడు 2500 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. తొమ్మిది లక్షల మందికి పైగా విద్యార్థులు ఇంటర్‌మీడియట్ చదువుతున్నారు. ఈరోజు పరీక్షా, విధానంలో కాని, ప్రశ్నా పత్రాల తయారీలో కాని, సిలబస్ విషయంలో కాని ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీగారు పూర్తిగా న్యాయం చేసే పరిస్థితిలో లేరు. కాబట్టి దానిని మూడు జోన్సుగా విభజించాలని కోరుతున్నాను. ఈరోజు ఉన్నత విద్య ధనవంతులకు, సంపన్నులకు పరిమితమైంది. రీస్ట్రక్చరింగ్ పేరు మీద ప్రాధాన్యత ఉన్న సబ్జక్ట్సు తొలగించడం జరిగింది. పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వారికి అందుబాటులో లేకుండా పోతుంది. వారు చదువుకోవాలంటే చదువు కొనాలనే పరిస్థితి ఉంది.

ఇంజనీరింగ్ కాలేజీల పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుంది. ఈనాడు 170 కాలేజీలు స్థాపించి 40 వేల మందికి పైగా అవకాశం కల్పిస్తున్నారు. ఈ రాష్ట్రంలో టీచర్సు కొరత బాగా ఉంది. దానికనుగుణంగా బిఇడి సీట్లను, కళాశాలలను పెంచాలని కోరుతున్నాను. లక్షమందికి పైగా బిఇడి పరీక్షలు వ్రాస్తే పదకొండు వేల మందికి మాత్రమే సీట్లు లభ్యం అయ్యే పరిస్థితి ఉంది. చాలామంది ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లే పరిస్థితి ఉంది. టీచర్ ట్రెయినింగ్ సర్టిఫికెట్సును మానివేయడం జరిగింది. బిఇడికి అధిక ప్రాధాన్యత ఇచ్చి , కళాశాలలను పెంచి ప్రయివేటు యాజమానమునకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో ఉన్న అనేక విశ్వ విద్యాలయాలలో వైస్ ఛాన్సలర్ పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. సంవత్సరాల తరబడి ఆ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల పరిపాలన ఏ విధంగా కొనసాగుతుందో ఒకసారి ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో విసి పోస్టులో ఇన్‌ఛార్జ్ విసి పేరు మీద విశ్వ విద్యాలయ న డపడం ఏ మేరకు సబబని అడుగుతున్నాను. విద్యావంతులైన, మేధావులను విసి పోస్టులలో నియమించవలసి ఉండగా ఐఎఎస్,ఐపిఎస్ చేసిన వారిని నియమించడం వల్ల, ఏ విధమైన అశాంతి ప్రబలుతుందో తెలుసుకోవాలని కోరుతున్నాను. వారి పనితీరు ఏ విధంగా ఉందో అర్థం కాని పరిస్థితి . ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను మేధావులతో, విద్యావంతులతో రీకాన్‌స్టిట్యూట్ చేయాలని కోరుతున్నాను. అనియత విద్యాబోధకులు నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ పేరు మీద సూపర్‌వైజర్సుగా, ఇన్‌స్ట్రక్టర్స్‌గా ఉన్నారో సర్వ శిక్ష అభ్యయన్ పేరు మీద కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు ఇచ్చింది. అనియత విద్యా కేంద్రంలో ఉన్న బోధకులను సంపూర్ణ అక్షరాస్యతను పరిగణనలోనికి తీసుకొని టీచర్సుగా పరిగణించాలని ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారికి స్పష్టమైన హామీ చ్చారు. అయినా ఆ హామీ కాగితాల వరకే పరిమితమైంది.

పాలిటెక్నిక్ టీచర్సు గత రెండు సంవత్సరాల నుండి రివైజ్డ్ పే స్కేల్సు ఇవ్వాలని, హైదరాబాదులో హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో రివైజ్డ్ పే స్కేల్స్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది . 1996 నుండి అమలు చేయకుండా ఉన్నారనే విషయం మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. ఈ విధంగా ఉన్నప్పుడు పరిపాలన ఏ విధంగా ముందుకు పోతుందో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. సాంఘిక సంక్షేమ రంగానికి రు.130కోట్లు పెంచామని చెప్పడం జరిగింది. అది నామమాత్రమేనని తెలియ చేస్తున్నాను. గిరిజన సంక్షేమ శాఖకు రు.412కోట్లు కేటాయిస్తే , కనీసం రు.75కోట్లు అదనంగా కావాలని అధికారులు పదే పదే కోరినప్పటికీ ఇవ్వలేదు. గిరిజన పాఠశాలలు మూత పడుతున్నాయి. ఆశ్రమ పాఠశాలల్లో టీచర్సు కొరత వల్ల మూతపడుతున్నాయి. అందువల్ల వాటిని దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖకు బడ్జెట్‌ను పెంచవలసిన అవసరం ఉంది. బిసి సంక్షేమ శాఖకు కేవలం రు.24కోట్లు మాత్రమే పెంచడం జరిగింది. వాస్తవంగా ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం వేలాది మంది బిసి విద్యార్థులు హాస్టల్ సీట్ల కోసం దరఖాస్తులు పెట్టుకుంటే అర్హత ఉన్నా, వారికి వసతి కల్పించలేని పరిస్థితి ఉంది. బిసి విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతుంది.

మ. 1.00

అదే విధంగా వికలాంగుల శాఖ విషయంలో ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌ను తప్పకుండా పెంచుతామని హామీ ఇచ్చారు కానీ పెంచలేదు. మహిళా శిశు సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖలకు కావలసిన నిధులు సమకూర్చలేక పోవడం వల్ల వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం దృష్టి సారించవలసిన అవసరం ఉంది. గతంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం కొన్ని పథకాలు ప్రవేశపెట్టింది. వారి స్థితిగతులలో మార్పు తేవడానికి, వారికి ఉపాధి అవకాశాలు పెంచడానికి, చేతి వృత్తుల మీద ఆధారపడిన వర్గాల వారికి ''ఆదరణ'' పథకం ప్రవేశపెడితే అది గత రెండున్నర సంవత్సరాలుగా నిరాదరణకు గురి అవుతోంది. ''ముందడుగు'' పథకం వెనుకడుగుగా అవుతోంది. '' చేయూత'' చేయూతనిచ్చే పరిస్థితిలో లేదు. '' రోష్ని'' అంధేరీ గా మారుతోంది. ''వెలుగు'' చీకటిగా అవుతోంది. వీటిలో అవకతవకలు జరిగాయని, అవినీతి చోటు చేసుకుందని, మానేయకుండా, మార్పులు చేసి, అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఆ రకంగా తప్పకుండా అవన్నీ ఆచరణకు వచ్చే విధంగా చెయ్యాలని కోరుతున్నాను.

ప్రధానంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఉంది. ఈ సమాజంలో సాంఘికంగా ఉన్న అంటరానితనం నివారణకు, దేవాలయాలలో ప్రవేశం నిషేధం గురించి ఆ కమిషన్‌ను వెయ్యడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వారు పర్యటించి, వాస్తవ విషయాలను తెలుసుకుని 42 సిఫార్సులను జారీ చేశారు. చాలా సంతోషం. ఈ ప్రభుత్వం అంశాలపై ఎస్.సి, ఎస్.టి కమిషన్‌ను ఏర్పాటు చెయ్యడానికి సిద్ధమయింది. ఇందుకు సంబంధించిన బిల్లును మొన్ననే ఇక్కడ ప్రవేశపెట్టారు. ఎస్. సి, ఎస్.టి కమిషన్‌కు ఎస్.సి కి చెందిన వ్యక్తిని ఛైర్మన్‌గా ఉంచాలి. జస్టిస్ పున్నయ్య గారి వంటి వ్యక్తిని ఛైర్మన్‌గా నియమిస్తే, ఈ వర్గాల వారు ముందుకు పోయే అవకాశం లభిస్తుంది. దానిలో ఎస్.సి, ఎస్.టి సభ్యులు మాత్రమే ఉండాలి. గతంలో మూడు రోజులు అస్పృశ్యతా నివారణకు ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నాను.

ప్రమాదవశాత్తు మరణించిన వారికి ప్రభుత్వం ''ఆపద్బంధు'' పథకం ప్రవేశపెట్టింది. ఈ పేరు మీద ఆరు వేల మందికి కుటుంబాలకు మాత్రమే ఆర్థిక సహాయం ఇస్తామని కూడా చెప్పారు. మళ్లీ అదనంగా 3,200 మందికి ఆర్థిక సహాయం ఇస్తామని కూడా చెప్పారు. గతంలో 1లక్ష రూపాయలతో చేసే కార్యక్రమం రు. 50 వేలకు తగ్గించారు. జీవిత భీమా సంస్థకు దరఖాస్తులు పెట్టుకుంటున్నారు ప్రమాద వశాత్తు చనిపోతే దరఖాస్తులు చేసుకుంటున్నారు. వారంతా పేద ప్రజలు. కలెక్టర్ వద్దకో, ఎం.ఆర్.వొ

వద్దకో పోతే, ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్డ్ అంటున్నారు. ఎవరు ముందు చనిపోతే వారికి వస్తుందంటారు. చనిపోయిన వారందరి కుటుంబాలకు వచ్చే విధంగా భీమా వసతిని కల్పించాలి. నిధులు పెంచాలి. ''ఆపద్బంధు'' పథకం క్రింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి '' ముందు రాలేదు, తరువాత వచ్చారు కనుక ముందు వచ్చిన వారికే ఇస్తాము, తరువాత వచ్చిన వారికి ఇవ్వలేకపోతున్నాము'' అని చెప్పడం ఏ మాత్రం సమంజసం కాదు. మానవతా దృక్పథంతో అర్హత గల పేద కుటుంబాల వారందరికీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అందుకు కావలసిన నిధులు వెచ్చించాలి.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన ప్రాంతాలకు ''పనికి ఆహారం'' పథకం పేరుతో దేశ వ్యాప్తంగా 34.5 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తే, మన రాష్ట్రానికి 50 శాతం రు. 1864.50 కోట్ల విలువ చేసే 16.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తే, ఈ పథకం ద్వారా అనేక గ్రామాలలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి కేటాయించడం జరుగుతుంది. రోడ్లు, చెరువులు, పూడికలు తీయడం, మరుగుదొడ్లు నిర్మించడం, పాఠశాల భవనాల కోసం ఉపయోగించడం వంటి కార్యక్రమాలను వ్యవసాయ కూలీలకు పని కల్పించడానికి వంటి మంచి ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఇస్తే, చాలా వరకూ అన్ని గ్రామాలలో చక్కగా కార్యక్రమాలు జరుగుతున్నాయి అనే భావన వ్యక్తం చేసిన సందర్భంలో, యంత్రాల ద్వారా పనులు చేయించి వసూలు చేస్తున్న విధానం ఉందని చాలా చోట్ల చాలా మంది తెలియచేస్తున్నారు. పలుకుబడి గల వ్యక్తులు, కాంట్రాక్టర్లకు పనులు కేటాయిస్తున్నట్లు కూడా వినిపిస్తోంది. ఏ ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేస్తున్నారో, ఆచరణలో ఆ రకంగా కాకుండా, వ్యవసాయ కూలీలకు పని కల్పించకుండా, యంత్రాలతో చేయిస్తున్నారనే మాట రాకుండా, రాజకీయాలు లేకుండా, కాంట్రాక్టర్లకు అవకాశం లేకుండా చెయ్యాలని కోరుతున్నాను. భవిష్యత్తులో 5 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రం ఇస్తామని చెప్పింది కనుక దానికి తగిన చర్యలు తీసుకుని, గ్రామాలలో పలు కార్యక్రమాలను చేసే విధంగా దృష్టి సారించాలి.

వ్యవసాయ రంగం విషయం తీసుకుంటే, ఈ సభలో చాలా సందర్భాలలో ప్రసంగించాము. సంస్కరణలు తీసుకురావడం జరుగుతోంది. సంస్కరణలకు మేము వ్యతిరేకం కాదు. కానీ ఈ పేరుతో విద్యుచ్ఛక్తి ఛార్జిలను పెంచడం అనేది మంచిది కాదు. సంస్కరణలు అంటే ఛార్జిలు పెంచడం అనే భావన ఉంది. సంస్కరణల ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరాలలో జరిగే నష్టాలను అరికట్టి, అవినీతి కార్యక్రమాలు లేకుండా చెయ్యాలి. గత సంవత్సరం రు. 1000 కోట్లు అదనంగా రెవెన్యూ ఛార్జెస్ తెచ్చామని వివరాలు చెప్పారు. ఈ సంవత్సరం అదనంగా విద్యుత్ ఛార్జిలు పెంచడం జరుగుతోంది. దీనిపై మొన్న సభలో చర్చ వస్తే, మా సభ్యులు సూటిగా అడిగారు. ముఖ్యమంత్రిగారిని అడిగితే విద్యుత్ సంస్కరణలలో భాగంగా విద్యుత్ ఛార్జిలను పెంచడం తప్పనిసరి పరిస్థితి అనే విషయం చెప్పిన తరువాత ప్రతి సంవత్సరం విద్యుత్ ఛార్జిలను పెంచడమే సంస్కరణల ప్రక్రియలో భాగం అనేది ప్రజలలో ఒక భావం ఉంది కనుక దానిని తొలగించడానికి రు. 1792 కోట్లు స్పెసిఫిక్‌గా విద్యుత్ రంగాన్ని ఆదుకోడానికి డిమాండ్‌లో పెట్టారు కనక దానిని యధాతథంగా కేటాయిస్తే ఒక్క రూపాయి కూడా సామాన్య ప్రజల మీద పడే అవకాశం లేదు. కనుక రు. 1792 కోట్లు యధాతథంగా పొందుపరచాలని కోరుతున్నాను.

ఉపాధి కల్పన విషయానికి వస్తే, ప్రభుత్వ సంస్థల యొక్క పరిధి క్రమేణా తగ్గుతోంది. వాస్తవంగా సమాజంలో గల బడుగు, బలహీన వర్గాలకు, ఎస్.సి, ఎస్.టి లకు రాజ్యాంగం ద్వారా సమకూర్చబడిన హక్కులలో ఉపాధి అవకాశాలు క్రమేణా ప్రైవెటేజేషన్ వల్ల తగ్గిపోతున్నాయి. ప్రైవెటేజేషన్‌కు పోవడం వల్ల క్రమేణా ఆ అవకాశాలు తగ్గిపోతున్నాయనే భావన వారిలో కలుగుతోంది. కనుక ప్రైవేటు సంస్థలలో రిజర్వేషన్‌పై చర్చ కొనసాగించాలి. సింగిల్ చర్చగా ముందుకు తీసుకుపోవాలి.

సహకార రంగం విషయంలో చూస్తే బ్యాంకుల పరిస్థితి ఎట్లా ఉందంటే, కృషి బ్యాంకు నుండి చార్మినార్ బ్యాంక్ వరకూ మధ్యతరగతి కుటుంబాల వారు కష్టపడి ఆదా చేసుకున్న సొమ్ముని జమ చేస్తే, ఎటువంటి భద్రత లేకుండా, చట్టంలో గల లొసుగుల వల్ల ఏ విధంగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారో, దానిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని తగిన రక్షణ కల్పించాలి. (కం)

ను 1.10

ఆదుకోవలసిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వం మీద ఉందని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ప్రధానమైన ఈ గృహనిర్మాణ విషయంలో కూడా డిసెంబరు 2001 వరకు పట్టణాలలో 39,61,981 ఇళ్ల నిర్మాణం మాత్రమే జరిగిందని ప్రభుత్వం తెలియజేస్తున్నారు. ఈ శాఖకు రు.526.54 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం వాల్మీకి అంబేడ్కర్ ఆవాస్ యోజన పథకం పట్టణాలలో నివసిస్తున్న పేద వారి కోసం ప్రవేశపెట్టింది. పట్టణాలలో నివసిస్తున్న పేద వర్గాల వారికి, బలహీన వర్గాల వారికి, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల కోసం శాశ్వత గృహనిర్మాణం కోసం రు.40 నుంచి 60 వేలు గృహనిర్మాణం పేరు మీద హడ్కో ద్వారా రుణం కల్పించబడింది. ప్రభుత్వం 50 శాతం పూర్తిగా సబ్సిడీ ఇస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల ఇళ్ల నిర్మాణం కోసం ముందుకు వస్తున్నది. దానిని అమలు చేయడానికి, ఆచరణలోకి తీసుకురావడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హౌసింగు కార్పొరేషన్ ద్వారా పట్టణాలలో కూడా టౌన్‌షిప్ కార్యక్రమం చేపట్టాలని అనేక సంవత్సరాల నుంచి ఈ రోజు పట్టణాలలో నివసిస్తున్నటువంటి పేదలకు యదాతథంగా పట్టాల పంపిణీ చేయకుండా ఎక్కడైతే 20, 30 సంవత్సరాల నుంచి ఈ రోజు ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ, స్లమ్స్ యొక్క పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని అటువంటి వారికి ప్రభుత్వం అండగా ఉండి వారికి రక్షణ కల్పించాలని, పట్టాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణానికి దోహద పడవలసింది పోయి ఈ రోజు జంటనగరాలలో చూస్తున్నాము. ఎన్‌టిఆర్, అన్నా నగర్‌లలో 20 సంవత్సరాల నుంచి ఉంటున్న వారిని కొంతమంది భూస్వాములు డాక్యుమెంట్ పేరు మీద నిర్దాక్షిణ్యంగా వెలికి తీస్తున్నారు. వారిని ప్రభుత్వం రక్షించకపోవడం ఏమాత్రం సబబుగా లేదు.

మహిళా స్వయం సహకార సంఘాల విషయాలలో ప్రభుత్వం సిఎమ్ఇవై తరపున తగు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా యువత నిరుద్యోగులుగా ఉంటూ, గత రెండు సంవత్సరాల నుంచీ గ్రూపులుగా ఏర్పడి శిక్షణ పొంది వస్తే మనం కోట్లాది రూపాయలు శిక్షణ పేరు మీద ఖర్చు చేశాము. ఇప్పటి వరకు వారికి ఎటువంటి ఆర్థిక సహాయం ఇవ్వకుండా ఉన్నాము. వారికి శిక్షణ ఏ మార్కెట్లో అయితే ఫిజిబిలిటీ ఉన్నదో ఏ పరిధిలో అయితే ఉపాధి పేరు మీద నాలుగు డబ్బులు సంపాదించగలరో ఆ రంగంలో వారికి ప్రవేశం కల్పించలేదు. సిఎమ్ఇవై పేరు మీద గతంలో అనేకమంది ప్రభుత్వం ద్వారా ఆర్థిక లబ్ది పొందారో, ఎన్ని గ్రూపులు వాస్తవంగా ఈ రోజు పని చేస్తున్నాయో చూడాలి. ప్రభుత్వం ఒక కార్యక్రమం తీసుకున్నప్పుడు శాశ్వత పరిష్కారం కోసం దీర్ఘకాలిక అలోచన చేయాలని చెబుతున్నాను. తాత్కాలికమైన ఉపశమనం కోసం చర్యలు చేపట్టకుండా వారికి ఇచ్చేది ఒక దశలో రు.25 వేలు, రెండవ దశలో రు.25 వేలు, 3 వ దశలో రు.50 వేలు ఈ రకంగా ఇచ్చినట్లయితే అది ఏమాత్రం ఉపయోగం కాదు. ఈ విధంగా లక్షల రూపాయలు ఉన్న పళంగా శిక్షణ అందించి అన్ని గ్రూపులను ఆదుకోవలసిన అవసరం ఉంది అని సూచిస్తున్నాను. మహిళా సంఘాలకు ఇవ్వవలసిన రివాల్వింగ్ ఫండ్ సంవత్సరమున్నర పూర్తి అయినా వారికి రాలేదు. వారు ఎదురు చూస్తున్నారు. వారికి ఆ ఫండ్ ఇచ్చి వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా వివిధ శాఖలలో పలు మార్పులు చేసి కావలసి నిధులు కేటాయించి, కేటాయించిన నిధులు ఖర్చు అయ్యే రీతిలో తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ను.1-20

**SRI ASADUDDIN OWAISI :** Mr. Deputy Speaker Sir, first of all, I would like to thank you for giving me this opportunity.

Sir, the Hon'ble Finance Minister during his last three Budget Speechs and the Hon'ble Chief Minister at various fora have repeatedly promised the people that they are bent upon providing overall economic propsperity to the State Observing the recent course of events, one can easily come to a conculsion that the said promise had not only become an "unreality" but also a "teasing illusion". I think these are the words which rightly describe this Government's peformance during the last few years.

Sir, we, the opposition, always used to claim that this Government during the last few years had increased the taxes and thereby burdened the people of Andhra Pradesh. Sir, our claim is an absolute truth and can be corroborated or substantiated by the figures presented to this august House, by none other than the Government itself.

Sir, I would like to draw the attention of this august House, through you, to page No.40 of Budget in Brief, which contains information on Stamps and Registration. Sir, one can observe that during the year 1994-95, the collection was Rs.313.60,000 lakhs and in the year 2002-03 it has increased to Rs.821,00,950 lakhs. Sir, similar is the case with Excise. From 187,00,00 lakhs it has increased to 443,71,50 lakhs. Sir, there is a two fold increase in State Excise. Sir, taxes on Sales have increased from Rs. 2827,24,250 lakhs to Rs. 8754,40,000 lakhs. Here, the increase is not only two fold but even trebled. Sir, 1994-95, taxes on vehicles is Rs.355,20,86 lakhs and now it had increased to Rs.1032,75,79 lakhs, thus registering a two fold increase. Sir, taxes on goods and passengers, in the same year was Rs.11.71 lakhs and in 2002-03, it had increased to Rs.70.40 lakhs. Sir, now comes taxes on duties of electricity. It was Rs.84,12 lakhs and it has now increased to Rs.499 lakhs now. Sir, it had more than doubled. Sir, all this clearly shows that this Government is doing quite opposite to what it says.

Next Sir, I want to say something about APSRTC. Sir, in page-28 of Budget in brief, a mention was made with regard to increase in revenue. The passengers carried in the year 1994-95 were 119.40 lakhs. It has come down to 105.64 lakhs. In 2001-02, the occupancy ratio was 76% and now, it came down to 61%. Sir, what does this performance show ? It clearly shows that the bus-fares have been increased, motor vehicle taxation has been increased, but the number of passengers being carried daily, has been reduced. The occupancy ration has come down.

Sir, for the people of Andhra Pradesh, there are alternative means of transport. They can use autos, seven seaters, private buses etc. But what about power ? The people of Andhra Pradesh have left with no other alternative but to buy it from AP Transco. Sir, the Hon'ble Chief Minister, day-in and day-out talk about the success of power sector reforms. He talked about Uniter Kingdom. Sir, many companies are there. Power Grid is thee, Power Zen is there and Nuclear power is also there. Sir, why do not the Hon'ble Chief Minister always talks about other countries ? He can give examples like Australia and Aragentina. What has happened over there.? He can also talk about New Zealand. Sir, right now, in United Kingdom, a huge outcry is taking place due higher power tariff rates. People are resenting over there. From the day, the present Chief Minister had assumed power, the rates of A.P. Transco have increased by 200%. Sir, despite that, it is still in doldrums. But Sir, the people are left with no other alternative but to buy power from AP Transco. Sir, AP Transco is a bottomless pit. I do not whether I would live to see that day when AP Transco would earn profits.

దినాలు పెంచామని అంటున్నారు. పనికి ఆహారంఅని పెట్టారు నిజమే. రైతు మొత్తం బియ్యం అక్కడ పెడితే, బియ్యం నిల్వలను ఎఫ్‌సిఐలో పందికొక్కులు పాడుచేస్తున్నాయని చెప్పి మేమంతా ధర్నా చేశాము. ఇక లాభం లేదుఅని ఎఫ్‌సిఐ మీద దాడి చేయాలని వ్యవసాయ కూలీలు ధాన్యాన్ని దోచుకొని తినాలనే ఆలోచనకి వచ్చారు. ఎందుకంటే కడుపు మంట పుడితే నేరంఅనే ఆలోచన రాదు కదా?

మ. 2.40 .

Necessity knows no law. ఆకలి మంటకు చట్టం తెలియదు. అక్కడ తగ్గిపోయిన తర్వాత మీరు విడుదల చేశారు. బాగానే ఉంది. కాని ఇప్పుడు ఏవి తింటున్నాయో చూస్తే, కొత్తరకమైనవి తింటున్నాయి. ఇప్పుడు ఏ కులాలకు పోకుండా కొత్తరకమైనవి.

నిన్న నా దగ్గర నకరేకల్ నియోజక వర్గంలోని ఒక మాజీ సర్పంచ్ ఇంట్లో దాడి చేస్తే 65 బస్తాల బియ్యం దొరికాయి. ఈ విధంగా మా వద్ద ఎక్కడ చూసినా ప్రజలు విజెలెంట్‌గా ఉన్నారు కాబట్టి ప్రతి విషయంలో వెంబడి పడుతున్నారు. కనుక మేము అడుగుతున్నాము. ఇప్పటికి కూడ ఈ కొత్త రకమైన కొక్కులకు పెట్టకండి . కొంతమంది కార్యకర్తల భోజన పథకం కానీయకండి. ఆ విధంగా చేస్తేనే తగిన విలువ వుంటుంది. ఇప్పుడే లక్ష్మణుడు పనికి ఆహార పథకం, పనికి ఆహార పథకం అంటూ మీరు దానిని దుర్వినియోగం చేస్తున్నారన్న ఆలోచన వచ్చేలాగా ఈ ప్రభుత్వం చేస్తున్నదని చాలా ఘోషించాడు. అలా చేసినట్లయితే చాలా దారుణంగా ఉంటుంది. పేదలను బ్రతికించడం కోసం తగిన విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా వాళ్ల జీవన విధానాలలో మార్పు రావడానికి పని చేయాలి. ఉత్పత్తులు పెరగడానికి ప్రయత్నం చేయాలి. అందుకు ఈ ప్రభుత్వం ఎందుకు సిద్ధపడటం లేదు? వారి వారి ఇష్టం వచ్చిన రీతిలో ఖర్చు పెడుతున్నారు. ప్రజల కోసం ఖర్చు పెట్టే పరిస్థితి లేదు.

మరొక విషయం, లా అండ్ ఆర్డర్ గురించి చెప్పక తప్పదు. లా అండ్ ఆర్డర్ కు సంబంధించి పరిశీలించినట్లయితే , ఎక్కడైనా ఈ కాల చక్రం ఆగుతుందేమో గానీ ఈ రోజు మీ పోలీసులు చేసే తప్పుడు పనులు మాత్రం ఆగవు . ఇందులో వారు ఒక్కరే కాదు అనేక మంది పెద్దలు ఉన్నారు. వెనుక ముందు ఆలోచించి వాళ్లకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం కూడా వుంది. ఒకసారి ఆలోచిస్తే మన వద్ద ఉన్న గన్‌మెన్‌లకు కూడా టి. ఎ.లు లేవు. హోం మంత్రి గారు మీరు ప్రక్కనే ఉన్నారు. ఒకసారి ఆలోచించండి. వాళ్ల టిఎలలో డిస్క్రిమినేషన్ ఇచ్చారు. పోలీసు కానిస్టేబుల్‌కు సంబంధించి కనీసం సైకిలు లోను ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఇక్కడ చూసినట్లయితే ఒక ఎస్ఐ మొత్తం చేయాలి. విచారణ ఆయనే చేయాలి. మంత్రులు, పెద్దలు ఎవరు వచ్చినా వారి మీదకు వచ్చి ఎవరూ పడకుండా బార్డర్లు కాయాలి . ఇది ఎక్కడ సాధ్యమవుతుంది. ప్రాపర్ ఇన్వెస్టిగేషన్ ఎక్కడ ఉంటుంది? మీరు స్వర్ణాంధ్ర వైపు పోతాము అంటున్నారు. నేరాలు లేకుండా చేస్తాము అంటారు. మరొక వైపు నేరాలు లేకుండా సమగ్రంగా చూస్తామంటున్నారు. సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, నేరాలను అదుపు చేస్తామని చట్టం తెచ్చారు. ఆ చట్టం ఎంతమంది మీద, ఎవరి మీద పెడతారు? ఆ రోజు బిల్లు అర్థరాత్రి తెచ్చింది. చీకటి బిల్లు అన్నారు. ఆ విధంగా చేసినా ఇది కాలేదు. అయినా మీ పెద్దలు ఏమి చేస్తున్నారు?

మహబూబ్‌నగర్ లో గిరిజన వ్యాపారిని హత్య చేశారు. షాద్‌నగర్‌లో పోలీసుల అఘాయిత్యం మీకు తెలియనిది కాదు. ఖమ్మం జిల్లాలో వ్యాపారిని చంపి, మళ్లీ మీకు తెలియనట్లు చప్పుడు లేకుండా ఎక్కడ ఉన్నాడు అంటున్నారు. మా ఆబోతు లక్ష్మి గురించి చెప్పే అవసరం లేదు. రోజు వారీగా ఈ విషయాలన్నీ పెరుగుతున్నాయి. ఇవన్నీ సంస్కరణలలో భాగమా? వీటన్నిటితో మీరు ప్రజలవద్దకు వస్తారా? మళ్లీ గెలుస్తాము, మేము. ఎందుకంటే ఇప్పుడు గెలుస్తామని చెప్పడానికి ఇప్పటి నుంచే మోరల్ బూస్టింగ్? మా వద్ద ఒక హిప్నొటైజ్ చేశేవారు ఉండే వారు. వారు అవుతున్నది అవుతున్నది, అవుతున్నది

అంటే వాడు కాకపోయినా అయినట్లే భావించాలి . అప్పటిదాకా నిద్రపోయేది పడిపోయిన వాడిలా. మీరు ఆ విధంగా ప్రజలను హిప్నటైజ్ చేయలేరు.

మీ విధానాల వల్ల ఆ విధమైన ఇబ్బందులు వస్తున్నాయి. ప్రజలను మీరు మభ్య పెట్టాలని చూడకండి. ఇంకా ఎంతకాలం మభ్య పెట్టగలరు?

జైళ్లకు సంబంధించిన పరిస్థితి . అవి చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. హోం మంత్రి గారు వాటికి సంబంధించి ప్రకటించారు. నేను శిక్షలు తగ్గిస్తాను. ఖచ్చితంగా మీ సత్ప్రవర్తన చూస్తాను, తెస్తాను అన్నారు. ఇప్పటిదాకా కాలేదు. అది చూడండి సత్ప్రవర్తన పేరుతో మీరు చెప్పే వాటిని వినే ప్రజాస్వామ్యం కాదిది. అదే విధంగా మీరు చెబుతున్న పద్ధతులలో చాలా వ్యత్యాసం వుంది. లా అండ్ ఆర్డర్ సవ్యంగా వుందా అంటే అదీ ఎక్కడ చూసినా సరిగా లేదు. మీ పై అధికారులు చేస్తున్నటువంటి పరిస్థితి ఒకసారి గమనించండి. మొన్న మనం నక్సలైట్స్‌కు సంబంధించి ఒక మంచి వాతావరణాన్ని తయారు చేయాలి, వాళ్లతో టాక్స్, డైలాగ్స్ చేద్దామని కూర్చుని చర్చించుకున్నాము. మీ డిజి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏమిటి? నక్సలైట్స్‌కు సంబంధించి కూడా ఎక్కడైనా వెనుకకు పోము అని అన్నారు. ఆ పరిస్థితి ఎందుకండీ. అది మీకు ఉపయోగ పడుతుందా? మీరు డైలాగుకు నిలబడే వారిలా ఉంటారా? అందువల్ల కొన్ని విషయాలలో ఆచితూచి మాట్లాడవలసిన అవసరం ఉంది. ఇకపోతే ఎప్పుడూ చెబుతూ ఉంటారు. మేము ఎంతో సెక్యులరిస్ట్‌లము అని . నిజమే మీ లౌకిక వాదం చిన్న లౌకిక వాదం కాదు. ఎందుకంటే గుజరాతులో ఒక హైకోర్ట్ జడ్జి ఖాద్రీ గారు పాపం తన ఇల్లును మొత్తం ఖాళీ చేసుకుని ఇంకో హైకోర్ట్ జడ్జి ఇంటిలో తలదాచుకునే దయనీయమైన పరిస్థితి. ఆఖరుకు Verma Commission కమిషన్ ఏమి చెప్పిందండీ? కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ఏమిటి? నిన్న ఏమి చెప్పారంటే ఆఖరుకు హోలీ కూడా అక్కరలేదని రాష్ట్రపతి గారు చెప్పారు. ఇంత కంటే దయనీయమైన పరిస్థితి ఏమికావాలి? అయినా ఎన్‌డిఎని మీరు ఏమీ దాటలేరు. మేము మాత్రం ఖచ్చితంగా ఉన్నాము. ఎన్‌డిఎ దాటితే బైటికి పోతాము. మీది ఎంత pseudo secularism? మైనారిటీలపై దాడి, దగా జరుగుతున్నది. మైనారిటీలను అన్ని రకాలుగా పీల్చుకు తింటున్నారు.

ఈ రోజు మీరు కళ్లు తెరవాలి. కాని ఏం లాభం కోసం రాజకీయ విధానాలు తుంగలో తొక్కారు ? కానీ పాపం రామారావు గారి ట్రూ వారసులు. అయితే నిన్ననే మీరు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఆ 20 సంవత్సరాల స్ఫూర్తి మీకు వుంటే ఈ విధమైన పరిస్థితులలో పద్ధతులలో మీరు ఉంటారని చెప్పి అనుకుంటున్నాను. ఏది ఏమైనా సరే ప్రభుత్వానికి తగిన విధంగా ఆలోచన ఉందా? ఇప్పటికైనా సరే మేము అనేక విధాలుగా పొదుపు చర్యలకు సంబంధించి చెప్పాము . అయ్యా మీ కొటేషన్స్ ఒకసారి చూడండి . ఆర్థిక మంత్రికి ప్రత్యేకించి చెప్పాము. పాపం వారు ఏమో పని మీద బైటకు వెళుతున్నారు. నేను చెప్పాను. అయ్యా ఎక్సెస్ చేస్తే అదే వర్క్ అయితే లెస్ లు చేస్తే అదే వర్క్. దీనిని గురించి ఎందుకు ఆలోచించలేదు? ఒక సమగ్రమైన పద్ధతిని రూపొందించారా? అంటే వారు ఎక్సెస్ వేసినా, లెస్ వేసినా పెద్దలకు ఎవరికైనా ముట్టేవి ముడుతున్నాయా? మరి దానిని మీరు ఏవిధంగా కంట్రోలు చేస్తారు? టెండర్స్‌ని రింగ్ చేస్తున్నారు. ఏం? ఈ రింగ్ చేసే విధానాన్ని లేకుండా చేయడానికి సమగ్రమైన పద్ధతిని ఆలోచించలేమా? అలా చేస్తే మనకు కూడా ఏమైనా నష్టం అవుతుందా? అంతర్గతంగా అయినా ఈ విషయాలను ఆలోచించమని చెబుతున్నాను. ఇంకా అతి హేయమైన చర్య.

ఆర్ అండ్ బి మంత్రి గారు ఒకసారి ఆలోచించాలి . మా వద్ద హై వేలకు, ఒక ట్రాక్టర్ మట్టికి రూ. 300 అంటే, కన్సాలిడేట్‌గా చూస్తే వారికి ఎంత ఖర్చు అవుతుందంటే ప్రొక్లైన్స్‌తో చేస్తే దీనితో పోస్తే కిరాయి రూ. 25 , ట్రాక్టర్ చార్జ్ రూ. 30 అంటే మొత్తం రూ. 55 అవుతాయి. కానీ రూ. 55 తో అయ్యేపనికి మనం ఎంతిస్తున్నామంటే రూ. 300 ఇస్తున్నాము. అందులో మొత్తం రూ. 100 తీసి వేసినా ఇంకా రూ. 200 మిగులు తున్నాయి. అవి ఎవరికి పోతున్నాయి? దానిని మీరు ఆలోచించాలి. కొన్ని పనులు చేసిన తరువాత డబ్బులు ఇవ్వకుండా కంట్రాక్టర్లను మీరు ఇబ్బంది పెడుతున్నారు. కంట్రాక్టర్లు

రోదిస్తున్నారు. డబ్బులు అందక ఆత్మహత్యలు చేసుకుంటామంటున్నారు. ఒక వైపు ఈ విధంగా ఎక్సైస్ ఇచ్చి, దగా చేసి దోచి పెడుతున్నారు. ఈ ద్వంద్వ విధానాలు మాని తగు విధంగా ప్రభుత్వం వ్యవహరించాలి. ఏది ఏమైనా సొమ్ము ప్రజలది సోకు మాత్రం వారిది సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అని చెప్పి ఈ విధంగా వ్యవహరిస్తున్నారు. అందువల్ల ఈ ద్రవ్య వినియోగ బిల్లుకు సంబంధించి ఆర్థిక మంత్రి గారు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంత జరుగుతున్నా సరే పెద్దలు ముఖ్యమంత్రి గారు సభలోకి అడుగు పెట్టలేదు. ఎక్కడైతే ఏమి ఉంది? రూ. 39 కోట్లు వచ్చాయి. నేను అడుగు పెడితే పెడతాను ఎక్కడయితే ఏమి ఉంది . అందుకని తమరి ద్వారా మని చేసేది ఇది ప్రధానమైన బిల్లు ముఖ్యమంత్రి గారు సభలోకి రావలసిన అవసరం ఉంది.

ఆర్థిక మంత్రి గారు కూడా సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వుంది. ఎక్కడెక్కడ లోటు, నష్టం జరిగిందో ఈ రోజు అనేక ప్రతిపక్ష పార్టీలు చెప్పాయి. మేమందరం చెప్పాము. ఈ విషయాన్ని విని తగిన విధంగా ఆర్థిక వ్యవస్థలో తగిన రూపంలో ఉంచవలసిన అవసరం ఉంది. అంతే తప్ప దీనిని మేము స్వర్ణాంధ్ర చేస్తాము. స్వర్ణాంధ్ర చేస్తాము అని చెప్పి అనుకుంటే స్వర్ణాంధ్ర అవుతుందో కాదో గానీ మీరు దీనిని ఒక అగ్నిగోళం లాంటి ఆంధ్రను, ఆందోళనలకు సంబంధించిన ఆంధ్రను తయారు చేస్తున్నారు . దానిని ఆలోచించమని తమరి ద్వారా మనవి చేసుకుంటూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ప్రవేశ పెట్టినటువంటి ఈ ద్రవ్య వినియోగ బిల్లును సమర్థించడానికి నా అంతరాత్మ అంగీకరించడం లేదు. సమర్థించలేకపోయినందుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను.
మ.2.50

సమర్థించలేకపోయినందుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వం చెప్పినటువంటి బ్రాడ్‌పాలసీలైన్‌లో చేసిన కేటాయింపులు , ఈ బడ్జెటరీ విధానం ఎప్పుడు డెమోక్రసీలో ఘణాత్మకంగా ఉండడం కాదు దీని గుణాత్మకత ఎంతవరకు బాగుందనేదే ఫైనల్‌గా తేలేటటువంటి అంశం . ప్రభుత్వం చాలా మొండి వైఖరిగా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయినటువంటి శాసన సభను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తావున్నది. ఇది నేను చెబుతున్న మాట కాదు. పబ్లిక్ అకౌంట్సు కమిటి అనేక పేరాల మీద సంవత్సరాల తరబడి ఆడిట్ నివేదికను రాష్ట్ర శాసన సభకు సమర్పించిన మూడు నెలలలోపల నివేదికలోని సమీక్షలకు పేరగ్రాఫ్‌లకు సంబందిత శాఖ వివరణ ఇవ్వాలి . కాని 199596 నుంచి 19992000 వరకు వరుసుగా చాలాచాలా ప్యారగ్రాఫ్‌లకు సెప్టెంబరు, 2000వరకు వివరణలు రాలేదు. ఇది కాకుండా పబ్లిక్ అకౌంట్సు కమిటి 1180 సిఫార్సులు సెప్టెంబరు, 2001వరకు అమలు కాకుండా పెండింగ్‌లో ఉన్నాయి. This is the observation of the CAG. శాసన సభ మీద శాసన సభని రిప్రజెంట్ చేసేటటువంటి పిఎసిని ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉన్నది,,ఈ ప్రభుత్వ శాఖలు ఏపాటి గౌరవం ఉన్నది. ఈ నాడు ప్రభుత్వం సమర్పించిన కాగ్ రిపోర్టు అద్దం పడుతుంది. అందుకోసం సభను ద్రవ్య వినియోగ బిల్లును పాస్ చేయమని అడిగేటటువంటి నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ప్రజాస్వామ్యవిలువలను ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించనటువంటి పద్దతులు ఏమి ఈ ప్రభుత్వానికి సభ ముందుకు ఈ బిల్లు తీసుకొచ్చే నైతిక హక్కు లేదని నేను ఆరోపిస్తున్నాను. ప్రభుత్వం స్వర్ణాంధ్రప్రదేశ్ సాధిస్తామని చెప్పి విజన్ 2020 ను అనేక పర్యాయాలు చెబుతూవున్నారు. విజన్ 2020 ఇన్‌స్యూర్ చేసే ప్రాసెస్‌లో ఈ మిషనరీలో హైరార్కీలో వాడుతున్నటువంటి టూల్సు, కనీసం మానవ విలువలను కూడా పాటించే పరిస్థితులలో ఈ ప్రభుత్వం లేదు.

(అంతరాయం)

దాని అమలు సరిగాలేదనే నేను బయటపడ్డా నాకు జ్ఞానోదయం అయినది మీకు కూడా అయితే మంచిదని నేను కోరుకుంటున్నాను. దాని అమలు ఏది అయితే చెప్పానో ఆ పద్ధతిలో లేదు, నాకు జ్ఞానోదయం అయింది నేను బయటకు వచ్చాను, మీకు కూడా భగవంతుడు నజ్ఞానోదయం కల్గించాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చంద్రశేఖరరావుగారు విజన్ 2020 గురించి మాట్లాడుతున్నారు. విజన్ 2020 బేసిక్ డాక్యుమెంటు తయారు చేసిన ప్రముఖులలో చంద్రశేఖరరావుగారు కూడా ఉన్నారు. అమలు కాని పథకాలు రచించే విషయంలో అగ్రగణ్యుడు చంద్రశేఖరరావుగారని ఇప్పుడు అర్థం చేసుకోవలసి వస్తుంది. మేము ఆయన స్టేట్‌మెంటును బట్టి. ప్రభుత్వం అమలు చేయలేని పథకాలు రచించే విషయంలో అగ్రగణ్యుడు చంద్రశేఖరరావుగారు అని అనుకోవలసి వస్తుంది. వారు ఆ నాడు ఉన్నాడు వారే రచించారు, ఈ రోజు అమలు కావని అంటే ఎట్లా అధ్యక్షా, మేము చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము. విజన్ 2020ని ఆ నాడు వుండి రచించిన విజన్ 2020 అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుంది తప్పకుండా అమలుపరుస్తాము.

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, మిత్రులు కడియం శ్రీహరి గారు పోస్టు గ్రాడ్యేయేట్ వారు మంచి విజ్ఞానం ఉన్నటువంటి వ్యక్తి. విషయం ఏమంటే విజన్ 2020లో తప్పు వుందని నేను చెప్పడం లేదు. విజన్ 2020ను అమలు చేస్తున్నటువంటి తీరుతెన్నులు దానికి చేస్తున్నటువంటి వక్రీకరణలు, దాని ఆబ్జక్టువ్స్‌ను అర్థం చేసుకోలేని లోపభూయిష్టమైన విధానాలు ఏవైతే ఉన్నాయో దానికి మాత్రమే చెప్పాను తప్ప విజన్ 2020 బేసిక్‌లో రాంగ్ అని నేను చెప్పడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగార సభలో ఉండగా 2020 లాంటి కూడా యాంబిషియస్ ప్లాన్‌ను రిలైజ్ చేసుకోవాలంటే దానిని ఎన్‌ష్యూర్ చేయాలంటే గవర్నమెంటుకు చాలా మాగ్నానమస్ అప్రోచ్ ఉండాలి . చాలా సహనశీల విధానం ఉండాలి , మానవ విలువులను
అతి ఎక్కువగా పాటించేటటువంటి అవుదార్యం ఉండాలి ప్రతిపక్షాలను కాన్ఫిన్సులోకి తీసుకొనేటటువంటి ఒక గొప్ప ఔనిత్యంతో కూడుకున్నటువంటి ప్రవర్తన సరళి ఉండాలి, అవి ఏవి లేకుండా రాజకీయల కోసం ప్రతిపక్షాలను సహనంతోని కాన్ఫిడెన్సులోకి తీసుకొనే లక్షణాలు లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న సైలీ విజన్ 2020ను ఇన్‌స్యూర్ సైలి ఇది కాదు అని మాత్రం నేను చెప్పాను. ఈ రోజు విజన్ 2020 ఇన్‌స్యూర్‌చేసి ఉపకరించే టూల్సు అంగన్‌వాడీ వర్కర్సు దగ్గర, దగ్గర 60 వేలమంది ఉంటారు. వాళ్లకి ఇచ్చే రెమ్యునిరేషన్ ఏమిటి? ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు. అనేక విషయాలలో ప్రభుత్వం ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటారు, అంగన్‌వాడీ వర్కర్సు పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర, పాండిచ్చేరి, తమిళనాడు,హిమాచల్ ప్రదేశ్, హర్యానా, మహరాష్ట్ర, కర్నాటక, ప్రతి రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం ఏది అయితే వేతనం వాళ్లకి ఇస్తున్నదో, అంతే సమానంగా వేతనంయొక్క రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చి అక్కడ పనిజరిపిస్తున్నారు. ఏకానీ డబ్బులు కూడా ఇవ్వని ఒకే ఒక రాష్ట్రం ఈ దేశంలో ఆంధ్రప్రదేశ్. మొన్నటివరకు వాళ్లకి 560 రూపాయలతో పనిచేశారు, కేంద్ర ప్రభుత్వం దయదల్చి ఇప్పుడు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. సమాన గ్రాంట్ ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నారు. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అణాపైసలు ఇవ్వడం లేదు. ఇవాళ 2020 విజన్ ఆధారం చేసి ప్రభుత్వం యొక్క టూల్సు దీన్ని మనం నమ్మాలి. ఇంకా కొంతమంది అయితే 260 రూపాయలకు పనిచేయాలి. ఒక ప్రక్కన లేబర్ డిపార్టుమెంటును పెట్టుకొని, కనీస వేతన బోర్డును పెట్టుకొని దానిని ఇన్‌స్యూర్ చేస్తామని చెప్పి ప్రభుత్వం దగ్గర పనిచేసే వాళ్లే తన ఉద్యోగులకు 260 రూపాయలు ఇచ్చి పని జరిపిస్తుంది. అదే విధంగా విద్యావాలంటీర్లకు 500 రూపాయలకు మించి ఉండదు. ఈ మధ్యనే వెయ్యి రూపాయలు చేసినట్లు నేను విన్నాను. పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో 16,18 సంవత్సరాల గడచిపోయింది కేవలం 400,500 రూపాయలకే పనిచేస్తున్నారు. విజన్ 2020కు ఎన్‌స్యూర్ చేసే పనిముట్లు ప్రభుత్వం దగ్గర ఉన్న టూల్సు. ఇటువంటి వర్కు ఫోర్సును పెట్టుకొని మానవ విలువలను ఉల్లఘించి లక్షలాది మందిని ఈ విధమైన ఇబ్బందులకు గురిచేస్తూ కూడా టైట్ కార్నర్లో పెడుతూ మేము విజన్ 2020 ఎన్‌స్యూర్ చేస్తామంటే ఏ విధంగా నమ్ముతారు? ఈ యొక్క విలువలు ఇప్పుడు పాటించబడడం లేదు. నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ అక్కడ కూడా దాదాపు 28 వేల మంది ఉన్నారు. వాళ్లకు ఇచ్చేది కేవలం 300,400,600,1000 రూపాయలుఈ రకమైన

టూల్సు పెట్టుకొని లిట్రసీ లెవెల్ , ఇంకొకటి పెంచుతామని అంటే నమ్మదగిన పరిస్థితి లేదు. విజన్ 2020 ఎన్స్యూర్ చేసేటటువంటి పరిస్థితి కాదు చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఈరోజు విద్యకు సంబంధించి చాలా విషయాలు చెప్పారు. టార్గెట్సు గవర్నమెంటు ఎచీవ్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం డిఎస్సి నిర్వహించి 32 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు అందులో యాక్చువల్గా రిక్రూట్మెంటు 21 వేల చిల్లర పోస్టులు రిక్రూట్ చేసి మిగతా పోస్టులు రిక్రూట్ కాలేదు. రెండు రకాల కారణాలు చెబుతారు. ఒకటి ఎస్.సి., ఎస్.టి., బ్యాక్లాగ్ పోస్టులు, ప్రభుత్వం అనేక రంగాలలో అనేకమందికి ఎగ్జమ్షన్సు ఇస్తున్నారు. దళిత వర్గాల ఖాళీలు నిరంతరం కొనసాగుతూవుండాలి. దళిత విద్యార్థులలో చాలామంది గ్రాడ్యుయేట్సు ఉన్నారు. ప్రభుత్వం దళిత వర్గాల జన్మభూమి, బలహీనవర్గాల జన్మభూమి అని బ్రహ్మాండంగా ఊదరకొట్టారు. దళితుల మీద నిజంగా మీకు ప్రేమవుంటే ఎగ్జమ్షన్సు ఇచ్చి వాళ్లను ఉద్యోగాలలోకి తీసుకొని బిఇడి ట్రైనింగ్ ఇప్పించరాదా? గతంలో కూడా చేసిన ఉదంతాలు ఉన్నాయి కదా? అది చేయదు. ఊరకే స్లోగాన్ ఓరియంటెడ్గా దళిత, బలహీన వర్గాల మీద ప్రేమ వుందని చెప్పడం తప్ప ప్రాక్టికల్స్కు వస్తే నిజంగా ఇఫ్ యుఆర్ సిన్సియర్ ఎస్.సి., ఎస్.టి., బ్యాక్లాగ్ ఎందుకు ఉంటాయి? ఎగ్జమ్షన్ ఇవ్వండి. నేను 18 సంవత్సరాల నుంచి శాసన సభలో ఉన్నాను అప్పటి నుంచి ఈ బ్యాక్లాగ్ పోస్టు లు కంటిన్యూ అవుతున్నాయి. నేను ఇదే మాటలు వినవలసి రావడానికి బాధపడుతున్నాను. నేను ప్రభుత్వాన్ని సిన్సియర్గా అపీల్ చేస్తున్నాను. ప్రభుత్వానికి నిజంగా దళితుల మీద ప్రేమ వుంటే ఎస్.సి., ఎస్.టి.లకు బిఇడి కాలేజిలు జిల్లాకు ఒకటి పెట్టకపోయినా ప్రాంతానికి 2,3 బిఇడి కాలేజీలు సపరేటుగా పెట్టండి. నేను ప్రభుత్వానికి అపీల్ చేస్తున్నాను. ఈ రోజు ఎస్.సి., ఎస్.టి. బ్యాక్లాగ్ పోస్టులు అన్నీటిని ఎగ్జమ్షన్ ఇచ్చి టీచర్ పోస్టులు అన్నీ భర్తీ చేయండి, విద్యార్థులకు లాభం అవుతుంది. ప్రభుత్వం అనుకున్న టార్గెట్ ఎచీవ్ చేయగల్గుతారు. నిజంగా పేద వర్గాల ప్రజలకు సహాయం చేసిన వాళ్లు అవుతారు. ప్రభుత్వం ఏమి బేషిజానికి పోవలసిన అవసరం లేదు. ఇది ఒక సిన్సియర్ డిమాండ్.అట్టడుగువర్గానికి సంబంధించిన డిమాండ్. నెం .1 వెంటనే ఎస్.సి., ఎస్.టి., టీచరు పోస్టులు ఖాళీగా ఉన్నటువంటి వాటిని ఎగ్జమ్షన్ ఇచ్చి భర్తీ చేయండి వాళ్లకి తరువాత ట్రైనింగ్ ఇప్పించండి. ఇప్పుడు ఆర్థిక మంత్రిగారు సభలో లేరు, హోం మంత్రిగారు సమాధానం చెప్పాలని నేను కోరుకుంటున్నాను.

మ.3.00

కాబట్టి ఈ ఎస్.సి., ఎస్.టి. పోస్ట్లు మళ్లీ బ్యాక్లాగ్ కాకుండా ఉండటం కోసం ప్రాంతానికి ఒకటి చొప్పున మూడు, నాలుగు బి.ఇ.డి. కాలేజీలు, అదేవిధంగా టి.టి.సి. కాలేజీలు ఎస్.సి., ఎస్.టి.లకు సపరేట్గా ఏర్పాటుచేస్తే ఈ ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులు చదువుకోవటానికి అవకాశం ఉంటుంది. దానివలన వారు బ్యాక్లాగ్ టీచర్స్ పోస్ట్లలో సెలెక్ట్ కావటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆవిధంగా బి.ఇ.డి. కాలేజీలు, టి.టి.సి. కాలేజీలు ఏర్పాటుచేయటానికి ప్రభుత్వం ముందుకురావాలి. ఇదేమి పెద్ద గొంతెమ్మ కోరిక కాదు. With a good spirit మీరు దళిత విద్యార్థులను ఆదుకోవటం కోసం ముందుకురావాలని కోరుతున్నాను. కాబట్టి మీకు దళితుల మీద ఎంత ప్రేమ ఉందో కొద్దిసేపట్లో ఆర్థికమంత్రిగారి రిప్లైలో తెలిసిపోతుంది. ఆ రిప్లైలో దీనిని కన్సిడర్ చేస్తారో, లేదో తెలిసిపోతుంది. మీరు ఈ టీచర్ పోస్ట్లను జిల్లావారీగా ఎన్ని ఖాళీలు ఉన్నాయో లెక్కవేసి నియామకాలు చేయటానికి చర్యలు తీసుకున్నారు. వాటిని 32,000 ఖాళీలుగా లెక్కవేశారు. కాని అక్కడక్కడ నాన్జాయినింగ్ పోస్ట్లు కూడా ఉన్నాయి. చాలామంది ఎస్.జి.టి. పోస్ట్లకు, స్కూల్ అసిస్టెంట్ పోస్ట్లకు పరీక్షలు వ్రాసి ఉంటారు. అంతేకాకుండా ఇతర పోస్ట్లకు కూడా వారు పరీక్షలు వ్రాసి ఉంటారు. వారు జాయినింగ్ విషయంలో ఎక్కడ మంచి ఆపర్చ్యునిటి ఉంటుందో అక్కడ జాయిన్ అవుతారు. ఆవిధంగా జాయిన్కాని నాన్జాయినింగ్ పోస్ట్లను సంవత్సరాల తరబడి కంటిన్యూ చేస్తూనే ఉంటారు. అలా కంటిన్యూ చేయకుండా మెరిట్ లిస్ట్ ప్రకారం తరువాతి మెరిట్ ఎవరికి ఉంటుందో వారితో నింపండి. 32,000 టీచర్ పోస్ట్లను భర్తీచేస్తామని ప్రగల్భాలు పలికి చివరికి మీరు 21,000 పోస్ట్లకే రిక్రూట్మెంట్ జరిపి అవి కూడా కంప్లీట్గా భర్తీచేయకుండా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్లాగ్ పోస్ట్లని కాలయాపన చేస్తూ నిరుద్యోగులను ఇబ్బందిపెట్టటం కరెక్ట్ కాదు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే లిటరసీ లెవెల్స్ పెంచాలనే ఆలోచన మీకు ఉంటే నేను చెప్పినట్లు ఎస్.సి., ఎస్.టి. విద్యార్థుల కోసం

ప్రత్యేకంగా బి.ఇ.డి., టీచర్స్ ట్రైనింగ్ కాలేజీలను ఏర్పాటుచేయండి. తద్వారా ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు కాంపిటీషన్‌తో కంపీట్‌చేయటానికి అవకాశం కల్పించండి.

వెనుకబడిన ప్రాంతాలను బాగుచేస్తామని చెప్పారు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఉస్మానియా మరియు కాకతీయ యూనివర్సిటీలలో మెథడాలజీ కోర్సులు, అదేవిధంగా ఓరియంటల్ కోర్సులు కూడా లేవు. ఈమధ్యనే ఆ ప్రాంతానికి చెందిన తెలుగు పండిట్స్ ఈ విషయంలో ఆందోళన జరిపి కోర్టులకు కూడా వెళ్లటం జరిగింది. దానిమీద కోర్టులు కూడా ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది. కాబట్టి ఈ మెథడాలజీ మరియు ఓరియంటల్ కోర్సులను ఈ ప్రాంతంలో కూడా ప్రవేశపెట్టటానికి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

సాంఘిక సంక్షేమానికి సంబధించి నేనొక తీవ్రమైన ఆరోపణ చేస్తున్నాను. దీనికిఆర్థిక మంత్రిగారు క్లారిఫికేషన్స్ ఇచ్చేప్పుడు ఖచ్చితంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. అనేక సందర్భాలలో మీరిచ్చిన లెక్కలు పరిశీలించినట్లయితే ప్రభుత్వమే ఈ శాసనసభకు ఇచ్చిన నివేదికలను ఒకసారి పరిశీలన చేస్తే ప్రత్యేకంగా దళిత వర్గాల ప్రజలగురించి ఈ ప్రభుత్వం ఏ రకంగానూ మేలైన చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వానికి అటువంటి సదుద్దేశ్యమే లేదని తెలుస్తోంది. ఈ ప్రభుత్వమే కాదు, ఇంతకుముందున్న ప్రభుత్వాలు కూడా అదేబాటలో పయనించాయి. ఈ ప్రభుత్వం ఎస్పీ కాంపోనెంట్ ప్లాన్ క్రింద 1995-96లో ఎస్.సి.ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు 10% మాత్రమే. తదనంతరం కూడా 10%కు మించలేదు. 1996-97లో 8.27%, 1997-98 లో 5.97%, 1998-99లో 11.38%, 1999-2000లో 3.46%, 2000-01లో 2.51% ఖర్చుచేశారు. ఈవిధంగా 15% ఎస్.సి. కాంపోనెంట్ క్రింద ఎట్టి పరిస్థితుల్లో కూడా దళిత వర్గాల కోసం అన్ని డిపార్ట్‌మెంట్‌ల ద్వారా ఖర్చుచేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఈ దళిత వర్గాల సంక్షేమం కోసం ఏ ఒక్క సంవత్సరంలో కూడా గత 5 సంవత్సరాలకాలంలో 15% ఖర్చుచేయలేదు. ఈ రాష్ట్రప్రభుత్వం కంటే క్రిందిస్థాయిలో ఉన్న జిల్లాపరిషత్‌లు, మండలపరిషత్‌లు, గ్రామపంచాయితీలులాంటివైనా సిన్సియర్‌గా 15% నిధులను ఖర్చుచేస్తున్నారు. కాని రాష్ట్రాన్ని అజమాయిషీ చేసే రాష్ట్రప్రభుత్వ స్థాయిలో ఆవిధంగా ఖర్చుచేయటంలేదు. ఇది చాలా దురదృష్టకరం. దళితులని, బలహీనవర్గాలని పెద్దపెద్ద మాటలు చెబుతున్న ఈ ప్రభుత్వం 15% ఎస్.సి. కాంపొనెంట్‌ను ఎ మాత్రం అమలుచేయటంలేదు అసలు పట్టించుకోవడం లేదు.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, గౌరవసభ్యులు చంద్రశేఖరరావుగారు స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్‌గురించి మాట్లాడుతున్నారు. అంటే ఎస్.సి. కాంపనెంట్ క్రింద 15% విధిగా ఖర్చుచేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అన్ని రాష్ట్రాలకు సూచనలు ఇవ్వటం జరిగింది. అయితే దాదాపుగా భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఆ సూచనను పాటించటంలేదు. అందుకే మన ముఖ్యమంత్రిగారు ఈ విషయమై ఒక మీటింగ్ పెట్టి 15% ఎస్.సి. కాంపొనెంట్‌ను తప్పనిసరిగా ఖర్చుచేయటానికి చర్యలు తీసుకోమని చెప్పారు. Budgetary amount is different, special component is different. 1994-95 సంవత్సరంనుండి బడ్జెట్‌ను సంవత్సరం, సంవత్సరం పెంచటం జరుగుతోంది.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, మంత్రిగారు మంచివారనే నేను భావిస్తున్నాను. ఎం దుకంటే ఆయన వాస్తవాలు ఒప్పుకుంటున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ నిబంధన అమలుచేయటంలేదని, కాబట్టి మేము కూడా అమలుచేయటంలేదని ఒప్పుకున్నారు. అనవసరమైన రాద్ధాంతాలు, బేషజాలకు పోకండి. గత 5 సంవత్సరాల కాలంనుండి 15% ఎస్.సి. కాంపొనెంట్ నిధులను ఏ సంవత్సరంలోనూ ఖర్చుపెట్టలేదు. భారతదేశంలో ఇతర రాష్ట్రాలు చేస్తున్నాయా, లేదా అనేది కాదు. ఇక్కడ మనం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నాము కదా? దళితవర్గాల జన్మభూమి, బలహీనవర్గాల జన్మభూమని, వారిని ఉద్ధరిస్తున్నాము, వీరిని ఉద్ధరిస్తున్నామని చెప్పుకుంటున్నారు కదా? వాస్తవాలు వేరుగా ఉన్నాయి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, ప్రతి ఆర్థిక సంవత్సరం సాంఘిక సంక్షేమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. ఆ నిధులను నూటికి నూరుశాతం ఖర్చుచేయటం జరుగుతోంది. యాన్యువల్ బడ్జెట్‌ను ప్రతి సంవత్సరం పెంచుకుంటూ పోవటం జరుగుతోంది. ఈ 15% ఎస్.సి. కాంపొనెంట్ ప్లాన్‌కు సంబంధించి అన్ని డిపార్ట్‌మెంట్‌లు ఖచ్చితంగా ఎస్.సి.ల కోసం ఖర్చుచేయాలన్న నిబంధన ఉన్నది. అది అమలుజరగటంలేదని నేను చెప్పాను. అయితే దానిని యాక్టిఫై చేయటానికి చర్యలు తీసుకోవటం జరుగుతోందని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఇది నేను చెబుతున్నది కాదు, గవర్నమెంట్ ఇచ్చిన లెక్కలే, ఇవి నా లెక్కలు కాదు. This is the observation of the CAG. The report is very latest report. One issue is The A.P. Scheduled Castes Co-operative Finance Corporation Ltd. "The Corporation set up with the objective of promotion and development of S.C population was managed inefficiently and incompetently leading to its poor financial health. It had been functioning without elected representative and even without nominated members since May, 1999 and no annual general body meeting was held after 1994. The financial management of the Corporation was unprofessional." This the fate of the Corporation. This is the observation of the CAG and it is not my observation.ఇలాంటివి చాలా వున్నాయి. నేను చెప్పేదేమంటే..... వాళ్లు విజన్-2020 డాక్యుమెంట్‌ను నేను రాశానని చెబుతున్నారు. నేను రాసిన దాని ప్రకారం చూసినట్లయితే డిసడ్వాంటేజ్డ్ సెక్షన్స్, వల్నరబుల్ సెక్షన్స్ ఏవైతే వున్నాయో ఆ సెక్షన్ల అభివృద్ధి కోసం ఈ విజన్-2020 డాక్యుమెంటులో సూచించిన విధానాల ద్వారా చర్యలు తీసుకుంటే వాళ్లు పైకి వస్తారని ఆ ప్రకారం చర్యలు తీసుకోవాలని అందులో సూచించడం జరిగింది. The State Government stated that it would ensure that there would be special growth engines to uplift the down-trodden people. This is what that has been envisaged in the Vision-2020 document. But, practically, what is happening? అట్టడుగున వున్న వర్గాల ప్రజలు, దళిత వర్గాల ప్రజలు పైకి రాకుండా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమా? కాబట్టి నేను కోరేదేమంటే... కనీసం ఈ దళిత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బి.ఇడి. మరియు టి.టి. కాలేజీలు ఏర్పాటు చేసి వాటిలో వారికి శిక్షణ ఇప్పించి ఆ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయండి.

అదేవిధంగా నేను చెప్పేదేమంటే ఈ 15 శాతం ఎస్సీ కాంపోనెంట్ ప్లాన్ క్రింద ఇప్పటి వరకు ఖర్చు పెట్టలేకపోయారు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరం నుండైనా ఖర్చు పెట్టడానికి ఎన్సూర్ చేస్తారా? ఆర్థిక మంత్రి గారి రిప్లైలో ఈ విషయం ఖచ్చితంగా చెప్పాలని కోరుతున్నాను.

మ.3.10

ఆ విధంగా నోబెల్ బహుమతి గ్రహీత ఆమర్త్యసేన్‌గారు చెప్పారు. సౌత్ కొరియా ఈస్ట్ ఏషియన్ టైగర్స్ డౌన్ ట్రేడింగ్ సెక్షన్సును తీసుకొని వారిని డెవలప్ చేశారు. Unless those sections are developed, we cannot achieve real development. అమర్త్య సేన్‌గారు దళిత ప్రజలు బాగుపడాలని వారికి కావలసిన భూమి ఇచ్చారు. అశాస్త్రీయ విధానాలతో మనం చెబుతున్నాము, ఇన్ని లక్షల ఎకరాలు పంచామని అంటున్నాము. అసైండ్ ల్యాండ్సు గురించి, వారి ఫేట్ ఏమౌతుందని ఉన్నతస్థాయిలో విచారణ చేశారా? ఎస్సి, ఎస్టిలకు ఇచ్చిన ల్యాండ్సుకు ఎంతవరకు సాగునీరు అందిందని అంతర్మథనం చేసుకున్నామా? దానికి సంబంధించి స్పెషల్ ట్రస్ట్ ఏమైనా ఉందా? అసైండ్ ల్యాండ్సును చాలా వరకు భూస్వాములు కాజేశారు. హైదరాబాదులో వినోబాభావేగారు సేకరించిన ల్యాండ్సు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జాల పాలౌతున్నాయి. ఒక ఎకరం అసైండ్ ల్యాండు అయినా గిరిజనులకు తిరిగి ఇప్పించిన దాఖలాలున్నాయా? వీటిని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది.

దళితులను నూటికి నూరు శాతం ఇబ్బందుల పాలు చేయకుండా, వారికి విద్యా సౌకర్యాలు, వైద్య సౌకర్యాలను కల్పించామా? కాని ఆ విధంగా ఈస్ట్ ఏషియన్ టైగర్స్ చేశారు. విజన్ 2020 ఎన్స్యూర్ కావాలంటే అవన్నీ చేయవలసిన అవసరం ఉంది. అటువంటి పనులన్నీ ఈస్ట్ ఏషియన్ టైగర్స్ చేసి చూపించారు. అక్కడ సత్ఫలితాలు వచ్చాయి. మీరు ఊరికే మాటలు చెబుతున్నారు. కాని ఆచరణలో శూన్యంగా, నిష్క్రియాపరత్వంగా ఉన్నారు. ఇప్పుడైనా కార్య ప్రధానంగా ఉండండి, కార్యశీలురుగా వ్యవహరించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి రంగం గురించి చాలామంది సభ్యులు చెప్పారు. I don't want to take much of your time because I want to go to irrigation. విద్యుత్ సంస్కరణలు విఫలం అయ్యాయని ప్రతిపక్షాలన్నీ ఘోషించినా, చివరకు ప్రతిపక్షాలను బయటకు గెంటి వారి పాలసీలు వారు అమలు చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. వారి విధానాలు మార్చుకునే స్థితిలో లేరు. అగ్రికల్చర్కు తొమ్మిది గంటల పవర్ సప్లై లేదు. దానిని ఎన్స్యూర్ చేయవలసిన అవసరం ఉంది. కనీసం రోజుకు తొమ్మిది గంటలు కరెంటు ఇస్తే రైతుల పంటలు పండే అవకాశం ఉంది. మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పమంటే చెప్పలేదు. స్పీకర్గారిని రెక్వెస్ట్ చేశాను. ఆరోజు డెమొక్రటిక్ రైట్ అని అడిగాను. Honourable Speaker also assured the House. రికార్డులు వెరిఫై చేస్తామన్నారు. నేను స్పష్టంగా చెప్పాను. విద్యుత్ కనెక్షన్లకు సం బంధించి , విద్యుత్ లైన్లకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ అధినేత శాసనసభను మిస్లీడ్ చేస్తున్నారు. ఆయనగారు ఒకరోజు ఒకటి, ఇంకొక రోజు ఇంకొకటి చెబుతున్నారని అంటే స్పీకర్గారు రికార్డులు వెరిఫై చేస్తామన్నారు. I leave it to the Chair. లైన్ ఛార్జీలను ప్రభుత్వం భరిస్తుందా, భరించదా? లేదంటే రైతు మీద వేస్తారా? ఈ విషయం గురించి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఇది న్యాయమైన కోరిక. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా, రాయలసీమ , ఉత్తరాంధ్ర ప్రాంతాలలో ప్రాజెక్టులు వచ్చే వరకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడం అనేది రైట్ఫుల్ డిమాండ్. దీన్ని కన్సిడర్ చేస్తారా? దీనికి సమాధానం చెప్పాలి. పరిశ్రమల గురించి ప్రభుత్వం చాలా పాలసీల గురించి చెబుతుంది. ముఖ్యమంత్రిగారు భాగస్వామ్య సదస్సులు పెట్టి బ్రహ్మాండంగా విదేశీ పర్యటనలు చేసి బ్రహ్మాండంగా పరిశ్రమలు వస్తాయని అన్నారు. ఎక్కడ కూడా పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చిన దాఖలాలు లేవు. రిలయన్స్ కంపెనీ ఫైబర్ ఆప్టిక్ లైన్సు వేస్తూ ఉంటే దానిని పారిశ్రామిక పెట్టుబడులుగా చెబుతున్నారు. దానిని పారిశ్రామిక పెట్టుబడుల క్రింద క్లబ్ చేస్తున్నారు. గవర్నమెంట్ పార్టిసిపేటరీ సమిట్ అని గోలగోల చేసి రు.36వేల కోట్లు, రు.76వేల కోట్లు వస్తాయని చెబితే, దానిలో 1/10వ వంతు లేక 1/5వ వంతు కూడా రాలేదు. పరిశ్రమలకు సరైన అట్మాస్ఫియర్ లేదు. హైదరాబాదులో మంచినీరు లేదు, పవర్ లేదు. అందువల్ల పరిశ్రమలు రావడం లేదు. విపరీతమైన అవినీతి, లెథర్జీ, రెడ్ టేపిజమ్ ఉంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, ఇన్వెస్టర్లకు కావలసిన ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయలేకపోయారు. డొల్ల ప్రచారం ఊదరకొడుతున్నారు తప్ప వాస్తవానికి పారిశ్రామిక రంగంలో వచ్చిన పెట్టుబడులు తక్కువే. This is one side of the coin. రెండవ వైపు ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశ్రమలను టోటల్గా మొన్న వరుస పెట్టి ఫైనాన్సు మినిస్టరుగారు చదివారు. డిజిన్వెస్టిమెంట్ పాలసీలు, సరళీకృత విధానాలని ఇంకొక 65 సంస్థలు మూసి వేస్తామని చెప్పారు. అటు కేంద్ర ప్రభుత్వం కాని, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కాని బ్రహ్మాండంగా పరిశ్రమలను మూసి వేస్తుండటంవలన కార్మికులంతా రోడ్డున పడుతున్నారు. ఇంకొన్ని రోజులలో ఐడిపిఎల్ మూసి వేయబోతున్నారు. ముఖ్యమంత్రిగారు వారి యొక్క గుడ్ ఆఫీసెస్ యూజ్ చేసి ప్రైమినిస్టర్ మీద ప్రివెయిల్ అయి ఐడిపిఎల్ను కాపాడాలని కోరుతున్నాము. దాని మీద ప్రభుత్వం స్పందిస్తుందా? వీటి వల్ల కార్మిక వర్గాలకు కష్టం కలుగుతుంది. పారిశ్రామిక పెట్టుబడులు రావడం లేదు. విజన్ 2020 ఎన్స్యూర్ చేసే లక్ష్యం ఇదేనా? రైతుల ఆత్మహత్యల గురించి ప్రతి పేపర్లో వార్తలు వస్తూనే ఉన్నాయి. అది కావాలని వ్రాసేది కాదు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దొరకడం లేదు. వారంతా ఫ్రస్ట్రేషన్లో ఉన్నారు. ఐటి గురించి చెప్పారు. అది ఎంత వరకు వచ్చింది? ఐటిలో 500మందికి కాని 100 మందికి కాని ఉద్యోగం ఇచ్చిన ఒక ఇండస్ట్రీ వచ్చిందా? ఉన్నవి పోతున్నాయి , కొత్తవి రావడం లేదు. అందువల్ల మన ప్రయాణం ఎటు పోతుంది? Ultimately, where are we going to land up? ఈ రాష్ట్రం యొక్క ఫేట్ ఎటు పోతుంది? మీరు భ్రమలో ఉండి ప్రజలను అదే భ్రమలో క్యారీ చేయడం అనేది, all the while you cannot carry. కొంత వరకు పాజిబుల్ అవుతుంది తప్ప కంటిన్యువస్గా ప్రజలను భ్రమలో ఉంచడమనేది తప్పని తెలియచేస్తున్నాను.

సాగునీటి రంగం గురించి అనేక పర్యాయాలు చెప్పాము. మరల దానిని రిపీట్ చేయడం నాకు ఇష్టం లేదు. చర్వితచరణంగా చెప్పదలచుకోలేదు. ఇటీవల కాలంలో తెలంగాణా ప్రాజెక్టులకు సంబంధించి, వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు సభలోను, బయట కూడా చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న వెనుకబాటుతనానికి కారణం సాగునీటి రంగం ఆదరించకపోవటమే, అయినప్పటికీ ఈ రంగానికి తగిన స్థాయిలో నిధుల కేటాయింపులు జరగలేదని ఈ బడ్జెట్‌లో స్పష్టంగా కనపడుతుంది. ఇదేనా రైతులను బాగుచేసే పద్ధతి? ఈ అప్రోచ్‌తో రైతులు బాగుపడతారా? ఈ పద్ధతి ద్వారా రైతులను బాగు చేస్తామని నమ్ముతారా? ఇది ఏ విధంగా సమంజసం అవుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. తెలంగాణాకు సంబంధించి సాగునీటి సమస్య సంగతి గురించి చెబితే భారతం కథ అవుతుంది, వ్రాస్తే రామాయణం అంత కథ అవుతుంది. ఒక్కొక్క ప్రాజెక్టులో విపరీతమైన వివక్ష కనిపిస్తుంది. ఒక చిన్న పాయింట్ చదివి వినిపిస్తాను. ముఖ్యమంత్రిగారిని అడిగితే కృష్ణా నదిలో 811 టిఎమ్‌సిల నీరు మనకని అంటారు. దానిలో తెలంగాణా వాటా ఎంత అని అంటే బచావత్‌ను వెళ్లి అడగమంటారు. ఈ రోజు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టారు. ఆనాడు స్పష్టమైన అంగీకారం మీద రైట్ కెనాల్‌కు 132 టిఎమ్‌సిలు, లెఫ్ట్ కెనాల్‌కు 132 టిఎమ్‌సిలు అని, ఎవాపరేషన్ లాసెస్ 17 శాతమని అని కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డులో ఉంది. నాగార్జున సాగర్‌కు 281 టిఎమ్‌సిలు, 132 టిఎమ్‌సిలు ఆంధ్ర ప్రాంతానికి, 132 టిఎమ్‌సిలు తెలంగాణా ప్రాంతానికి ఇస్తామని పెద్ద మనుష్యుల ఒప్పందంలో అగ్రిమెంటు వ్రాసుకున్నారు. ఆంధ్ర ప్రాంతానికి నీరు ఎక్కువగా వెళ్లింది. తెలంగాణా ప్రాంతానికి ఈ రోజు వరకు కనీసం 60 లేదా 70 టిఎమ్‌సిల నీరు కూడా రావడం లేదు. వారు చేసుకున్న దురదృష్టం ఏమిటి? ముఖ్యమంత్రిగారూ, ఈ రోజు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఐదు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామంటే నమ్మగలుగుతామా?

మ. 3.20

నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ మీద లిఫ్ట్స్ ఉన్నాయి. ఖమ్మం, నల్గొండ జిల్లాలలో ఉన్నాయి. అవి అదనంగా ఇచ్చినవి కాదు. ప్రాజెక్టు డిజైన్‌లో భాగంగా ఇచ్చారు. This is an extract of Status Report, 1994, Sir. "POSSIBILITIES OF EXTENSION OF IRRIGATION BY LIFT: There are possibilities of lift irrigation under the project by pumping water from the canal at mile 58 for irrigation of about 70,000 acres above the command of canal. This requires a lift of 75000'. It is also possible to pump water directly from the reservoir only the head sluice for an irrigation of about 30,000 acres lift area being 100'. Thus, all about 1 lakh acres can be brought under lift irrigation." ఇది 1954లో ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు మీద అగ్రిమెంట్ చేసినది. ఇది ఎక్స్‌ట్రాక్ట్ కాపీ. మీ ద్వారా మంత్రిగారికి పంపుతాను. అప్పటి రికార్డ్. 1954లో నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ మీద ఆయకట్టుకు నీరు మూడు, నాలుగు దశాబ్దాలుగా తెలంగాణాకు రావడం లేదు.

శ్రీ కడియం శ్రీహరిః చంద్రశేఖర రావుగారు చెప్పింది జి.వొ.ఎంఎస్. నెం.55, 1954కు సంబంధించినది. సబ్సిక్వెంట్‌గా తరువాతి సంవత్సరాలలో 1968లో జి.వొ.ఎంఎస్. నెం.194, 1969లో జి.వొ.ఎంఎస్. నెం. 405, 1972లో జి.వొ.ఎంఎస్. నెం. 309, 1974లో మెమొ నెం. 2843, 1991లో – 115, 1982లో 161, 1991లో 115, 1995లో 79, 1996లో 134 ఈ విధంగా లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి మారుతూ వచ్చింది. ఈ సీక్వెన్స్ అంతా పూర్తిగా నా వద్ద ఉంది. 1955లో పెద్దమనుషుల ఒప్పందం ప్రకారంగా తరువాత ఆ రకంగా మారుతూ వచ్చింది. వారికి వివరంగా ఇస్తాను.

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః ఆంధ్రా వారే చేశారు.

శ్రీ కడియం శ్రీహరిః నేను ఆ టైంలో రాజకీయాలలోనే లేను.

శ్రీ కె. చంద్రశేఖర రావుః త్వ ఘంత అంటే త్వ ఘంత అన్నట్లుంది.

శ్రీ కడియం శ్రీహరిః చంద్రశేఖరరావుగారూ, 1954లో మీరూ, నేనూ కూడా రాజకీయాలలో లేము. కానీ నాకు గుర్తుంది. గోవర్ధనరెడ్డిగారు ఉన్నారు.

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః అప్పుడు యూత్ కాంగ్రెస్‌లో ఉన్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావుః ఏదయినా కానీ, ఇప్పుడు తుమ్మల నాగేశ్వర రావుగారు ఉన్నారు. సంతోషం. What I am trying to say is that I am not trying to criticize Kadiyam Srihari Garu. The issue is like this. 132 టి.ఎం.సి వాటర్ నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు ఇవ్వవలసింది ఈ రోజుకీ ఇవ్వలేదు. అదీ స్టోరీ. లెఫ్ట్ కెనాల్ ద్వారా తెలంగాణాకు ఇస్తున్నది కేవలం 50 , 55 టి.ఎం.సిలకు మించదు. రైట్ కెనాల్ మీద సప్లిమెంటరీ స్కీములు పెట్టి, లిఫ్ట్స్ పెట్టారు. వద్దనము. ఆ పెట్టడంలోనే తిరకాసు పెట్టారు. తెలంగాణా వారు అమాయకులని కనుక ఎ.పి.ఐ.డి.సి ద్వారా చేశారు. రైట్ కెనాల్ మీద గవర్నమెంట్ చేసింది. దానికి స్టాఫ్, కరెంటు ఖర్చంతా గవర్నమెంట్ భరిస్తుంది. బ్రహ్మాండంగా బడ్జెట్‌ను పాస్ చేస్తారు. 9 గంటల పాటు నిరంతరాయంగా కరెంటు ఉంటుంది. ఆయకట్టుకు అంతా నీరు నిరాటంకంగా బాగా ఇస్తున్నారు. అది సత్యం. లెఫ్ట్ కెనాల్‌కు వచ్చే సరికి శ్రీహరి గారు చెప్పారు. వారికి ధన్యవాదాలు. నా వద్ద ఆ రికార్డ్ కూడా ఉంది. గవర్నమెంట్ మంచి చర్య తీసుకుంది. అంతా హ్యాపీగా ఉంది. తెలంగాణాకు వచ్చే సరికి అన్నీ సబ్సికెంట్స్, కాన్సిక్వెంట్సే. అటువంటి జి.వోలు ఇస్తారు. బ్రాడ్‌గా పాలసీలోనే అన్యాయం జరిగింది. ఈ రోజుకీ 132 టి.ఎం.సిలు ఇవ్వలేదు. What I am trying to say is that I am thankful to the Minister for what he has quoted. I am thankful to the Hon'ble Chief Minister also. I will never go back. The Hon'ble Chief Minister said that he is fully committed to rectify the injustice which has been done to Telangana. నేను దానికి అంటున్నాను. రెక్టిఫై చేస్తామని చెప్పారు కనుక చేస్తారనే ఆశతో చెప్పడానికి ప్రయత్నిస్తున్నాను. నేను బ్లేమ్ చెయ్యడం లేదు. ఈ లిఫ్ట్స్ అన్నిటికీ బ్యాంక్ లోన్స్ తీసుకోవడం ఒక యాతన. మరొక తమాషా ఏమంటే, 1955లో నేను కానీ శ్రీహరిగారు కానీ లేము. ఇప్పుడు అందరం ఉన్నాము. This is a profile of Nagarjuna Sagar Project, published by Chief Engineer, Nagarjuna Sagar in 2001. శాసన సభకు ఇచ్చే బుక్స్ అందరికీ ఇస్తారు. దీనిలో చెబుతున్నారు. జరిగింది ఏమంటే, ఇస్తామన్న 1000 టి.ఎం.సి వాటర్ ఇవ్వలేదు. ఆందోళనలు జరిగాయి. ఉద్యమాలు జరిగాయి. రైతులు ఆందోళన చేశారు. రకరకాల జి.వోలు, గందరగోళం మీటింగ్స్ పెట్టిన తరువాత గవర్నమెంట్ ఒక కంక్లూజన్‌కు ఎరైవ్ అయింది. లిఫ్ట్ ద్వారా 77 వేల ఎకరాలకు నల్గొండలో లెఫ్ట్ కెనాల్ ద్వారా నీరు ఇస్తామన్నారు. అప్పుడు ఖమ్మం జిల్లాకు దిక్కు లేదు. తుమ్మల నాగేశ్వర రావుగారు మంత్రి అయిన తరువాత వారి చొరవ వల్ల ఖమ్మం జిల్లాకు వచ్చింది. అంతకు ముందు లేదు. ఖమ్మం, నల్గొండలలో చేపట్టిన లిఫ్ట్స్ గురించి 1968,69లలో జి.వోలో వచ్చింది. ఇప్పుడు 2002లో ఉన్నాము. చేపట్టిన లక్ష్యం జరగలేదు. నీరు రాలేదు. But here unfortunately, the Chief Engineer, Nagarjuna Sagar gives such a false report that "Lift irrigation schemes under Nagarjuna Sagar Left Canal" లెఫ్ట్ కెనాల్ మీద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు చాలా ఉన్నాయి. ఎల్. 1, ఎల్. 11 అంటూ 41 లిఫ్ట్స్ ఉన్నాయి. 81,477 ఎకరాల ఆయకట్టు కల్పించే విధంగా 7.948 టి.ఎం.సి ఇరిగేషన్ పొటెన్షియాలిటీ, 65,863 ఎకరాలు నల్గొండ జిల్లాలో ఆల్‌రెడీ క్రియేటెడ్. ఇక ఖమ్మం జిల్లాకు వస్తే, 2,26,042 ఎకరాలకు లిఫ్ట్ ద్వారా నీరు ఇవ్వాలని ఉంది. ఈ రోజుకీ 2245 ఎకరాలకు మించి అంటే 1/10 ఎకరాలకు మాత్రమే వస్తోంది. రెండున్నర, మూడు దశాబ్దాలు గడిచినా ఇదే పరిస్థితి. నల్గొండలో 65 వేల ఎకరాలు అంటారు. ఇది ఫాల్స్‌రిపోర్ట్. నేను ఉదయం వెళ్లి, అక్కడే అర్ధరాత్రి వరకూ ఉన్నాను. 17,18 లిఫ్ట్స్‌ను స్వయంగా చూశాను. ఒక్కొక్క లిఫ్ట్ క్రింద 200, 300 ఎకరాలకు మించి సాగు కావడం లేదు. ఈ రకంగా జరుగుతోంది. I am the eye witness.

To the sudden dismay of the farmers of Nalgonda,Government issued a G.O.in the year 1996. The G.O. speaks like this. "The Government have decided to hand over 18 Cooperative L.I. schemes besides 21 other schemes being maintained by APIDC to the Farmers' Cooperative Societies. The farmers shall pay the current charges on a monthly basis to the APSEB from the current kharif season,1996." Sir, then this is on the arrears. "The arrears of Rs.2.64 crores shall be recovered from the farmers as already directed in G.O.Ms.No. 79, dated 31.5.1995. Meanwhile, if the farmers show any reluctance on the part of the beneficiaries to pay the final instalments of arrears, stringent action under the relevant Acts should be invoked to effect payment of the dues."

మ 3.30

ఇంకో విషయం. దీనిలో మెన్షన్ చేశారు. Assets and liabilities of the LI Schemes shall be transferred to the Cooperatives after they are handed over by APSIDC. తరువాత Cooperative Sosiceties shall decide the fate of employees required for running the Scheme and have full control over the staff and bear the complete expenditure on this account. అంటే 1996 లో శ్రీహరి గారు ఉన్నారు. నేను ఉన్నాను. అందరమూ ఉన్నాము. గవర్నమెంట్ ఇస్యూ చేసిన జీఓలో ఈ స్కీములు అన్నీ వదిలించుకుంటున్నాము, మీ నెత్తిన వేస్తున్నాము, పాత బకాయిలు కట్టాలి అన్నారు. దాదాపు రు.2.50, 3.00 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఒకవేళ కట్టకపోతే రాళ్లు పెట్టి వసూలు చేస్తాము అని చట్టంలో ఇన్‌వోక్ చేసి స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోమని గవర్నమెంట్ జీఓ ఇచ్చింది. మంత్రి గారికి కాపీ పంపిస్తాను. దీని మీద పని చేసే 231 సిబ్బందిని మీ జీతాలు మీరే భరించాలి, మీ ఖర్చులు మీరే భరించుకోవాలని అన్నారు. 1982, 1994-95 ఆధ్వర్యంలో జరిగిన ఈ స్కీము 1996 లో తిరిగి ప్రభుత్వం ఈ జిఓ ద్వారా వారి నెత్తిన మోపడానికి ప్రయత్నం చేశారు. దీనితో దిక్కు లేక, గతి లేక రోడ్డున ఎక్కి నానా యాతన పడి జరిగి, జరిగీ చస్తూ, బ్రతుకుతూ ఉన్నారు. లాస్టియర్ జూన్‌లో మళ్లీ ఆందోళనలు, ఉద్యమాలు ప్రారంభం అయ్యి గవర్నమెంట్ జీఓ ఇస్యూ చేశారు. దీనిలో కుడికాలువ మీద లిఫ్టులను ఏ విధంగా ప్రభుత్వం నిర్వహణ చేస్తున్నదో ప్రాజెక్టులో అంతర్భాగం కాబట్టి ఆల్‌రెడీ యాక్సెప్టెడ్ కాబట్టి, జిఓ ఇస్యూ చేశారు కాబట్టి, జంటిల్మన్ అగ్రిమెంట్‌లో ఉంది కాబట్టి దీనిని గవర్నమెంట్ నిర్వహిస్తున్నది కాబట్టి జీఓలు విడుదల చేశారు. తుమ్మల నాగేశ్వర రావు గారు ఉన్నారు. వారు బయటకు వెళుతున్నారు. వారు అబద్ధం చెప్పరు. ఇస్యూ చేసిన జీఓలో ఓన్లీ నల్గొండ ఇస్యూ చేశారు. ఖమ్మం జిల్లా వదిలేశారు. నేను మంత్రి గారిని అడిగాను. ఎన్సూర్ వెళ్లి వచ్చాను. ఖమ్మం పోయి వచ్చాను. రాజీనామా చేస్తాను అంటే మంత్రి గారు డామ్, డూమ్ అని డెప్యూటీ స్పీకర్ గారు చైర్‌లో ఉంటే వారి ద్వారా జీఓ పంపించారు.
నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ మీద ఉన్న తెలంగాణా లిఫ్టు రైతుల గతి, వాటి చరిత్ర, ప్రేమ, శ్రద్ధ, ఏ విధంగా ఉందీ అన్నది ఈ జీఓల జారీ శరపరంపర తెలుస్తుంది. ఈ జిఓ ఇస్యూ చేసిన తరువాత నల్గొండలో ఈ రోజు అక్కడ జరుగుతున్నది గవర్నమెంటే నిర్వహించాలి అన్న తరువాత ఇప్పటికి జీఓ ఇస్యూ చేసి 9 నెలలు అయింది. 9 నెలలు అయితే అక్కడ ఎంత దారుణంగా ఉందీ అంటే 1974లో పెట్టిన మోటార్లు నడుస్తున్నాయి. 28 సంవత్సరాల నాడు పెట్టిన వాటికి రిపేర్స్ చేయమంటున్నారు. ఇదీ ఈ ప్రభుత్వానికి ఈ లిఫ్టు రైతుల మీద ఉన్న ప్రేమ. మన ఇంటిలో ఉంటుందా? 28 ఇయర్స్ బ్యాక్ పెట్టుకున్న కరెంటు మోటారు, మన పొలం దగ్గర, మన బావి దగ్గర, ఇంటి దగ్గరా ఉంటుందా? తూ తూ మంత్రంగా నాలుగు రూపాయలు ఇచ్చి వాటిని రిపేర్ చేయండి, నడపండి అంటే మీ కర్మానికి మీరు చావమనా? అది ఏ రకంగా సమంజసం అవుతుంది? నేను ఈ రోజు ఒక్కటే మాట ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దాని మీద మంత్రి గారు సమాధానం చెప్పాలి. మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు చాలా ఇంటెలిజెంట్. He is having the required dynamism. I think he will deliver the goods. ఆర్థిక శాఖా మంత్రి

గారిని, ప్రభుత్వాన్ని, ఇరిగేషన్ శాఖా మంత్రి గారిని ఒక్క విషయం అడుగుతున్నాను. మీరు జిఒ ఇష్యూ చేసిన నాడు ఖమ్మం జిల్లాను విస్మరించిన మాట వాస్తవం కాదా? ఇప్పుడు ఫ్రెష్‌గా జీఒను ఇష్యూ చేస్తారా, లేదా? అందులో ఖమ్మం జిల్లాను ఇన్‌క్లూడ్ చేస్తారా, లేదా? ఈ నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ లిఫ్టులను గవర్నమెంట్ టేకప్ చేస్తాము అని మీరు ఇష్యూ చేసిన జీఓ చాలా అస్పష్టంగా ఉంది. క్లారిటీ లేదు. బడ్జెటరీ ప్రొవిజన్ లేదు. పవర్ బిల్స్ ఎవరు చేయాలో లేదు. ఏదీ కూడా లేదు. చాలా అస్పష్టంగా ఉంది. ఇక్కడ రైతాంగం ఆందోళనలో ఉంది. ఇన్ని రోజుల నుంచీ అన్యాయం జరిగింది. అందుకోసం నేను రిక్వెస్ట్ చేసేది ఇమీడియెట్‌గా చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. If you are really committed, if you are really serious.. నిజాయితే ఉంటే, చిత్తశుద్ధి ఉంటే చెప్పిన మాట మీద నిలబడే ధీరగుణం ఉంటే ఇమీడియట్‌గా మీరు పంపించండి. రిపేర్స్ అవసరం ఉన్నాయి. స్పెషల్ కమిటీ వేయండి. కొన్ని చోట్ల సివిల్ వర్క్స్ ఉన్నాయి. 30 సంవత్సరాల క్రిందట వేసిన పైపులు బ్రేక్ అయ్యాయి. వీటి అన్నిటికీ రు.10, 14 కోట్లు రిలీజ్ చేసి తూ తూ మంత్రం తుమ్మకాయ మంత్రం అని కాకుండా, అగ్గిమీద నీళ్లు చల్లినట్లు మళ్లీ ఒక సారి తెలంగాణా రైతులను ఫూల్స్‌ను చేయడం ధర్మం కాదు. అందుకని ఈ నల్గొండ జిల్లా, ఖమ్మం జిల్లా నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ లిఫ్టులకు సంబంధించి టోటల్‌గా రైట్ కెనాల్ ఏ విధంగా చేస్తున్నారో ఆ మాదిరి మీరు టేకప్ చేస్తారా, లేదా? చేస్తే దానికి బడ్జెటు శాంక్షన్ చేసి రిలీజ్ చేస్తారా, లేదా? మొత్తం ట్రాన్స్‌ఫార్మర్స్ కాని, లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ పంప్‌సెట్స్ కాని, కొత్తవి కొనవలసిన అవసరం ఉంది. కొత్త మోటార్స్ ఎరెక్ట్ చేస్తారా, లేదా? 81 వేల ఎకరాలకు ప్రతిపాదించబడిన ఆయకట్ ఉంది. 81 వేల ఎకరాలకు నీరు లిఫ్టుల ద్వారా ఇస్తారా, లేదా? That is my straight question.

అదే విధంగా నేను నిన్న కాలువ వెంట వెళుతుంటే ఆశ్చర్యపోయాను. కొన్ని ముఖ్యమైన మేజర్ డిస్ట్రిబ్యూటరీస్ ఉన్నాయి. అక్కడి ప్రజలు చెప్పారు. మేజర్ ఇరిగేషన్ మంత్రి శ్రీహరి గారు కూడా వచ్చారు. పర్యటించి చూసి వెళ్లారు అని చెప్పారు. రాజవరం మెయిన్ బ్రాంచ్ కెనాల్ చిన్న తూములు పెట్టారు. దానికి ఐర్లాండ్ ఇంజనీర్స్ అవసరం లేదు. చైనా ఇంజనీర్లు అవసరం లేదు. ఆ తూములను కొంచెం పెద్దది చేస్తే సరిపోతుంది. వారు చెప్పిన వాటర్ రావడం లేదు. సంవత్సరాలు గడిచి పోతున్నాయి. That is the fate of the Rajavaram main branch canal. ముత్యాల బ్రాంచ్ గురించి చాలా దూరం నీళ్లు పోవాలి. 1800 క్యూసెక్స్ ఇచ్చేది ఉంటే ఎన్నడూ 1200 క్యూసెక్స్ పోవడం లేదు. నాగార్జున సాగర్‌లో మునిగిపోయిన చాలా గ్రామాలు రీహ్యాబిలిటేట్ అయిన గ్రామాలు వాటి పేర్లు కూడా చెబుతాను. రాజవరం మెయిన్ బ్రాంచ్ కెనాల్ క్రింద 9 వేల ఎకరాల ఆయకట్ ఉంటే ఈ రోజు వరకు 3 నుంచి 4 వేల ఎకరాల ఆయకట్ మాత్రమే అవుతున్నదని రైతులు ఘోషిస్తున్నారు. దాని మీద చర్యలు తీసుకోండి. ముదిమాణిక్యం మేజర్ కెనాల్ 19 వేల ఎకరాలు సాగు కావలసి ఉంటే ఎన్నడూ 12, 13 వేల ఎకరాలు దాటలేదు. అడవిదేవులపల్లి , ముదిమాణిక్యం, చిట్యాల, బాలంపల్లి, ములకలచెరువు ఇక్కడ అందరూ గిరిజనులు ఉన్నారు. మొత్తం గిరిజన ప్రజలు ఉన్నారు. వారందరు నాగార్జున సాగర్ ముంపుకు గురైన వారే. వీరికి న్యాయం చేసి టేలెండ్‌కు నీరు పంపించవలసిన అవసరం ఉంది. దీని మీద ఏమి చర్య తీసుకుంటారు? ఈ యొక్క నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద ఖమ్మం జిల్లా కాని, నల్గొండ జిల్లా కాని ఇవ్వవలసిన సంపూర్ణమైన నీటిని ఎప్పటిలోగా ఇస్తారు? లిఫ్ట్ ఇరిగేషన్‌ను గవర్నమెంట్ టేకోవర్ చేయడమంటే కన్‌ఫ్యూజన్ కల్పించడం కాదు. నాలికకు రాసి పారేసే జీఓ కాదు. కాబట్టి దీనికి స్పష్టమైన జీఓ ఇష్యూ చేసి బడ్జెటు ప్రొవిజన్ ఇచ్చి ఆఫీసర్స్ టీమ్‌ను పెట్టి చేయవలసిన పని ఉంది. ఈ స్కీములను 1982 లో అనేక పోరాటాల తరువరాత, అనేక ప్రయత్నాల తరువాత అక్కడ ప్రజలు, ప్రజాప్రతినిధులు పోరాటం చేసిన తరువాత గవర్నమెంట్ టేకోవర్ చేసేదానికి జీఓ లు ఇచ్చారు. ఆ స్కీమ్‌లో 1982 నుంచి 1994 వరకు 14 సంవత్సరాలు 231 మంది కార్మికులు పని చేశారు. ఆపరేటర్‌కు రు.1800 లు, లష్కర్, సూపర్‌వైజర్లకు రు.1000 లు, రు.1500 లు సాలరీస్ ఇచ్చారు. వారు పూర్ పీపుల్. ఇన్నోసెంట్. ఈ రోజున వారిని అందరినీ 1996 లో ఇష్యూ చేసిన జీఓతో తీసి బజారున వేశారు. అందులో పని చేసిన వారు రోడ్ల పాలయ్యారు. ఆ రోజు గవర్నమెంట్ ఆధ్వర్యంలో లిఫ్ట్ జరగాలంటే each lift will require 3 to 4 persons to operate. 231 మంది అదే లిఫ్టుల మీద పని చేస్తున్నారు. గవర్నమెంట్ మస్టర్ రోల్స్ మీద ఉన్నారు. పే రోల్స్ మీద ఉన్నారు. They were on the rolls of the Government for 14 years. వారిని తీసుకు రావలసిన అవసరం ఉంది. మీరు

సిన్సియర్‌గా లిఫ్టులు నడపాలంటే వారిని తీసుకు వచ్చి వారికి జీవనోపాధి ఇచ్చి న్యాయం చేయాలి. వారు కూడా తెలంగాణా ప్రాంతానికి, వెనుకబడిన ప్రాంతానికి చెందిన వారు. వారికి న్యాయం చేసినట్లు అవుతుంది. 231 మందిని తీసుకు వచ్చి లిఫ్టులను నడుపుతారా? స్పష్టమైన ఆదేశాలు ఇస్తారా? మంత్రి గారి సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
మ.3.40

శ్రీ దాడి వీరభద్రరావు(అనకాపల్లి): అధ్యక్షా, బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో ఆర్థికశాఖ మంత్రింగారు అనేక రకాలైన ప్రయోగాలు చేస్తున్నారు. ముఖ్యంగా గత రెండు, మూడు సంవత్సరాలు, దేశంలోనే మొదటిసారిగా జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను వారు దక్కించుకున్నారు. గతంలో వున్నటువంటి క్యారీఫర్‌వార్డ్, బ్రాట్‌ఫర్‌వార్డ్ విధానాలను పక్కకుపెట్టి ఫ్రెష్‌గా జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది . ఈసారి ఓపెన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. నెల రోజుల ముందుగానే ముసాయిదా బడ్జెట్‌ను విడుదల చేసి దాని గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించే కొత్త విధానాన్ని భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఏ చట్టసభ చేయని విధంగా మన ఆర్థికమంత్రిగారు చేయడం జరిగింది. జనవరి 29వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను, వ్యూహపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. 2002-03 వార్షిక ప్రణాళికను, మధ్యకాలిక ప్రణాళికను 2007 సంవత్సరం వరకు, 15 శాఖలపై వ్యూహపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఇది ప్రయోగాత్మక ప్రక్రియ. ఎక్కడికక్కడ ప్రజలు, అధికారులు దీనిమీద సమీక్ష జరిపారు. ముఖ్యమంత్రిగారు స్వయగా " ప్రజలతో ముఖ్యమంత్రి" అనే శీర్షికతో టివి ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. పేపర్లలో కూడా బడ్జెట్‌పై ప్రత్యేక శీర్షికను ప్రవేశపెట్టారు. ఆ శీర్షికల ద్వారా ప్రజల తాలూకు, విజ్ఞుల తాలూకు అభిప్రాయాలను సేకరించడం ప్రారంభించారు. చర్చలు జరిగాయి. వార్తలు వచ్చాయి. మేధావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. మంత్రులు, కార్యదర్శులు బడ్జెట్ యొక్క శాఖాపరమైన వివరణలను ప్రజలకు ముందుగా అందించడం ప్రారంభించారు. ఈవిధంగా బడ్జెట్ గురించి ప్రజాభిప్రాయం తెలుసుకునే ప్రక్రియ మొట్టమొదటిసారిగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. అంతేకాకుండా మూడు నెలలకు బదులుగా ఆరు నెలలకు ఒకసారి ఎడ్వాన్స్‌గా బడ్జెట్ తాలూకు మొత్తం నిధులను విడుదల చేసే సంస్కృతిని ఈ బడ్జెట్‌నుండి ప్రవేశపెట్టడం జరిగింది. సంవత్సరం మధ్యలో మరొక పర్యాయం కూడా ప్రజల తాలూకు అభిప్రాయాలను దీనికి సంబంధించి తెలుసుకోవాలని, బడ్జెట్ తాలూకు వివరాలు, ఫలితాలను గురించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే విధానం కూడా ప్రవేశపెడతామని ఆర్థికమంత్రి తెలియజేశారు. ఇటువంటి సంస్కరణలను ప్రవేశపెట్టడం అనేది చాలా అరుదు. ఇది చాలా ధైర్యంగా తీసుకున్న నిర్ణయం . తరతరాల సాంప్రదాయాలకు స్వస్తి చెప్పే విధంగా ఈ విధానం వుంది. ఇంతవరకు మనం బ్రిటిష్ సాంప్రదాయాలను బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో పాటిస్తూ వస్తున్నాము. బ్రిటిష్ సాంప్రదాయాన్ని అనుకరించే విధంగా ఇన్నాళ్లుగా వుంటున్నాము. ఈనాడు మన దేశంలోని యితర రాష్ట్రాలే కాకుండా యితర దేశాలు కూడా మనలను అనుకరించే రకంగా , ప్రపంచదేశాలకు ఆదర్శప్రాయంగా వుండే విధంగా మనం ఓపెన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్ యిక్కడికి వచ్చినప్పుడు, మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నూతన వరవడులకు మార్గదర్శకులని అభినందించడం జరిగింది. అదే ప్రక్రియలో నూతన వరవడులకు మార్గదర్శకంగా మన ఆర్థిక శాఖ మంత్రిగారు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. నిజం చెప్పాలంటే యింతవరకు బడ్జెట్ అనేది సీక్రెట్ డాక్యుమెంట్‌గా వుండేది. బడ్జెట్ లీక్ అవుతే ఆర్థిక మంత్రులు శాక్ అయ్యేవారు. అటువంటి పరిస్థితులు బ్రిటిష్ కామన్‌వెల్త్ పార్లమెంటరీ వ్యవస్థలో యిన్నాళ్లు వుండడం జరుగుతున్నది. ఒక పర్యాయం ఒక ఆర్థికమంత్రిగారు కామన్‌వెల్త్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందు ఒక సిగరెట్‌ను ఒక జర్నలిస్ట్‌కు ఆఫర్ చేస్తూ ….. you will not ger cigarette tomorrow.. అని అనడం జరిగింది. రేపటి నుండి ఈ రేటుకు సిగరెట్లు దొరకవు అని అన్నారు. బడ్జెట్‌ను మరునాడు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి ముందే ఆ జర్నలిస్ట్ " సిగరెట్ ప్రైస్ హైక్ " అని ఒక న్యూస్ ఐటం విడుదల చేశారు. ఫైనాన్స్ మినిస్టర్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకముందే ఈ న్యూస్ ఐటం విడుదల కావడంవల్ల , ఫైనాన్స్ మినిస్టర్ తన పదవికి రాజీనామా చేసే పరిస్థితి ఏర్పడింది. అదే సాంప్రదాయంలో మరొక పర్యాయం కామన్‌వెల్త్ పార్లమెంట్‌లో మధ్యాహ్నం

రెండు గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టవలసి వుండగా, బడ్జెట్ ప్రసంగానికంటే ఐదు నిముషాల ముందు బ్రిటిష్ రేడియో వ్యవస్థకు సంబంధించిన న్యూస్ రిపోర్టర్‌కు ఆ నోట్స్ అందించారు. ఎలాగూ ఐదు నిముషాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం కదా అనే అభిప్రాయంతో ఆరకంగా చేయడం జరిగింది. కానీ అనివార్య కారణాల వల్ల బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఒక గంట ఆలశ్యం జరిగింది. ఆలోపల రేడియో ద్వారా బడ్జెట్ న్యూస్ రావడం జరిగింది. ఫలానా ఐటమ్స్‌కు సంబంధించి ప్రైస్ హైక్ వుందని చెప్పడం జరిగింది. ఇంకా బడ్జెట్ ప్రవేశపెట్టలేదనే విషయం తెలియని రిపోర్టర్ బడ్జెట్ న్యూస్ బ్రాడ్‌కాస్ట్ చేయడం జరిగింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టవలసిన ఫైనాన్స్ మినిస్టర్ పార్లమెంట్‌లో మధ్యాహ్నం మూడుగంటలకల్లా తన రిజిగ్నేషన్ సమర్పించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బడ్జెట్ లీక్ అవుతే ఆ విధంగా చర్యలు తీసుకునే సాంప్రదాయం రావడం జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించి ముఖ్యమంత్రిగా స్వర్గీయ యన్. టి. రామారావు గారు వున్నప్పుడు బడ్జెట్ లీక్ అయిందనే అనుమానంతో 32 మంది మంత్రుల నుండి రాజీనామాలు తీసుకున్న సంఘటన జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో మన ఆర్థికమంత్రిగారు పాత విధానాలకు, సాంప్రదాయాలకు స్వస్తి చెప్పడం అనేది చాలా ముదావహమైన విషయం . ఒక కొత్త సాంప్రదాయంతో ఈనాడు ప్రజల ముందు బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రపంచానికే ఆదర్శప్రాయంగా నిలబడడం జరిగింది. అయితే యిక్కడ విశేషం ఏమంటే,మనకు శాసనసభలో బడ్జెట్ సెషన్‌లో కూడా బడ్జెట్ డిస్కషన్‌కు మించి ఇతరత్రా డిస్కషన్స్ వుండడం వల్ల బడ్జెట్ డిస్కషన్‌కు సమయం సరిపోవడంలేదు. నేతిబీరకాయలో నేయి వుండని విధంగా, బడ్జెట్ సెషన్‌లో బడ్జెట్‌పై డిస్కషన్‌కు సమయం వుండడంలేదు. లోక్‌సభలో సబ్జెక్ట్ కమిటీలు వేసిన విధంగా , శాసనసభలో కూడా సబ్జెక్ట్‌వారీగా బడ్జెట్‌పై చర్చించడం కోసం కమిటీలను ఏర్పాటు చేసే సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టి, బడ్జెట్‌కు సంబంధించి వివరమైన చర్చలు శాసనసభ ముందుగా చేసే పరిస్థితిని సృష్టిస్తే బాగుంటుందనే ఆలోచన చేయవలసిందిగా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఈనాడు ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసినట్లయితే, పేదరిక నిర్మూలనను గురించి అనేక రకాలుగా కృషి చేస్తున్న విషయం అవగతం అవుతుంది. పేదరికం అనేది కేవలం మన రాష్ట్రంలోనేకాకుండా ప్రపంచ దశాలన్నింటిలోను వ్యాప్తి చెందిన విషయం అందరికీ తెలుసు. వరల్డ్ డెవలప్‌మెంట్ రిపోర్ట్‌లో పేదరికం గురించి చాలా చర్చించడం జరిగింది. ఏ దేశానికైనా, ఏరాష్ట్రానికైనా పేద ప్రజల తాలూకు పేదరికాన్ని నిర్మూలించడం అనేది , ఆ ప్రభుత్వం తాలూకు ధ్యేయం అయి వుంటుంది. దాన్ని నిలబెట్టడానికి అన్ని పార్టీల ప్రభుత్వాలు పనిచేయవలసిన అవసరం వుంది. వరల్డ్ డెవలప్‌మెంట్ రిపోర్టులో పేదరికానికి సంబంధించిన డెఫినిషన్ మీద చర్చ చేసినప్పుడు ఫైనల్‌గా కంక్లూడ్ చేసింది ఏమంటే ...తిండి, బట్ట, ఇల్లు, వైద్యం, విద్య లేకుండా సమాజం చేత పూర్తిగా నిర్లక్ష్యం చేయబడినదే పేదరికం . ఓటు హక్కుకు తప్ప మరే హక్కుకు, ఏ వాక్కుకు నోచుకోకుండా దినదినగండం, నూరేళ్లాయుష్షుగా బ్రతికేదే పేదరికం . అటువంటి పేదరికాన్ని నిర్మూలించడానికి అన్ని ప్రభుత్వాలు కృషి చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. పావర్టీ అనేది ప్రపంచానికంతటికీ సంబంధించిన సమస్య. కేవలం మన ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే సంబంధించినది కాదు. పేదరికం డెఫినిషన్‌కు సంబంధించి అనేక దేశాలను సర్వే చేయడం జరిగింది. వరల్డ్ డెవలప్‌మెంట్ కమిటీ వారు సర్వే సందర్భంగా కెన్యా దేశంలోని ఒక్క గదిలో నివశిస్తున్న ఒక వ్యక్తి దగ్గరకు వెళ్లి పేదరికం అంటే ఏమిటని ప్రశ్నించడం జరిగింది. ఆ వ్యక్తి జవాబిస్తూ '' పేదరికం అంటే ఏమిటో నన్ను అడగవద్దు. నేను నివశిస్తున్న గుడిసె పైభాగంలో వున్న చిల్లుల్ని చూడండి. నేను వాడుతున్న వంటపాత్రలకు వున్న చిల్లులను చూడండి. నేను కట్టుకున్న బట్టలకున్న చిరుగులను చూడండి. ఇవన్నీ చూసిన తరువాత, పేదరికం అంటే ఏమిటో మీరు వ్రాసుకోండి'' అని అతడు చెప్పడం జరిగింది. అదీ పేదరికం . అదేవిధంగా జమైకా దేశంలోని ఒక యువతిని పేదరికం గురించి అడిగితే ...జైలునుండి, బానిసత్వపు కబంధ హస్తాల నుండి పారిపోవడానికి ఎదురుచూసేదే పేదరికం అని చెప్పడం జరిగింది. మరొక కమిటీవారు యుధియోపియాకు వెళ్లి చూస్తే అక్కడి వారంతా దాదాపుగా ముసలి వారిగా కనబడ్డారు. వారిని పేదరికం గురించి అడిగితే '' బాబూ, మేమంతా వయసులో మీకంటే చిన్నవాళ్లం . కాని పేదరికం కారణంగా మేమంతా వృద్ధులలాగా కనబడుతున్నాము. త్రాగడానికి మంచినీరు కూడా లేక నిముష నిముషం వర్షం కోసం ఎదురు చూస్తున్నాము'' అని చెప్పారు. పేదరికం అనేది ప్రపంచ దేశాలు అన్నింటిలో వున్న విషయమే.

మ.3.50

ఈనాడు ప్రపంచంలో ఆరు బిలియన్స్ ప్రజలు వుంటే, అందులో 26 శాతం పూరెస్ట్ ఆఫ్ ది పూర్ వున్నారు. 66 శాతం పూర్ ప్రజలు వున్నారు. పూరెస్ట్ ఆఫ్ ది పూర్ 1.2 బిలిమన్స్, అంటే 26 శాతం వున్నారు. 2.8 బిలయన్స్ ప్రజలు రోజుకు 2 డాలర్స్ కంటే తక్కువ రోజుకు సంపాదిస్తూ వుండగా, రోజుకు 1 డాలర్ కంటే తక్కువ సంపాదించేవారు 1. 2 బిలియన్స్ మంది వున్నారు. స్కూలుకు వెళ్లే వారు బాలికలలో 14 మంది వుంటే బాలురలో 8 మంది వున్నారు.వీటన్నింటిని పరిగణనలోనికి తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించడానికి గల మార్గాలను అన్వేషించడానికి ప్రయత్నాలను ప్రారంభించింది. నిజానికి ఈ రాష్ట్రాన్ని పేదరికం నుండి బయటపడవేయడానికి రాజకీయపార్టీల కంటే ప్రజలే ముందుగా ముందుకు వచ్చారు. 20 సంవత్సరాల క్రితం 1982, మార్చ్ 29వ తేదీనాడు తెలుగుదేశం పార్టీని పేదరిక నిర్మూలన కోసం ఈ రాష్ట్రంలో నెలకొల్పడం జరిగింది. పేదరికాన్ని ఈ రాష్ట్రం నుండి పారద్రోలడానికి తగు చర్యలను అవలంబించడం జరిగింది. పేదరికం నుండి ప్రజలను బైటపడవేయడానికే ఈ పార్టీ వ్యవస్థాపన చేయడం జరిగింది. The poverty is like living in a jail and waiting to be free. అనే వుద్దేశంతో ఈ పార్టీ పనిచేయడం జరిగింది. పేదల తాలూకు ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడం కోసం తెలుగుదేశం పార్టీ ఒక కమిట్‌మెంట్‌తో పనిచేస్తోంది. The Telugudesam Party is for the poorest of the poor. Our party has a commitment for the upliftment of the poor and downtrodden people. కనీస వసతులను సమకూర్చే విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. తిండి, బట్ట, గృహవసతి, విద్య, వైద్యం, యివి సరిగా లేకపోవడం పేదరికానికి డెఫినిషన్‌గా పేర్కొన్నందున, తెలుగుదేశం ప్రభుత్వం వీటిపై యుద్ధం ప్రకటించి , వీటి కల్పన కోసం కృషి చేస్తోంది. గత 20 సంవత్సరాల్లో 15 సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వుంది. 15 సంవత్సరాల కాలంలో పేదరిక నిర్మూలన కోసం అనేక చట్టాలను చేయడం జరిగింది. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేయడం జరిగింది. అందులో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని యన్.టి. రామారావుగారు ప్రవేశపెట్టడం జరిగింది. వారు రెండు రూపాయలకు కిలోబియ్యం పథకం ప్రవేశపెట్టినప్పుడు ఎన్నో విమర్శలు వచ్చినప్పటికీ, ఆర్థిక శాస్త్రవేత్త, నోబుల్ బహుమతి గ్రహీత అయిన అమర్త్యసేన్‌గారు పేదరిక నిర్మూలనకు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం ఒక అద్భుత చర్యగా ప్రశంసించడం జరిగింది. అదే పథకాన్ని ఈనాడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రు. 5.25 కు కిలో బియ్యంగా కొనసాగిస్తున్నారు. సుమారు రు. 600 కోట్లు ఈ స్కీమ్‌కు సబ్సిడీగా యిస్తూ, పేదలకు కనీస వసతులు కల్పించే దిశగా పయనిస్తున్నారు. ఈ రాష్ట్రాన్ని ఎక్కువ సంవత్సరాలు పరిపాలించిన ముఖ్యమంత్రులు ముగ్గురున్నారు. వారిలో బ్రహ్మానందరెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన వారు. యన్. టి. రామారావుగారు, చంద్రబాబునాయుడు గారు టిడిపి నుండి వచ్చిన వారు. అంతే కాకుండా పేదరిక నిర్మూలన కోసం కృషిచేసిన ముఖ్యమంత్రులలో యన్. టి. రామారావుగారు, యన్. చంద్రబాబు నాయుడు గారు, యిద్దరూ తెలుగుదేశం పార్టీ ధ్యేయాన్ని అమలుపర్చడంలో విశేష కృషి చేస్తూ ప్రజల దగ్గరకు పాలనను తీసుకువెళ్లడం జరిగింది. ఇంకా పేదరిక నిర్మూలనకు ఏరకమైన కృషి చేయాలి? ఏవిధమైన ప్రయోగాలు చేయాలి? ఏవిధమైన రిఫార్మ్స్ చేయాలి? ఇవన్నీ ఆలోచిస్తే ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చెప్పిన ఒక మాట జ్ఞాపకం వస్తుంది. " We shall require a new manner of thinking if mankind is to survive. " మనం కొత్త విధానాలు అమలుపర్చాలి. ఐన్‌స్టీన్ చెబుతున్నారు, పాత విధానాలతో పేదరికం తొలగిపోదని. మనం కొత్త విధానాలతో ముందుకు వెళ్లాలి. పాతుకు పోయిన విధానాలకు మనం స్వస్తి చెబితే తప్ప కొత్త విధానాలు రావు. కొత్త రిఫార్మ్స్ ద్వారానే ఈ దేశాన్ని మార్చగలము. తద్వారానే ప్రగతి సాధనకు అవ కాశం వుంటుంది. 15 సంవత్సరాల పరిపాలనా కాలంలో తెలుగుదేశం ఎంతో ప్రగతిని సాధించింది. అనేక రిఫార్మ్స్ చేయడం జరిగింది. ముఖ్యంగా పరిపాలనలో మండల వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగింది. అంతకుముందు 120 నుండి 200 గ్రామాలకు సమితి హెడ్‌క్వార్టర్స్ వుండేది. పేద ప్రజలు అంతదూరం వెళ్లలేనందున, ఆ వ్యవస్థను మార్చి, మండల వ్వవస్థను ఏర్పాటు చేసి 20, 25 గ్రామాలకు ఒక మండలాన్ని పెట్టి ప్రజలు మండల వ్యవస్థకు చేరువయ్యే విధంగా ఆ వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ప్రజలవద్దకు పాలన తీసుకువెళ్లడం

జరిగింది. ప్రజల సమీపానికి పరిపాలన తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. చంద్రబాబునాయుడు గారి హయాంలో జన్మభూమి కార్యక్రమం, రెవిన్యూ సదస్సులను పెట్టి ప్రజల దగ్గరకు అధికారులు వెళ్లడం జరిగింది. అధికారుల దగ్గరకు ప్రజలు వెళ్లే సంస్కృతి గతంలో వుంటే, అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించే సంస్కృతిని తెలుగుదేశం ప్రభుత్వం అలవాటుచేయడం జరిగింది. అంతేకాకుండా పరిపాలనా రంగంలో రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది. గతంలో రిజర్వేషన్స్ లేవు. ఆర్థికంగా, ఇతరత్రా స్థోమత వున్న వారికే అధికారంలో భాగస్వామ్యం వుండేది తప్ప బ లహీనవర్గాలకు అధికారంలో భాగస్వామ్యం వుండేది కాదు. యస్సి, యస్టి, బిసి లతోబాటు మహిళలకు కూడా అధికారంలో భాగస్వామ్యం కల్పించే అవకాశం తెలుగుదేశం ప్రభుత్వం యిచ్చింది. పరిపాలనా రంగంలో రిజర్వేషన్స్, పంచాయతీలలో, మండలాలలో, జడ్పిలలో, మునిసిపాలిటీలలో, మునిసిపల్ కార్పొరేషన్స్‌లో , అన్ని ప్రజాస్వామిక విధానాల్లో రిజర్వేషన్స్ పెట్టడం జరిగింది. యస్సిలకు 14 శాతం రిజర్వేషన్ వుంటే దాన్ని మరొక శాతం పెంచి 15 శాతం చేయడం జరిగింది. యస్టి రిజర్వేషన్‌ను 4 శాతం నుండి 6 శాతానికి పెంచడం జరిగింది. బిసిలకు 25 శాతం రిజర్వేషన్స్ పెట్టడం జరిగింది. అంతేకాకుండా మహిళలకు 33.1/3 శాతం రిజర్వేషన్స్ పెట్టడం జరిగింది. ఈవిధంగా ప్రజాస్వామిక వ్యవస్థలో యస్సి, యస్టి, బిసి, మహిళలు ప్రభుత్వ యంత్రాంగంలో చోటుచేసుకోవడం జరుగుతున్నది.

సా.4.00

తెలుగుదేశం ప్రభుత్వం చేసినటువంటి రిఫామ్స్‌లో మరొక అద్భుతమైన కార్యక్రమం, స్త్రీలకు ఆస్థిలో సమాన వాటా హక్కు కల్పించడం . పురుషులతోబాటు స్త్రీలకు కూడ ఆస్థిలో సమానమైనటువంటి హక్కును ఇవ్వడం జరిగింది. ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలన్నింటిలోనూ కూడ ప్రయోగాత్మకమైనటువంటి చట్టం . స్త్రీలకు ఆస్థిలో సమాన హక్కు ఇవ్వడం వల్ల వారికి లైఫ్‌లో కూడ సెక్యూరిటీ అన్నది ఇవ్వడం జరుగుతుంది. ఇది ఎక్కడా కూడ ఎన్నడూ ఎవ్వరూ ఇవ్వనది. దీని వల్ల రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ, స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వని పరిస్థితులు ఇతర రాష్ట్రాల్లో ఉన్నప్పటికీ, ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఈ యొక్క యాక్ట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అంతేకాకుండా, విద్యలో కూడ స్త్రీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఈవేళ ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో, ఎం .సి.ఏ. కాలేజీల్లో పి.జి. కాలేజీల్లో అన్ని కాలేజీల్లో రిజర్వేషన్ స్త్రీలకు ఇవ్వడం జరిగింది. ఉద్యోగాల్లో కూడ స్త్రీలకు సేమ్ పర్సంటేజ్ ఆఫ్ రిజర్వేషన్ తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఈవేళ అటు ఉద్యోగాల్లో గాని, ఇటు విద్యలో కాని స్త్రీలు ప్రథమ స్థానంలో ఉంటున్నారంటే, అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ విధానమేనని చెప్పకతప్పదు.

అంతేకాకుండా, ఇటీవల ఒక నూతన ప్రక్రియను తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించింది. నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. కాలువల వారీగా, భూముల వారీగా, వారి తాలూకు కాలువలను రైతులే మేయిన్‌టేయిన్ చేసుకొనే విధంగా నీటి వినియోగదారుల సంఘాల్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాలువల నిర్వహణ బాధ్యతలను ఈ కమిటీలకే అప్పగించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింది. అదే విధంగా విద్యా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. తల్లిదండ్రులు కూడ స్కూల్స్‌ను అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, కేవలం అధికారులే కాకుండా ప్రజలు కూడ పరిపాలనలో భాగస్వాములు అయితేనే తప్ప క్వాలిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ని మనం తీసుకొని రావడం కష్టం అనే అభిప్రాయంతో విద్యా కమిటీలను , నీటి వినియోగదారుల సంఘాల్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈవేళ మనం పరిపాలన

విధానంలో అయితేనేమి, సంస్కరణల్లో అయితేనేమి అనేక రకాలైన మార్పులు తీసుకొని రావలసిన అవసరం ఉంది. ఐన్‌స్టీన్ చెప్పిన నూతన విధానాలను అమలుపరిచే కార్యక్రమాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అవలంభించడం ప్రారంభించింది. అందులో భాగంగానే, 1999, జనవరి 26వ తేదీన విజన్ – 2020 డాక్యుమెంట్‌ను రిలీజ్ చేయడం జరిగింది. దీని ద్వారా రాబోయే 20 సంవత్సరాల్లో దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ రాష్ట్రానికి ఏయే అవసరాలున్నాయి ఏయే విధంగా పరిపాలన కొనసాగించాలి, ఏయే అభివృద్ధి కార్యక్రమాల్ని మనం చేపట్టాలనేటటువంటి లాంగ్ టర్మ్ విజన్‌ను తెలిపే విజన్ – 2020 డాక్యుమెంట్‌ను విడుదల చేయడం జరిగింది. 2020 కల్లా సాధారణ మానవుల జీవన ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో విజన్ 2020 డాక్యుమెంట్‌ను తయారుచేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితి, ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితి 9 నుండి 10 శాతం వరకు కూడ గ్రోత్ రేటు ప్రతి సంవత్సరం పెరగాలని ధ్యేయంగా పెట్టుకోవడం జరిగింది. అంతేకాకుండా, 1995 నుండి 2000 సంవత్సరం వరకు కూడ జిఎస్‌డిపి ని చూసినట్లయితే, మనం ఆశించినటువంటిది 5.7 శాతం యితే, సాధించింది 5.55 శాతం . అంటే కేవలం 0.15 శాతం తగ్గింపు తప్ప మిగతా టార్గెట్‌ను మనం అచీవ్ చేయడం జరిగింది. దీనిని బట్టి మనం ఆశిస్తున్న ఫలితాలను 2020 కల్లా సాధించడం జరుగుతుందనే నమ్మకం మనకు కలుగుతున్నది. ఖచ్చితంగా రమారమి 2020 అయ్యేసరికల్లా మనుష్యుల, కుటుంబాల యొక్క ఆర్థిక పరిస్థితి 9 నుండి 10 శాతం వరకు పెరగడానికి నిర్ణయించినటువంటి విజన్ 2020 ప్రోగ్రామ్ తప్పనిసరిగా విజయం సాధిస్తుందనే విషయంలో ఎటువంటి సందేహం కల్గడం లేదు. ఈ లాంగ్ టర్మ్ ప్రోగ్రామ్‌లో జనాభా నియంత్రణ కూడ ఒక భాగం .

అదే విధంగా అక్షరాస్యత పెంచాలి. తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్య, అభివృద్ధి, ఈ విధంగా ఒకొక్క క్యాటగిరిలో ఈ రాష్ట్రం అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందులో భాగంగానే తెలుగుదేశం ప్రభుత్వం జనాభా నియంత్రణలొ భారతదేశం మొత్తం మీద ప్రథమ స్థానంలో విజయం సాధించడం జరిగింది. క్రిందటి సంవత్సరం ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు 8.14 లక్షలు చేయడం జరిగింది. ఈ శస్త్ర చికిత్సల కారణంగా, 1991 నుండి 2001 సంవత్సరం వరకు ఈ పది సంవత్సరాల కాలంలో గ్రోత్ రేటు ఇండియాలో 2.5 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 1.5 శాతం మాత్రమే పెరిగింది. అంటే ఇందులో మనం ఎక్కువగా సాధించాం . భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రమే జనాభా పెరుగుదలను నియంత్రించగల్గింది. మన రాష్ట్రం, జనాభా నియంత్రణలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. 20 సంవత్సరాలు పోయిన తరువాత జనాభా పెరుగుదల 0.8 శాతం మాత్రమే ఉండాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఆ లక్ష్యాన్ని ప్రపంచ మొత్తం మీద మనం ఒక్కరమే సాధించగల్గుతామనే నమ్మకం ఉంది. జనాభా నియంత్రణ విషయంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధించడానికి డ్వాక్రా సంఘాలు కూడ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతున్నది. అందుకు తెలుగుదేశం పార్టీ డ్వాక్రా సంఘాల సభ్యులందరికీ కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం ఉంది.

రెండవది అక్షరాస్యత. ప్రజల్లో లాంగ్‌విటీ పెరగాలి. లాంగ్ టర్మ్ స్టాండర్డ్ వాల్యూస్ పెరగాలంటే అక్షరాస్యతను పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో భాగంగా, 2001 జనాభా లెక్కల్ని చూసినట్లయితే, అక్షరాస్యత మొత్తం 61.11 శాతం ఉంటే, 1991 లో 44.08 శాతం ఉన్నది. అంటే ఈ పదేళ్లలో 17.3 శాతం ఎక్కువగా మనం అక్షరాస్యతను సాధించడం జరిగింది. ఈ దేశం మొత్తం మీద ఎక్కువ స్థాయిలో అక్షరాస్యతను సాధించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కడం జరిగింది. ఇండియాలో లిటరసీ రేటు 65.38 శాతం ఉంది. అదే విధంగా ప్రపంచ దేశాల్లోనూ, డెవలప్డ్ దేశాల్లోనూ చూసినట్లయితే 98.7 శాతం ఉంది. ఆ స్థాయికి మనం చేరుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాని ఇంత చేసినప్పటికీ కూడ మహిళల్లో అక్షరాస్యత పెంపొందించలేకపోతున్నాం . మహిళల్లో అక్షరాస్యత కేవలం 51.17 శాతం మాత్రమే ఉంది. మగవాళ్లల్లో 70 నుండి 85 శాతం వరకు ఉండటం జరుగుతున్నది. కాబట్టి మహిళల్లో అక్షరాస్యతా రేటును మనం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మనం చూసినట్లయితే, డోల్‌డ్రమ్‌లో ఉంది. రాష్ట్రమే కాదు దేశంలోనే అన్ని రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇదే విధంగా ఉంది. మనకు వచ్చేటటువంటి రెవిన్యూలో అత్యధిక శాతం ఎస్టాబ్లిష్‌మెంట్‌కే సరిపోతున్నది. ఆర్థిక శాఖ మంత్రిగారు ఒక స్థాయిలో చెప్పారు. అయిదేళ్లు పోయిన తరువాత, రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు ఇచ్చే పెన్షన్స్, పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఇచ్చే జీతాల కంటె ఎక్కువ అవుతుందని చెప్పడం జరిగింది. ఇట్ ఈజ్ ఏ డేంజరస్ ట్రెండ్. భవిష్యత్‌లో చాల భయంకరమైన ఆర్థిక విధానాలు ఉండేలా కనిపిస్తున్నది. కాబట్టి ఫిస్కల్ పాలసీస్ అండ్ ఫైనాన్షియల్ రిఫామ్స్ అమలు జరిపితే తప్ప ఈ ప్రమాదకరమైనటువంటి ఆర్థిక వ్యవస్థ నుండి మనం బయట పడలేము. మామూలుగా షార్ట్ టర్మ్ వెల్ఫేర్ మెజర్స్‌ను మనం చూసినట్లయితే, లాంగ్ టర్మ్‌లో ఈ రాష్ట్రం సఫర్ అయ్యే పరిస్థితి చాల స్పష్టంగా మనకు కనపడుతున్నది. కాబట్టే తెలుగుదేశం ప్రభుత్వం మూడు రకాలైన పాలసీలను, రిఫామ్స్‌ను ప్లాన్ చేయడం జరిగింది. ఈ సంవత్సరానికి సరిపడే షార్ట్ టర్మ్ పాలసీను, అదే విధంగా 2002 నుండి 2007 వరకు అంటే అయిదేళ్ల పాటు అంటే పదవ ప్రణాళిక అంతం నాటికి సరిపడే విధంగా మీడియం టర్మ్ ప్లానింగ్, అదే విధంగా 2020 నాటికి సరిపడే విధంగా విజన్ 2020 అనే లాంగ్ టర్మ్ ప్లానింగ్‌ను రూపొందించడం జరిగింది.

సా.4.10

ఈ 3 రకాల ప్లాన్సుతో మనం ముందుకు వెడితే తప్ప రాష్ట్రం అనుకున్న పరిస్థితిలో ప్రగతిని సాధించలేదు.

టాక్సేషనులో రిఫారమ్సు తీసుకురావడం జరిగింది. సెల్ఫ్అసెస్‌మెంటు సిస్టం ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది. ఏప్రిల్ నుంచి మరల అమలయ్యే విధంగా వాట్ సిస్టంను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విధంగా క్రిందటి సంవత్సరం ఈ టాక్సులన్నింటినీ కలుపుకుంటే, 12.4 శాతం ఎక్కువ గ్రోత్‌ను సాధించుకోగలిగాము. ఆ విధంగా రూ.11,655 కోట్ల రూపాయలు అధిక రాబడిని టాక్సుల ద్వారా సంపాదించుకోవడం జరుగుతోంది.

అంతేకాకుండా నాన్‌టాక్సు రెవెన్యూ పెంచుకోవలసిన అవసరం ఉంది. మైన్సు, మినరల్సు, ఫారెస్టు ల్యాండ్ సంపద ఆధారంగా చేసుకుని, రూ.1600 కోట్లు ఆదాయం సమకూర్చుకోవడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే డబ్బు రూ.4,419 కోట్లు రావలసివుండగా రూ.4,049 కోట్లు మాత్రమే రావడం జరిగింది. అంటే కేంద్రం నుంచి మన రాష్ట్రానికి రావలసిన డబ్బులో లోటు రూ.368 కోట్లు గా కనిపిస్తోంది. ఈ రాబడి తగ్గిపోయిన పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ వేళ ప్రభుత్వం ఇచ్చిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టు చూస్తే వారు కూడా దీనిని నిర్ధారణ చేయడం జరిగింది. రెవెన్యూ వసూళ్లలో భారత ప్రభుత్వం నుంచి బదిలీ అయ్యేది 1996-97లో 42 శాతం ఉండగా 2000-01లో 32 శాతానికి పడిపోయాయి. 'కాగ్' రిపోర్టులో ఇది మెన్షన్ చేశారు. అంతేకాకుండా ఈవేళ బడ్జెటులో ఆర్థిక సంవత్సరం వివరాలు ఇచ్చినవి కూడా ఈ 'కాగ్' రిపోర్టులో కన్‌ఫర్మ్ చేశారు. 2000-01 సంవత్సరం మధ్యలో వార్షిక అభివృద్ధి రేటు 18 శాతం సాధించాము. ప్రస్తుత సంవత్సరంలో రెవెన్యూ వసూళ్లు గత సంవత్సరం కంటే 16 శాతం పెరిగాయని ఆ రిపోర్టులో మెన్షన్ చేయడం జరిగింది.

అభివృద్ధి కోసం నిధులను ఎక్కడ నుంచి తెస్తాము? కేవలం మనకున్న డబ్బు ఈ రాష్ట్రాన్ని మెయిన్‌టెయిన్ చేయడానికే సరిపోతూ వుంటే ఇక అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఎట్లా తెస్తామున్నది రాష్ట్రం ముందున్న ఒక ప్రశ్న. ఒక కుటుంబంలో మనకున్న రాబడిని మనకు వచ్చే ఖర్చును చూస్తే రెండింటినీ సరైన సమ తూకం చేయకపోతే కుటుంబం నడపడం కష్టం. అదే విధంగా

రాష్ట్రంలో వచ్చే డబ్బు చూస్తే, మనం చేసే ఖర్చు కంటే తక్కువ వుంటే ఎక్కడ నుంచి ఆ డబ్బు తేవాలి? ఇది చాలా సమస్యాత్మకంగా కనిపిస్తుంది.

ప్రపంచ బ్యాంకు మొదలైన ఆర్థిక సంస్థల సహాయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం తీసుకోవడం జరుగుతోంది. ప్రపంచ బ్యాంకు అంటే అదేదో దెయ్యమో, భూతమో అన్నట్లు, తెలుగుదేశం ప్రభుత్వం అక్కడ నుంచి అప్పులు తేవడానికి వీలు లేదని, విమర్శలు వినిపిస్తున్నాయి. గత 1990లో వరదలలో ఈ రాష్ట్రం తాలూకు చాలా ఆస్తులు కొట్టుకుపోతే అప్పుడు చెన్నారెడ్డి గారు ఆ ఆస్తుల పునర్నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు నుంచి ఋణాలు తెచ్చారు. ఆనాడు చెన్నారెడ్డి గారు తన ఇన్‌ఫ్లుయెన్సును ఉపయోగించి, ప్రపంచ బ్యాంకు నుంచి ఋణం తెచ్చారని పొగుడుతూ, అభినందిస్తూ ఈ శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆ తర్వాత ఆ ఫండ్సు వినియోగం చేయడంలో మిస్యూజ్ చేశారని, టెండర్సు ఎక్సెస్‌గా పాడేరని, వర్కులో క్వాలిటీ లేకపోవడం వల్ల ప్రపంచ బ్యాంకు వద్ద రాష్ట్రం యొక్క పరపతి కోల్పోయాం. తర్వాత చాలా కాలానికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి కృషితో తిరిగి క్రెడిబిలిటీని తెచ్చి, ఎఫిషియెంట్ చీఫ్ మినిస్టరుగా పేరు తెచ్చుకోవడం వల్ల ప్రపంచబ్యాంకుకు తిరిగి ఆంధ్రప్రదేశ్ మీద నమ్మకం కుదిరి, ప్రపంచ బ్యాంకు తన సహాయాన్ని అందిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఋణం చాలా ఎక్కువగా ఉందని విమర్శలు చేస్తున్నారు. ఇందులో చూస్తే ఆంధ్రప్రదేశ్ తలసరి ఋణంలో ఒకటవ స్థానంలోనూ లేదు, రెండవ స్థానంలోనూ లేదు. 10వ స్థానంలో ఉంది. గోవా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, కేరళ, గుజరాత్, హర్యానా, వెస్ట్ బెంగాల్, ఒరిస్సా ల తర్వాత ఆంధ్రప్రదేశ్ 10 స్థానంలో ఉంది. ఋణం మొత్తం చూస్తే అందులో కూడా మనం భారతదేశంలో ప్రథమ స్థానంలో లేము. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్, 2వ స్థానంలో వెస్ట్ బెంగాల్, 3వ స్థానంలో మహారాష్ట్ర, 4వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ ఇటు తలసరి ఋణంలో 10వ స్థానంలోనూ, మొత్తం ఋణంలో 4వ స్థానంలోనూ ఉంది. భారత దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలూ కూడా ప్రపంచ బ్యాంకు నుంచి సహాయం పొందడమే కాకుండా ప్రపంచంలో ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ప్రపంచ బ్యాంకు నుంచి ఋణం తీసుకోవడం జరుగుతోంది.

ఏవరేజ్‌గా చూస్తే రాష్ట్రాల ఋణాల పర్సంటేజిలో మనం 9వ స్థానంలో ఉన్నాం. ఎన్ఎస్‌డిపిలో రాష్ట్రాల ఋణ శాతం చూస్తే ఒరిస్సా 55 శాతం, వెస్ట్ బెంగాల్ 30 శాతంగా ఉన్నాయి. మన రాష్ట్రం 26.3 శాతం ఉంది. అంతే కాకుండా పూర్తి స్థాయిలో ఋణం తీసుకోవడం కాకుండా ప్రపంచ బ్యాంకు నుంచి 100 శాతం కంటే ఎక్కువ గ్రాంటు రూపంలో ముఖ్యమంత్రి గారు తెచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు స్ట్రక్చర్ ఎడ్జిస్టింగ్ లోన్ రూ.1200 కోట్లు అదనంగా ప్రపంచబ్యాంకు ఇచ్చారని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందులో 70 శాతం లోన్ అయితే, 30 శాతం గ్రాంటు. డిఎఫ్ఐడి రూ.460 కోట్లు పూర్తిగా గ్రాంటుగా తెచ్చారు. ఈ విధంగా రూ.1200 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి, రూ.460 కోట్లు డిఎఫ్ఐడి నుంచి మొత్తం రూ.1660 కోట్లు మనం తెచ్చుకున్నాం. ఇందులో రూ. 860 కోట్లు గ్రాంటు గానూ, రూ.800 లోన్ గానూ తీసుకురావడం జరిగింది.

తెలుగుదేశం ప్రభుత్వం కేవలం తన ఎఫిషియెన్సీతో, గుడ్‌విల్‌తో పూర్తి స్థాయిలో గ్రాంట్సు తీసుకువచ్చి, అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తోంది. వరల్డు బ్యాంకు ఇచ్చే ఋణ సహాయంలో 73.25 శాతం లోనుగా వస్తే, 36.75 శాతం గ్రాంటు గా వస్తోంది. అంతేకాక డిఎఫ్ఐడి, జెబిఐసి వంటి సంస్థల నుంచి100 శాతం గ్రాంటు తీసుకురావడంలో సఫలీకృతం అవుతున్నాం.

ప్రాథమిక విద్యకు 85 శాతం, పౌష్టికాహారానికి 85 శాతం, ఆర్థిక పునర్వ్యవస్థీకరణకు 50 శాతం, మిగిలిన వాటికి 30 శాతం గ్రాంటు రూపంలో తెస్తున్నాం. ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాల కొరకు మనం ఆర్థిక సంస్థల ద్వారా డబ్బు సాధిస్తున్నాము.

ఇక చెల్లిస్తున్న వడ్డీ అంశం చూస్తే, వెస్టు బెంగాల్‌లో 40.2 శాతం వడ్డీ చెల్లిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ 18.9 శాతం మాత్రమే వడ్డీ కింద చెల్లిస్తున్నాము.

ఈ విధంగా చూస్తే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో ఇంట్రెస్టు తాలూకు పర్సంటేజ్ వెస్ట్ బెంగాల్‌లో 25.6 శాతం అయితే, రాజస్థాన్ 23.4 శాతం, పంజాబు 23.4 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్ 16 శాతం మాత్రమే. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో ఇంట్రెస్టు పర్సంటేజ్ ఈ విధంగా ఉంది. వీటిని బేలన్సు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది.

ఆర్థికంగా మన రాష్ట్రంలో ఇబ్బందులున్నప్పటికీ ఫలానా పని చేయడానికి ' డబ్బు లేదు ' అన్న మాటే తెలుగుదేశం ప్రభుత్వం నోటి నుంచి రాకుండా ఆ కార్యక్రమాలు ప్రజలు కోరుకుంటున్న విధంగా చేయడం జరుగుతోంది.

ఇక హౌసింగ్ విషయానికొస్తే, 40 లక్షల ఇళ్లను మన రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి, భారతదేశం మొత్తం మీద ప్రథమ స్థానంలో నిలబడటం జరిగింది.
సా 4 .20

అంతేకాకుండా హెల్త్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరిగి ఎక్కడ లేనివిధంగా రు 1645 కోట్లు కేవలం హాస్పిటల్ భవనాల నిర్మాణం నిమిత్తం ఖర్చు పెట్టడం జరిగింది . రిఫరెల్ హెల్త్ సిస్టంలో రు 608 ఖర్చుపెట్టాము . దీని ద్వారా 160 హాస్పిటల్స్ నిర్మాణం చేయడం జరిగింది . ఈనాడు మారుమూల పిహెచ్ సిలు శిధిలావస్థ లో వున్న పి హెచ్ సిలను బాగుచేసే కార్యక్రమం లో ఒక్కొక్క పి హెచ్‌సి కి రు 20 లక్షల వంతున 627 పిహెచ్‌సి బిల్డింగులు కట్టే కార్యక్రమం చేపట్టాము . అదనంగా మరొక 640 పిహెచ్‌సి లు ఉనాయి . వాటి నిర్మాణం కోసం మరొక రు 130 కోట్లు వెచ్చించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది . రిఫరెల్ హాస్పిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిమిత్తం రు 170 కోట్లు మంజూరు చేసే చర్యలు రాష్ట్రప్రభుత్వం చేపట్టడం అభినందనీయం . పేదప్రజలు ప్రభుత్వ హాస్పిటల్స్‌లోని వైద్యం మీద ఆధారపడి వున్నారు . ప్రభుత్వ హాస్పిటల్స్‌లో క్వాలిటీ పెంచే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 35,154 బెడ్స్‌ను పెంచడం జరిగింది . ఈ విధంగా డాక్టర్లను, స్టాఫ్‌ను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంచే కార్యక్రమం జరుగుతున్నది . రాష్ట్రప్రభుత్వాన్ని నేను కోరేది మెడికల్ కాలేజ్‌లు, డెంటల్ కాలేజ్‌లు, పారా మెడికల్ కాలేజ్‌లు ఎన్నో ఇస్తున్నారు . వీటనన్నింటిని దృష్టిలో పెట్టుకుని, పోస్టు గ్రాడ్యుయేట్ సెక్షన్ సీట్లను కూడా పెంచితే తప్ప క్వాలిటీ డాక్టర్లు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు . కాబట్టి మెడికల్ కాలేజీలలో పి జి సీట్లు పెంచవలసిందిగా కోరుతున్నాను .

విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమంలో భాగంగా పాఠశాల భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది . తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 35 వేల పాఠశాల భవనాలు నిర్మించడం జరిగింది . చాలా కాలంగా టీచర్ల నియామకం జరగలేని పరిస్థితిలో రాష్ట్రం ఉంటే, ఇటీవల 2, 3 సంవత్సరాలలో 1 లక్ష 72 వేల 682 టీచర్లను నియమించడం జరిగింది . అంతేకాక ఎక్కడబడితే అక్కడ స్కూల్స్ ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికీ స్కూల్స్ అందుబాటులోకి తేవాలని 24 వేల స్కూల్స్‌ను మంజూరు చేయడం జరిగింది . క్రిందటి సంవత్సరం కొత్తగా 7315 ప్రాథమిక పాఠశాలలను,4352 ప్రాథమికోన్నత పాఠశాలలను, 40 రెసిడెన్షియల్ కాలేజ్‌లను పెట్టడం జరిగింది . ఒక్కొక్క

కిలోమీటరుకు ఒక ఎలిమెంటరీ స్కూల్ ఉండాలనీ, 3 కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్ ఉండాలనీ, 5 కిలోమీటర్లకు ఎక్కువ కాకుండా ఒక హైస్కూలు ఉండాలనే పాలసీ తెలుగుదేశం ప్రభుత్వం తీసుకోవడం జరిగింది . హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఇంజనీరింగ్ కాలేజీలు 56 పెట్టడమే కాకుండా 46 వేల సీట్లను పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది . హయ్యర్ ఎడ్యుకేషన్‌లో అనేకరకాలైన మార్పులు తీసుకుని వచ్చి జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిన పరిస్థితిలో క్రిందటి సంవత్సరానికి, ఈ సంవత్సరానికి ఇంటర్‌మీడియట్‌లో విద్యార్థులు 1 లక్ష పెరిగిన విషయం సభదృష్టికి తేవడం జరుగుతోంది . అటు ప్రైమరీ ఎడ్యుకేషన్‌లోను, ఇటు హయ్యర్ ఎడ్యుకేషన్ లోనూ, రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం ప్రధానమయిన భాగంగా చెప్పడం జరిగింది . అంతేకాకుండా భారతదేశంలో ఎక్కడలేని విధంగా స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళల పాత్ర పెంచడం జరుగుతున్నది . 4 . 12 డ్వాక్రా సంఘాలు రాష్ట్రంలో ఉన్నాయి . అందరూ ఆశ్చర్యపోయేవిధంగా 55 లక్షల మంది మహిళలు ఇందులో పార్టిసిపేట్ చేయడం జరుగుతున్నది . భారతదేశం మొత్తం మీద ఏ రాష్ట్రంలో లేనివిధంగా దీపం పథకం క్రింద 14 . 80 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది . గ్రామీణ ప్రజలకు, పట్టణాలలో ఉండే మహిళలకు గ్యాస్‌స్టవ్‌లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా రు 1000 సెక్యూరిటీ డిపాజిట్ ప్రభుత్వం చెల్లించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాములో, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న విషయం తమకు తెలిసినదే . రాబోయే కాలంలో మరొక 15 . 20 లక్షల గ్యాస్‌స్టవ్‌లు ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది .

ఈ రాష్ట్రంలో సన్నకారు రైతులు 59 . 42 శాతం ఉన్నారు . చిన్నరైతులు 21 . 32 , పెద్దరైతులు 0 . 78 శాతం మాత్రమే ఈ దేశంలో ఉన్నారు . రాష్ట్రంలో తక్కువ భూవిస్తీర్ణం కలిగిన రైతులు 60 శాతం ఉన్నారంటే సాగునీటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం ప్రధానమైన సమస్య . సాగునీటికి తెలుగుదేశం ప్రభుత్వం లాంగ్ టైం ఎడ్వాంటేజియస్‌లో తీసుకోవడం జరుగుతున్నది . అందుకోసం నీటిపారుదల ప్రాజెక్టులు చేపట్టే చర్యలు తీసుకోవడం జరుగుతున్నది . గోదావరి, కృష్ణా, పెన్న కాక మరొక 37 నదుల నీరు సద్వినియోగం అయ్యేవిధంగా ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది . ప్రభుత్వాన్ని నేను కోరేది, బడ్జెట్‌లో చేపట్టిన పోలవరం, ఇచ్చంపల్లి రెండూ జాతీయ ప్రాజెక్టులుగా కేంద్రం గుర్తించేవిధంగా కేంద్రాన్ని కోరుతామని రాష్ట్రప్రభుత్వం చెప్పింది . దానికి తగిన ప్రెషర్ కేంద్రం మీద తెచ్చి ఈ సంవత్సరాంతంలోగా పోలవరం, ఇచ్చంపలి ప్రాజెక్టులకు క్లియరెన్స్ తీసుకుని వచ్చి గోదావరి జలాల వినియోగం విషయంలో తగినశ్రద్ధ తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . గోదావరి, కృష్ణాజలాలన వినియోగం కోసం అనేక ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు ఈ బడ్జెట్‌లో తెలియపరచడం జరిగింది . నీటి వనరులు అన్ని సముద్రంలో వృధా అయే పరిస్థితి లేకుండా పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ఆ ప్రాజెక్టులను మంజూరుచేసేందుకు చర్యలు తీసుకుంటున్న రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఎక్కడయితే పెద్ద ప్రాజెక్టులకు అవకాశం లేదో చిన్న చిన్న ప్రాజెక్టుల ద్వారా 5 వేల చిన్న నీటిపారుదల పథకాలు ప్రవేశపెట్టడర, నీరు మీరు వంటి పథకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందుకు , ఈ విధంగా సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేస్తునందుకు రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తూ, మన బడ్జెట్ పేదప్రజలు అభివృద్ధి చెందడం కోసం పేదరిక నిర్మూలన కోసం ఈ ప్రభుత్వం పనిచేయాలనీ, అందుకోసం తగు కృషిచేస్తూ, తగు బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆర్థిక శాఖ మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ, స్పీకర్‌గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . థాంక్యూ .

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ద్రవ్య వినియోగ బిల్లును మన ముందుంచారు . గతంలో చూచినపుడు ఇది ఎక్కువ దుర్వినియోగం జరిగిందని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను . అందుకే దుర్వినియోగం కాకుండా సద్వినియోగం కావాలనే ఉద్దేశ్యంతో మన వార్షిక బడ్జెట్‌లో నాలుగు అంశాలను మీ దృష్టికి తెస్తున్నాను . ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, వైద్యం , సాగునీటికి సంబంధించిన డిమాండ్లకు చాలా తక్కువ కేటాయించడం జరిగిందనే విషయం చెప్పదలచుకున్నాను .

సా.4.30

గిరిజనులు అభివృద్ధి చెందాలన్నా, వారికి మంచి విద్య, మంచి వైద్యం, ఇతర సౌకర్యాలను కల్పించాలంటే, ట్రైబల్ వెల్ఫేర్‌కు ఎక్కువ మొత్తంలో నిధులను ఇవ్వాలి. గతంలో కన్నా ఈ సారి ట్రైబల్ వెల్ఫేర్‌పై నిధుల కేటాయింపు బాగా తగ్గిందని తమ ద్వారా గుర్తు చేస్తున్నాను. అలాగే, ఇరిగేషన్‌కు సంబంధించి చూస్తే, తెలంగాణా ప్రాంతంలో అపారమైన నీటి వనరులు వుండి, అవన్నీ సముద్రంలో కలుస్తున్న నేపథ్యంలో ఆ రంగంపై వార్షిక బడ్జెట్‌లో ఇప్పుడు కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవు. అందుచేత, దానికి కావలసిన నిధులను ఇంకా ఎక్కువగా సమకూర్చాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా మంచి నీటి సమస్య విషయానికి వస్తే, ఎప్పుడు ఎన్ని బోర్లు వేసినా, ఎన్ని బావులు త్రవ్వినా, ఎన్ని స్కీమ్స్ తీసుకొచ్చినా, అది ఎప్పటికీ రావణ కాష్టంగా రగులుతున్న సమస్యగా వుంది కనుక మంచినీటి సమస్యను తీర్చడానికి కావలసిన నిధులను సమకూర్చవలసిన అవసరం వుందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ రంగాన్ని మన వార్షిక బడ్జెట్‌లో చాలా చిన్న చూపు చూసారని మనవి చేస్తున్నాను.

అలాగే విద్యా రంగం వైపు ఒకసారి చూసినట్లయితే, ఇంకా స్కూల్ బిల్డింగులు కావాలి. కొత్తగా స్కూల్స్ కావలసిన గ్రామాలు అనేకం వున్నాయి. అటు స్కూల్స్ కావాలన్నా, వున్న వాటికి బిల్డింగ్స్ సమకూర్చాలన్నా, ఇంకా ఎక్కువ స్థాయిలో నిధులు అవసరం. ఎన్నో డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, సొంత భవనాలు లేక ప్రైవేటు భవనాలలో కొనసాగుతున్న విషయం మనకు తెలిసిందే. ఉదాహరణకు మా ఇల్లెందులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినప్పటి నుంచీఇప్పటి దాకా మేము ప్రయత్నిస్తూనే వున్నాము, ఈసారైనా ఇల్లెందు డిగ్రీ కళాశాలకు నిధులు ఇస్తారని అనుకుంటే, నాకు ఎక్కడా ఇందులో కనపడ లేదు. దయచేసి ఆర్థిక మంత్రిగారు మా డిగ్రీ కాలేజీకి కావలసిన నిధులను సమకూర్చాలని మీ ద్వారా కోరుతున్నాను.

అట్లాగే, ఇంకొక ప్రత్యేకమైన విషయాన్ని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మనం అందరం ఎప్పుడో ఒకప్పుడు మాజీలం అవుతాము. ఇంత వరకూ మాజీలు అయిన వారు చాలా మంది వున్నారు. నా లాంటి సంపాదించుకోవడం తెలియని వారు వుంటే, వారికి ప్రస్తుతం ఇప్పుడు ఇస్తున్న రు.2,000 సరిపోవు. అదే సందర్భంలో మన దేశంలోని కొన్ని ఇతర రాష్ట్రాలలో మాజీలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఇస్తున్నారు, నెలకు రు.5000 పెన్షన్ ఇస్తున్నారు. అందుచేత ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రు.5000 చేసి వారిని ఆదుకోమని కోరుతున్నాను. ఒకనాడు శాసన సభ్యునిగా ప్రజా సేవ చేసారు కనుక, ఎప్పుడైనా అసెంబ్లీకి రావాలన్నా, అధికారులను ఎవరినైనా కలవాలన్నా, వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది.

అధ్యక్షా, ఇందాక వీరభద్రరావు గారూ మాట్లాడుతూ చాలా అభివృద్ధి జరిగిందని చెప్పారు. చంద్రశేఖర రావు గారు మాట్లాడుతూ కావలసిన నిధులు లేక తెలంగాణా ప్రాంతం బాగా వెనుకబడి వుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నా, తెలుగుదేశం ప్రభుత్వం వున్నా, తెలంగాణా అభివృద్ధికి చేసిన కొన్ని ప్రతిపాదనలను అమలులోకి తేకుండా జాప్యం చేసారు. అటువంటిది జరగకుండా కావలసిన నిధులను కేటాయించి, తెలంగాణా అభివృద్ధికి గట్టిగా కృషి చేస్తారని ఆశిస్తూ, ఆ విధంగా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె.పుష్పలీల : అధ్యక్షా, నేను ఎప్పటినుంచో నాకు మైకు ఎప్పుడిస్తారా, ఎప్పుడెప్పుడు మాట్లాడదామా అని ఎదురు చూస్తున్నాను. ఒక్కొక్కరు గంటలకు గంటలు మాట్లాడుతున్నారు. నావరకూ వచ్చేసరికి సమయం సరిపోతుందా లేదా, మా మహిళల తరపున నాకు అవకాశం వస్తుందో లేదో అని టైమ్ చూస్తున్నాను. ఎందుకంటే, మేము చేసిన కార్యక్రమాలు అట్లా వున్నాయి. ఒక గంట కాదు, ఒక రోజు చెప్పినా కూడా మా ముఖ్యమంత్రి గారు చేపట్టిన కార్యక్రమాలను గురించి చెప్పడానికి

సమయం సరిపోదు. అయినా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మా మహిళలు అందరి తరపునా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(శ్రీమతి కె.సురేఖచే అంతరాయం)

మంత్రి పదవులు వస్తూ వుంటాయి, పోతూ వుంటాయి, మీకు మాత్రం రాదు. పదవికీ, ప్రజా సేవకూ సంబంధం లేదు. పదవి వున్నా, లేకపోయినా ప్రజా సేవ పచేయాలనే దృక్పథంతో వున్నాము. అందుచేత మంత్రి పదవికీ, ప్రజాసేవకూ సంబంధం లేదనే విషయాన్ని గౌరవ సభ్యురాలు తెలుసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ ద్రవ్య వినియోగ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ప్రభుత్వం వివిధ రంగాలకు జరిపిన కేటాయింపులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి దోహద పడతాయని చెప్పడానికి ఎటువంటి సందేహమూ లేదు. ఈ ప్రభుత్వానికి దూరదృష్టి, పారదర్శకత వున్నాయని చెప్పడంలో సందేహమే లేదు. అందువల్లనే ఇటు సంక్షేమాన్ని, అటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుని ముందుకు సాగిపోతున్నాము. అనేక కార్యక్రమాలను కొనసాగించడంలో ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతున్నట్లయితే, వాటిని తొలగించి, మరింత పగడ్బందీగా అమలు చేయడానికి హామీ ఇవ్వడం సంతోషకరంగా వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొత్త పన్నుల ప్రతిపాదనలు ఏమీ లేవు. ఒకవేళ వున్నప్పటికీ, అవి చాలా తక్కువే, అవి వాణిజ్యానికి సంబంధించినవి. అదే విధంగా కీలక రంగాలైన నీటి పారుదల, గ్రామీణ నీటి సరఫరా, పట్టణాభివృద్ధి, వైద్యం, విద్య, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల వారి సంక్షేమానికి నిధుల కేటాయింపును గణనీయంగా పెంచినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడచినప్పటికీ కూడా పేదరికంలో వున్న వారి సంఖ్య చాలా తక్కువగా వున్నప్పటికీ కూడా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల స్థితిగతులు ఇప్పటికీ హృదయాన్ని కలసివేసే విధంగా కొన్ని చోట్ల వున్నాయి. ఈ నేపథ్యంలో, పేదరికాన్ని నిర్మూలించడానికి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ, వాటి ఫలితాలు అంతంత మాత్రంగానే వుంటాయి. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం అమలైన ఆర్థిక విధానాలు అనుకున్న ఫలితాలను అందించలేకపోయాయి. దేశంలో కొంత ఆలస్యంగా సరళీకృత ఆర్థిక విధానాలు మొదలయ్యాయి. వాటివల్ల రవాణా, టెలికమ్యూనికేషన్స్ రంగాలలో మంచి ఫలితాలు కనిపించాయి.

అయితే అప్పటి సంస్కరణల అమలులో కొన్ని లోపాలు జరగడంవల్ల, ఇతర రంగాలలో ఆశించిన ఫలితాలు దక్క లేదు. ''రిఫార్మ్స్ విత్ హ్యూమన్ ఫేస్'' అనే రెండవ దశ ఆర్థిక సంస్కరణలు మన రాష్ట్రంలో 1995 నుంచి జరుగుతున్నాయి. సంక్షేమాన్ని, అభివృద్ధినీ సమతుల్యం చేస్తూ, రాష్ట్రంలో జరుగుతున్న సంస్కరణలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. లోగడ ప్రభుత్వాలు సంరక్షణ పేరుతో గుప్పెట మూసి, ఆర్థిక విధానాల పేరుతో అధికారాలను కేంద్రీకృతం చేసుకుని, ప్రైవేటు రంగానికి తగిన భాగస్వామ్యం కల్పించలేదు. ఫలితంగా మౌలిక, కనీసావసరాలు కూడా తీరలేదు. ఈ విధానం నుంచి బయట పడి ప్రభుత్వం ఫెసిలిటేటెడ్‌గా వుండి, ప్రజల యొక్క పెరుగుతున్న అవసరాలకు, అభీష్టాలకు అనుగుణంగా బాధ్యతాయుతమైన విధానాన్ని రూపొందించాలని గుర్తించి, ఆ దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు అవసరమైన సంస్కరణలను చేపట్టింది. ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వం తన అధికారాలను వాటికి బదలాయించే ప్రక్రియ మన రాష్ట్రంలో గత 5, 6 ఏళ్లుగా మొదలైంది. డ్వాక్రా, వాటర్ షెడ్, సాగునీటి సంఘాలు, వన సంరక్షణ సమితులు, సి.ఎం.ఇ.వై., తల్లుల కమిటీలు, పాఠశాల విద్యా కమిటీల నుంచి స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో రాష్ట్రంలో పేద ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా పురోభివృద్ధి సాధిస్తున్నారు, వారి జీవన ప్రమాణాలను కూడా మెరుగుపరుచుంటున్నారు.

గ్రామ గ్రామానికీ డ్వాక్రా పథకం విస్తరించడంతో, పేద గ్రామీణ మహిళల జీవితాలలో వెలుగు నింపినట్లయింది. మన రాష్ట్రంలో 4.12 లక్షల బృందాలు పనిచేస్తున్నాయి. 55 లక్షల మందికి పైగా సభ్యులు ఈ గ్రూప్స్‌లో వున్నారు. మన రాష్ట్రంలో కన్నా తక్కువగా మన దేశంలో గ్రూప్‌ల సంఖ్య 2.10 లక్షలు మాత్రమే వుంది. ప్రపంచ వ్యాప్తంగా కోటి మంది మహిళలు వివిధ గ్రూప్స్‌లో పాల్గొంటే, మన రాష్ట్రంలో వీటి సంఖ్య 55 లక్షలుగా వుంది. డ్వాక్రా సంఘాలు రు.400 కోట్ల పొదుపు చేసాయి. ప్రభుత్వం దీని కోసం రు.650 కోట్ల సహాయం అందించి, రు.1200 కోట్ల కార్పస్ ఫండ్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మంచి ధరలు లభించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించింది.
సా.4.40

ఇంటర్‌నెట్ ద్వారా జాతీయ మార్కెట్‌లో డ్వాక్రా ఉత్పత్తులను ఈనాడు అమ్మడానికి సాధ్యమవుతుంది.మన రాష్ట్రంలో ఏర్పడ్డ డ్వాక్రా బృందాలు ఆర్థిక కార్యకలాపాలను మాత్రమే పరిమితం కావడం లేదు.

( అంతరాయం )

నేను చూసి చదువుతున్నానని వారు అంటున్నారు. నేను చూడకుండా కూడా చెప్పగలను. ఎందుకు చూసి చదువుతున్నానంటే, నేను లెక్చరర్‌ని. తప్పు మాట్లాడితే పాయింటవుట్ అవుతుందని చూసి చదువుతున్నాను. మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఇంతవరకూ, ఎవరూ చరిత్రలో చేపట్టలేదు. అది వాస్తవం. ఇక్కడి నుండి నేను కానివ్వండి, అటునుండి మాట్లాడే మహిళా సోదరీమణులు కానివ్వండి మా ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మహిళలకు కల్పించిన అవకాశమే. మేమంతా మాట్లాడుతున్నామంటే తెలుగుదేశం పార్టీ ధైర్యసాహసాలకు మచ్చుతునక.

( అంతరాయం )

వారు అటు నుండి అడ్డుకట్ట వేస్తున్నారు. వారికి కూడా మాట్లాడడానికి అవకాశం కల్పించండి.వారు మధ్యలో ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. తమరిని అనుమతి అడిగి వారిని మాట్లాడమనండి. వారి నాయకురాలికన్నా నేను నయమే. మొన్నటివరకూ వారు పేపర్ చూసి చదివారు. ఏదయినా అభివృద్ధి గురించి మాట్లాడితే వారు జీర్ణించుకోలేక నానా అవస్థలు పడుతుంటారు. మేము చేసిన మంచి పనులు చెబుతున్నాము. వినలేనివారు చాలా మంది ఉంటారు. అయినా ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మాకు ఉంది, తప్పకుండా చెబుతాను. మహిళలు కేవలం డ్వాక్రా పథకాల్లో ఉండడమే కాకుండా ఈనాడు సామాజిక సమస్యలకు స్పందించి చాలా వరకూ వారిలో అవేర్‌నెస్‌ను కల్పించింది మా ప్రభుత్వం.

ఇంతేగాక వాటర్‌షెడ్ కార్యక్రమాలను పెట్టి బంజరుభూములను బంగారు భూములుగా పండించే విధంగా నీరూ,మీరు కార్యక్రమాన్ని చేపట్టి బంజరు భూముల్లో పంటలు పండించే అవకాశాన్ని కల్పించడం జరిగింది.నీటి పారుదల రంగంలో ప్రభుత్వం బాగా చేసింది. నీటి పారుదల సంఘాలు రైతులు ఏ విధంగా చేసుకోవాలి, ఏ రకంగా నీటిని సాగులోకి తీసుకోవాలి, వృధా చేయకుండా పంటలకు ఏ విధంగా వినియోగించుకోవాలనేది చెప్పడం జరిగింది. అందుకుగాను సాగునీటి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. అడవుల పెంపకం గురించి వాతావరణ సమతుల్యం సాధించడం గురించి మొన్నటివరకూ అవగాహన లేకుండింది. కానీ ఈనాడు వాతావరణ సమతుల్యాన్ని సాధించడం, ముఖ్యంగా అడవులు ఉన్నట్లయితే వర్షాలు వస్తాయనీ, ఏ విధంగా సంరక్షించుకోవాలనేది మొట్టమొదటిసారిగా తెలియచేసింది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు.

ఈనాడు అడవులను పెంచడం కోసం వాటికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం , వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం తద్వారా 12 లక్షల మందికి పైగా గ్రామీణ ప్రజల ప్రయోజనాలు పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఈనాడు యువత ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో సియంఇపై పెట్టి చాలావరకు దాదాపు 75,000 మందియువతను గ్రూపులుగా ఏర్పాటు చేసి రు.305 కోట్లతో 31,000 పైగా గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈవిధంగా యువతలో మానసిక ధైర్యాన్ని చెడకొట్టకుండా ఉండడం కోసం ప్రభుత్వం చేయడం జరిగింది. ఇదేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం సహకార సంఘాలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్నాయి. ఇంతకుముందు మనం చూశాము. ఒకసారి ఓటు వేస్తే అంతా ప్రభుత్వమే చూసుకుంటుందనే ప్రజలు ఈనాడు అలా కాదు, ఏ పని చేసినా, మనమూ అందులో భాగస్వామ్యం కావాలనే అలా అవుతూ, గ్రామాలను, దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేలా ముఖ్యమంత్రిగారి స్ఫూర్తితోకృషి చేస్తున్నారు. ఈనాడు ప్రతీ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యులు అవుతున్నారు.

స్వాతంత్ర్యం లభించి అర్థశతాబ్దం అయింది. షెడ్యూలు కులాల, పేదవారు, మహిళలు మొదలయిన వారిలో అక్షరాస్యత చూసినట్లయితే ఏమీ లేదు. ఈనాడు వీరి కోసం తీసుకున్న శ్రద్ధ అప్పుడే తీసుకున్నట్లయితే, చాలా మంది మహిళలు బాగుపడేవారు. ఆనాడు వీరిని ఎవరూ పట్టించుకోలేదు. మహిళలు చదువుకోవద్దు, రాజకీయాల్లోకి రావద్దని అన్నారు. మా ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మహిళలకు 33 శాతం మా పార్టీలో రిజర్వేషన్‌ను కల్పించి మహిళలకు అవకాశాన్ని కలిగించారు. మహిళలు ఒక వంట ఇంటికే పరిమితం కాకుండా, ఎలాంటి పదవి ఇచ్చినా కూడా సమర్థవంతంగా చేయగలరని నిజంగా మా పార్టీ నిరూపించింది. అక్షర సంక్రాంతి కార్యక్రమం పెట్టి ఇప్పటివరకూ అతి తక్కువ డబ్బుతో రు.8.50 లక్షలతో 43 లక్షల మందిని అక్షరాస్యులుగా చేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కింది. ఉపాధి కల్పనా మిషన్ ద్వారా సాధారణవృత్తులు, విద్యలో, పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా పరిశ్రమల రంగంలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని, టూరిజంలోనూ ప్రోత్సహించడం జరిగింది. అన్ని మార్గాల ద్వారా ఉపాధి అవకాశాలు పూర్తిగా వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఉపాధి కల్పనావకాశాల మిషన్స్ కూడా పని చేస్తున్నాయి.

ఇదేకాకుండా, రాష్ట్రంలో 70 శాతం ప్రజలు, ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయ రంగం మీద ఆధారపడిఉన్నారు. వారిని అభివృద్ధి చేయడం కోసం సాగునీరు చాలా అవసరం. దీనిని గుర్తించి తెలుగుదేశం ప్రభుత్వం మేజర్, మైనర్ ప్రాజెక్టులను అమలుపరిచింది. మెట్ట ప్రాంతాలలో నీరు, మీరు , వాటర్‌షెడ్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతోంది. వీటివల్ల భూగర్భజలాలు గణనీయంగా పెరగడమేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటిరంగానికి 5 సంవత్సరాల్లో రు.8,300 కోట్లు ఖర్చు చేసింది. వ్యవసాయ రంగం మీద ఆధారపడిన రైతాంగం ప్రయోజనాలను కాపాడడం కోసం అన్ని రకాలచర్యలు చేపడుతోంది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకొంటోంది. మార్కెట్‌కి రైతాంగం తమ ఉత్పత్తులను తీసుకుపోకుండా, రాష్ట్ర స్థాయి మార్కెట్‌లను క్రమబద్ధీకరణ చేయడం, ధాన్య సేకరణవిషయంలో ఎఫ్‌సిఐ విషయంలో అప్పుడు జరిగిన సమస్యలను వెంటనే గుర్తించి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఈనాడు 10 ఎఫ్‌సిఐల ద్వారా బియ్యం కొనుగోలు చేసే కార్యక్రమాన్ని చేపట్టింది.

పొగాకు, పత్తి రైతులకి గిట్టుబాటును అందించడంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. సహకార రుణాల ద్వారా రైతుకు మేలు చేసే విధంగా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశాన్ని రైతులకు కల్పించింది. ఇది ఎప్పుడూ, ఎవరూ చేపట్టని మంచి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వ్యవసాయ సహకార రుణాలపై వడ్డీ 15 శాతం ఉండేది. దానిని 12 శాతానికి తగ్గించడం జరిగింది. రైతులకు కాలపరిమితి రుణాలపై తిరిగి చెల్లించేదానిపై 5 శాతం రాయితీ అందిస్తున్న విషయం తెలియచేస్తున్నాను.

కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులు రుణాలు పొందే అవకాశం కల్పించడం జరిగింది. గోపాలమిత్ర కార్యక్రమం ద్వారా పాల ఉత్పత్తి పెంచుకోవడానికి ప్రయత్నం జరుగుతోంది.

వ్యవసాయ రంగంతోబాటు, పారిశ్రామిక రంగాన్ని విస్తరించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందుకోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రప్రభుత్వం ఎన్నో రాయితీలను అందిస్తోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలను నెలకొల్పింది. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్‌విండో పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ మహారాష్ట్ర తరువాత స్థానంలో మన ఆంధ్రప్రదేశ్ ఉంది. 1991 నుండి 2001 సెప్టెంబరు వరకూ ఆంధ్రప్రదేశ్‌లో రు.1,24,00,727 పెట్టుబడులు వచ్చాయి. ఇంతకు ముందు గౌరవసభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధిని సాధించింది. అంతేగాక, మహిళా అభ్యుదయం, శిశు వైద్యం, కుటుంబ సంక్షేమం మొదలైన వాటికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది. ప్రభుత్వ సిద్ధాంతం కూడా. ఈ లక్ష్య సాధన కోసం సాంప్రదాయక కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్‌తోబాటు ప్రభుత్వం తన లక్ష్య సాధనకు ముందుకుపోతోంది. బలహీనవర్గాలవారికి చేతివృత్తులను అందించడం జరుగుతోంది. సహాయసహకార కార్యక్రమాలను మరింత పటిష్టవంతంగా అమలుచేయడం జరుగుతోంది. గృహ నిర్మాణం, మంచినీటి సరఫరాకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్రంలో ఎప్పుడు చూసినా అంటే హైదరాబాదుకు ఎప్పుడు వస్తామో, ఎప్పుడు పోతామో, ఎప్పుడు ఖర్ఫ్యూ ఉంటుందోఅని ఒకప్పుడు భయపడేవారము.

సా.4.50

టిడిపి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు ముఖ్య మంత్రిగా వచ్చిన తర్వాత ముఖ్యంగా మా రాష్ట్ర మంత్రులు, హోం శాఖా మంత్రులు చేపట్టిన చర్యల వల్ల ఈరోజు కర్ఫ్యూ అన్నది లేకుండా ఈ రోజు హైదరాబాదులో ప్రశాంతంగా తిరగగలుగుతున్నాము. ఆ క్రెడిట్ అంతా మా టిడిపి ప్రభుత్వానిదే అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో పోల్చి చూసినట్లయితే ఇప్పుడు శాంతిభద్రతలు చాలా బాగున్నాయి. గతంలో శాంతిభద్రతలు చాలా తక్కువగా ఉండేవి. మతకల్లోలాలు జరుగుతూ వుండేవి . ఆరోజులలో ప్రజలు అంతా టెన్షన్‌తో ఉండే వారు. ఈ నాడు మనం అలా కాకుండా ప్రశాంతంగా ఉంటున్నామంటే అందుకు కారణం టిడిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యలేనని తెలియజేస్తున్నాను. ఇంతవరకు పెద్దలు మాట్లాడారు. వారు ప్రభుత్వం రుణాలు తీసుకు వస్తున్నది , రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నది , రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని అన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి గారు చేస్తున్నారన్న అవాస్తవమైన ప్రకటనలు చేస్తున్నారు. దానికి సంబంధించినంతవరకు తమ ద్వారా వారికి కొంత ఇన్ఫర్మేషను ఇవ్వవలసి ఉంది . రాష్ట్రాన్ని, దేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించి అప్పుల ఊబిలోకి నెట్టివేసినది కాంగ్రెసు వారే. ఈ నాడు మన రాష్ట్రంలో అప్పుల గురించి దుష్ప్రచారం చేస్తున్నది వారే.

ఎవరి హయాములో ఎన్ని అప్పులు తీసుకు రావడం జరిగిందన్న విషయమై ఒకసారి పరిశీలించవలసి ఉంది . 1947 లో దేశం రుణ భారం రూ. 233 కోట్లు. కాంగ్రెసు నాలుగున్నదం దశాబ్దాల పరిపాలనలో వారి రుణభారం రూ. 3 కోట్లు దాటింది . తెచ్చిన రుణాలతో అభివృద్ధిపరచాలి . అలా చేశారా అంటే చేయలేదు. వారు ఒరగబెట్టింది ఏమీ లేదు.

వారి హయాములో నిరక్షరాస్యత , పేదరికం, నిరుద్యోగం పెరిగి పోయాయి. దేశంలో ఎక్కడ చూసినా మత కలహాలు , అంతర్గత కుమ్ములాటలు, వాళ్లలో వాళ్లు పోరాడటంతోనే టైము అంతా పోయింది. ఆర్థిక అసమానతలు పెరిగాయి. ధనవంతులు మరింత ధనవంతులుగా మారడానికి కారణం ఆనాడు వారు చేసిన కృషేనని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా సహజవనరులు తరిగిపోయాయి. మానవ వనరులు నిరుపయోగంగా మారాయి. ఈ నాడు మన ముఖ్యమంత్రి గారు సహజవనరులు ఎన్ని, మానవ వనరులు ఏ విధంగా ఉపయోగించాలనే విధంగా ఒక ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నారు.

మర్రి చెన్నారెడ్డి గారి ఇనిస్టిట్యూషన్‌లో మాకు సంబంధించినంతవరకు మానవ వనరుల అభివృద్ధికి ఏ విధంగా చేయాలన్న శిక్షణా కార్యక్రమాలతో బాటు, ప్రతి దానినీ ఏ విధంగా వినియోగించుకోవాలి అన్న అవగాహన చేసుకొనేందుకుగాను ముఖ్యమంత్రి గారు మాకు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వంలో దానిని ఇంప్లిమెంటు చేయడానికి తగు చర్యలు తీసుకున్నారని తెలియజేస్తున్నాను.

కాంగ్రెసు హయాములో వారు తీసుకున్న అస్థవ్యస్థమైన విధానాల మూలంగా రాష్ట్రంలో సహజవనరులు తరిగాయి. మరి ఆ పరిస్థితులను చక్కదిద్దడానికి టిడిపి ప్రభుత్వం చొరవతీసుకున్నది. రాష్ట్రాభివృద్ధికై మంచి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోయే విధంగా సాగింది. గత 7 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం రాష్ట్ర అభివృద్ధికై కృషి చేస్తున్నది. రాష్ట్రంలో తిష్ఠవేసిన అనేక అసంబద్ధమైన సంప్రదాయాలను తొలగించి పరిపాలనను వేగవంతంగా, పారదర్శకంగా , జవాబుదారీగా తయారు చేసింది టిడిపి పార్టీయేనని తెలియజేస్తున్నాను.

అప్పులు తెచ్చారు అంటున్నారు. నిజమే, ఒప్పుకుంటున్నాను. అయితే అప్పులు ఎందుకు చేస్తున్నది, వాటిని ఏ విధంగా ఖర్చు చేస్తున్నది తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అడుగంటిన భూగర్భజలాలను వెలికి తీయాలంటే , అదీ బోరు పైపుల ద్వారా పైకి లాగాలంటే ముందుగా కొంత నీరు అందులో పోయాల్సి వుంటుంది. అప్పుడే భూగర్భంలోని జలం పైకి రావడానికి అవకాశం వుంటుంది. అలాగే అడుగంటిన అభివృద్ధిని పైకి తేవడానికి అధిక నిధులను ఖర్చు చేయవలసి వుంటుంది. అందుకు గాను అప్పులు తెచ్చి మానవ వనరులను అభివృద్ధి పరచడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో గత 7 సంవత్సరాలుగా సాగిస్తున్న కృషి ఫలితంగా రాష్ట్ర జనాభా వేయి మందికి 22.3 కి తగ్గింది. ఇది చాలా గొప్ప విషయం . గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకోవలసిందిగా ఎవరూ చెప్పిన పాపాన పోలేదు. దాని మూలంగా ఎక్కువ మంది పిల్లలతో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది . ఈనాడు ముఖ్యమంత్రి గారు గ్రామ గ్రామానికి జన్మభూమి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఎక్కువ పిల్లల మూలంగా వచ్చే సమస్యల గురించి వారికి తెలియజేసి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకోవలసిందిగా గ్రామీణులకు తెలియజేయడం జరిగింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల నిమిత్తం వారిని ప్రోత్సహించి , వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఏ ముఖ్యమంత్రీ ఈ విధంగా గ్రామ గ్రామాన్ని పర్యటించి పేద వర్గాల వారిని ప్రక్కన కూర్చోపెట్టుకుని మాట్లాడిన పరిస్థితి ఎప్పుడూ లేదు. ఆ విధంగా మా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారే చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. పేద వారి గుడిసెలలోకి పోయి వారి కష్టాలను తెలుసుకుని వారిని అభివృద్ధి పథంలో నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

రాష్ట్రంలో అక్షరాస్యతా శాతం 44 శాతం నుంచి 61 శాతానికి పెరగడం మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఘన విజయాలలో ఒకటని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెరగడానికి చేసిన కృషి ఫలితంగా 10 వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అధిక శాతం విద్యార్థులు ఈ రోజు పరీక్షలలో పాస్ అవుతున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఎక్కువ చదువుకుంటున్నారు. ఇంజనీరింగ్, మెడికల్ విద్యలలో మెరిట్ సాధించిన వారిలో అమ్మాయిలు అధిక ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమ్మాయిలను చదువుల విషయంలో ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించడంలో మా ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గిరిజన ప్రాంతాలలో విద్యా సదుపాయాలు కల్పించడానికి ఈ సంవత్సరం 250 గురుకుల కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. వెనుకబడిన డిగ్రీ విద్యార్థులకు మెరుగు పడే విధంగా ఒక పథకాన్ని ప్రవేశపెట్టి వారు పరీక్షలలో విజయం సాధించేందుకు సహాయం చేస్తున్నాము. అ విధంగా పేదరికం నిర్మూలన, వారి అభ్యున్నతి కోసం స్వయం సేవక సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇవన్నీ మంచి ఫలితాలు ఇస్తున్నాయి.

55 లక్షల మంది మహిళా సభ్యులు అందరితో కలసి 4.12 లక్షల డ్వాక్రా మహిళల సంఘాలు పని చేస్తున్నాయి. ఒకప్పుడు మహిళలు తమకు ఆర్థిక పరమైన అవసరాలు వచ్చినపుడు తమ భర్తలపైన ఆధారపడటమో, లేక ఎవరినుండైనా అప్పులు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉండేది. కానీ నేడు వీరు డ్వాక్రా సంఘాలుగా ఏర్పడటం మూలంగా ఈ నాడు ఒకరిని చేయి చాచకుండా ఉంటూ, తాము బాగు పడటమే కాకుండా ఇతరులకు రుణాలు యిచ్చే స్థాయికి ఎదిగారు. ఈ గొప్ప అంతా టిడిపిదే నని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మనం ఏర్పాటు చేసుకున్న వన సంరక్షణ సమితులు దేశంలోనే అధికంగా పని చేస్తున్నాయి. వాటి ద్వారా నేడు మన రాష్ట్రంలో 939 చదరపు కి.మీ. అడవులు పెరిగాయి. అడవులు పెరగడం మూలంగా వర్షాలు బాగా వస్తాయి. వర్షాలు కురవడం మూలంగా ఈ రోజు వెనుకబడిన ప్రాంతాలు , కరువు ప్రాంతాలు ఏవయితే ఉన్నాయో అవి బాగుపడి సస్యశ్యామలం కావడానికి అడవుల పెరుగుదల బాగా తోడ్పడుతున్నది. అందువల్లనే ముఖ్యమంత్రి గారు చాలా వరకు పచ్చదనం పరిశుభ్రం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

వాటర్ షెడ్ నీటిసంఘాలు ఏర్పాటు వల్ల రికార్డు స్థాయిలో ఆహారధాన్యాలు పండించడానికి దోహదం చేస్తున్నాయి. పెరిగిన ఆర్థిక అభివృద్ధి మనం అప్పులు తెచ్చి ఉత్పాదక రంగాల మీద ఖర్చు చేస్తున్నందు వల్ల రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి రేటు గణనీయంగా పెరిగింది . గత 5 సంవత్సరాలుగా ఆర్థికాభివృద్ధి రేటు 2.3 శాతం నుంచి 5 .2 శాతానికి పెరిగింది. అంటే దానిని బట్టి ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో తెలుస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 1989-94 లో రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు ఆర్థికాభివృద్ధి అతి స్వల్పంగా ఉండేది. అది 2.3 శాతం మాత్రమేనని తెలియజేస్తున్నాను. ఆ సమయంలో కాంగ్రెసు ప్రభుత్వం రూ. 7000 కోట్లు రుణాలను తెచ్చినప్పటికీ ఆర్థికాభివృద్ధిని ఒక శాతం కూడా పెంచలేక పోయిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆరోజు ఈ రోజు ఉన్న తేడాలను గమనించవలసిందిగా కోరుతున్నాను.

రాష్ట్రంలో అమలు అవుతున్న 25 పథకాలకు ప్రపంచ బ్యాంకు నుంచి రూ. 12,500 కోట్లు ఇప్పటి వరకు మనకు అందుతున్నాయి. ఈ పథకం వల్ల ఆర్థిక ప్రగతి గణనీయంగా కనిపిస్తున్నది. రాష్ట్ర తలసరి ఆదాయం 5.7 శాతం పెరిగింది. గ్రామీణ ప్రాంతాలు, దారిద్ర్య రేఖకు దిగువనున్న వారి సంఖ్య 47 శాతం నుంచి 15.7 శాతానికి తగ్గింది. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడం సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే నిధులు ఖర్చు చేయక తప్పదు. వాస్తవంలో ఈ విధంగా వుంటే కాంగ్రెసు పార్టీ వారు వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్నారు.

బడ్జెటు ముసాయిదా ప్రతిపాదనలపై సలహాలివ్వవలసిందిగా కోరితే వాటిని విస్మరించి విమర్శలు చేయడం వల్ల వారి బాధ్యతారాహిత్యం బయటపడుతున్నది. ఆర్థిక సర్వే ఫలితాలు ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా ఉన్నాయి. అన్ని రంగాలలో సంస్కరణలు చేయడం అనివార్యమని మనం చెబుతున్న మాటలను ఈ ఏడాది ఆర్థిక సర్వేలో మరో మారు స్పష్టం చేయడం

జరిగింది . దుర్వినియోగాన్ని అరికట్టి వనరులను పెంచుకునే దిశగా సంస్కరణలు జరిగితే అవి మంచి ఫలితాలు వస్తాయి. అలాగే ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం పేదరికం గణనీయంగా తగ్గిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ముందు వరసలో ఉందని కూడా తెలియజేస్తున్నాను. మనం చేపడుతున్న వివిధ సామాజికాభివృద్ధి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ అని తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా కూడా నేను ఒక విషయాన్ని ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో అవి మార్పును కోరుకోవాలి. మనం లేకపోతే అభివృద్ధి సాగదు. ఎక్కడ అయితే మార్పు జరుగుతుందో అక్కడ అభివృద్ధి సాగడానికి అవకాశం ఏర్పడుతుంది. మా నాయకుడు అన్ని రంగాలలోను మార్పు తీసుకు రావడమే కాకుండా అన్ని రంగాలలో ముందుకు సాగిపోతున్నాడని తెలియజేస్తున్నాను.

సా.5.00

అభివృద్ధిని అన్నీ రంగాలలో ముందుకు సాగిపోతున్నాడు. ఈ రోజు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలన్నా, విజన్ 2020 సాధించాలన్నా, మనం అనుకున్నలక్ష్యాలను సాధించాలనికున్నా ఎవరితరం కాదు అది ఒక్క మా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తరమే అవుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను. ప్రభుత్వానికి ఏదన్నా చేయాలన్నా ప్రజల పట్ల నిజంగా చిత్తశుద్ధి వుంది అన్నా సత్తా ఏది ఉందన్నా నిజంగా ప్రభుత్వానికి పేదలపట్ల బాద్యాతాయుతంగా ప్రవర్తించగలిగే ఎవరైనా వున్నారు అంటే అది మాయొక్క తెలుగుదేశం పార్టీయేనని మీద్వారా తెలియచేసుకుంటూ నాకు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రేమసింగ్‌రాథోడ్:

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ శివాజీని అనేకసార్లు ★★** అని మాట్లాడారు అప్పుడు కాంగ్రెస్ పార్టీ వాళ్లకు చెవులు వినపడలేదా? అప్పుడు ఎందుకు మాట్లాడలేదు. ?

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: అటువంటిది ఏమైనా వుంటే రికార్డ్స్ నుంచి తొలగించబడుతుంది., కూర్చొండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, బిల్‌లాడెన్ గురించి దావూద్‌ఇబ్రహిం గురించి మాట్లాడారు, అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

---

Expunged as ordered by the Chair.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: అటువంటిది ఏమైనా వుంటే రికార్డ్సు నుంచి తొలగించబడుతుంది. తీసివేయబడుతుంది, ప్లీజ్ కూర్చొండి. ఇంద్రసేనారెడ్డిగారు మీ వారికి చెప్పండి కూర్చోమని, రికార్డ్సు నుంచి తొలగించబడుతుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:అధ్యక్షా, ఫైనాన్సు మినిష్టరుగారు అప్రాప్రియేషన్ బిల్లును ఈ సభ ముందు ఉంచి సమర్ధించమని కోరారు. ఫైనాన్సు మంత్రిగారి మీద నాకు చాలా గౌరవం వుంది. కాని ఇది అప్రాప్రియేషన్ బిల్లుఅయివుంటే నిజంగా అది సమర్ధించడానికి అవకాశం ఉండేదేమో కాని ఇది పూర్తిగా మిస్‌అప్రాప్రియేషన్ బిల్లు. దీనిని ఏ విధంగా సమర్ధించాలనో నాకు అయితే అర్ధం కావడం లేదు. నేను అయితే అరగంటలో వైండిగ్‌అప్ చేయాలని అనుకున్నాను కాని దాదాపు 50 డిమాండ్సు గిల్టిన్ అయినాయి, చర్చకు అవకాశమే రాకుండా పోయింది. నా మీద ఇప్పుడు చాలా బాధ్యత వుంది వాటి అన్నిటిని గురించి మాట్లాడవలసిన అవసరం వుంది కాబట్టి మీరు కూడా బేర్ చేయవలసిన అవసరం వుంది. ఈ 29 రోజులు బడ్జెటు సమావేశాలు చూస్తే ప్రతి క్షణం అధికారంలో ఉన్నటువంటి వాళ్లు ముఖ్యంగా మంత్రులు ప్రతిపక్షాల గొంతునొక్కడానికి వాళ్ల శక్తియుక్తులను వడ్డినారని అనడానికి నేను ఏ మాత్రం శంకించడం లేదు. ఒక ప్రక్క సెషన్ జరుగుతావుంటే రాజ్యాంగానికి విరుద్ధంగా సాంప్రదాయాలకు విరుద్ధంగా కరెంటు రేట్లు పెంచారు. ఈ సభకు చెప్పకుండా ఎక్సైజ్‌కు సంబంధించిన విధాన నిర్ణయాలతో కూడినటువంటి జి.ఒ.లు కూడా ఇష్యూ చేయడం జరిగింది. దీనిని బట్టి ఈ ప్రభుత్వానికి ఈ సభ మీద ఎంత గౌరవం ఉందో అర్ధం అవుతుంది. ఈ సభ సజావుగా జరగడానికి మేము ఈ ప్రభుత్వానికి కోపరేట్ చేయడానికి చాలా ప్రయత్నం చేశాము.

( అధికార పక్ష సభ్యుల నుంచి నవ్వులు )

మేము అడిగినటువంటి ప్రతి విషయానికి కూడా నెగటివ్‌గా స్పందించారు. మేము ప్రజల కోసం అడిగితే మంత్రులు సానుకూలంగా స్పందిస్తారని అనుకొంటే ఏ ఒక్క సందర్భంలోను కానరాలేదు. పదే,పదే మేము కోరినాము. డిమాండ్సు అన్నీ మనం డిస్కస్ చేసుకోవాలి ప్రతి రోజు సాయంత్రం కూర్చోడానికి తయారుగా ఉన్నాము, సాయంత్రం పూట అసెంబ్లీ సమావేశం నిర్వహించమంటే ప్రభుత్వం అంగీకరించలేదు. స్పీకర్‌గారు, డిప్యూటీ స్పీకర్‌గారు ఒప్పుకున్నారు, ప్రభుత్వం ఒప్పుకోలేదు. పెద్దలు బాలయోగారి ఆత్మ ఇంకా ఇక్కడనే వుంది.
సా.5.10

ఆంధ్రప్రదేశ్ లాంటి అసెంబ్లీ కనీసం వంద రోజులైనా జరగాలని వారు చెప్పిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. నూరు రోజులు అడిగితే యాభై రోజులకు కుదించారు. అందువల్ల బాలయోగారి ఆత్మకు శాంతి కలగాలంటే వంద రోజుల అసెంబ్లీని జరపాలని కోరుతున్నాను.

అప్రాప్రియేషన్ బిల్‌లో రూ.1183,85,30,000లకు ఆమోదించమని ఫైనాన్సు మినిష్టరుగారు అడగడం జరిగింది. దీనిలో కొన్ని వివరాలు చూస్తే The additional amount included in the supplementary statement towards T.A of the Hon'ble Chief Minister's visit to New York and Ireland via Dubai అనేది ఉంది. ఇది చాలా ముఖ్యమైనది. పబ్లిసిటీకి అడిషనల్‌గా ఎక్స్ పెండిచర్ రిపోర్టు కోటి రూపాయలు చాలదని మరల రూ.4.5కోట్లకు అడిగారు. ఏలేరు భూములకు సంబంధించి కోర్టులు అక్షింతలు వేశాయి. దానికి ఒక కమిషన్ వేయాలని అన్నాయి. ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించినవి ఇరవై సంవత్సరాలు అయినా రైతులకు ఇవ్వనివి ఉన్నాయి. ఏదైతే వివాదంలో ఉందనుకున్నామో దానికి సంబంధించి రు.2,25,65,000 అదనంగా అడిషనల్ ఎక్స్‌పెండించర్ అని ఫైనాన్సు మినిష్టరుగారు అడుగుతున్నారు. కాగ్ రిపోర్టులో హౌస్‌కు సంబంధించి ఒక అబ్జర్వేషన్ చేశారు. Extension of inter-corporate loans at the instance of the State

Government has resulted in locking up of borrowing of funds of Rs. 22 crores and the loss of interest of Rs. 6 crores and 26 lakhs. దీనిలోనూ A scrutiny of utilization of loan funds by audit revealed that the Company has diverted its funds.ఈ రోజు ఐదారు సంవత్సరాలు అయినా ఇళ్లు కట్టని పేదవారికి ఇళ్లు ఇవ్వలేదు. వారికి సంబంధించిన వాటిని డైవర్ట్ చేశారని పేర్కొనటం జరిగింది. Disregarding the State Government's instructions the Corporation opened up a savings bank account with a private bank, whose closure resulted in a deposit of Rs. 51.51 crores, doubtful of recovery. వారు ఏమేమి చర్యలు తీసుకున్నారో వివరించి చెప్పవలసిన అవసరం ఉంది. వీటి గురించి మేము మాట్లాడితే రాజకీయం అంటారు. కాగ్‌లో ఉన్న విషయాలే మీ ముందు ఉంచుతున్నాను. స్థానిక సంస్థల గురించి చాలా గొప్పగా చేశామని లాస్ట్ బడ్జెట్‌లో అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇచ్చిన రూ.553.71కోట్లు సహాయ గ్రాంటును లెక్కల్లో రెవిన్యూ విభాగంలో కాకుండా క్యాపిటల్ విభాగంలో పేర్కొనటం జరిగింది. ఇది భారత రాష్ట్రపతి నిర్దేశించి చెప్పిన నియామకాలకు విరుద్దము. దీనికి సంబంధించి ఏ విధంగా స్పందిస్తారో, ఏ విధంగా సమర్థిస్తారో ఫైనాన్సు మినిస్టరుగారు చెప్పవలసిన అవసరం ఉంది. ఇంకొక చోట కేంద్ర పన్నులలో, రాష్ట్రవాటాతో సహా రాష్ట్ర రెవిన్యూ వసూళ్లలో పెరుగుదల ఉన్నప్పటికీ రెవిన్యూ లోటులో భారీ పెరుగుదల వల్ల 2000-01లో రాష్ట్ర ఆర్థిక స్థితి గణనీయంగా క్షీణించింది. వసూళ్ల వ్యయాల్లో, వ్యత్యాసాలవల్ల ప్రభుత్వం ఇంచుమించు ఏడాది పొడుగునా ఆర్థనాభివృద్ధి మీద, అడ్వాన్సుల మీద ఎక్కువగా ఆధారపడవలసి వచ్చింది. ఇది కాగ్ ప్రభుత్వాన్ని అభిశంసించడమా, అభినందించడమా అనేది మీరు వివరణ ఇచ్చుకోవలసిన అవసరం ఉంది.

ఈ రోజు యువత కోసం చాలా గొప్పగా చేస్తామని చెబుతున్నా మీరు మీ విధానాల గురించి కాగ్ ఏ విధంగా తప్పు పట్టిందో వినిపిస్తాను. కంట్రోలర్ ఆడిటర్ జనరల్ రిపోర్టు ఇది, కాంగ్రెసు రిపోర్టు కాదు. దాని మీద గౌరవం లేకపోతే మేము ఏమి చేయలేము. మీకు అసెంబ్లీ మీద ఎలాగు గౌరవం లేదు. 2001 బడ్జెట్‌లో కేటాయించిన రూ.413.86కోట్లకు గాను రూ.206.8కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇది ముఖ్యమంత్రి యువశక్తి పథకానికి సంబంధించింది. అదే విధంగా 2000 మార్చి నాటికి రాష్ట్రంలో 22,771 యూనిట్లలో 4104 యూనిట్సు పని చేయకపోగా, 2067 యూనిట్సు అసలు లేనివిగా, ఎగ్జి స్టెన్సులో లేనివిగా ఉన్నాయి. ఎంత గొప్పగా పని చేస్తున్నాయో దయచేసి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

సాగునీటి విషయం గురించి ఒక అబ్జర్వేషన్ చేశారు. నీటిపారుదల, రెవిన్యూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న శాఖలే. దీనిలో నీటిపారుదల శాఖ ప్రకారం 48.51 లక్షల హెక్టార్లలో ఈ రోజు సాగులో ఉందని ఇరిగేషన్ వారన్నారు. రెవిన్యూ శాఖా మంత్రిగారు 16.49లక్షల హెక్టార్లు సాగులో ఉందన్నారు. మీ శాఖలు ఎంత సమన్వయంతో పని చేస్తున్నాయో ఒకసారి ఆలోచన చేసుకోండి. కాగ్ రిపోర్టు గురించి ఫైనల్‌గా చెబుతాను. Failure of senior officials to enforce accountability and protect the interests of the Government. అనే దానిలో ఇక్కడ చెబుతారు. There are serious irregularities also. There are a number of outstanding audit observations. 1999లో రూ.15,212 ఉంది. ప్రతి సంవత్సరం కూడా దానికి తక్కువ లేకుండా ఉన్నాయి. The amount of revenue involved in irregularities 1999లో రు.574.82 కోట్లు ఉంటే 2000 సంవత్సరానికి రు.1463.53 కోట్లు ఉంటే 2001 జూన్ నాటికి రు.2166.53కోట్లు సీనియర్ అధికారుల నిర్లక్ష్యం వల్ల వృథా అయ్యాయని కాగ్ నివేదికలో ఉంది. దీనిని ఫైనాన్సు మినిస్టరుగారు ఏవిధంగా సమర్థించమంటున్నారో అర్థం కావడం లేదు. దయచేసి వారు శెలవివ్వాలని కోరుతున్నాను. ఈ తప్పులు కాగ్ రిపోర్టు ఇచ్చే వరకు మీ దృష్టికి రాలేదా? దీనిని ఇప్పుడైనా సవరిస్తారో , లేదో రిప్లైలో చెప్పవలసిన అవసరం ఉంది. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు, విధానపరమైన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు సభ దృష్టికి తీసుకురావలసిన బాధ్యత ఉంది. ఎక్సైజ్‌కు సంబంధించి జి.ఒ.ఎమ్.ఎస్.నంబర్లు.109,110,111,112లను అమలులోకి తెచ్చారు. తేది.11.3.02న అసెంబ్లీ జరుగుతూ ఉంది. ఇదెంత గొప్ప జి.ఒ. అంటే, a retail licence will be liable for cancellation if the licensee fails to lift IMFL/Beer having minimum value of at least six times the proportionate licence fee. అంటే లైసెన్సు ఫీ ఎంత కడుతున్నామో , దానికి కనీసం ఆరు రెట్లు అయినా ఈ ప్రభుత్వం దగ్గర నుండి బ్రాందీనో, బీరో కొనకపోతే , ఆ లైసెన్సు క్యాన్సిల్ అవుతుందని ఉంది.

సంపూర్ణ మద్యపాన నిషేధం గురించి ఒకసారి గుర్తు చేసుకోండి. ఈరోజు మీరు ప్రజలకు గొట్టాలు పెట్టి బలవంతంగా త్రాగించే జి.ఒ. కాదా, ఇది? దీని గురించి ఏమంటారు? మీ సంపూర్ణ మద్యపాన నిషేధం ఏమౌతుందో, జనాన్ని ఏ విధంగా త్రాగడానికి జి.ఒ. ఇచ్చారో వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇదే జిఒలో permit rooms for consumption of liquor will be allowed in the existing retail shops in mandal headquarters. ఈ జి.ఒ.ల ప్రకారం పల్లెపల్లెలో త్రాగడానికి, బార్లు ఓపెన్ చేయడానికి పర్మిషన్ ఇచ్చారు. ఈ రోజు ప్రజల ఆరోగ్యం గురించి బీద ప్రజల ఆర్థిక స్థితిగతుల గురించి ప్రభుత్వం ఆలోచన చేసిందా? 1993-94లో ఎక్సైజ్ నుండి ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం రు.759కోట్లు. ప్రభుత్వం బాగా కష్టపడి ప్రజలను బాగా ఎంకరేజ్ చేసి, చైతన్యం తీసుకు వచ్చి, వారికి త్రాగడం నేర్పించిన తరువాత 2002-03 నాటికి రు.1870కోట్లు. ఈ రోజు ప్రజలు త్రాగడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తున్న విషయాన్ని మీ ద్వారా ఫైనాన్సు మినిష్టరుగారి దృష్టికి తెస్తున్నాను. ఫైనాన్సు మినిష్టరుగారి పరిస్థితి చూస్తే జాలి వేస్తుంది. నేను పదకొండవ శాసనసభకు వచ్చిన తరువాత, 2000-01కి ముందు అదే గవర్నమెంట్ ఉంది. అంతకు ముందు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అని తీసుకువచ్చారు. అది అయిపోయింది. 2001-02 సంవత్సరానికి సంబంధించి జీరో బేస్డ్ బడ్జెట్ అని తీసుకువచ్చారు. అది ఒక అద్భుతమైన బడ్జెట్. అది ఏమి రిజల్ట్సు ఇచ్చిందో తెలియదు కాని ఈ సంవత్సరం 2002-03కి సంబంధించి ఓపెన్ బడ్జెట్ అని అన్నారు. ఆ విధంగా ఎందుకు పెట్టారో తెలియదు. కాని వచ్చే సంవత్సరం 2003-04 కి సంబంధించి బడ్జెట్ పేరు గురించి డా.సి. నారాయణరెడ్డిగారిని కన్సల్ట్ చేశారో, లేదో చెప్ప వలసిన అవసరం ఉంది. నా అనుమానం , ఏమిటంటే వచ్చే సంవత్సరం బడ్జెట్‌కు ఐ.పి. బడ్జెట్ అని పేరు పెడతారా? దాని పేరు సెలవిస్తే బాగుంటుంది. ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క పేరుతో ప్రజలను వంచించడం కాదా? ఐ.పి. అంటే ఇన్ సాల్వెంట్ బడ్జెట్ లేదా దివాలా కోరు బడ్జెట్ అని వచ్చే సంవత్సరం నామకరణం చేస్తారేమోనని అనుకుంటున్నాను. పిచ్చివాడి చేతికి రాయి ఇస్తే ఏమి చేస్తాడో, ఈ రోజు ప్రజలు వీరికి అధికారం ఇస్తే ఏ సంవత్సరం ఏ విధంగా చేస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం ఊహా ప్రపంచంలో ఉంది. పిట్టల దొర ఏవిధంగా ఊహలలో ఉంటాడో, అదే విధంగా ఈ రాష్ట్రాన్ని నడపడానికి ప్రయత్నం చేస్తున్నారు. 1995-96 లో రెవిన్యూ డెఫిసిట్ రూ.738కోట్లు ఉంటే కష్టపడి, కష్టపడి, రేయింబవళ్లు పనిచేసి 2002-03 నాటికి రూ.2481 కోట్లు రెవిన్యూ డెఫిసిట్ తీసుకువచ్చారు. గతంలో తొమ్మిదవ అసెంబ్లీలో, పదవ అసెంబ్లీలోనూ డెఫిసిట్ బడ్జెట్ అని చూశాము . కాని రెవిన్యూ డెఫిసిట్ బడ్జెట్ అనే కొత్త సంప్రదాయాన్ని ఈ మహానుభావులు తీసుకువచ్చారు. ఈ రోజు ఉన్న సిస్టమ్‌ను ఛిన్నాభిన్నం చేస్తున్నారు. గత ఆరు వందల సంవత్సరాలుగా ఎంతో పకడ్బందీగా పని చేస్తున్న రెవిన్యూ సిస్టమ్‌ను ఏ విధంగా నీరు కారుస్తున్నారో చూస్తుంటే చాలా బాధగా ఉంది.

సా.5.20

31 డిసెంబర్, 2001 వరకు అసెంబ్లీ జరుగుతుంది. జనవరి 1వతేది నుండి గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చారు. దాని గురించి అసెంబ్లీలో చర్చకు తీసుకురాలేదు. వారికి అసెంబ్లీ అంటే, ప్రజాస్వామ్య సూత్రాలంటే, డెమోక్రటిక్ సిస్టమ్ అంటే గౌరవం ఉందా అని అనుమానంగా ఉంది. పంచాయితీలను , రెవిన్యూలను విలీనం చేస్తామంటున్నారు. ఏ విధంగా సాధ్యమౌతుంది? పరిస్థితి ఏ విధంగా ఉందో ఆలోచనచేయాలి, సాధ్యా సాధ్యాలను ఆలోచన చేయాలి. చాలా చోట్ల సెక్రటరీలుగా ఎవరిని వేశారు? పంప్ మెకానిక్‌లను, రోలర్ డ్రైవర్లను వేశారు. అనుభవం ఉన్న వారిని వేశారా? అందరి చేతికి లష్కర్లు వేశారు. ఈ రోజు గ్రామాలలో వర్గ విభేదాలున్నాయి. వర్గ విభేదాలున్నచోట రికార్డులు తారుమారు అవుతున్నాయి. దీనికి ఎవరు బాధ్యులు? కొన్ని చోట్ల ఫ్యాక్షన్ లీడర్సు, సర్పంచ్‌లుగా ఉన్న వారి చేతులలోకి ప్రభుత్వ ఆస్తులు పోయే పరిస్థితి మీరు కల్పించలేదా? ఇదే విధంగా కొన్ని సంవత్సరాలు కొనసాగితే, మొత్తం రికార్డులన్నీ గల్లంతయ్యే ప్రమాదం ఉంది. దీని గురించి ఆలోచన చేయండి. మీరు ఇది ఆలోచనా రహితంగా చేసిన విషయం కాదా? స్థానిక సంస్థలకు ఎలక్షన్లు జరపాలని మొన్ననే కోర్టు డైరెక్షన్ ఇచ్చినందువల్ల, చీవాట్లు పెట్టినందువల్ల ఎలక్షన్లు జరిపారు. ఎలక్షన్సు జరిపారు, కాని రాజ్యాంగంలోని 73,74 అధికరణల క్రింద సంక్రమించవలసిన అధికారాలను ఇవ్వలేదు.

సా. 5.30

ఈ రోజు స్థానిక సంస్థలను అలంకారప్రాయంగా తయారుచేశారు. ఎన్నికలు అయిన తరువాత కూడా అధికారుల పెత్తనమే కొనసాగిస్తున్నారు. లోకల్ బాడీస్ ఎన్నికలు అయిన తరువాత, జిల్లా ప్రజాపరిషత్తులలో, మండలాలలో, గ్రామాలలో నోడల్ అధికారులను ఎందుకు ఇంకా కొనసాగిస్తున్నారు? వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. ఎన్నికయిన ప్రజా ప్రతినిధుల మీద నమ్మకం లేదా? ఎందుకు కొనసాగిస్తున్నారు? స్థానిక సంస్థలకు నిధుల కేటాయింపు కూడా సరిగ్గా ఉండడం లేదు. ప్రభుత్వపరంగా చాలా తప్పు చేస్తున్నారు. ద్వంద్వ పరిపాలనగా ఉంది. రోజూ చంద్రబాబు నాయుడుగారు అంటారు. టెలీ కాన్ఫరెన్స్‌లను, ఇ-గవర్నెన్స్‌లని, వీడియో కాన్ఫరెన్స్‌లని, స్మార్ట్ గవర్నెన్స్ అనీ, ఈ-సేవా అని రోజుకొకటి మాట్లాడుతారు. ఈ రోజున ఎటువంటి పరిస్థితి ఉందంటే లోకల్‌గా మండలాలలో లేదా డివిజినల్ లెవెల్‌లో కమీషనర్స్‌కు అధికారాలు లేవు. ''మా కంట్రోల్‌లో లేదని, ఒక జిల్లాకు పోవాలన్నా కలెక్టర్ పర్మిషన్ తీసుకోవాలి'' అని అంటారు. మండల స్థాయిలో అధికారి ఎంత బరితెగించారంటే '' నేను ముఖ్యమంత్రిగారికి మాత్రమే ఆన్సరబుల్, మినిస్టర్‌కు కాను, ఎం.ఎల్.ఏకు కాదు , ముఖ్యమంత్రిగారు టెలీకాన్ఫరెన్స్‌లో, వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడతారు, ఇంక ఎవరికీ సమాధానం చెప్పే అవసరం లేదు'' అని మాట్లాడతారు. అధికారంలో గల సభ్యులు ఇక్కడ చెప్పడానికి ఇష్టపడరు కానీ బయటకు పోతే చాలా బాధతో చెబుతున్నారు.అధికారులదే రాజ్యం అయింది.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధికి గౌరవం లేకుండా పోతోంది. కారణం ఎవరు? ఈ రాష్ట్రానికి మంచి జరుగుతోందా? ఈ-సేవా అంటారు. ఇది సి-సేవగా మారుతోంది. సి అంటే కరప్షన్. కరప్షన్ సేవగా మారుతోంది. టోటల్‌గా సెంట్రలైజ్డ్ కరప్షన్. ఉదాహరణ కావాలంటే హైదరాబాదులో గల ప్రశాసన్ నగర్‌కు పోదాము. ఒక తలుపు విలువ రు. 5 లక్షల నుండి 10 లక్షల వరకూ విలువ చేస్తుంది. దేవస్థానాలలో కట్టినట్లుగా లక్షలు ఖర్చు చేసి చేస్తున్నారు. ఫాస్ట్ సర్వీస్ అంటున్నారు. ఇది దిగమింగడానికే పనికొస్తుంది. ప్రజలకు ఉపయోగంగా లేదు. ముఖ్యమంత్రిగారు ఏ దేశానికి వెడితే దానినే ఆదర్శంగా తీసుకుంటామంటారు. ఇమీడియెట్‌గా అడాప్ట్ అవుతా రు. లేట్ చెయ్యరు. అమెరికాకు పోతే ఆంధ్రప్రదేశ్‌ను అమెరికా స్థితికి తెస్తామంటారు. జపాన్ పోతే జపాన్‌లాగా చేస్తామంటారు. సింగపూర్‌కు పోతే సింగపూర్ మాదిరిగా చేస్తామంటారు. ఐర్లాండ్ పోతే దానిని ఆదర్శంగా తీసుకుంటామంటారు. ఇమీడియెట్‌గా అడాప్ట్ అవుతారు. అతనికి గల గొప్ప గుణం అది. దానిని బట్టే తెలుస్తోంది.

(అంతరాయం)

ఈ రాష్ట్రాన్ని మిగతా దేశాల మాదిరిగా చేస్తారో, లేదో కానీ పరిస్థితి చూస్తుంటే అర్జెంటీనా దేశంగా మాత్రం ఖచ్చితంగా ఈ రాష్ట్రాన్ని చేస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అప్పులు తేవడానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీ పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచించాలి. 1989 వరకూ ఈ రాష్ట్రంలో రు. 5,273 కోట్లు అప్పు తెచ్చాము. 1989-94 మధ్యన కాంగ్రెస్ ప్రభుత్వంలో రు. 6,400 కోట్లు అప్పు తీసుకున్నాము. రాష్ట్ర అభివృద్ధి కోసం తెచ్చాము. 1995 నుంచి 2002 వరకు ఈ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో రు. 30 వేల కోట్లు అప్పు తెచ్చారు. నేను అడుగుతున్నాను. ప్రపంచ బ్యాంకు నుంచి కానీ నాబార్డ్ నుంచి కానీ, స్మాల్ సేవింగ్స్ నుంచి కానీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి కానీ బాండ్స్ రూపంగా కానీ రు. 30 వేల కోట్లు అప్పు తెచ్చారు. ఖర్చు చేసిందంతా హేతుబద్ధంగా చేశారా? ఈ శాంక్షన్స్ ఏ విధంగా జరుగుతున్నాయి? ముఖ్యమంత్రిగారి ఆఫీసులో జరుగుతున్నాయి? వారికి ఎవరు ఇష్టమయితే వారికి, ఎవరిని సంతృప్తి పరచాలనుకుంటే వారికి పనులు మంజూరవుతాయి. ప్రాధాన్యతలను బట్టి, అవసరాలను బట్టి ఈ గ్రాంట్స్ మంజూరు చెయ్యడం లేదనేది స్పష్టంగా ఉంది. వచ్చిన డబ్బంతా అనుత్పాదకరంగాలకు, ప్రచారానికే పోతోంది. ఎన్నికలకు ముందు బరితెగించి రు. 4 వేల కోట్లు – ఈ భారత దేశంలోనే కాను, ఈ ప్రపంచంలోనే ప్రభుత్వ సొమ్మును ప్రజలకు పంచి వోట్లు తీసుకున్న ధైర్య సాహసాలు ఎవరికీ లేవు. అటువంటి ధైర్య సాహసాలు ఈ ముఖ్యమంత్రిగారికే

ఉన్నాయి. అప్పు తెచ్చిన దానిలో రు. 4 వేల కోట్లు వోట్ల కోసం పంపకం చేసిన దానిని ఈ రోజుకీ ఎవరూ మరచిపోలేరు. రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు. స్వర్ణాంధ్ర కథేమో కానీ రుణాంధ్రగా చేస్తున్నాము. నాకు ఒకటే గుర్తుకు వస్తోంది. ఇటీవల నేను ఢిల్లీ వెళ్లాను. అశోకా రోడ్డులో ట్రాఫిక్ సిగ్నల్స్ పడితే ఆగాము. ఒక బిక్షగాడు వస్తే ఒకటో, రెండో రూపాయలు జేబులోంచి తీసి ఇచ్చాను. ట్రాఫిక్ జామ్ అయింది. నేను తెలుగులో మాట్లాడడం విని, ఆంధ్రానా అన్నాడు. అవును అంటె, నీకు ఒక విషయం తెలుసా అన్నాడు. ఆరు నెలల క్రితం మీ ఎ.పి సి.ఎం ఇక్కడె ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగారు. నేను బిక్షం అడగడానికి పోలేదు అన్నాడు. ఎందుకని నేను అడిగితే అతను అన్నాడు. నేనేదో డబ్బున్న వారి నుండి బిక్షం తీసుకుంటాను. ప్రపంచంలోనే అతను పెద్ద బిక్షగాడని తెలిసి అడగడానికి నాకు మనసు రాలేదు అన్నాడు. కారు స్టార్ట్ చేస్తుండగా మళ్లీ ఆపాడు. ఏమిటి అంటే అప్పుడు అన్నాడు. నన్ను కూడా ఎక్కడ అప్పు అడుగుతాడోనని భయపడి పారిపోయాను అని అన్నాడు.

( ఇంటరప్షన్ )

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం బిక్షగాడు అన్నా ఫరవాలేదు. అప్పు చేస్తున్నారన్నా ఫరవాలేదు. కాకపోతే మా మిత్రుడు రఘువీరా రెడ్డిగారు ప్రారంభం నుంచీ అన్నీ కథలే చెబుతున్నారు. అవి కథలని మాకూ తెలుసు. ఆయన కథలే చెబుతారు. చివరిగా సత్యనారాయణ వ్రతం చెబుతారేమోనని వింటున్నాము. అది కూడా చెప్పమనండి. కనీసం పుణ్యం అయినా వస్తుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: థాంక్స్. వాస్తవాలు వినే ఓపిక వారికి లేదు. ఆ సంస్కృతి, సంస్కారం కోల్పోయారు. ఈ రోజున నిత్యావసర వస్తువుల పరిస్థితి ఏమిటి? 1995లో గ్యాస్ సిలిండర్ ధర రు. 148 ఉంది. ఈరోజున రు. 260 అయింది. ఇంకా పెరిగింది. నేను మాట్లాడే లోపు సోదరులు సీతారాంగారు మళ్లీ నాలుగయిదు సార్లు లేస్తారు. వారికి ఒకటే మాట చెబుతున్నాను. కాంగ్రెస్ ఏం చేసిందని ఎప్పుడూ అంటూ ఉంటారు. ఈ 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీ వారిది. ఏం చేశారని అంటున్నాను. ఎప్పుడూ మా పేరు ఎత్తందే వారు నిద్ర పోరు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడడమే వారి బలం. ఒ.కె.
సా 5.40

అధ్యక్షా, కాంగ్రెస్ ఏమి చేసింది అంటే కాంగ్రెస్ చేయలేనిది మాత్రం ఒకటి ఉంది. కిరోసిన్ ధర పేదవారు ఉపయోగించుకునేది 50 సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలనలో ఉన్నా రు.3.00 లే ఉంచింది. అది పెంచడానికి మా చేత కాలేదు. మీ ద్వారా ఏర్పాటైన కేంద్ర ప్రభుత్వాలు కేవలం ఈ 4 సంవత్సరాలలో దానిని రు.10 లు చేయగలిగారు. You are really great, I say. ప్రజలు గమనిస్తున్నారు.

(అంతరాయం)

మునిసిపల్ పన్నులు 300 శాతం పెంచారు. బస్ ఛార్జీలు ఒకటికి నాలుగు రెట్లు పెంచారు. పెట్రోలు, డీజిల్, ఫెర్టిలైజర్స్, సీడ్స్, కరెంటు ఛార్జీలు, ఇంకా పెంచనివి ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇవన్నీ చూస్తే ప్రతి నెలకు వీరి కుటుంబం మీద రు.1500 లు అదనపు భారం పడుతుంది. ఇది న్యాయమా? దయచేసి ఆలోచించమని అడుగుతున్నాను.

ఇక కరెంటు విషయం. కరెంటు అంటేనే పాపం డీలా పడి పోతారు. 1994 లో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయేప్పుడు ఏపిఎస్ఇబి రు.86.99 కోట్లు లాభంతో ఉంది. వారు ప్రభుత్వంలోకి వచ్చేసరికి ఉంది. వీరు 1989-94 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాలుగు సార్లు కరెంటు ఛార్జీలు పెంచామని అంటున్నారు. మేము పెంచింది మూడు సార్లు. మూడు సార్లు పెంచినా, 40 సార్లు పెంచినా పెంచాము. Yes. O.K. For orgument sake we agree. అంత పెంచిన తరువాత 1994 డిసెంబరు

నాటికి అంటే ఎలక్షన్స్ జరిగే నాటికి గ్రామాలకు సంబంధించి 0 టు 50 యూనిట్స్ రు. 70 పైసలు ఒక యూనిట్‌కు వసూలు చేశాము. ఈ రోజు 2002 నాటికి అదే 0 టు 50 యూనిట్లు ఉపయోగిస్తున్న గృహాలకు రు.1.45 పైసలు ఒక యూనిట్‌కు వసూలు చేస్తున్నారు. డబుల్ వసూలు చేస్తున్నారు. వారి అభివృద్ధి రెట్టింపు అయింది. 1994 లో 500 యూనిట్లు పైబడిన వారికి రు.1.45 పైసలు ఒక యూనిట్‌కు మేము వసూలు చేసేవారం. ఈ రోజు అదే 300 యూనిట్లు పైబడిన వారికి రు.5.50 లు ఒక యూనిట్‌కు వసూలు చేస్తున్నారు. ఆల్‌మోస్ట్ మూడింతల పైన పెంచారు. ఇదీ మీరు సాధించిన అభివృద్ధి.

వ్యవసాయానికి సంబంధించి రు.50 లు హెచ్‌పి కి ఉన్న దానిని రు.75 లు చేశాము. ఈ రోజు హచ్‌పికి ఈ 5, 6 సంవత్సరాలలో రు.275 లు చేశారు. 5 హెచ్‌పి మోటారుకు ఒక హెచ్‌పికి రు.425 లు చేశారు. మీరు ఏ విధంగా సమర్థించుకుంటారో నాకు అర్థం కావడం లేదు. ఈ రాష్ట్రంలో మైనర్ పంచాయతీలు 20620 ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా వారికి కరెంటు ఛార్జీ వసూలు చేయలేదు. నీటికి కాని, వీధి దీపాలకు కాని, డ్రింకింగ్ వాటర్‌కు కాని వసూలు చేయలేదు. కాని ఈ మహానుభావులు ఇప్పుడు రు.1.26 లు ఒక యూనిట్‌కు వసూలు చేయడానికి బరితెగించారు. నిజంగా వీరు పెంచిన ఛార్జీలు చూస్తే పంచాయతీలకు వచ్చే ఆదాయం కంటే ఈ కరెంటు ఛార్జీలు ఎక్కువ ఉంటాయి. మరి ఆ పంచాయతీలు ఏ విధంగా భరించాలి? 20 వేల పై చిలుకు ఉన్న సర్పంచులకు ఈ శాసన సభ ద్వారా ఆర్థిక మంత్రి గారు జవాబు ఇవ్వవలసిన అవసరం ఉంది. Regularisation of illegal services. దానికి మీరు హెచ్‌పికి రు.1200 లు కట్టించుకుంటున్నారు. ఈ రోజు పోల్ ఇవ్వలేదు. మెటీరియల్ ఇవ్వలేదు. వైరు ఇవ్వలేదు. పోల్ వారే తెచ్చుకుంటున్నారు. రు.6500 లు అవుతున్నది. ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఇది రైతుకు సాధ్యమా? ఊహకు కూడా అందనిది. తత్కాల్ అన్నది ఫోన్స్ విషయంలో చూశాము. కాని దీనికి కూడా నాలుగు లక్షలమంది రైతులు దరఖాస్తులు పెట్టుకున్నవి పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్కో రైతు నుంచి రు.50 వేల నుంచి లక్ష రూపాయలు కట్టమని మీకు కరెంటు ఇస్తామని అంటున్నారు. ఒక్కో యూనిట్‌కు రు.1.25 లు. ఈ రోజు మీరు పెంచిన రేట్ల మీద ఒక సంవత్సరానికి 5 హెచ్‌పికి రు.2125 లు అవుతుంది. దానిని కట్టలేని పరిస్థితిలో ఉంటే రు.1.25 లు ఒక యూనిట్ అంటే దాదాపు రు.9450 లు 5 హెచ్‌పికి అవుతుంది. ఇంకా 10 హెచ్‌పికి రు.12000 లు అవుతుంది. నెలకు ఒక రైతుకు ఒక మోటారుకు రు.1000 లు కరెంటు ఛార్జీలు కట్టలేమని అంటున్నారే. ఇది సాధ్యమా? అయ్యే పనేనా? సేద్యం చేయమంటారా, వదిలేయమంటారా? మీరు వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడైనా రైతులు డబ్బులు పెట్టి కోనేది ఉందా? ఆ ఘనత మీకే దక్కింది. ట్రాన్స్‌ఫార్మర్లకు కూడా రైతుల దగ్గర డబ్బు వసూలు చేశారు. మీ ఇంజినీర్లు లంచాలు ఇచ్చి చేస్తూ, మీ ట్రాన్స్‌కో కి డబ్బులు వసూలు చేశారు. ఎంత దగుల్బాజీతనమో మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది.

మీరు అంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే 48 గంటలలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తాము అంటున్నారు. నేను అంటున్నాను. 48 గంటలలో కాదు. 96 గంటలలో అయినా కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానే మీరు ఇవ్వకుండా పోతే రైతులు పంట నష్టపోతున్నారు కనుక మీరు ఆ కాంపెన్సేషన్ కట్టి ఇవ్వగలుగుతారా అని సవాలు విసురుతున్నాను. Are you prepared to take my challenge? మీకు చేత కాదు. ఊరికే మాటలే కాని మీరు ఎక్కడా కూడా ట్రాన్స్‌ఫార్మర్లు 48 గంటలలో మార్చిన సందర్భాలు లేవు. ఈ రోజు మోటార్లు కాలిపోతున్నాయి అంటే అది రైతుల నిర్లక్ష్యం కాదు. కరెంటు లో వోల్టేజీ వల్ల మీ ఇష్టానికి 5 నిముషాలకు ఒక్కసారి కరెంటు పోతూ వస్తున్నది. దీనివల్ల మోటార్లు కాలిపోతున్నాయి. కనీసం రైతు పరిస్థితి గమనించి మీరు కాంప్రెహెన్సివ్ ఇన్సూరెన్సు ఎందుకు చేయడం లేదు? మీరు ఇన్సూరెన్సు చేస్తే రైతులు బాగుపడతారు. లేకపోతే మీరు చేయకపోతే ఆ నష్టాన్ని మీరు ఎందుకు కట్టి ఇవ్వడం లేదు?

గొప్పగా చెప్పుకుంటున్నారు. అన్ని గ్రామాలకు వచ్చే ఆగస్టు నుంచి ఇళ్లకు 12 గంటలూ కరెంటు ఇస్తామని అంటున్నారు. 24 గంటలు కరెంటు ఇస్తారు. రైతులకు సేద్యం చేయవలసిన అవసరం లేదు. 24 గంటలు రైతులు ఫ్యాన్లు

వేసుకుని ఇళ్లల్లో పడుకోనివ్వండి. గ్రామాలలో ఇళ్లకు 24 గంటలు కరెంటు ఇస్తే మాకూ సంతోషమే. కాని దాని కంటే ప్రధానమైన రైతుకు కరెంటు ఇవ్వాలి. దయచేసి మర్చిపోవద్దు. మీరు ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 18 గంటలు కరెంటు ఇస్తారా, లేదా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన మాట మర్చిపోవద్దు. ఈ రోజు మీరు చెబుతున్నారు. ఏదైతే గ్రామాలకు మీరు 24 గంటలు కరెంటు ఇవ్వాలని అనుకుంటున్నారో ఆగస్టులో కాదు ఇంకో రెండు సంవత్సరాలైనా, మూడు సంవత్సరాలైనా, ఫేజ్డ్ మ్యానర్‌లో ఈ వ్యవసాయ పంప్‌సెట్స్‌కు 24 గంటలూ కరెంటు ఇస్తేనే నిజమైన అభివృద్ధి. గ్రామాలలోని ఇళ్లకు కాదు ముఖ్యం. దయచేసి గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. మీరు ఈ రోజు ఇళ్లకు ఎందుకు ఇస్తున్నారు? వ్యాపారం మీద. ఎందుకంటే మీరు రేట్లు పెంచారు. పెంచిన ప్రకారం మీకు డబ్బు వస్తుంది. వడ్డీ వ్యాపారం కంటే చాలా నీచాతి నీచంగా దిగజారి రైతుల గురించి పట్టించుకోవడం లేదు అన్నది స్పష్టంగా అర్థం అవుతున్నది. నాకు అర్థం కావడం లేదు. నాకు కూడా అత్యాసగా ఉన్నట్లు అనిపిస్తున్నది. 24 గంటలు ఇవ్వండి అని అడుగుతున్నాను. నిన్న గాక మొన్న బుకాయించారు. 9 గంటలు ఖచ్చితంగా ఇస్తాము, క్వాలిటీ పవర్ ఇస్తాము న్నారు.

శ్రీ ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట):- ఎస్.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకసిర):- ఎస్ అన్న పెద్దమనిషీ , దయాకర్ రావు గారూ ఇవ్వాళ మీ ఊరికి పోదాం రా. నీ ఊరికి నీవు సంవత్సరానికి రెండు సార్లు పోలేవు. నీవు ఏం మాట్లాడతావు?
సా. 5-50

అధ్యక్షా, ఈ రోజు గం.9-00 కూడా కరెంటు రావడం లేదు. పైర్లు ఎండిపోతున్నాయి. పరీక్షలు వ్రాసే విద్యార్థులకు కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇన్నాళ్లు అప్రకటిత కోత వుండినది. విధిలేని పరిస్థితులలో ఈ రోజు గం.4-00లు కరెంటు కోత అంటున్నారు. వారి మాటలు ఏ విధంగా వున్నాయో దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాము. అన్నం పెట్టే రైతు అంటే ఎందుకు వారికి ఇంత వెగటు? దయచేసి వివరణ ఇవ్వవలసిన అవసరం వున్నది. ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారికి కాంగ్రెస్ పార్టీ రాజకీయ జీవితం ప్రసాదించింది. కాంగ్రెస్ పార్టీయే అతనికి రాజకీయంగా లిఫ్ట్ ఇచ్చింది. కాబట్టి పతిక్షణం కాంగ్రేస్‌ను తిట్టని తిట్టు లేకుండా తిడుతూ వుండాలనేది అతని ధర్మం. అదే విధంగా ఎన్.టి. రామారావుగారు పిల్లను ఇచ్చి హోదాను ఇచ్చి అధికారం ఇస్తే చివరకు అతని కుర్చీలాక్కుని, అకాల మరణానికి కారకులయ్యారు. నిజంగా ఇది అతని నైజమేమో అనిపిస్తుంది. అందుకోసమే ఈ సీక్వెన్స్ చూస్తూ వుంటే ఒక రైతు కుటుంబంలో పుట్టినందుకు ఆ రైతు జాతిని నాశనం చేయడానికి దీక్ష బూనినాడని స్పష్టంగా అర్థం అవుతున్నది.

(అధికారపక్షం నుంచి అంతరాయం)

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు చెప్పేది ఏ రూలు బుక్‌లో వున్నదో నాకు తెలియదు కానీ అప్రోప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడేటప్పుడు మొత్తం ఆయన రాజకీయాలన్నీ మాట్లాడుతున్నారు. మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుడి గురించి మాట్లాడుతున్నారు. మరి వారి నాయకుడు ఏ ఇందిరాగాంధీని అమ్మా, తల్లీ అన్నారో ఆ పార్టీనే ఓడించడానికి రెడ్డీ కాంగ్రెస్ పెట్టి ఈరాష్ట్రంలో పోటీ చేసి మరల చేతులు ఎత్తేసి మరల ఇందిరాగాంధీ కాంగ్రెస్‌లో కలిసిపోయిన సంగతి మర్చిపోయారు. ఇక్కడ రాజకీయాలు వద్దు. రైతులకు కరెంటు 24 గంటలు ఇవ్వాలట. 14 రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నది. మరి ఎక్కడైనా ఒక రాష్ట్రంలో 24 గంటలు కరెంటు ఇచ్చినారేమో చెప్పమనండి. చేసి చూపించాలి కానీ ఇలాగా కథలు మాత్రం చెప్పవద్దని రఘువీరారెడ్డిగారిని కోరుతున్నాను. గవర్నమెంట్‌కు ధన్యవాదాలు చెప్పే దానిలో కానీ, లేకపోతే డిమాండ్స్‌లో కాని మాట్లాడకుండా వుండే విషయాలు ఏవైనా వుంటే అప్రోప్రియేషన్ బిల్లులో మాట్లాడాలని క్లియర్‌గా రూల్

బుక్కు చెబుతున్నది. ఆయన సీనియర్ శాసన సభ్యులు. అందువలన రాజకీయాలు మేము కూడా మాట్లాడగలము. అవన్నీ వదిలి పెట్టి ఏమైనా సలహాలు వుంటే ఇవ్వమని రఘువీరారెడ్డిగారికి సజషన్ ఇస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, ఇన్ని రోజులు చంద్రమోహన్‌రెడ్డిగారి శాఖ ఏమిటి అనేది నాకు తెలియదు. ఇటీవల తెలుసుకున్నది ఏమిటంటే డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని విమర్శించే శాఖ అతనికి అప్పగించారనేది నాకు ఇప్పుడర్థమైంది. రోజుకొకసారి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని విమర్శించకపోతే పదవి ఊడుతుందని వాళ్ల లీడరు ఏమైనా చెప్పినారేమో. బడ్జెట్‌లో రూ. 1792 కోట్ల రూపాయలు టారిఫ్ సబ్సిడీ కోసం ఇక్కడ అప్రూవల్ తీసుకున్నారు. కరెంట్ సబ్సిడీ కోసం డిమాండ్ పాస్ అయింది. నిన్నటి రోజున కరెంట్ ఛార్జీలు పెంచినప్పుడు రెగ్యులేటరీ కమీషన్ రూ. 1509 కోట్లు నిర్ధారించిందని మరల సభ ముందుకు తెచ్చారు. అంటే రూ. 280 కోట్ల రూపాయలు తగ్గించారు. ఇది ఏ విధంగా వారు చేస్తారు? వారికి అధికారం వున్నదా? ఇంకా సభ జరుగుతూ వున్నది. అప్రోప్రియేషన్ బిల్లు పాస్ చేయమని మా ముందు పెట్టారు. సమర్థించమని అంటూ వున్నారు. ఇప్పుడు వారు ఈ విధంగా తప్పుడుమార్గాలు అన్వేషిస్తూ రైతులకు శఠగోపం పెడుతూ మరల దీనిని సమర్థించమని అనడం ఏ విధంగా వున్నదో దయచేసి ఆలోచించమని అడుగుతున్నాను. వీరికి అసెంబ్లీ తీర్మానాలన్నా, నిర్ణయాలన్నా, హామీలన్నా చివరకు ఆ ఛైర్ మీద కూడా గౌరవం లేదు. ఇప్పటికి కూడా నేను ఒక్కటే అడుగుతున్నాను. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వండి.

( అధికార పక్షం నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా రైతులకుకరెంటు ఇస్తామని ఎన్నికల సందర్భంలో చెప్పారనే మాటలు)

ఈ రోజు కాకపోతే రేపు ఖచ్చితంగా ఇస్తామయ్యా. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపే శక్తి ఎవ్వరికి లేదు. ఆ క్రెడిట్ మీరే తీసుకోండి. ఉచితంగా కరెంట్ ఇవ్వండి. ఈ రోజు కాలువల క్రింద పండించే రైతు ఖర్చు ఎంత వస్తున్నది? ఈరోజు బడావులు, బోర్ల క్రింద పండించే రైతు ఖర్చు ఎంత వస్తున్నది? దయచేసి మీకు తెలియనిది కాదు. మిస్‌అప్రోప్రియేట్ చేశారు. వి. సుబ్బారెడ్డి సొసైటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ లీడరు రూ. 1 కోటి 50 లక్షలు మిస్ అప్రోప్రియేషన్ చేశారని వాళ్లు కేసు రిజిస్టర్ చేశారు. అతను ఇక్కడ జైలుల్లో వుండాల్సినది కానీ అతనికి దొంగ గుండె జబ్బు వచ్చిందని హాస్పిటల్‌లో వున్నాడు. ఇదే విధంగా అక్కడ ఎం.ఎల్.ఎ.గా కాంటెస్ట్ చేసి ఓడిపోయిన లక్ష్మయ్యనాయుడు, టిడిపి., ఆత్మకూరు నియోజిక వర్గం ఇన్‌ఛార్జ్. ఆ పెద్ద మనిషి ఇక్కడ నుంచి 18 ఇల్లీగల్ సర్వీసులు తీసుకున్నాడు. 54 పోల్స్, 5 ట్రాన్స్‌ఫార్మర్స్, కండక్టర్స్ ఇవంతా దొంగలించిన అతని మీద వాళ్లు కేసులు పెడుతూ వుంటే అతనిని సమర్థించే రీతిలో ఆ జిల్లా మంత్రిగారు అధికారుల మీద వత్తిడి తీసుకువచ్చి ఏ విధంగా అరెస్ట్ చేశారు? మీకు బుద్ధి వుందా అని అక్కడి ప్రజలను రెచ్చగొట్టి వాళ్ల మీద కేసు ఉపసంహరించాలని అక్కడ ఉద్యమాలు కూడా ప్రారంభించి వచ్చారు.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆత్మకూర్ రూరల్ ఎలక్ట్రిసిటీ కో ఆపరేటివ్ సొసైటీల గురించి రఘువీరారెడ్డిగారు మాట్లాడారు. రీకో ఛైర్మన్ అరెస్ట్ అయ్యారని ఇప్పుడు వారే చెప్పారు. ఇప్పుడు చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ఆశ్రిత పక్షపాతం లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది నిదర్శనం అని రఘువీరారెడ్డిగారికి చెబుతున్నాను. మీరే అన్నీ చెబుతున్నారు. ఉద్యమాలు చేయమని రెచ్చగొట్టే అలవాటు మంత్రులకు లేదు. అది కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే జరిగిపోయింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, అప్రోప్రియేషన్ బిల్లు చర్చ సందర్భంలోను, డిబేట్‌లోను మంత్రులు కూడా పాల్గొనేది నేను మొదటిసారి చూస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఏమీ చెప్పక ముందే వాళ్లు లేవగానే మీరుకూర్చుంటున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, నేను తమరికి సహకరిస్తున్నాను. నేను డిసిప్లిన్‌గా తమరికి సహకరించాలి అక్కడి నుంచి తమరికి వత్తిడి ఎక్కువ రావద్దని నేను వారు లేస్తూ వుండగానె కూర్చుంటున్నాను. ఏది ఏమైనా వ్యవసాయానికి సంబంధించి ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది. వీళ్లు పదే, పదే అంటున్నారు. పెట్టుబడులు తగ్గించుకోమని రైతులకు సలహా ఇస్తున్నారు. ఒకసారి దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. రైతులకు పెట్టుబడి అంటే ఏమిటి? కరెంట్, డీజల్, కిరోసిన్, విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు ఇవన్నీ ఎవరి చేతిలో వున్నాయి? రైతు చేతిలో వున్నదా? లేదే. మీ చేతిలో వున్నది. తగ్గించండి మీరు. మహానుభావులారా ప్రతి రేటు విపరీతంగా పెంచి వేస్తున్నారా? మీరు మీ సపోర్టు ఇస్తున్నారు. ఢిల్లీలో వుండే వాళ్లు రోజూ వాయిస్తున్నారే. మరి పెట్టుబడులు తగ్గించుకోండని అంటే ఎక్కడి నుంచి రైతు తగ్గించుకోవాలి? దయచేసి అది ఏదో మీరే వివరించాలి. అగ్రికల్చర్ మంత్రిగారు సభలో లేరు కాబట్టి ఫైనాన్స్ మంత్రిగారు మీరైనా పెట్టుబడులు ఏ విధంగా తగ్గించుకోవాలో దయచేసి ఆ చిదంబర రహస్యం చెబితే మేము కూడా ఊరూరు పోయి రైతులకు చెబుతాము. రైతుకుమద్దతు ధర రావడం లేదు. రైతులు ఈ రోజు ఈ ప్రభుత్వ విధానం వలన ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

ఒక్క అనంతపురం జిల్లాలో 90 మంది రైతులు ఈ ఒక్క సంవత్సరములో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎంత దయనీయమైన పరిస్థితో. మీ పరిపాలన ఎంత గొప్పదో దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ రైతులు విధిలేని పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్లకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి నాయనా అంటే దేశంలో ఎక్కడైనా ఇస్తున్నారా? ఎక్స్‌గ్రేషియా ఇవ్వడమనేది తప్పు, వాళ్ల ఆత్మస్థైర్యాన్ని కాంగ్రెస్ పార్టీ వాళ్లు పోగొడుతున్నారని అంటున్నారు. అదే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన వాళ్లు ఎవరని నేను అడుగుతున్నాను. ప్రతి రైతులుఆత్మహత్యలు చేసుకొంటే1998-99వ సంవత్సరములో వారు వరంగల్, నల్గొండ జిల్లాల్లో అయిదారువందల మందికి ఇలా ఇచ్చారు? ఆ రోజు ఎన్నికల కోసం ఇచ్చారా అని అడుగుతున్నాను. ఈ రోజు ఇవ్వమంటే మేము ఇవ్వమని అంటున్నారు. ఆ రోజు ఇవ్వడం రాజకీయం కాదా? ఈ రోజు ఇస్తే రాజకీయమా? 'పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగితే ప్రపంచానికి కనబడదంటే తప్పు అయ్యా. ఆ రోజు మీరు ఇచ్చారు. దానిని కొనసాగించమని మేము చెబుతున్నాము. ఇవ్వండి. ఈ రోజు వ్యవసాయానికి మీరు బడ్జెట్‌లో ఏ విధంగా కేటాయింపులు చేసినారో, ఏ విధంగా కోతలు కోస్తున్నారో ఒకటి, రెండు విషయాలు మాత్రం చెబుతాను.

సా. 6-00

1999-2000 సంవత్సరములో రూ. 373 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది రూ. 250 కోట్లు మాత్రమే. అంటే వ్యవసాయానికి కేటాయించిన దానిలో రూ. 123 కోట్లు లాప్స్ చేశారు. అదే విధంగా 2000-2001 సంవత్సరములో రూ. 400 కోట్లు కేటాయిస్తే దానిలో రూ. 44 కోట్లు లాప్స్ చేశారు. రైతులకు చేస్తున్న సేవ ఇదేనేమో ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ రోజు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ యొక్క పరిస్థితిని చెబుతున్నాను. ప్రక్కన కర్నాటకలో మేము చూస్తున్నాము. ప్రతి రోజు ఆ శాఖ అధికారి అక్కడ గ్రామాలలో కనిపిస్తాడు. ఇక్కడ నేను ఎం.ఎల్.ఏ.గా వున్నాను. నేను సేద్యం చేసే వాడినే. ఈ రోజు వరకు కూడా మా ఊరిలో ఆ శాఖ అధికారి ఎవరో తెలియదు. నాకే తెలియకపోతే మిగిలిన రైతుల పరిస్థితి ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఈ రోజు దాదాపు 2081 పోస్టులు ఖాళీగా వున్నాయి. వెన్ కంపేరింగ్ విత్ అదర్ స్టేట్స్ అక్కడున్న పోస్టులే తక్కువ అంటే అందులో 50 శాతం పోస్టులు ఖాళీగా వున్నాయి. అగ్రికల్చరల్ బి.ఎస్‌సి., చదువుకున్న వాళ్లు డిప్లొమా చేసిన వాళ్లు నిరుద్యోగులుగా వున్నారు. ఎందుకు మీరు ఫిలప్ చేయడం లేదు? వ్యవసాయం మానేయమని డైరెక్ట్‌గా బరితెగించి చెప్పే పరిస్థితికి వచ్చినారేమో దయచేసి వివరణ ఇవ్వవలసిన అవసరం వున్నది. ఈ రోజు సెంట్రల్ గవర్నమెంట్ స్పాన్సర్ స్కీమ్స్ అనేకం

వచ్చే అవకాశాలున్నాయి. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం వాటా వరల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి రావలసిన ఈ రోజు వరకు రాకపోవడానికి కారకులు మీరు కాదా? కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ భీమా సంస్థలకు వెసులుబాటు కల్పించడం కోసం రోజు రైతులకు చాలా కష్టమైన నిర్ణయాలు తీసుకుంటున్న దానిని ఎందుకు క్వశ్చన్ చేయడం లేదు? గత సంవత్సరం వేరుశెనగ విత్తనానికి సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్‌లో కోట్ల రూపాయలు చేతులు మారాయి. నాణ్యమైన విత్తనాలు ఇవ్వలేదు. ఈ మహానుభావుల పుణ్యమా అని ఈ రోజు మా జిల్లాలో ప్రొక్లోసిస్ వ్యాధి వచ్చింది. యోగ్యమైన విత్తనం గాకుండా జె.24 అనే నకిలీ విత్తనాలు తీసుకువచ్చి వాళ్ల జేబులు నింపుకోడానికి అవినీతి అధికారులను ప్రోత్సహించి ఇలాంటి నకిలీ విత్తనాలు సరఫరా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

ఇరిగేషన్ విషయంలో చాలా నిర్లక్ష్యం చేశారు. గత సంవత్సరం మేము కేటాయింపులు తక్కువ అనుకున్నాము. గత సంవత్సరం బడ్జెట్‌లో 19.2 శాతం వుంటే ఈ సంవత్సరం ఇంకా మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు 18.34 శాతం తగ్గించారు. ఈ సంవత్సరం మీరే సెలవిచ్చారు. ఈ రాష్ట్రంల్లో వున్న అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రూ. 1,50,000 కోట్లు అవసరర అని వారే చెప్పారు. కానీ వారు చేస్తున్న కేటాయింపులు వారికి ఎన్ని లక్షల సంవత్సరాల వరకు అవసరం వస్తుందో దయచేసి సెలవివ్వవలసిన అవసరం వున్నది. రెండే రెండు గణాంకాలు వారి ముందు వుంచుతున్నాను. లక్షల హెక్టారకు ఇప్పించినామని అంటున్నారు. వారు ఇచ్చిన రిపోర్టులే చెబుతున్నాయి. 1983-84వ సంవత్సరము నాటికి టోటల్ ఇరిగేషన్ 39.06 లక్షల హెక్టార్లు వుంటే ఈ 2000-2001 నాటికి 45.28 లక్షల హెక్టార్ల విస్తీర్ణం అంటే 6.22 లక్షల హెక్టార్ల విస్తీర్ణం పెరిగింది వాస్తవమే. కానీ ఇక్కడ పెరిగింది ఒకసారి చూడండి. బావులు, బోర్ల క్రింద 1983-84వ సంవత్సరములో 8.37 లక్షల హెక్టార్ల విస్తీర్ణం వుంటే రైతులు కష్టపడి ఒక బోర్ బావికి లక్ష, లేదా లక్షన్నర అప్పు తెచ్చి ఖర్చు పెట్టి చేసిన దానివలన 19.54 లక్షల హెక్టార్లకు పెరిగింది. అంటే రైతు 11.17 లక్షల హెక్టార్ల విస్తీర్ణం పెంచినారు. కానీ మహానుభావులు వారు ఏమి చేశారు? ఇది రైతు స్వంతంగా పెంచినది. వారు ఏమి చేశారనేది ఆలోచన చేయమని కోరుతున్నాను. మేజర్ ఇరిగేషన్ కెనాల్ క్రింద 1983-84వ సంవత్సరములో వారు ఇచ్చిన లెక్కలే సుమా నేను చెబుతున్నది కాదు. 1983-84వ సంవత్సరములో 18.39 లక్షల హెక్టార్లు ఆ రోజు సాగవుతూ వుంటే ఈ రోజుకు 2000-2001 నాటికి 16.49 లక్షల హెక్టార్లకు దిగిపోయింది అంటే 1.90 లక్షల హెక్టార్ల విస్తీర్ణం కెనాల్‌లో తగ్గిపోయింది. వారు దాదాపువ రూ. 8000 కోట్లు ఖర్చు పెట్టారు దీనికి. రూ. 8000 కోట్లు ఖర్చు పెట్టి కెనాల్ క్రింద 1,90,000 హెక్టార్లు తగ్గించారు చాలా కష్టపడి మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు, అదే విధంగా మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు ఈ ట్యాంకులకు సంబంధించి వీరు ఇచ్చారు. నీరు-మీరు కార్యక్రమం క్రింద రూ. 600 కోట్లు ఖర్చు పెట్టారు. నీరు-మీరు అంటే ఇది ఏదో చాలా స్వర్గం అనుకున్నాము. 1983-84వ సంవత్సరములో నీరు-మీరు కార్యక్రమం లేదు. కానీ ఆ రోజు ట్యాంకుల క్రింద 10.87 లక్షల హెక్టార్లు సాగవుతూ వున్నది. ఈ రోజు రూ. 600 కోట్లు ఖర్చు పెట్టిన తరువాత రిజల్ట్ ఏమిటంటే 7.27 లక్షల హెక్టార్లు మాత్రమే సాగు వున్నది అంటే వారు రూ. 600 కోట్లు ఖర్చు పెట్టిన తరువాత 3.60 లక్షల హెక్టార్ల విస్తీర్ణం తగ్గిపోయింది. ఇది ఎందువలన అయింది? దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. ప్రజలకు ఏమి సమధానం చెబుతారు? నీరు-మీరు, నీరు-మీరు ఏమి నీరు-మీరు అండీ, ఏదో క్రొత్త, క్రొత్త వరాలు తెచ్చిపెట్టి చేస్తున్న కార్యక్రమాలు జేబులు నింపే కార్యక్రమాలు తప్పితే ఇంకొకటి కాదు.

(అంతరాయం)

యస్, యస్, ఐ విల్ ఛాలెంజ్. వారు రూ. 600 కోట్లు ఈ విధంగా ఖర్చు పెట్టి వుంటే 3 లక్షల 60 వేల హెక్టార్లు ఏ విధంగా తగ్గుతుందో చెప్పగలుగుతారా? ఈ రోజు వరకు గోదావరి, కృష్ణా, పెన్నా నదులలో ఇంకా 760 టిఎంసి నీరు సముద్రం పాలవుతున్నాయి. దానికి సంబంధించి అనేక ప్రాజెక్టులు తీసుకున్నారు. ఇవి ఎప్పుడు చేస్తారు? చేస్తామని వారు అంటున్నారు. ఎప్పుడైనా , ఏదైనా ఒక ప్రభుత్వం నాలుగు లేదా అయిదు ప్రాజెక్టులు తీసుకుని అవి పూర్తి చేయాలి. రిజల్ట్ ఓరియంటెడ్

వుండాలి కానీ దేశంలో వున్న అన్నిటికి పౌండేషన్స్, అన్నిటికి పనులు ప్రారంభం, అన్నిటికి బ్రోచర్లు వేయడం ఎన్నికల ముందు. మేము ఈ ప్రాజెక్టులు హంద్రీ-నీవా అని పేరు పెడితే చాలు. దానికి తృప్తి చెందాలి. ఈ హంద్రీ-నీవా అనే పథకానికి దాదాపు 7 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రూ. 25 కోట్లు బడ్జెట్‌లో పెడుతున్నారు కానీ వారి గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఒక్క రూపాయి అయినా ఖర్చు పెడుతున్నారా అనేది. ఇటీజ్ షేమ్. అన్ని ప్రాజెక్టులు అలాగే వున్నాయి. అన్నిటికి కూడా రూ. 5 లక్షలు లేదా రూ. 10 లక్షలు పెట్టడం, ఏ ప్రాజెక్టు పూర్తి గాకుండా పోవడం ఇది చాలా తప్పు చేస్తున్నారు. వారికి ఏది చేతనైతే పిండి కొద్ది రొట్టె అంటారు. ఎన్ని చేతనైతే అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి సాగులోకి తీసుకురండి కానీ ఈ విధంగా ప్రజలను వంచించే కార్యక్రమాలు మాత్రం చేయవద్దని మనవిచేస్తున్నాను.

సా.6.10

అదే విధంగా మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి మరీ బరితెగించి దాదాపు 600 చెరువులకు మేము శాంక్షన్ ఇచ్చామని , బడ్జెట్‌లో కేటాయింపులు చేశామని చెప్పి, ఒక్కొక్క చెరువుకు 5, 6 వేల రూపాయలు అట్లా పెట్టారు. ఆ అయిదారు వేల రూపాయాలు అయినా ఎక్కడ పెట్టారో, దాని ప్రస్థావన ఎక్కడా కూడ లేదు.

అధ్యక్షా, ఇకపోతే గ్రామీణాభివృద్ధి. ఈ గ్రామీణాభివృద్ధి అన్నప్పుడు నాకు ఒక విషయం గుర్తుకు వస్తుంది. ఒక యువకుడు యూనివర్సిటిలో బాగా చదువుకొని, ఎలక్షన్స్ అనౌన్స్ చేయగానే ఒక పార్టీకి బాగా అట్రాక్ట్ అయి, ఏ పార్టీ అని నేను చెప్పడం లేదు, ఆ పార్టీ ప్రెసిడెంట్ దగ్గరకు పోయి టిక్కెట్ సంపాదిస్తాడు. టిక్కెట్ దొరక్కగానే, ఆ నియోజకవర్గం అంతా బాగా తిరుగుతాడు. మీకు బాగా సేవ చేస్తాను, కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను అని అతను చెప్పిన మాటలకు ప్రజలు బాగా ఆకర్షితులై ఓట్లు వేసి అతన్ని గెలిపిస్తారు. అయిదు సంవత్సరాలపాటు ఎం.ఎల్.ఏగా ఉన్నప్పటికీ, ఆ నియోజకవర్గంలోకే పోలేదు. మళ్లీ రెండవసారి కూడ పార్టీ టిక్కెట్ సంపాదిస్తాడ ు. ఎలక్షన్స్‌కు రెండు రోజుల ముందు నియోజకవర్గానికి పోయి, ఒక బహిరంగ సభ పెట్టాడు. అక్కడ పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఆగ్రహించి ఏమయ్యా మళ్లీ ఓట్లు అడగటానికి నీకు సిగ్గు లేదా అని అడిగారు. ఆయన చెప్పాడు, మీకు తెలియంది ఏముంది మీ దగ్గరకు రావాలంటే కారు లేదు, డీజిల్ పోసుకోవడానికి డబ్బు లేదు, నా పరిస్థితి చాల కష్టంగా ఉంది. నేను బాగా ఉంటేనే కదా మీకేదైనా చేసిది, ఈసారి నన్ను గెలిపించండి, ఎలక్షన్స్ అయిన వెంటనే మీకు పూర్తి సమయం కేటాయిస్తాను, అభివృద్ధి చేస్తాను అని చెప్పాడు. సరే, జనం అతని మాటలు నమ్మి ఓట్లు వేసి రెండవసారి కూడ అతన్ని ఎం.ఎల్.ఏ.గా గెలిపిస్తారు. అప్పుడు కూడ అతను నియోజకవర్గానికే పోలేదు. మళ్లీ ఎలక్షన్స్ అనౌన్స్ చేయడం మూడవసారి కూడ టిక్కెట్ సంపాదించే ప్రయత్నంలో అతను ఉండగా, లారీల్లో నియోజకవర్గ ప్రజలు తరలివచ్చి పార్టీ ప్రెసిడెంట్ దగ్గరకు వచ్చి అతనికి టిక్కెట్ ఇవ్వవద్దని మొరపెట్టుకున్నారు. అయినా, టిక్కెట్ సంపాదించాడు. మళ్లీ ఎలక్షన్స్‌కు రెండు రోజుల ముందు సభ పెట్టాడు ......

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

మళ్లీ ప్రజలు అతన్ని నిలదీశారు ఏమయ్యా పెద్ద మనిషి, ఆ రోజు ఏదో నువ్వు బాగుపడతావు కదా అని ఓట్లు వేసి నిన్ను గెలిపిస్తే, అసలు మమ్మల్ని పట్టించుకోలేదు అని. ఆ ఎం.ఎల్.ఏ. అన్నాడు చూడండీ మీకు తెలియంది ఏమి లేదు, మొదటి ఎలక్షన్స్‌లో నేను బాగు పడ్డాను, ఇప్పుడు నా బంధువులు , స్నేహితులు వాళ్లు రోజూ నన్ను సతాయిస్తున్నారు మమ్మల్ని బాగు చేయీ అని. అందుకని వాళ్లను బాగుపరిచాను. ఇక మిగిలింది మీరే కదా, ఈసారి ఓట్లు వేయండి ఖచ్చితంగా మిమ్మల్ని బాగుపరుస్తాను అని చెప్పాడు . మళ్లీ ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. అధ్యక్షా, ఈ ప్రభుత్వ పరిస్థితి కూడ అదే విధంగా ఉంది. వాళ్ల ప్రెసిడెంట్, ముఖ్యమంత్రి బాగుపడ్డారు, ఆ మంత్రులు బాగుపడ్డారు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాగుపడ్డారు. ప్రజలకు

మాత్రం మూడు నామాలు బాగా సుందరంగా దిద్దారు.......

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌ.సభ్యులు రఘువీరారెడ్డిగారు చక్కటి కథ చెపుతున్నారు. మేము కొత్తగా రాజకీయాల్లోకి వచ్చినపుడు కాంగ్రెస్ పార్టీ గురించి కొన్ని కథలు చెప్పేవారు. అయితే ఇప్పుడు రఘువీరారెడ్డిగారు చెప్పే ీథ కాంగ్రెస్ పార్టీలో తన స్వీయ అనుభవంతో చెపుతున్నాడు. అంటే రఘువీరారెడ్డిగారు ఏ రకంగా ఎన్నిక అవుతూ వస్తున్నారో, ఏ రకంగా ఆయన ప్రజల్ని ఇబ్బందులపాలు చేస్తున్నారో చెపుతున్నాడు.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌ.సభ్యులు రఘువీరారెడ్డిగారు చక్కటి కథ చెపుతున్నారు. మేము కొత్తగా రాజకీయాల్లోకి వచ్చినపుడు కాంగ్రెస్ పార్టీ గురించి కొన్ని కథలు చెప్పేవారు. అయితే ఇప్పుడు రఘువీరారెడ్డిగారు చెప్పే ీథ కాంగ్రెస్ పార్టీలో తన స్వీయ అనుభవంతో చెపుతున్నాడు. అంటే రఘువీరారెడ్డిగారు ఏ రకంగా ఎన్నిక అవుతూ వస్తున్నారో, ఏ రకంగా ఆయన ప్రజల్ని ఇబ్బందులపాలు చేస్తున్నారో చెపుతున్నాడు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- అధ్యక్షా, గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకొంటున్నట్లుగా ఉంది......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : త్వరగా ముగించండి. వన్ అవర్ కంటే ఎక్కువ అయింది మీరు మొదలుపెట్టి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- నేను ముందే చెప్పాను ఎక్కువ టైమ్ కావాలని. నాకు కూడ రూల్ 137 గురించి బాగా తెలుసు. రెవెన్యూ మినిస్టర్‌గారు కూడ రూల్ 137 కోట్ చేశారు. మా వాళ్లు కూడ పరిధి దాటుతున్నారని. దాడి వీరభద్రరావుగారు 20 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ చరిత్ర చెప్పుకొంటూ వచ్చారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాట్లాడవలసి వస్తున్నది. గుమ్మడి కాయల దొంగ ఎవరంటే ....అది ఏదో సామెత అనుకొన్నాను కాని ఈ సభలోనే అది స్పష్టంగా కనపడుతున్నది. నేను ఏదయితే ఎం.ఎల్.ఏ. గురించి చెప్పానో ఆ ఎం.ఎల్.ఏ. ఇక్కడ ఉన్నాడో లేదో నాకు తెలియదు కాని ఈ ప్రభుత్వంలో మాత్రం, ఈ ముఖ్యమంత్రి బాగుపడ్డారు, మంత్రులు బాగుపడ్డారు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాగుపడ్డారు. కాని రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు. ......

శ్రీ కడియం శ్రీహరి : నువ్వు బాగుపడలేదా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఈ రోజున గ్రామీణాభివృద్ధిని ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. గత సంవత్సరపు బడ్జెట్‌తో పోలిస్తే, ఈ బడ్జెట్‌లో 34 కోట్ల రూ.లు తగ్గించారు. మరి ఈ డిమాండ్‌ను ఏ విధంగా పాస్ చేయాలని మమ్మల్ని ఫైనాన్స్ మినిస్టర్ కోరుతున్నారు. .....

(శ్రీ తుమ్మల నాగేశ్వరరావు నుండి అంతరాయం )

34 కోట్ల రూపాయాలు తగ్గిస్తే, మీ ఎం.ఎల్.ఏ. లు ఎందుకు మాట్లాడటం లేదు? మీకు మాట్లాడటానికి నాలుక కూడ లేదు. ఏమి చేస్తున్నారు మీరు? జాయింట్ రెస్పాన్సిబిలిటీ లేదా మీకు? దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సబ్జెక్టులోకి రండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఇది సబ్జెక్టే అధ్యక్షా . రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 900 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారంటే ఎంత భయంకరమైన పరిస్థితులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయో చూడండి. లాస్ట్ ఇయర్ 530 కోట్ల రూ.లు త్రాగు నీటి కోసం కేటాయిస్తే, ఈ సంవత్సరం 461 కోట్ల రూ.లకు తగ్గించారే. ఏ విధంగా మీరు ఈ బడ్జె ట్‌ను

రూపొందించరయ్యా ! అంటే గ్రామాల్లో ప్రజలకు త్రాగడానికి  నీళ్లు ఇచే బాధ్యత మీది కాదా?  ఈ విధంగా కోత విధించిన కేటాయింపులతో డిమాండ్ పాస్ చేయాలని మీరు కోరుతున్నారు.  చివరకు చిత్తూరు జిల్లాలో రోజూ ఖాళీ బిందెలు పట్టుకుని నిరశన ప్రదర్శనలు చేస్తున్నారు.  చిత్తూరు జిల్లా లోకల్ ఎడిషన్ చూస్తే, రోజు త్రాగునీటి సమస్య గురించే వ్రాయబడుతున్నది.  ఇది న్యాయమేనా ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్  : సబ్జెక్టులోకి రండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఇది సబ్జెక్టే అధ్యక్షా . రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 900 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారంటే ఎంత భయంకరమైన పరిస్థితులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయో చూడండి. లాస్ట్ ఇయర్ 530 కోట్ల రూ.లు త్రాగు నీటి కోసం కేటాయిస్తే, ఈ సంవత్సరం 461 కోట్ల రూ.లకు తగ్గించారే. ఏ విధంగా మీరు ఈ బడ్జె ట్‌ను రూపొందించరయ్యా ! అంటే గ్రామాల్లో ప్రజలకు త్రాగడానికి  నీళ్లు ఇచే బాధ్యత మీది కాదా?  ఈ విధంగా కోత విధించిన కేటాయింపులతో డిమాండ్ పాస్ చేయాలని మీరు కోరుతున్నారు.  చివరకు చిత్తూరు జిల్లాలో రోజూ ఖాళీ బిందెలు పట్టుకుని నిరశన ప్రదర్శనలు చేస్తున్నారు.  చిత్తూరు జిల్లా లోకల్ ఎడిషన్ చూస్తే, రోజు త్రాగునీటి సమస్య గురించే వ్రాయబడుతున్నది.  ఇది న్యాయమేనా ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఇది సబ్జెక్టే అధ్యక్షా . రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 900 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారంటే ఎంత భయంకరమైన పరిస్థితులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయో చూడండి. లాస్ట్ ఇయర్ 530 కోట్ల రూ.లు త్రాగు నీటి కోసం కేటాయిస్తే, ఈ సంవత్సరం 461 కోట్ల రూ.లకు తగ్గించారే. ఏ విధంగా మీరు ఈ బడ్జె ట్‌ను రూపొందించరయ్యా ! అంటే గ్రామాల్లో ప్రజలకు త్రాగడానికి  నీళ్లు ఇచే బాధ్యత మీది కాదా?  ఈ విధంగా కోత విధించిన కేటాయింపులతో డిమాండ్ పాస్ చేయాలని మీరు కోరుతున్నారు.  చివరకు చిత్తూరు జిల్లాలో రోజూ ఖాళీ బిందెలు పట్టుకుని నిరశన ప్రదర్శనలు చేస్తున్నారు.  చిత్తూరు జిల్లా లోకల్ ఎడిషన్ చూస్తే, రోజు త్రాగునీటి సమస్య గురించే వ్రాయబడుతున్నది.  ఇది న్యాయమేనా ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రూరల్ డెవలప్‌మెంట్ కోసం ........

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి : రఘువీరారెడ్డిగారు కాస్త వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది. వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారు.  ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ అక్కడ ఉన్నాయి.  1947 నుండి ఎన్.టి.రామారావుగారు అధికారంలోకి వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.  ఆ తరువాత 1989 నుండి 1994 వరకు తిరిగి వారే అధికారంలో ఉన్నారు.  రాష్ట్రంలో 29,700 గ్రామాలు ఉంటే , పూర్తి స్థాయిలో రక్షిత మంచి నీటి సరఫరాను వారి హయాంలో చేసింది కేవలం 18 వేల గ్రామాలే. అయితే 1995లో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ అయిదేళ్లలో 26 వేల గ్రామాలకు నీటిసరఫరాను అందించడం జరిగింది. వారి హయంలో ఎంత ఖర్చు పెట్టింది, మా హయాంలో ఎంత ఖర్చు పెట్టింది, గ్రామీణ ప్రాంతాలకు, పేదలకు గాని మంచినీటిని అందించే కార్యక్రమం కాంగ్రెస్ హయాంలో ఎక్కువ జరిగిందా, తెలుగుదేశం పార్టీ హయాంలో ఎక్కువ జరిగిందా అనేది  దీనిని బట్టే అర్థం అవుతుంది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ఈ డిమాండ్స్ చర్చకు వచ్చి ఉంటే బాగుండేది.  నేను ఒకటే అడుగుతున్నాను. మంత్రిగారూ, మీ శాఖకు సంబంధిచి లాస్ట్ ఇయర్ డ్రికింగ్ వాటర్ కోసం 530 కోట్ల రూ.లు ఉండింది.  ఈ సంవత్సరం దానిని 461 కోట్ల రూ.లకు కర్టేల్ చేశారు. దానిని కాదంటారా?  మీరు చెప్పండి.  దానిని కాంట్రడిక్ట్ చేస్తారా చెప్పండి.  ఆర్ యు డేర్డ్ టు కంట్రాడిక్ట్ ఇట్?  నేను చెప్పింది వాస్తవానికి విరుద్ధమా మంత్రిగారు?  మీరు  నిలబడి చెప్పండి.

సా.6.20

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి :- మంచినీళ్ల పథకాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్సు గానీ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్సు గానీ, ఇతర వనరుల ద్వారా గానీ గత సంవత్సరం ఇచ్చే దాని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా నిధులు పెంచడం జరిగింది. అదే విధంగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి, అన్నింటికీ ఈ నాబార్డు ప్రోగ్రాము కింద గ్యాప్ ఫిలప్ చేసుకుని, అన్నీ రాబోయే నాలుగైదు సంవత్సరాలలో పూర్తి స్థాయిలో రూ.4,500 కోట్లు ఖర్చు చేసి, 100 శాతం మంచి నీళ్లు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రఘువీరారెడ్డి గారూ, గంటా ఇరవై నిముషాలైంది. ముగించండి.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- సార్, మా రఘువీరారెడ్డిని నేను కూడా రిక్వెస్టు చేస్తున్నాను, త్వరగా ముగించమని. ఎందుకంటే కరెంటు పోయేలా వుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా నేనూ అదే చెప్పబోతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- అధ్యక్షా, నేను మళ్లీ రూలు వద్దకు వద్దామనుకుంటున్నాను. దానికి ఒక కారణం ఉంది. అదేమిటంటే, రఘువీరారెడ్డి గారికి రూల్ 137 తెలుసు. ఆయనతో చెప్పాను, ఒవైసీ గారితో కూడా చెప్పాను. ఎప్రాప్రియేట్ బిల్లులో scope of discussion ఏమిటనేది. అది స్పష్టంగా రూల్సులో ఉంది. తమరికి కూడా ఆ పాయింటు చూపించాలని ఉంది. చూపించి, ఈ సెషనులో ఇక్కడ రానిది, అంటే జనరల్ డిస్కషనులో గాని, డిమాండ్సులో గాని, గ్రాంట్సులో గాని ఎప్పుడూ రాని కొత్త విషయాలు, పోలసీ విషయాలు రావాలని. పోలసీ ప్రకారం కథలు వింటున్నాం. అది మరి 'శృతి' లాగా ఉందో లేక 'సుత్తి' లాగా ఉందో మాకు అర్థం కావడం లేదు.

ఇంకో రూలు కూడా ఉంది. టీడియస్ రిపిటీషన్. పొద్దుట్నించీ ఆ విధంగా ఉంది. అదే మూడ్‌లో ఫైనాన్సు మినిస్టరు గారు మళ్లీ మాకు సుత్తి కొట్టేస్తారేమోనని మా వంటి వాళ్లకుంది. దయచేసి తమరు పవర్‌ను ఉపయోగించి, ప్రతి ఒక్కరూ ఎవరు రిపిటీషను చేసినా రికార్డుల్లోంచి తొలగించి, థర్డ్ రౌండ్‌లో మమ్మల్ని బ్రతకనీయాలని వేడుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, రూల్ 137 చదివి వినిపిస్తాను. డీవియేట్ అయితే కరెక్టు చేయండి. If I am deviating, kindly correct me, sir. డిస్కషను జరగలేదు. గిలిటెన్ చేశారు. సమాధానం చెప్పుకోలేని అసమర్థత. ఇవన్నీ మాట్లాడకపోతే ప్రజలు మమ్మల్ని ఎందుకు పంపించారు? వీళ్లు చేసే నిర్వాకం ప్రజలకు తెలుసు. కరెక్టు చేసే బాధ్యత మాకు లేదా? 50 డిమాండ్సు గిలిటెన్ అయ్యాయి కాబట్టి ఇవన్నీ మాట్లాడవలసి వచ్చింది.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- సేమ్ రూల్. నాకు ఒకటి, రఘువీరారెడ్డి గారికి ఒకటి కాదు. పాయింట్ 4 చూశారు. పాయింట్ 5 ఏమిటి? The Speaker may, in order to avoid repetition of debate, require members desiring to take part in discussion on an Appropriation Bill to give advance intimation of the specific points they intend to raise, and he may withhold permission for raising such of the points as in his opinion appear to be repetition of the matters discussed on demand for grant or as may not be of sufficient public importance. దానితో పాటు మనకు కౌల్‌అండ్ షగ్దర్ కూడా ఉంది. తమకు ఇది చెబుతున్నాను. The debate on the Appropriation Bill is restricted to matters of public importance and administrative policy implied in the Grants covered by the Bill and which have not already been raised. There are various points that have

been discussed at length during the course of the debate relating to various Grants etc. ఇరిగేషను డిమాండు, ఎలక్ట్రిసిటీ డిమాండు అయ్యాయి. కొత్త విషయం నాకైతే పొద్దున్న నుంచి ఒకటి కూడా కనిపించలేదు. నేను రఘువీరారెడ్డి గారికి గాని, గౌరవ సభ్యులకు గాని ఎవరికీ వ్యతిరేకంగా రావడం లేదు. నా ప్రార్థన ఛైర్‌కి ఏమిటంటే, దయచేసి టీడియస్ రిపిటీషను నుంచి మమ్మల్ని రక్షించండి . తమరిని వేడుకుంటున్నాను, అంతే తప్ప ఇంతకన్న ఏమీ లేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- నేను ఒకటి కూడా రిపిటీషను చేయలేదు. పంచాయతీరాజ్ మినిస్టరు గారు ఛాలెంజ్ తీసుకుంటారా అని అడుగుతున్నాను. గత సంవత్సరం రూ.530 కోట్లు ఉంటే దానిని ఈ సంవత్సరం త్రాగునీటికి రూ.460 కోట్లకు తగ్గించారు. ఇది వాస్తవమా కాదా? చెప్పండి. రికార్డులో చెప్పండి. డొంక తిరుగుడు కాదు. ఛాలెంజ్ తీసుకునే ధైర్యం కూడా ఉండాలి.

1994లో రాష్ట్రానికి రెవెన్యూ ఇన్‌కం ఎంత ఉండేది? ఈరోజు ఎంత ఉంది? దానికి ప్రపోర్షనేట్‌గా ఎక్స్‌పెండిచర్ చేస్తున్నారా?

అధ్యక్షా, బలహీనవర్గాల వారికి సంబంధించిన ఇళ్లకు సంబంధించి భయంకరమైన పరిస్థితి ఉంది. ఎలక్షను మేనిఫెస్టోలో సంవత్సరానికి ఏడున్నర లక్షల ఇళ్లు కట్టిస్తామని అన్నారు. ఈ 3 సంవత్సరాలలో చూస్తే వీళ్లు బడ్జెటులో పెట్టిన ప్రకారం15 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. కాని గ్రౌండు అయినవి వీళ్లు ఇచ్చిన లెక్కల ప్రకారం 5,50,000 ఇళ్లు మాత్రమే. ఈ 7 సంవత్సరాలలో ఇళ్లు కట్టుకున్నవాళ్లకు లక్షలాది మందికి బిల్లులు కూడా పే చేయలేదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలు అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నారు. వారికివ్వలేదు.

కాగ్ రిపోర్టు మాట కూడా చెప్పాను. రూ.22 కోట్లు డైవర్షను చేశారని చెప్పాను. వీళ్లకు హడ్కో వారు బెస్ట్ ఫెర్ఫార్మెన్సు అవార్డు ఇచ్చారట. బహుశా వాళ్లు వీళ్ల ఎలక్షను మేనిఫెస్టోలో ఏడున్నర లక్షల ఇళ్లు కట్టిస్తామన్నది చూసి , బడ్జెటులో 5 లక్షల ఇళ్లు ఇస్తామన్నది చూసి ఇచ్చి ఉంటారు. కాని రియల్ పెర్ఫార్మెన్సు చూసి వుంటే ఆ అవార్డును ఖచ్చితంగా రిటర్న్ తీసుకుంటారని నాకనిపిస్తోంది.

గత సంవత్సరం ఎంత మోసమో చూడండి. ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. గత రెండున్నర సంవత్సరాలలో కేవలం 1500 ఒక్కొక్క నియోజకవర్గానికి ఇచ్చారు. మీవాడు ఓడిపోయి వుంటే అతడికి ఇస్తున్నారు. మాకు 500 ఇవ్వమని చెప్పారు. పోయిన సంవత్సరం ఒక్క ఇల్లుకు కూడా శాంక్షను ఇవ్వలేదు. గొప్పలు మాత్రం చెప్పుకుంటున్నారు. ఆరేడు సంవత్సరాలుగా 75 శాతం ఇనెలిజిబుల్‌గా ఉన్నవాళ్లకు ఇచ్చారు. నిజంగా పేదరికంలో ఉన్నవారికి, కేటిల్ షెడ్డు లేని వాళ్లకి, పేదవారికి ఇవ్వలేదని మరిచిపోవద్దు. ఈరోజు ఒక చిత్తూరు జిల్లాలోనే రూ. 1,53,29,857 కేవలం 5 మండలాల్లో దుర్వినియోగం అయింది.
సా . 6 . 30

అక్కడ రాజకీయంగా తెలుగుదేశం పార్టీ నాయకులు , అధికారులు దిగమింగారు అని చెప్పేది ఒక విషయం . సంబంధిత మంత్రి సమాధానం ఇచ్చారు . దీనికి ఏమంటారు . మీరు చెప్పే సమాధానం ఏమిటి ? మీ ప్రభుత్వం ఈ విధంగా పని చేస్తున్నది . 10 లక్షల ఇండ్లు అడ్రస్‌లు కనిపించడంలేదు . పాత ఇండ్లకు సున్నంవేసి తీసుకోవడం జరుగుతుంది . ఐ ఏ పై కూడా వీళ్ల లెక్కలోకి చూపించుకుంటున్నారు . పేదవాళ్లకు చేరడంలేదు . నల్గొండలో 516 ఇండ్లు పూర్తిచేసుకుంటే ఈరోజు వరకు బిల్స్ ఇవ్వని పరిస్థితి ఉంది . ఇది నిజం కాదా .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః తెలుగుదేశం పార్టీ ఈనాడు 20 సంవత్సరాల ఉత్సవం జరుపుతున్నారు . మా వోటు బ్యాంకు వెనుకబడిన వర్గాల వారే అని అంటున్నారు . ఎంత మోసం చేస్తున్నారనేది మీ దృష్టికి తెల్తున్నాను . బిసి వెల్ఫేర్‌కు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రు 66 కోట్లు బడ్జెట్‌లో తగ్గించారు . 1999 లొ 1 లక్ష 44 వేల 648 మంది హాస్టల్ విద్యార్థులు ఉంటే మీ ఘనమైన నిర్వహణలో ఈ నాడు హాస్టల్స్‌లో 1 లక్ష మంది మాత్రమే ఉన్నారు . 44 వేల మంది విద్యార్థులు తగ్గిపోయారు . ఎందువలన తగ్గిపోయారు వివరణ ఇవ్వగలుగుతారా ? 1998 లో రు 13 .86 కోట్లు కేటాయించితే మీరు ఖర్చుచేసింది రు 7 . 74 మాత్రమే . కాదంటారా ? 2000 2001 కి రు . 20 . 90 కోట్లు కేటాయించితే మీరు ఖర్చుచేసింది రు 13 . 62 మాత్రమే . ఈ వాస్తవం కాదంటారా ? అనేకవృత్తుల మీద ఆధారపడిన వాళ్లు ఉన్నారు . మత్స్యకారులు ప్రతిక్షణం ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని వాళ్ల కార్యక్రమం చేస్తుంటే, డీప్‌వాటర్, షీప్‌వాటర్ అప్పనంగా ఎవరికో ఇచ్చారు . ట్రాలర్స్ ధనవంతుల చేతుల్లోకి వెళ్లింది . సముద్రతీర ప్రాంతం ఫిషీకల్చర్, ఆక్వా కల్చర్ వ్యాపారస్థులకు ఇచ్చారు . ఈరోజు పూరిగుడిసెలు మిగలలేదు . ఈనాడు 50 వేలమంది మత్స్యకారులు గుజరాత్, మహారాష్ట్రలకు వలస వెళ్లడం జరిగింది . ఇది వారికి చేసిన అన్యాయం కాదా ? దయచేసి ఆలోచించండి . తుఫానుప్రమాదంలో చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలేదు . గ్రూప్ ఇన్‌స్యూరెన్స్ కూడా అస్థవ్యస్థంగా ఉంది . కుటుంబంలో అందరూ చనిపోతే, మిగిలిన వారికి ఒకరు చనిపోయిన ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు గానీ, మిగిలిన చనిపోయిన వారిది ఇవ్వడంలేదు .

నాయీబ్రాహ్మణులకు సంబంధించి వారు అసెంబ్లీకి రావడానికి కూడా అవకాశం లేని వాళ్లు . నాయీ బ్రాహ్మిన్ ఫెడరేషన్ కు 99 –2000 లకు రు 121 లక్షలు కేటాయించితే ఖర్చుచేసింది రు 8 .4 లక్షలు . 2000 –2001 లో రు 186 లక్షలు కేటాయించితే రు . 1 లక్ష మాత్రమే ఖర్చుచేశారు . 2001 –2002 లో ఇంతవరకు ఈ ఫెడరేషన్‌కు ఒక్కరూపాయి కూడా ఖర్చుచేయలేదు . ఇది వాస్తవం కాదా ? రజక రోపరేటివ్ సొసైటీకి 2000–2001 కి రు 75 లక్షలు కేటాయించి ఒక్కరూపాయి కూడా ఖర్చుచేసిన పాపాన పోలేదు . 2000–2001 లో వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంస్థకు రు 729 లక్షలు కేటాయించితే ఖర్చుచేసింది నామమాత్రమే . వారి వోట్లు తీసుకుని అధికారంలోకి వచ్చి ఈ విధంగా మోసం చేస్తున్నారు . గీత కార్మికులు చనిపోతే 3 సంవత్సరాల వరకు ఎక్స్‌గ్రేషియా రావడంలేదు . బినామీ సొసైటీలతో పెద్ద పెద్ద వాళ్లను అడ్డంపెట్టుకుని భోజ్యం చేస్తున్నారు . వారి గురించి ఏమి ఆలోచిస్తున్నారు . 1999 ఎలక్షన్ ముందు గొర్రెలు, మేకలు పెంపకందార్లకు రు 82 కోట్లతో ప్రత్యేక ప్యాకేజి ఇచ్చారు . అందులో కేవలం రు 2 కోట్లు మాత్రమే విడుదల చేసి, మిగిలిన రు 80 కోట్లు ఇవ్వకుండా మోసంచేశారు . వారితో వోట్లు వేయించుకున్నారు . వారందరికీ ఏమి సమాధానం చెబుతారు ? చేనేత కార్మికులు లక్షలాది మంది ఆకలిచావులు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . 1994 లో ఆప్కో వందల కోట్ల వ్యాపారం చేస్తుంటే, ఈనాడు రు 20 కోట్ల వ్యాపారం తగ్గిపోయింది . కార్మికులకు కనీసవేతనాలు రావడంలేదు . ప్రత్యామ్నాయ ఉపాధికి మీరు ఆలోచన చేయడంలేదు . మేకల నిర్మూలన అంటునానరు, పందులను చంపుతున్నారు . చేనేత కార్మికులను నిరాశ్రయులను చేస్తున్నారు . రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదు . సాంప్రదాయ వృత్తులను ఆధునిక పద్ధతులకు మార్చుతున్నప్పుడు వృత్తిని నమ్ముకున్న వారికి ప్రత్యామ్నాయం చూపించకుండా వదిలివేయడం న్యాయమైనది కాదు . దయచేసి ఆలోచించండి .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః 5 నిముషాలలో కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః డిమాండ్లలో లేనివి మాట్లాడుతాను . ఎస్‌సి వెల్ఫేర్‌కు 2000–2001 సంవత్సరానికి రు 645 కోట్లు కేటాయించితే ఖర్చుచేసింది రు 402 కోట్లు మాత్రమే . 38 శాతం నిధులు మీరు డైవర్ట్ చేశారు . ఇది వాస్తవం కాదని చెప్పగలుగుతారా ? 2002 2003 కి మేము దీనికి కేటాయింపులు పెంచామని అంటున్నారు కాని తగ్గించారు . 2001 –2002 కు నాన్‌ప్లాన్ క్రింద రు 349 కోట్లు వుంటే, 2002 –2003 లో కుదించి రు 298 కోట్లు మాత్రమే ఇచ్చారు . రు 50 కోట్లు తగ్గించారు . ఎస్‌సి కార్పొరేషన్‌కు 2001–2002 లో రు 10 కోట్లు కేటాయించి రు 69 వేలు ఖర్చుచేశారు . ఎస్‌సి ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఒక్కరూపాయి ఇవ్వలేదు . గత సంవత్సరం 15 శాతం స్పెషల్ కాంపొనెంట్ ఎమౌంట్ రు 2588 కోట్లు డీవియేట్ చేశారు . నిధులు ఏవిధంగా ఖర్చుచేశారో చెప్పలేదు . గిరిజన సంక్షేమానికి సంబంధించి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో 52 శాతం మేర గిరిజన భూములు గిరిజనేతరులు స్వాధీనం చేసుకున్నారు . అక్కడి గిరిజనులకు చేపడుతున్న సదుపాయాలు ఏమిటి ? 2000 –2001 లో రు 397 కోట్లు కేటాయించితే రు 140 కోట్లు డైవర్ట్ చేశారు . ఎస్ సి, ఎస్‌టి లకు సంబంధించి త్రాగునీటి పథకాల నిధులు రు 14 కోట్లు మళ్లించిన ఘనత కూడా మీకే దక్కుతుంది . మైనారిటీలకు రు 13 కోట్లు కేటాయించితే రు 4 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు . మైనారిటీల వోట్లు తీసుకుంటూ, ఇంకొకపక్క లౌకికవాదాన్ని వదిలిపెట్టి మతతత్వ పార్టీలతో కులుకుతున్నారు. మీరు వాళన్ను మోసం చేయలేదా ? వంచించలేదా ? దీనిపై ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాల్సిన బాధ్యత మీకు ఉంది . మహిళా అభివృద్ధి అంటే వీరిని ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారంటే, ఎక్కడయినా మీటింగ్స్ జరిగితే, డ్వాక్రా మహిళలను ట్రాక్టర్లలో లారీలలో తీసుకుని పోయి, మీటింగ్స్ సక్సెస్ చేసుకోడానికి మాత్రమే ఉపయోగించుకుంటున్నారు .

రాష్ట్రంలో 21 వేల 63 అత్యాచార కేసులు పెండింగ్‌లో ఉంటే ఎందుకు డిలే చేస్తున్నారు ? సత్వర పరిష్కారానికి ఎందుకు ప్రయత్నం చేయడంలేదు ? ఉదాహరణకు ప్రత్యూష కేసును నీరుకార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు . మహిళా కమీషన్ అలంకారప్రాయంగా తయారయింది . పనిచేసే ప్రదేశాలలో లైంగికవేధింపులకు సంబంధించి మార్గదరక సూత్రాలు ఇస్తూ ఒక చట్టం తేవాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది . రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు దీనిపై స్పందించలేదు . ఈ రోజు దొంగబాబాలు మంత్రాలు, చేతబడులతో మహిళలు కాలిపోతున్నారు . అంగన్‌వాడి మహళలు గాని, విద్యుత్ చార్జీలకు సంబంధించి ఉద్యమించడానికి మహిళలు బయటకు వస్తే ఈనాడు ఎంతో పైశాచికంగా ప్రవర్తించడం జరుగుతున్నది . వీటన్నింటినీ ఈ సమాజం మర్చిపోతుందా ? క్షమిస్తుంది అనుకోవడం అవివేకం . మహిళాభివృద్ధికి ఇదేనా మీరు చేస్తున్న కార్యక్రమాలని అడుగుతున్నాను .
సా.6.40

అధ్యక్షా, అనేకమైన కార్యక్రమాలు – నేను రిపీట్ చేయవలసిన అవసరం లేదు – ఆదరణ, వెలుగు, ముందడుగు, రోష్ణిణి, ఇవన్నీ ఎక్కడకు పోయాయి, ఏమైపోయాయి? మీరు ఈ రోజు సబ్సిడీ బియ్యం పై బడ్జెట్‌ను రు.1063 కోట్ల నుంచి రు.600 కోట్లకు తగ్గించారు. రు.400 కోట్లు మిగిలింది. ఈ రోజు కొత్త రేషన్ కార్డులు కావాలని చాలా మంది పేదవారు లక్షలాది అప్లికేషన్లు పెట్టుకున్నారు. వారికి ఎందుకు ఇవ్వడం లేదు? ఈ రోజు బాలికా సంరక్షణ పథకం ఏమైంది? ఈ విధంగా ప్రతి పథకాన్ని కేవలం ఎలక్షన్లకు ఉపయోగించుకోవడమే తప్ప మరొకటి కాదు.

ఈ రోజు ఓల్డ్ ఏజ్ పెన్షన్లు, విడో పెన్షన్లు చూస్తే, ఇంతకు ముందు వి.ఎ.ఒ. లు నెల నెలా ఇళ్లకు తీసుకువెళ్లి ఇచ్చేవారు. కాని ఇప్పుడు మీరు 6 నెలలకు ఒకసారి జన్మభూమి కార్యక్రమం పెట్టినందువల్ల – ఎందుకంటే జన్మభూమికి ఎవరూ రారు కాబట్టి ముసలి వాళ్లు 1, 2 కిలో మీటర్లు దూరం నడచి వచ్చి తీసుకునే పరిస్థితి వచ్చింది. మీరు నెల నెలా ఇవ్వండి, మీకు జన్మభూమికి మనుషులు రాకపోతే, మేమే మనుషులను పంపిస్తాము, మీకు ఆ భయం వద్దు, ముసలి వాళ్లను ఇబ్బంది పెట్టవద్దని వారి తరపున మిమ్మల్ని కోరుతున్నాను. అదే విధంగా మీరు ఇస్తున్న రు.75, రు.50 చాలా తక్కువ. ఇక్కడ ఒక ఎం.ఎల్.ఎ.కు ఒక రోజుకు

ఇచ్చే వన్ డే సిటింగ్ అమౌంట్ రు.300 అయినా వారికి నెలకు ఇవ్వండయ్యా. వారికి రోజుకు రు.10 ప్రకారం ఇచ్చి ఆదుకోవలసిన అవసరం వుంది. కొత్తగా ఓల్డ్ ఏజ్ పెన్షన్లను ఎవరైనా అడిగితే, వీరు చెబుతున్నారు, ఎవరైనా చచ్చిపోతే ఇస్తారట. ఎవరైనా ముసలి వారు అప్లికేషన్ పెట్టుకుంటే, ఆమె కోరవలసింది పెన్షన్ కావాలని కాదు, ఎవరైనా చచ్చిపోవాలని దేవుడ్ని కోరుకుంటే తప్ప పెన్షన్ వచ్చే పరిస్థితి లేదు.

అధ్యక్షా, వీరు అన్నారు మొన్ననే. (ఒక పుస్తకం చూపిస్తూ) ఈ గుర్తు బొమ్మ వున్న పుస్తకంలో చెప్పారు. కరువు పెన్షన్లకు సంబంధించి వీరు ఏదో ట్రైనింగ్ ఇస్తున్నారని అన్నారు. ఆ ట్రైనింగ్ ఏమిటో నాకు తెలియదు, నేను ఆ వివరాలలోకి పోవడం లేదు. 4 లక్షల మందికి కరువు పెన్షన్లు అని లాస్ట్ సెప్టెంబర్‌లో ఇదే శాసన సభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ పచ్చ రంగుతో బొమ్మ వున్న దాంట్లో చెప్పారు. అది ఎందుకు ఆపేసారు, ఏమైంది? అధ్యక్షా, ప్రతిదానికీ యూజర్ ఛార్జెస్ అంటారు. చివరకి ఇల్లు కాలిపోతే, చచ్చిపోతూ వుంటే, ఫైర్ ఇంజన్ రావాలంటే కూడా యూజర్ ఛార్జెస్ కడితేనే వస్తుంది. ఆసుపత్రులలో యూజర్ ఛార్జెస్, ఎక్కడకు పోయినా యూజర్ ఛార్జెస్. పేదవారు ఏ విధంగా వారి జీవనం సాగించాలి ఆలోచించమని కోరుతున్నాను. ఇది తుగ్లక్ పాలనకు అద్దం పడుతోంది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

ఇతర రాష్ట్రాలలో 20 శాతం నుంచి 30 శాతం వరకూ నిధులను విద్యా రంగానికి కేటాయిస్తూ వుంటే, ఇక్కడ మాత్రం 11 శాతం కేటాయిస్తున్నారు. వీరు రకరకాల పథకాలను చెబుతున్నారు. అక్షర సంక్రాంతి, చదువుకుందాం రా, బడికి పోదాం రా, ఇంకా ఏమిటేమిటో చెబుతున్నారు, ఆ పేర్లు మాకు రానే రావు. విద్యా వాలంటీర్లకు సరిగ్గా జీతాలు ఇవ్వడం లేదు. 2005 నాటికి నిజంగా సంపూర్ణ అక్షరాస్యతను తీసుకురావాలంటే, దానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపు చేయాలి కదా? మరి చేయడం లేదే? రు.900 కోట్లు సంవత్సరానికి కేటాయిస్తేనే అది సాధ్యమవుతుంది కాని లేకపోతే అయ్యే పరిస్థితి లేదు. ఈ రోజు విద్యా విధానంలో ప్రైవేటు విద్యా సంస్థలు ఎక్కువయ్యాయి. ప్రైవేటు విద్యా సంస్థలు రావద్దని అనడం లేదు. బీద విద్యార్థుల గురించి, బడుగు విద్యార్థుల గురించి మీరు ఆలోచన చేసారా? వారికి ఈ విధ్య దూరం అయిపోతోంది. మీ కార్పొరేట్ విద్య దూరమైపోతోంది. మీరు దయచేసి వారి గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది.

ఈ రోజు ఈ రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. 32 లక్షల మంది ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజెస్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరి పరిస్థితి ఏమిటి? ఖాళీగా వున్న 2.5 లక్షల ఉద్యోగాలను మీరు ఎందుకు భర్తీ చేయడం లేదు ? మీరు ప్రపంచ బ్యాంక్ చెప్పిన ప్రకారం ప్రతి సంవత్సరం 2.5 శాతం ఉద్యోగాలను ఖచ్చితంగా తగ్గిస్తున్నారు. ఇది వాస్తవం అవునా కాదా? చివరికి కోర్టులు ఆర్డర్స్ ఇచ్చినా కూడా మీరు గ్రూప్-2 పోస్టులను భర్తీ చేయడం లేదు.

ఈ రోజు క్రీడా విభాగానికి వచ్చినపుడు గ్రామీణ ప్రాంతాలలో చాలా వివక్షత చూపిస్తున్నారు. ఏ మాత్రం వారికి చేయూతనివ్వడం లేదు. గల్లీకి ఒక ఇంజనీరింగ్ కాలేజ్‌ను ఇచ్చా రు. లక్షలాది మంది బయటకు వస్తున్నారు. వారికి ఏ మార్గం చూపించాలనుకుంటున్నారు? సాఫ్ట్‌వేర్ గురించి గొప్పలు చెబుతున్నారు. ఏమి చేస్తున్నారు? ఊరికే ఊదరగొట్టే ఉపన్యాసాలు తప్ప ప్రక్కన వున్న కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల కంటె వెనుకడి వున్నారు ఈ రంగాలలో. అది అర్థం చేసుకోవాలి. ఈ వెనుకబడ్డ ప్రాంతాల గురించి బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావనే లేదు. ఇది చాలా తప్పు. ఏదో విధంగా అసమానతలు పెరిగితే, రాష్ట్రం చిన్నాభిన్నం అయితే, ఆ పాపం మీకే వస్తుందనే విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి.

ఈ రోజు బి.జె.పి. వారు అంటున్నారు. పనికి ఆహార పథం మొత్తం కేంద్రానిదే అని. ఒక లీడర్ అయితే ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కేంద్రాన్ని బ్లాక్‌మెయిల్ చేసి బియ్యాన్ని తెచ్చుకుంటున్నారని అన్నారు. మీరు ఎలా తీసుకొచ్చినా సంతోషమే. ఈ రోజు 16.5 లక్షల టన్నుల బియ్యం వచ్చింది. వుయ్ ఆర్ హాపీ. ఇంకొక 15 లక్షల టన్నులు తెస్తామంటున్నారు. 20 లక్షల టన్నులు తీసుకురండి. కాని ఏమైపోతోంది? పచ్చ చొక్కాల వారికి ఉపాధి పథకంగా మారింది కాని బీద వారికి ఉపయోగపడం లేదు. బ్లాక్ మార్కెట్‌లో, చివరకు చిత్తూరు జిల్లాలో లారీలకు లారీలు పోతున్నాయి. మొన్ననే అదిలాబాదు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక ఎక్స్ ఎం.పి. అనుయాయులను అరెస్ట్ చేసిన విషయం మరచిపోవద్దని గుర్తు చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఏమైతే ఆదేశిక సూత్రాలను ఇచ్చిందో, వాటిని అన్నిటినీ బుట్టదాఖలు చేసి, ఆ పనులను అన్నీ చివరకు మంత్రుల ద్వారా జరగాలి, వారి కార్యకర్తలకు ఇచ్చుకోవాలి అనే విధంగా ప్రవర్తిస్తున్నారు, ఇది తప్పు.

అధ్యక్షా, ఇది సభ్యులకు సంబంధించింది, మీరు ఒకసారి ఆలోచన చేయండి. ఈ రోజు నియోజక వర్గాలలో ఎంతో పక్షపాతంతో, ఎంతో వివక్షతతో చూస్తున్నారు. సభ్యులు అంటే, ఒకసారి ఎలక్ట్ అయి వస్తే వారు సభ్యులే. ఇతర రాష్ట్రాలలో ఎలా వుందో ఒకసారి చూడండి. ఢిల్లీలో ఎం.పి. అంటే, వారు ఏ పార్టీకి చెందిన వారైనా ఎం.పి.యే. ఎం.ఎల్.ఎ. అంటే ఎం.ఎల్.ఎ.యే. కాని ఇక్కడ చూస్తే, కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.కు ఒక నీతి, తెలుగుదేశం ఎం.ఎల్.ఎ.కు ఒక నీతి.

నియోజక వర్గాలలో ఈ రోజు ఇళ్లు ఇస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఎ.కు 1500 ఇళ్లు అతని చేతికి ఇస్తున్నారు. నోడల్ అధికారీ అక్కర లేదు, ఇన్‌ఛార్జ్ మంత్రీ అక్కర లేదు. కాని కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. కు 500 ఇళ్లు ఇచ్చి, మిగిలిన వాటిని వారి కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, కాన్‌స్టిట్యువెన్సీ డవలవప్‌మెంట్ ఫండ్‌ను తీసివేసారు. చివరకు ఈ క్రూషియల్ బ్యాలెన్స్ అనేది ఏదైతే వుందో, దానిని వారికి కావలసిన వారికి, కార్యకర్తలకూ ఇచ్చుకుంటున్నారు. ప్రభుత్వ ధనాన్ని తెలుగుదేశం పార్టీకి ఉపయోగపడే విధంగా, లాభ పడే విధంగా ఇంత పెద్ద ఎత్తున మీరు దుర్వినియోగం చేస్తూ వుంటే, ఇది ఎన్ని రోజులో సాగదు, దీనికి ప్రజలు మీకు బుద్ధి చెబుతారు. మీకు ఉన్నదంతా ఒకటే. కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. లను బలహీన పరచాలనేది మీ లక్ష్యం. కాని మీరు చెప్పేది. Sir, Newton's Third Law says that every action got its own reaction. మరచిపోవద్దు. దీనికి మీరు మూల్యం చెల్లించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ఈ రోజు డి.డి.ఆర్.సి. లో క్లియర్‌గా మీరు ఇచ్చిన జి.ఒ.ఎం.ఎస్. నెం.26 లో వుంది. ... టు సూపర్‌వైజ్, రెవ్యూ, ... అనేది మాత్రమే వుంది. అంటే, డి.డి.ఆర్.సి. మంత్రి కేవలం రెవ్యూ చేయడం వరకే. ఎటువంటి అధికారాలు ఆ జి.ఒ.లో ఇవ్వలేదు. కాని రాజ్యాంగేతర శక్తులను అడ్డం పెట్టుకుని క్రూషియల్ బ్యాలెన్స్‌లో కాని, ఇండ్ల విషయంలో కాని, పనికి ఆహాం పథకం కాని, మంత్రులను అడ్డం పెట్టుకుని శిఖండి పాత్ర వహిస్తున్నారు, ఇది సరియైంది కాదు. దానిని అడ్డం పెట్టుకుని, తెలుగుదేశం పార్టీ వారిని ఆ విధంగా ప్రోత్సహించడం సరియైంది కాదని మనవి చేస్తున్నాను.

మీకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పాలి. ఈ రోజు ప్రోటోకాల్ గురించి మీరు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇక్కడ ఈ సభలో వున్న ఈ ప్రభుత్వానికి, ఈ మంత్రులకూ స్పీకర్ మీద కాని, స్పీకర్ ఇచ్చిన రూలింగ్స్ మీద కాని, చీఫ్ సెక్రటరీ ఆదేశాలు కాని, ఇవేవీ కూడా వీరు ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఈ మినిస్టర్లకు ఎన్ని ఉత్తరాలు వ్రాసినా, అధికారులకు ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబు వుండదు. నేనైతే మీరు ఇచ్చిన లెటర్ పాడ్ మీద సమస్యల గురించి వ్రాస్తూ వుంటే, అవి 6 నెలలకే

అయిపోతున్నాయి. ఇంత వరకు నాకు 5, 6 రిప్లయ్స్ వచ్చి వుంటాయి. ఏ అధికారీ రిప్లయ్ ఇవ్వడు, ఏ మంత్రీ రిప్లయ్ ఇవ్వడు. మీరు ఏమి చేస్తున్నారో తెలియదు. మేమేమైనా సొంతానికి వ్రాసుకుంటామా లెటర్స్. ప్రజలకు సంబంధించిన సమస్యల మీద ఉత్తరాలు వ్రాస్తుంటే ఒక దానికీ రిప్లయ్ రాదు. మీరు ఏమి చేస్తున్నారు? ఈవిధంగానేనా ప్రభుత్వం పనిచేసేది?
సా.6.50

చివరకు మాకు రూల్ 74, 304, స్పెషల్ మెన్షన్, జీరో అవర్ అన్నింటికి మాకు జవాబు రావడం లేదు.కనీసం ఇప్పుడయినా ఈ అసెంబ్లీలో ఇచ్చిన హామీలను ధిక్కరించకుండా కాపాడవలసిన అవసరం ఎంతయినా ఉంది. డయల్ యువర్ సి.యం పబ్లిసిటి కోసం, ఇటీజ్ ఎ మ్యానేజ్డ్ వన్. మా సిఎల్పి లీడర్ ఒకసారి దీనిని ఏ విధంగా జరుగుతుందనేది పరీక్షించారు. ప్రతీ వారానికి కేవలం లక్షల రూపాయలు దీని ద్వారా కమీషన్ అడ్వైర్‌టైజ్‌మెంట్ ఏజెంట్స్‌కి కమీషన్ ఇస్తున్నారు. లక్ష రూపాయలకు 15 శాతం కమీషన్ వస్తుంది. అది ఎవరికి పోతుంది. ముఖ్యమంత్రికార్యాలయంలో వారికి, కావలసిన వారికి పోతుంది. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పబ్లిసిటికి రు.10 కోట్లు మాత్రమే ఆనాడు ఖర్చుపెట్టేవారు. ఈనాడు రోజుకు ఒక కోటి రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇది ఎందు కోసం ఖర్చుపెడుతున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగాఅని ఇచ్చారు. (చేతిలో పుస్తకం పట్టుకొని చూపుతూ ) 20.2.2002న అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారి ప్రొసీడింగ్స్‌లో ప్రధాన అంశాలు ఈ పుస్తకంలో చాలా బాగా ప్రింట్ చేశారు.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డిః గౌరవసభ్యులు రఘువీరారెడ్డిగారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. సమాచార శాఖ ప్లాన్ బడ్జట్ 8 కోట్ల చిల్లర. రోజుకు ఒక కోటి రూపాయలని వీరు అంటున్నారు. అడ్వైర్‌టైజ్‌మెంట్‌లో 15 శాతం తినేస్తారని అంటున్నారు. అడ్వైర్‌టైజ్‌మెంట్ రెగ్యులర్‌గా ల్యాండ్ అక్విజిషన్‌కానీ, ఇతర డిపార్ట్‌మెంట్స్ అడ్వైర్‌టైజ్‌మెంట్స్ అన్నీ కూడా ఒక శాతం కూడా కమీషన్ ఉండదు. డైరెక్ట్‌గా పత్రికలవారికి మొత్తం అమౌంట్ చెల్లించబడుతుంది. ఇంకా ఏదయినా ప్రత్యేకించి అడ్వైర్‌టైజ్‌మెంట్ జన్మభూమి మొదలైన వాటికి ఇచ్చినప్పుడు యాడ్ ఏజెన్సీకి పోతుంది. వారికి అన్ని విషయాలు తెలుసు. వారు రోజుకు ఒక కోటి రూపాయలని ఎలా అంటారు. రు.8 కోట్ల చిల్లర ప్లాన్ బడ్జట్ ఉంటే బడ్జట్ సెషన్‌లో బడ్జట్‌లో ఎంత అలోకేట్ అయిందనేది తెలియని పరిస్థితిలో రఘువీరారెడ్డిగారు మాట్లాడడం చాలా దారుణం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః ప్రజలకు కళ్లు కప్పి మోసం చేసే విధానంలో వీరుబాగా నేర్చుకున్నారు. ఇది నా సొంత కవిత్వం కాదు. గతంలో ప్రభుత్వ ప్రచారం ఏదయినా జరిగితే ఐఅండ్ పిఆర్‌డిపార్ట్‌మెంట్ ద్వారా జరిగేది. కానీ ఇప్పుడు చూస్తే తెలుస్తుంది. మొన్ననే అనంతపురం జిల్లాలో ఎంతో గొప్పగా ప్యాకేజ్ ఇచ్చారు. దాదాపు లక్ష రూపాయలు ఖర్చు పెట్టి కలెక్టర్ అడ్వైర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. ఎక్కడి నుండి వచ్చింది. ఇది ఐ అండ్ పిఆర్ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చిందా? ఎక్కడపడితే అక్కడే పెడుతున్నారు. ఇలా జరుగుతోంది. ఇక్కడ చూస్తే ఈ పుస్తకం (చేతిలో పుస్తకం చూపిస్తూ) ఇదేదో అద్భుతమయిన స్వామి వివేకానంద స్పీచ్ మాదిరి 20.2.2002న అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారి ప్రసంగంలోని ముఖ్యాంశాలను ఎంతో ఖర్చుపెట్టి ఇక్కడిచ్చారు. ఈనాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇవి పంచుతున్నారంటే, ఇంతకన్నా దుర్వినియోగం ఇంకేమయినా ఉందా? ఈనాడు అడ్వైర్‌టైజ్‌మెంట్ ఏజెన్సీలన్నీ ఎవరివి? 15 శాతం వరకూ కమీషన్ వస్తుంది, అది వారికి సంబంధించిన వ్యక్తులకు కాదా, వారు అలా బుకాయించడం ఏమిటి? జి.వో. నెంః59లో రు.17 కోట్లు, జి.వో.నెంః118లో రు.14 కోట్లు అడిషనల్ అమౌంట్ కావాలని ఇలా దాదాపు 40 జి.వోలు అడిషనల్ అమౌంట్ ఫర్ పబ్లిసిటి కొరకు ఇచ్చినవి ఉన్నాయి. ఇలా చేయడం తప్పుఅని తమద్వారా వారికి తెలియచేస్తున్నాను...

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడాలి. ఇష్టం వచ్చినట్లు రెండు గంటలు మాట్లాడితే ఎలా? మీరు ఇంకా గంట సేపు చెబుతారా? మంత్రిగారూ ఇప్పుడు మీరు మాట్లాడండి...

( అంతరాయం )

డా.యం.వి. మైసూరారెడ్డిః రఘువీరారెడ్డిగారిని మాట్లాడవద్దు, రామకృష్ణుడుగారిని మాట్లాడమంటే, అది యదుకుల సమరం అవుతుంది. మీరు సమరం పెట్టినవారవుతారు.

( సభలో నవ్వులు )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః ఈ రాష్ట్రంలో అవినీతి గురించి మూడు రోజుల క్రితం లోకాయుక్త ఛైర్మన్, అవినీతి మంత్రులు, అవినీతిలో కూరుకుపోయిన యంయల్ఏల జాబితా గవర్నర్‌గారికి సమర్పించారు. అది టేబుల్ మీద పెట్టండని తమరిని అడుగుతున్నాను. మాకందరికి తెలపండి, మేమందరం తెలుసుకునే అవకాశం కల్పించండి. రెండు సంవత్సరాలు క్యాబినెట్‌లో పనిచేసిన శ్రీమతి శనక్కాయల అరుణ ఒక ప్రకటనఇచ్చారు. గుండె మీద చేయివేసుకుని చెప్పమనండి, మంత్రులు ఎవరు నీతిమంతులో, అందరూ అవినీతిపరులేనని అన్నారు. దానిని వీరెవరూ ఖండించలేదు. దానినిబట్టి ఏమర్ధమవుతుంది అధ్యక్షా? విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు ఈ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌వారి డిస్టలరీస్‌కి కిక్‌బ్యాక్స్‌కి ఎక్కువగా రు.200 కోట్లు ఇచ్చారనేది, అయితే దాని మీద ఎందుకు చర్యతీసుకోలేదు? ఈనాడు ప్రభుత్వ రంగ సంస్థల్లో అమ్ముతున్నారు. ప్రభుత్వం వ్యాపారం చేయరాదని విద్యాధరరావుగారు అంటున్నారు. ప్రభుత్వం వ్యాపారం చేయనపుడు ఈ బ్రాంది వ్యాపారం ఎందుకు చేస్తున్నారు? స్వలాభం కోసం చేస్తున్నారు. ఇది స్పష్టంగా అర్ధమవుతుంది.

పవర్ పర్చేజ్‌లో కాగ్ రిపోర్ట్ ప్రకారంగా అన్నారు. రు.200 కోట్లు అదనంగా ఇస్తున్నారని అన్నారు. ఆ కిక్‌బ్యాక్స్ ఎవరికి పోతున్నాయి. ఇండియా సిమెంట్స్‌కి సేల్స్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ రు.200 కోట్లు ఇవ్వడం తప్పు. అది ఎవరికి పోతుంది. ఈనాడు షుగర్ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్స్, డిస్టలరీస్, పోర్ట్‌ల్యాండ్స్ ఇవన్నీ విచ్చలవిడిగా అమ్ముతున్నారు. అమ్మేటప్పుడు నిబంధనలు ఒక రకంగా పెడుతున్నారు. దానిలోపల రాకుండా కొంత మందిని కర్‌టైల్ చేసి ఎవరయితే టెండర్ వేస్తారో చివరలో ఆ నిబంధనలను సడలించి వారికి కావలసిన వారికి ఇస్తున్నారు. చిత్తూరు డయిరీని రివైవ్ చేయడానికి ఎన్‌డిడిబి రు.16 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రు.8 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటే, ఎక్కువ హెరిటేజ్‌ని కాపాడాలని ఈనాడు దానిని రివైవ్ చేయడం లేదు. రు.24 కోట్లు తీసుకోవడానికి కూడా ముందుకు రావడం లేదు. అవినీతి అధికారులను ప్రధాన స్థానాల్లో పోస్టింగ్స్ ఇస్తున్నారు. వారి ద్వారా పనులు చేసుకుంటున్నారు. ఈనాడు నీతి వంతమయిన అధికారులను లూప్‌లైన్ పోస్టింగ్స్‌కి వేస్తున్నారు...

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మేడమ్ స్పీకర్ః ఆలెరెడి మీరు రెండు గంటల సమయాన్ని తీసుకున్నారు. నేను నా రూమ్ నుండి వాచ్ చేస్తున్నాను. మీకు క్లారిఫికేషన్స్ అవసరం లేదా? మినిస్టర్‌గారి జవాబుతో సరిపోతుందా? మీకు యాంపుల్ టైమ్ ఇవ్వడం జరిగింది. ఇక నేను మీకు సమయం ఇవ్వను.

( అంతరాయం )

రా.7.00

క్లారిఫికేషన్స్ అక్కర లేదా? కథలు చెప్పడానికి నేను ఎలవ్ చేయను. I have already given two hours time.

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి ః- అధ్యక్షా, ఇటీవల మైక్రో సాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ మన రాష్ట్రానికి వచ్చారు. నేను కంక్లూడ్‌చేస్తాను. ఆయన వచ్చినపుడు సంగా రెడ్డిలో ఒక సంతలో బాగా ఉన్న మేక పోతును చూసి ముచ్చటపడి పది రూపాయలు ఇచ్చి ........

మేడమ్ స్పీకర్ ః-వాటీజ్ దిస్.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు ః- అధ్యక్షా, ఈ రోజున ప్రవేశ పెట్టిన అప్రాప్రియేషన్ బిల్ మీద 9 మంది మాట్లాడడం జరిగింది. వేంకటేశ్వర రావు గారు, లక్ష్మణ్ గారు, ఒవైసీగారు, నోముల నరసింహయ్య గారు, దాడి వీర భద్ర రావు గారు, గుమ్మడి నరసయ్య గారు, రఘు వీరా రెడ్డి గారు, పుష్పలీల గారు మాట్లాడటం జరిగింది.

(సభ్యులు శ్రీ ఎన్. రఘువీరారెడ్డి నుంచి అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః- ఈ విధంగా చేయడం బాగా లేదు.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి ః- అధ్యక్షా, వారు ఒక మేకపోతును తీసుకు పోయారు. కొన్ని రోజులు స్నానపానాలు లేకుండా ఒక గదిలో పెట్టి బంధించారు. అలా అయ్యే సరికి అది ఎంత భయంకరమైన కంపు కొడుతూ ఉందంటే భరించలేనంత. అయినా వ్యాపారస్తుల దృక్పథం. ఈ కంపుతో ఉన్న మేకపోతులతో వ్యాపారం చేయాలనే వుంటుంది. అలాగే వ్యాపారం చేయాలనే ఆలోచన బిల్ గేట్స్‌కు వచ్చింది. అందువల్ల ఈ ప్రపంచంలో ఉన్నటువంటి .....

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు ః- అధ్యక్షా, ఈ రోజు ప్రవేశ పెట్టిన అప్రాప్రియేషన్ బిల్ మీద దాదాపు తొమ్మండుగురు సభ్యులు మాట్లాడారు. ఇంచుమించు అందరూ అన్ని పార్టీలకు సంబంధించిన లేడీస్ మాట్లాడటం జరిగింది.

అధ్యక్షా, ఫిబ్రవరి 15 వ తేదీ నుంచి ఇంతవరకూ కూడా మనం ఏదయితే అసెంబ్లీలోచర్చించామో అదే సబ్జెక్ట్‌మీద అదే ధోరణిలో అంతే టోన్ తో, అలవాటుతో రిపీట్ చేయడం జరిగింది. బహుశా రఘు వీరారెడ్డి గారు, రాజశేఖర్ రెడ్డి గారు మనకు కొన్ని లిమిటేషన్స్ ఉన్నప్పటికీ కూడా ఏదైతే క్వశ్చనవర్‌లో మాట్లాడారో, అదే రూల్ 74 లోమాట్లాడారు. రూల్ 304 లో మాట్లాడారు, అదే విధంగా డిబేట్, షార్ట్ డిస్కషన్స్ చేయడం జరిగింది. బడ్జెట్‌లో మాట్లాడింది అదే విధంగా గవర్నర్ అడ్రెస్ కింద మాట్లాడింది అన్నీ కూడా మళ్లీ ఒకసారి రఘు వీరా రెడ్డి గారు మిగతా సభ్యులందరూ చాలా వరకు అదే విషయాల మీద మాట్లాడారు. ఇప్పటి వరకు వాటి మీద రిప్లైలు, దానికి సంబంధించిన మంత్రులుచెప్పారు. అదే విధంగా నేను కూడా చాలా వరకు నా బడ్జెటు రిప్లైలో చాలా వరకు చెప్పడం జరిగింది. ఇంతకు ముందు బడ్జెటు రిప్లైలో చూసినట్లయితే రిసీట్స్‌మీద, ఎక్స్‌పెండిచర్ , బారోయింగ్స్, మన ఎకనమిక్ పాలసీ, లిట్రసీ, పాపులేషన్, ఇండస్ట్రియల్ సెక్టార్ గురించి , బడ్జెట్ రిఫార్మ్స్ అదే విధంగా మనకు వచ్చిన డిమాండ్స్ ఇరిగేషన్, పవర్,

షార్ట్ డిస్కషన్స్, అదే విధంగా డిమాండ్స్, అగ్రికల్చర్ , ప్రైవెటైజేషన్ , ఎంప్లాయ్‌మెంట్ ఇంచుమించు అన్ని మేజర్ ఇష్యూలు ఇప్పటికే ఈ శాసనసభలో వచ్చిన సందర్భాలలో వివిధ రూపాలలో డిస్కస్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగానే అన్నింటికి కూడా ప్రభుత్వం సూటబుల్ రిప్లైయ్‌లు ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులు అందరూ గమనించవలసిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా ఇంపార్టెంట్ ఇష్యూలను నేను బడ్జెట్‌లో చెప్పాను. మిగిలిన విషయాలను మళ్లీ ఒకసారి చెప్పడానికి ప్రయత్నం చేస్తాననిగౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనని చేస్తున్నాను.

మనం రిపీట్ చేయడం అంత సందర్భం కాదు. మనకు ఉండే రూల్స్‌లో ఏ విషయాల మీద ఏమి మాట్లాడాము అన్నది చాలా స్పెసిఫిక్ గా చెప్పడం జరిగింది. రూల్ 137లో మేజర్ పాలసీల మీద ఉంది. అందుచేత ఈ రోజు అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేయవలసిందిగా గౌరవ శాసన సభ్యుల ముందు పెట్టడం జరిగింది. అందుచేత ఏ విధమైన అడ్డంకులు లేకుండా ఏ విధమైన ఆలోచన లేకుండా అన్ని పార్టీల వారు పాస్ చేస్తారని అనుకుంటున్నాను. ఆ విధంగా పాస్ చేయాలని కోరుతున్నాను.

రఘు వీరా రెడ్డి గారూ మీరు చూడాలి . దాదాపు 29 రోజులు కూడా కథలతో , కేకలతో , కయ్యాలతో శాసన సభా సమావేశాలు మనం ముగిస్తున్నాము. ఇదే విధంగా చేయడం మంచి సంప్రదాయం కాదు. వీటిని గురించి నేను చెబుతాను. ఏ విధంగా ఎవరు, ఏ పార్టీ ఎంత చేసింది , ఉంది అన్నది చివరలో చెబుతాను. అందుచేత ఈ రోజు బడ్జెటు ప్రవేశపెట్టడం , ఆ బడ్జెటుకు సంబంధించి అప్రాప్రియేషన్ బిల్ ఈ రోజు ప్రవేశపెట్టడం జరిగింది. దాని మీద తొమ్మిది మంది మాట్లాడటం జరిగింది. మాట్లాడిన వారు అన్ని పార్టీలకు సంబంధించిన ప్రధానమైన వ్యక్తులు మాట్లాడారు.
రా .7.10

దాని మీద 9 మంది సభ్యులు ఆయా పార్టీలకు సంబంధించిన ప్రధానమైనటువంటి వ్యక్తులు మాట్లాడారు. ఇంతకుముందే నేను బడ్జెటు మీద రిప్లయిలో అన్నీ విషయాలు చాల విపులంగా చెప్పడం జరిగింది. 198384 నుంచి 198990 వరకు ఎకానిమి గ్రోత్ 6.1 శాతం వుంటే, 199091 నుంచి 199495 వరకు 5.03 ఉన్నటువంటి గ్రోత్ రేటు 199596 నుంచి 200001 5.68 పెరిగింది. ఆ విధంగానే 200001 6.57 మన జిఎస్‌డిపి గ్రోత్ రేటు పెరగడం జరిగింది. ఈరెండింటిని కూడా పాత ఎకనమిక్ గ్రోత్ దృష్టిలో పెట్టుకొని గ్రోత్ ఓరియంటెడ్ బడ్జెటు ప్రవేశపెట్టడం జరిగింది. ఎక్కువగా దీంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కి , ప్లాన్ ఎక్స్‌పెండించర్‌కి ప్రాధాన్యత ఇస్తూ మిగతా నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండించర్‌ని, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ని వీలైనంతవరకు కర్టైల్ చేస్తూ బడ్జెటు ప్రెపరేషన్ చేశాము. ఆ విధంగానే గ్రోత్ ఓరియంటెడ్ బడ్జెటుగా దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నాడు బడ్జెటును పాస్ చేస్తావున్నాము, అప్రాప్రియేషన్ బిల్లును అసెంబ్లీ పాస్ చేస్తావుంది. ఫైనాన్షియల్ డిసిప్లయిన్ కొంతవరకు మెయిన్‌టైన్ చేసినప్పటికి, ఎక్స్‌పెండించర్‌లో సరైనటువంటి విధానాన్ని పాటించకపోవడంవల్ల కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం . కొన్ని కొన్ని రంగాలలో ఎక్సస్ ఎక్స్‌పెండిచర్ అవడం కొన్నికొన్ని రంగాలలో ఎక్స్‌పెండించర్ కాకపోవడం కొన్ని విధానాలు పాటించకపోవడంవల్ల కొన్ని ఇబ్బందులు రావడం జరిగింది. ప్రదానంగా ఇప్పుడు మనం చూసినట్లయితే ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన చర్యలు తీసుకొని జిరో బేస్డ్ బడ్జెటు తరువాత ఎక్స్‌పెండిచర్ అంతటిని కూడా రెగ్యులరైజ్ చేయాలి, ఖర్చు పెడుతున్నటువంటి ప్రతిపైసాకి కూడా రిటర్న్ రావలసినటువంటి అవసరం వుంది ఉద్దేశ్యంతోటే ఒక విధానాన్ని అవలంబించిన తరువాత మూడవ బడ్జెటు ప్రవేశ పెట్టడం జరిగింది. గతంలో ఉన్నటువంటి దానిని రెక్టిఫై చేసుకోవలసిన బాధ్యత వుంది. ఆ విధంగా ఈ నాడు కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ నాడు ఫిసికల్ డిసిప్లయిన్ చాలా ముఖ్యం . దాదాపు 40 వేల కోట్ల రూపాయలు దగ్గర, దగ్గర రాష్ట్ర ప్రభుత్వం నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండించర్, ప్లాన్ ఎక్స్‌పెండించర్ కాని ఖర్చు పెట్టడానికి శాసన సభ శాంక్షన్ను ఇస్తూవుంది. ఇది ఖర్చు పెట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది ఖర్చు పెట్టే విధానంలో

మనం శాంక్షన్సు ఇస్తున్నాము. దాంట్లో శాలరీస్, పెన్షన్సు, అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండించర్ పోగా మిగతావి ఖర్చు పెట్టే దాంట్లో ఎఫెక్టువిగా పెట్టే ప్రతి పైసా రిటర్న రావాలి అనేటటువంటి ఆలోచనతోటి ప్రభుత్వం ఒక విధానాన్ని అవలంబించి దానిని ఈ నాడు ఒక కార్యరూపం దాలుస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతకు ముందు ఉన్న దుబారా ఖర్చు కొంత కర్టైల్ చేసి దానిని ప్రాపర్ ఎక్స్‌పెండించర్ చేయడంవల్లే గత 5,6 సంవత్సరాలలో మనం ఖర్చు పెట్టే దానికి రిజల్ట్సు వస్తున్నాయి. ఈ నాడు లిట్రసీ రేటు పెరగడం, పాపులేషన్ గ్రోత్‌రేటు తగ్గడం, పావర్టీ తగ్గడం అన్నీ రిజల్ట్సుకూడా మన కళ్లారా కనబడుతున్నాయి, దీంట్లో ఎవరు కూడా కాదనలేరు. మనం ఏ రిపోర్టు తీసుకొన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం సాధించినవి అన్నీ కూడా కళ్లకు కనపడేటట్లుగా రిజల్ట్సు కనిపిస్తున్నాయి. ఎక్స్‌పెండించర్ డిసిప్లయిన్ ఇంకా బాగా చేయాలని ప్రభుత్వం చేస్తునటువంటి కృషే అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఆ విధంగా 24 ఇంజన్సును ఐడింటిఫై చేశాము. ఈ 24 ఇంజన్సు కూడా ఇంచుమించు అగ్రికల్చర్ సెక్టారు, ఇండస్ట్రియల్ సెక్టారు, సర్వీస్ సెక్టారు ప్రధానమైన డిపార్టుమెంట్సును ఐడింటిఫై చేసి , వాటికి బాగా వెయిటేజ్ ఇచ్చి ఎక్స్‌పెండించర్ రూపంలోకాని , ప్రాధాన్యత ఇవ్వడంలో కాని చేసిన దానివల్ల మనకి గ్రోత్ అనుకున్న మేరకు పెంచుకోవాలనే ఉద్దేశ్యంతోటి ఈ 24 ఇంజన్సు ను ఐడింటిఫైచేసి వాటి మీద ఎక్స్‌పెండించర్ కాకుండా ప్రత్యేకమైన దృష్టిని మనం పెట్టుకున్నట్లయితే ఇప్పటికే మన జిఎస్‌డిపి 75 శాతం వరకు కూడా మనకు కంట్రిబ్యూషన్ వస్తుంది. అందుచేత దీనిని ప్రత్యేకంగా ప్రాధాన్యత తీసుకోవడం జరిగింది. ఇదే కాకుండా అగ్రికల్చర్ , ఇండిస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లలో ఈ నాడు ఉన్నటువంటి విషయాన్ని మనం మార్చుకోవలసిన అవసరం వుంది. ఈ విధంగా ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరంవుందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మనం ప్రిడామినెంటుగా అగ్రికల్చర్ సెక్టార్‌లో దేశం ముఖ్యంగా రాష్ట్రం ఆధారపడి వుంది. అగ్రికల్చర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతోటే ఒకసారి ఎనలైజ్ చేయడం జరిగింది. మొదట నుంచి ప్రయిమరీ సెక్టార్ మనం 1960-61 మొత్తం జిఎస్‌డిపి కంట్రిబ్యూషన్ చూసినట్లయితే ప్రయిమరీ సెక్టార్ 59.4 శాతం కంట్రిబ్యూషన్ ఉంటుంది. అదేవిధంగా 1970-71 వచ్చేసరికి 55.07 శాతం , 1980-81 వచ్చేసరికి 46.62 శాతం, 2000-01, 32.05 శాతం ప్రతి డికేడ్‌కి కూడా ఈయొక్క ప్రయిమరీ సెక్టార్ కంట్రిబ్యూషన్ జిఎస్‌డిపి తక్కువ వస్తుంది. అగ్రికల్చర్ ప్రొడక్షన్ పెరుగుతూవుంది. అగ్రికల్చర్ ఇన్‌కం పెరుగుతునప్పటికి మొత్తం జిఎస్‌డిపి కంట్రిబ్యూషన్ ప్రయిమరీ సెక్టార్ మొదటి స్థానంలో ఉంటుంది. ఈ నాడు సెకండ్ ప్లేస్‌కు రావడం జరిగింది. ఈనాడు ప్రపంచ, దేశ, రాష్ట్ర వ్యాప్తంగా సర్వీస్ సెక్టారుకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. సెకండరీ సెక్టార్లో ఇండస్ట్రీస్ ప్రయివేటు సెక్టార్ ఎక్కువ డెవలప్ అవుతుంది. పబ్లిక్ సెక్టారు కొంతవరకు ఉన్నప్పటికి ప్రయివేటు సెక్టార్ రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాప్తంగా ఈ నాడు ప్రయివేటు రంగంలోనే ఇండస్ట్రీస్ డెవలప్ చేసుకోవాలని ఒక పాలసీగా ఎడాప్టు చేయడం ఆ విధంగా నడుస్తుంది. ఆ విధంగా ఇండస్ట్రీస్ ఒక సెకండరీ సెక్టార్ చూస్తే 11.41 శాతం 1960-61లో వుంటే , 14.02 శాతం 1970-71లో వచ్చింది. 16.61 శాతం 1980-81లో వచ్చింది.,22.31 శాతం 1990-91లో వచ్చింది, 20.93 శాతం2000-01లో రావడం జరిగింది. తెరిసెరి సెక్టార్, సర్వీస్ సెక్టార్, అందరు కూడా అన్నీ ప్రభుత్వాలు కాని విధానాలు కాని ఈ నాడు తెరిసెరి సెక్టార్, సర్వీస్ సెక్టారు, ఇంప్రూవ్ చేసుకోవాలనేటటువంటి ఆలోచన అందరికి ఉంది. ఈ సర్వీస్ సెక్టార్ బాగా ఇంప్రూవ్ అయితే ఎకానిమి పరిధి బాగా పెరుగుతుంది, వెస్టరన్ ఫిలాసిఫిలో ఒక భాగం .
రా.7.20

ఈ టెరిషెరి సెక్టార్ కంట్రిబ్యూషన్ టు జిఎస్‌డిపి ఒకసారి చూసినట్లయితే 1960-61లో 29.18 శాతం, 1970-71లో 30.92 శాతం, 80-81లో 36.77 శాతం, 90-91లో 43.11 శాతం, 2000-01లో 47.02 శాతం ఉంది. ఆవిధంగా భారతదేశంలో ఇంచుమించు 50 శాతం వరకు సర్వీస్ సెక్టార్ కంట్రబ్యూషన్ టు జిఎస్‌డిపిఉంది. అదేవిధంగా ఒక్క చైనా మరియు మలేషియాలలో మాత్రమే ఇండస్ట్రియల్ సెక్టార్ ఫస్ట్ ప్లేస్‌లో ఉంది తప్ప మిగతా చోట్ల ఈ సర్వీస్ సెక్టారే ఫస్ట్ ప్లేస్‌లో ఉంది. ఈవిధంగా ఎకనామిక్ సినారియో, డెవలప్‌మెంట్ ఫినామినాలను దృష్టిలో పెట్టుకొని ఒకవైపు ఇండస్ట్రీ సెక్టార్‌ను ప్రయివేట్ రంగంలో అభివృద్ధి చేయాలని దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మాత్రం ప్రభుత్వం సమకూర్చాలన్న ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతుందని తెలియజేస్తున్నాను. ఈవిధంగా సర్వీస్ సెక్టార్‌లో రెండు ప్రధానమైన రంగాలైనటువంటి టూరిజమ్

మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలను గుర్తించడం జరిగింది. ఒకప్పుడు ఈ రెండు సర్వీస్ సెక్టార్లను ప్రభుత్వం పట్టించుకోలేకపోయింది. అయి తే ప్రస్తుత పరిస్థితుల్లో వీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన మన ముఖ్యమంత్రి గారు ఈ సర్వీస్ సెక్టార్‌కు ప్రయారిటీ ఇచ్చి దానిలో ఈనాడు వరల్డ్‌వైడ్‌గాప్రధానమైన రంగాలైనటువంటి టూరిజమ్ మరియు ఐ.టి. రంగాలను పూర్తి ప్రధాన్యత ఇచ్చి మన రాష్ట్రంలో అభివృద్ధి చేయాలని కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అడ్వాన్స్‌డ్ కంట్రీలు ఈనాడు ఏ రంగాలకైతే ప్రధాన్యతనిస్తున్నాయో ఏ విధానాలనైతే అవలంబిస్తున్నాయో వాటిని మన దేశం కూడా అడాప్ట్ చేసుకోవడం జరుగుతున్నది. ఆ విధానాలను మన దేశంలో మొట్టమొదటగా మన రాష్ట్రం అడాప్ట్ చేసుకొని ముందుకుపోతున్నది. కాబట్టి మన ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ ఒకటే చెబుతుంటారు. ఎక్కడైతే న్యూ సిస్టమ్స్ అడాప్ట్ అవుతున్నాయో, ఎక్కడైతే బెస్ట్ సిస్టమ్స్ ఉన్నాయో, ఎక్కడైతే న్యూ టెక్నాలజీలు వస్తున్నాయో అవన్నీ మనమే ముందుగా అడాప్ట్ చేసుకుని ముందుకు వెళ్లవలసిన అవసరముంటుందని చెబుతుంటారు. ఆ విధంగానే మనం ముందుకెళుతున్నామని కూడా గౌరససభ్యులకు తెలియజేస్తున్నాను. అందుకోసమే సర్వీసు సెక్టారులోని ప్రధాన రంగాలైన టూరిజం మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలను మనం అంతగా పట్టించుకోకపోవడం వల్ల 1996 వరకు మనం అవలంబించిన విధానాల వల్ల న్యూ ఇన్వెస్ట్‌మెంట్సు రాలేదు. ఈనాడు ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మన విధానాలను, పాలసీలను మార్చుకుని ముందుకెళుతున్నాం కాబట్టి ఈ టూరిజం మరియు ఇన్ఫర్మే షన్ టెక్నాలజీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందువల్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా వస్తున్నాయి. ఈనాడు టూరిజంకు సంబంధించి మనం టూరిజం స్పాట్స్‌ను, ఆ పొటెన్షియాలిటీని ఐడెంటిఫై చేసి, ఆ ప్రాజెక్టులలో పెట్టుబడులను రాబట్టడానికి చాలా కంపెనీలు, చాలా మంది ప్రైవేటు కేపటలిస్టులు కూడా ముందుకు వస్తున్నారు. ఆవిధంగా చూసినట్లయితే ఇప్పటివరకు దాదాపు రూ. 900 కోట్ల పైచిలుకు ప్రపోజల్స్ ప్రైవేటు సెక్టారులో టూరిజం రంగానికి రావడం జరిగింది. అదే విధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చూసినట్లయితే మనం బిగినింగ్‌లో అంటే 1990-91 నుండి 96-97 వరకు నిర్లక్ష్యం చేశాం . అప్పటి న్యూ సిస్టమ్స్‌ను ఎడాప్ట్ చేసుకోలేకపోయాం . అయినప్పటికీ ఆ తర్వాత మనం ఆ రంగంలో ప్రవేశించిన తర్వాత ఇమ్మీడియేట్‌గా గ్రోత్ చూసినట్లయితే అబ్‌నార్మల్ గ్రోత్ రావడానికి కారణం మన ముఖ్యమంత్రిగారు చేసిన కృషిని ప్రధాన కారణమని చెప్పవచ్చును. ఈనాడు దగ్గర దగ్గర రూ. 3వేల కోట్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో వచ్చింది. అదేవిధంగా ఇండస్ట్రీ సెక్టారు చూసినట్లయితే దాదాపు కొన్ని వందల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి . దీనికంతా ప్రధాన కారణం జస్ట్ మనం చేసిన మోటివేషన్ మరియు కృషి. అందువల్ల కోట్ల రూపాయలు ప్రైవేటు కేపిటల్ మన రాష్ట్రంలో రావడానికి కారణం ప్రధానంగా మన ముఖ్యమంత్రిగారి చొరవే అని తెలియజేస్తున్నాను. ఒకవైపు ప్రభుత్వం తన ఎమౌంట్సును ఎఫెక్టివ్‌గా ఖర్చు పెట్టడం, మరొక వైపు ప్రైవేటు కేపిటల్‌ను మన రాష్ట్రంలో ఎక్కువగా ఇన్వెస్ట్ చేయించడానికి అవసరమైన క్లైమేట్‌ను తయారు చేయడం, అదే విధంగా న్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రవైడ్ చేయడం మన ప్రధాన బాధ్యతలుగా పెట్టుకుని ముందుకు వెళ్లడం జరుగుతోంది. ఈనాడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టూరిజం, ఇండస్ట్రీ, బిజినెస్ గాని ఇవన్నీ మన రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్నాయంటే వాటికి అనువైన వాతావరణాన్ని క్రియేట్ చేయడానికి, అదేవిధంగా ఇన్వెస్టుమెంట్లను రాబట్టడానికి మోటివేషన్ చేయడమనేది ప్రభుత్వం ప్రధాన పాలసీలుగా పెట్టుకోవడం జరిగింది. అంతేగాని బిజినెస్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను. ఆ విధంగా మనకు ప్రైవేటు రంగానికి సంబంధిచి మల్టీ కంపెనీలున్నాయి. మన దేశంలో పెద్దపెద్ద కంపెనీలున్నాయి. ఇతర దేశాల నుంచి వచ్చి ఇన్వెస్ట్ చేసే కంపెనీలు కూడా వున్నాయి. వీరందరికీ కూడా మన యొక్క ఎవెన్యూస్‌ను తెలియజేసి వారిని మోటివేట్ చేయడం, వారికి కావలసిన ఇన్‌ప్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడం, ఇవన్నీ చేసుకుంటూ ప్రైవేటు పెట్టుబడిదారులను మన రాష్ట్రానికి రప్పించడం జరుగుతున్నది. కొంతమంది మిత్రులు అన్నారు. ముఖ్యమంత్రిగారు ఫారెన్ టూర్ వెళ్లారు, దాని కోసం రూ. 3లక్షల పై చిలుకు ట్రావెలింగ్ సప్లిమెంటరీ గ్రాంటు తీసుకున్నారన్నారు. ఇవన్నీ చెప్పేముందు ఒకప్పుడు మన ప్రభుత్వం ఎక్కడ వుందో,ఏ స్థాయిలో వుందో తెలియదు. కాని ఈరోజున ముఖ్యమంత్రిగారు చేసిన కృషి వల్ల ప్రైవేటు ఇన్వెస్టర్లు రావడం జరుగుతున్నది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి రూ. 3వేల కోట్లు ఏవిధంగా వచ్చింది? అదే విధంగా టూరిజం రంగంలో ఇంచుమించు రూ. 900 కోట్లు ఏవిధంగా వచ్చింది? ఇవన్నీ ఆలోచించుకోవలసిన అవసరం వున్నది.

రా.7.30

ఇండస్ట్రియల్ సెక్టారుకు సంబంధించి భారతదేశం నుండి మరియు ఇతర దేశాల నుండి కూడా మనకు ఇన్వెస్ట్‌మెంట్లు రావడం జరిగింది. ఆవిధంగా ఒకప్పుడు మనం ఇండస్ట్రీ సెక్టారులు 20 వ స్థానంలో వుండే వాళ్లం ఈనాడు మొదటి స్థానానికి వచ్చామంటే దానికి కారణం మన ముఖ్యమంత్రిగారి కృషేనని గుమనించాలని కోరుతున్నాను. మన దగ్గర వున్న ఎవెన్యూస్ గురించి, పొటెన్షియాలిటీ గురించి ఎదుటివారికి చెప్పవలసిన అవసరం వుంది. మీరు కూడా పరిపాలన చేశారు. అప్పుడు ఎలా వుందంటే, కప్ప – నుయ్యి లాగా బయటకు దాటి పోలేదు. మూడు ల క్షలు ఖర్చు చేశారా, నాలుగు ఖర్చు చేశారా అన్నది కాదు ప్రశ్న . మా దగ్గర ఫలానా ఎవెన్యూస్ వున్నాయి, మీరు వచ్చి ఇన్వెస్ట్ చేయండి, మేము ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేస్తాం, మీరు ఇన్వెస్ట్ చేస్తే మా రాష్ట్రం బాగు పడుతుంది, మా ప్రజలు బాగు పడతారు, ఇక్కడ వున్న పేదరికం పోతుంది. మీరు ఇన్వెస్ట్ చేస్తే మీకు కావలసినవన్నీ సమకూరుస్తామని చెప్పగలిగే ముఖ్యమంత్రి మన చంద్రబాబునాయుడు గారని తెలియజేస్తున్నాను. అదే విధంగా మనం తయారు చేసుకున్న విజన్–2020 డాక్యుమెంటుకు అనుగుణంగానే మన పాలసీలున్నాయి. దానికి అనుగుణంగా బడ్జెటు ప్రిపరేషన్ అయింది. దానికి అనుగుణంగా బడ్జెటు ఎల్లోకేషన్స్ వున్నాయి. ఈరోజు మనం అప్రోప్రియేషన్ బిల్లును పాస్ చేస్తున్నాం . ఆరోజున శాసనసభలో బడ్జెటును ప్రవేశపెట్టక ముందు మన ముఖ్యమంత్రిగారు అందరు మినిస్టర్లతోనూ, అన్ని డిపార్టుమెంట్ల అధిపతులతోనూ ఒక మీటింగు పెట్టారు. ఆ మీటింగులో అన్ని డిపార్టుమెంట్లకు సంబంధించిన స్టేట్ యాక్షన్ ప్లాన్లను, డిస్ట్రిక్ట్ యాక్షన్ ప్లాన్లను తయారుచేసి మార్చి 31 నాటికి రెడీగా వుంచమని చెప్పడం జరిగింది. ఆవిధమైన యాక్షన్ ప్లాన్స్ తయారు చేసిన వెంటనే ఈరోజు ఈ బిల్లు పాస్ అయిన తదుపరి ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఆయా డిపార్టుమెంట్లకు సంబంధించి ఫస్ట్ క్వార్టర్, సెకండ్‌క్వార్టర్ బడ్జెటు రిలీజ్ చేయడం జరుగుతుంది. గత సంవత్సరం మొదటి రెండు క్వార్టర్లకు సంబంధించిన బి.ఆర్.ఓ రిలీజ్ చేయడానికి ఏప్రిల్ 15 వ తేదీ వరకు డిలే అయింది. అప్పుడు ఆవిధంగా డిలే కావడానికి కారణం మేము కాకపోయినప్పటికీ డిపార్టుమెంట్ల ఇంటర్నల్ డిస్ట్రిబ్యూషన్ సమస్య వల్ల డిలే అయింది. కాని ఈసారి అలా కాకుండా ఏప్రిల్ 1 నాటికి సంబంధిత డిపార్టుమెంట్ల వారు రిలీజెస్‌ను తీసుకుంటారు. అదే గాకుండా డిపార్టుమెంట్లకు డబ్బు తీసుకునే స్వేచ్ఛ పూర్తిగా వారికే ఇవ్వడం జరిగింది. ఆయా డిపార్టుమెంట్లలో వున్న ప్రయారిటీలను అనుసరించి వారినే ఫైనలైజ్ చేసుకోమన్నాము. దానికి గాను మన దగ్గర వున్న డబ్బునే రిలీజ్ చేయడం జరుగుతుంది.. అంతేగాని కొందరు సభ్యులన్నట్లు కేవలం రూ. 40వేల కోట్లు మాత్రమే ఇస్తున్నారు, ఇంకా చాలా ఇవ్వాలి, దాదాపు వెయ్యికోట్లు ఇరిగేషన్‌కే అవుతుందన్నారు. అందువల్ల మన దగ్గర వున్న డబ్బునే ఇవ్వడం జరుగుతోంది. ఇప్పటికే హెవీగా బారోయింగ్స్ చేశాం . ఇంకా ఎక్కువ చేసే ఆలోచన లేదు. అందువల్ల వున్న డబ్బునే సక్రమంగా ఖర్చు చేయాలనే డిస్ట్రిక్ట్ యాక్షన్ ప్లాన్స్, స్టేట్ యాక్షన్ ప్లాన్స్‌గాని తయారుచేసి వాటి ద్వారా సక్రమంగా ఖర్చు చేసి, సరైన ఫలితాలు తీసుకరావడానికిగాను చర్యలు తీసుకుంటున్నాం . కాస్ట్ ఎఫెక్టివ్‌తో కార్యక్రమాలు చేయాలని ఆలోచిస్తున్నాం . ఫస్ట్, సెకండ్ క్వార్టర్లు రిలీజ్ చేసిన తర్వాత ప్రతి నెలా మంత్రుల స్థాయిలో రెవ్యూ చేస్తారు. తదుపరి ముఖ్యమంత్రిగారు కూడా రెవ్యూ చేస్తారు. అందుకే డిపార్టుమెంట్లు తాము చేయవలసిన ఖర్చు గురించి కార్యక్రమాల గురించి ఇండికేటర్స్‌ను ఫిక్స్ చేయడం జరిగింది. ఈనాడు జిఎస్‌డిపి కి మీ కంట్రిబ్యూషన్ ఇంత , రేపు ఎంత చేస్తారు, మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే మీరు ఏ పొజిషన్‌లో వున్నారు, ఇలాంటి విధానాలను పాటించడం వల్ల మనకు మంచి ఫలితాలు వస్తున్నాయి. కాబట్టి దీన్ని అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఈనాడు ఊరకే డబ్బు ఇచ్చి ఖర్చు చేయమని చెప్పే పరిస్థితి లేదు. మినిట్ టు మినిట్ ఏవిధంగా ఖర్చు జరుగుతుంది, దాని వల్ల ఏవిధమైన రిటర్న్స్ వస్తున్నాయి, జిఎస్‌డిపి కంట్రిబ్యూషన్ ఎంత పెరిగింది, పర్ కేపిటా ఇన్‌కమ్ ఎంత పెరిగింది ఇలాంటి వన్నీ సూచించడానికి పేరామీటర్స్ తయారు చేయడం జరిగింది. వీటన్నింటినీ ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటూ, మన పొజిషన్ ఎక్కడ వున్నదనే విధంగా ఆలోచన చేసే విధానంతో మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దాదాపు నాలుగు వందల గంటల పైన ఈ ఇండికేటర్స్ తయారుచేయడానికి తీసుకున్నారంటే మీరు అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆవిధంగా సిస్టమేటిక్‌గా అన్ని విధానాలను స్ట్రీములైన్ చేసుకుంటూ ముందుకు పోతున్నాం . అదే విధంగా ప్రతి దానికి ఎకౌంటబిలిటీ

వుండాలనే విధానాన్ని కూడా పాటిస్తున్నాం . మనం పెట్టే ఖర్చు వృధా కాకుండా డ్రాయింగ్ ఆఫీసర్స్‌ను వాచ్ చేస్తున్నాం . ఫిస్కల్ డిసిప్లిన్ మరియు ఫైనాన్షియల్ డిసిప్లిన్‌ను పాటిస్తూ విచ్చలవిడిగా ఖర్చు పెట్టకుండా మన రిసోర్సెస్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, దాని వల్ల రిటర్న్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం డ్రాయింగ్ ఆఫీసర్స్‌ను బాధ్యులను చేయడం జరిగింది. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ కలెక్టర్లను, అదే విధంగా సమాంతరంగా డౌన్ ది లైన్ ఆఫీసర్స్‌ను ఎకౌంటబుల్ చేస్తున్నాం . వారు చేస్తున్న ఖర్చులకు ఎకౌంటబిలిటీ వుండాలని ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. అదే విధంగా మరొక వైపు ఖర్చు పెట్టడం మాత్రమే కాకుండా ఇంకొక వైపు ఆడిట్‌ను కూడా ప్రధానంగా తీసుకోవడం జరుగుతున్నది. ఇప్పుడు కూడా కొంతమంది సభ్యులు మున్సిపాలటీల ఎకౌంట్స్ గురించి, ఎలోకేషన్స్, వాటి ఆర్థిక పరిస్థితి గురించి డిస్కస్ చేశారు. మేము మొదటి నుంచీ మున్సిపాలిటీలకు, లోకల్ బాడీలకు సంబంధించిన ఆడిట్‌కు ప్రాధాన్యతను ఇస్తున్నాం . ఎ.జి. ఆడిట్‌కు సంబంధించి ఎటువంటి ఇబ్బంది వుండదు. అది రొటీన్‌గా జరుగుతూ వుంటుంది. వారి ఆడిట్ రిపోర్టులపైన శాసనసభకు సంబంధించిన పిఏసి, పియుసి కమిటీలు కూడా రెవ్యూ చేస్తుంటాయి. కాని సమస్యల్లా ఈ లోకల్ ఫండ్ ఆడిట్‌కు సంబంధించినదే. దీనికి సంబంధించి దాదాపు రూ. 5వేల కోట్లు ఖర్చు జరుగుతూ వుంటుంది. కాని వాటికి సంబంధించిన ఆడిట్‌ను మాత్రం ఎప్పటికప్పుడు పెండింగు పడిపోతూ వుంటుంది. మేము అధికారంలోకి వచ్చినపుడు ఆడిట్ సిస్టం చాలా అధ్వాన్నంగా వుండేది. దాన్ని స్ట్రీమ్‌లైన్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా కొన్ని రూల్స్ తీసుకరావడం జరిగింది . ఆవిధంగా సర్‌ఛార్జ్ పవర్ కూడా వారికి ఇవ్వడం జరుగుతుంది. అవసరమైతే చట్టాన్ని కూడా అమెండ్ చేసి రేపు రాబోయే శాసనసభలో చట్టం తీసుకరావడం జరుగుతుంది. మేము లోకల్ బాడీస్‌కు సంబంధించిన జిల్లా పరిషత్‌లు, మండల్ పరిషత్‌లు, గ్రామ పంచాయితీలు మొదలైన వాటి ఆడిట్ ఎరియర్స్‌ను కంప్లీట్ చేయించడం జరిగింది. ఒక్క మున్సిపాలిటీలు, కార్పోరేషన్స్ మాత్రం కంప్లీట్ చేయలేకపోయాం . వాటికి సంబంధించి కరెంట్ ఆడిట్ మాత్రమే కంప్లీట్ అయింది. అందుచేత ఈ ఆడిట్ ఎరియర్స్ కంప్లీట్ చేయడానికి అవసరమైతే చార్టర్డ్ ఎకౌంటెంట్లను నియమించుకుని కంప్లీట్ చేయమన్నాం . ఈ మున్సిపాలటీలకు సంబంధించి కొన్ని చోట్ల ఎకౌంట్స్ ఇవ్వడానికి సమస్యలున్నాయి. వారు ఎకౌంట్సు సబ్‌మిట్ చేయవలసిన అవసరం వున్నది. ఒకవైపు ప్రభుత్వ వైపు నుంచి చేస్తున్న రిలీజెస్‌కు సంబంధించి వారు ఖర్చు చేస్తున్న ఎకౌంట్సును చూపించలేని పరిస్థితి వుంది. అందువల్ల వారికి ఇవ్వవలసిన ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఎప్పటికపుడు అందాలంటే ఎకౌంట్స్ అన్నీ సబ్‌మిట్ చేయాలని చెప్పాం . దాని కోసం ఆడిట్ ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం . అందుకోసం ప్రిఆడిట్ ను ఇంట్రోడ్యూస్ చేశాం . ప్రీ ఆడిట్ అంటే కరెంట్ ఆడిట్‌కు మాత్రమే వరిస్తుంది. ఈ ప్రీ ఆడిట్ వల్ల వారికి సంబంధించిన ఎకౌంట్సును అప్ టు డేట్ చేసుకోవలసి వస్తుంది. ఈనాడు ప్రభుత్వం ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంటు ఒకవైపు, కమ్యూనిటీ పార్టిసిపేషన్ ఇంకొక వైపు అనుసరించడం జరుగుతున్నది. ఈవిధంగా కమ్యూనిటీ పార్టిసిపేషన్ ఒకసారి చూసినట్లయితే, జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్, ఫుడ్ ఫర్ వర్క్ మొదలైన కార్యక్రమాలను డీసెంట్రలైజ్డ్ ప్లాన్ పద్ధతిలో టోటల్‌గా కమ్యూనిటీ షేర్ కూడా వుండాలని చేపట్టడం జరుగుతున్నది. అందువల్లనే ఒకటవ జన్మభూమి నుండి పదిహేనవ జన్మభూమి వరకు దాదాపు రూ. 1662కోట్లు ఖర్చు చేయడం జరిగింది. దానిలో పబ్లిక్ షేర్‌కూడా వుంది. కాబట్టి పబ్లిక్ షేర్‌ను ఈజీగా తీసేయడానికి వీలు లేదు. అదే విధంగా ప్రైవేటు పార్టిసిపేషన్‌తో మరియు కమ్యూనిటీ పార్టిసిపేషన్‌తో కూడా మనం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. దాని వల్ల ఒక వర్క్ జరిగే చోట పది పనులు జరగడం మనం చూస్తున్నాం . అందుకే ఈనాడు ప్రతి గ్రామంలో కూడా సిమెంటు రోడ్లు కనబడుతున్నాయి. ఈవిధంగా కాంబినేషన్ ఏవిధంగా వుందో గౌరవ సభ్యులుల ఆలోచించవలసిన అవసరం వుంది. అదే విధంగా ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంటులో కూడా ఏవిధంగా ఖర్చు పెట్టారనే అంశానికి సంబంధించి కూడా సకల చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈనాడు ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంటు క్రింద ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో గాని, టూరిజంలోగాని, హైయర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్, మెడికల్ ఎడ్యుకేషన్ ఇలాంటి వాటిలో వందల కోట్ల రూపాయలు తీసుకరావడం జరిగింది. ఈనాడు మెడికల్ కాలేజీలకు గాని, ఇంజినీరింగ్ కాలేజీలకు గాని ప్రభుత్వం పైసా ఖర్చు పెట్టే అవసరం లేకుండా మనం ఇన్వెస్ట్‌మెంటు లేకుండానె క్వాలిటీ ఎడ్యుకేషన్, నాలెడ్జ్ సొసైటీ మన రాష్ట్రంలో తయారు అవుతున్నాయి.

అదే విధంగా కొంతమంది యూజర్ ఛార్జెస్ గురించి ప్రస్తావించారు. It is the Policy of the Government. ఈ యూజర్ ఛార్జెస్‌ను ఒక యూనిట్ పరిధికి లోబడి వసూలు చేయడం జరుగుతున్నది. దాని వల్ల గవర్నమెంటుకు వచ్చే ఆదాయం ఏమీ ఉండదు. ఆసుపత్రులకు సంబంధించి వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలను ఆయా ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు కొనడానికి, సౌకర్యాలు మెరుగుపరచడానికి తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మాత్రమే వసూలు చేయడం జరుగుతున్నది. వాటిని పే చేయగలిగిన వారి నుంచే వసూలు చేస్తున్నాం . తెల్లకార్డు కలిగిన పేద ప్రజానీకం నుంచి వాటిని వసూలు చేయడం లేదు. ఆవిధంగా వసూలు చేయడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతున్నది. దాని మూలంగా ప్రజలు కూడా ఆ ఆసుపత్రులకు రావడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు.

రా 7.40

ఉదాహరణకు – కాకినాడ జనరల్ హాస్పిటల్ ఉంది. ఒకప్పుడు కాకినాడ జనరల్ హాస్పిటల్‌కు చాలామంది వెళ్లేవారు కాదు. ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లేవారు. యూజర్ ఛార్జస్ ఇంట్రడ్యూస్ చేసిన తరువాత అక్కడ కావలసిన ఎక్విప్‌మెంట్ వచ్చిన తరువాత మనం దాదాపు రు.5.00 లు, రు.10.00 లు వసూలు చేసి కంప్యూటరైజేషన్ చేస్తే ఈ నాడు నెలకు ఇంచుమించు రు.5.00 లక్షలు యూజర్ ఛార్జెస్ వస్తున్నాయి. దానితో బిల్డింగ్స్ కడుతున్నారు. దీనితోబాటు చాలా ఎక్విప్‌మెంట్ కూడా తెచ్చారు. హాస్పిటల్ నీట్‌గా తయారు చేయడం జరిగింది. ఆ విధంగా చేస్తే ఈనాడు ప్రైవేట్ హాస్పిటల్ స్ట్రెంగ్త్ తగ్గి జనరల్ హాస్పిటల్ స్ట్రెంగ్త్ పెరిగింది. అదే విధంగా ప్రైవేటు హాస్పిటల్‌లో రు.1000 లటెస్ట్ చేయించుకుంటే అదే టెస్టును ఇక్కడ జనరల్ హాస్పిటల్‌లో రు.100 లకు చేయించుకునే సౌకర్యం ప్రభుత్వం ఇచ్చిన దాని వల్ల కలిగిందా, లేదా అన్నది ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉందా, లేదా అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి చప్పట్లు)

అందుచేత ప్రభుత్వం ఒక పాలసీగా తీసుకుంది. యూజర్ ఛార్జెస్ వారిది వారినే కలక్టు చేసుకోమన్నాము. వారికి సబ్ హెడ్ తయారు చేశాము. ఆ విధంగా డిపాజిట్ చేసుకోమన్నాము. దాని ద్వారా వచ్చిన డబ్బును మళ్లీ ఖర్చుపెట్టుకోమన్నాము. పబ్లిక్ ఎమినిటీస్ నిమిత్తం ఖర్చు పెట్టామన్నాము. వేరే దానికి ఖర్చు పెట్టడం లేదు. ఏదో విధంగా ప్రభుత్వం కూడా దానిని అది టాక్స్‌లోనో రిసీట్స్‌లోనో లెక్కలు వేసుకునే పద్ధతి, పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను.

అదే విధంగా పేదరికం గురించి నా రిప్లయ్‌లో ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. ఈ విధంగా ఈ కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రతి సంవత్సరం ఖర్చు పెడుతున్న విధానానికి ఈ నాడు అందరూ కూడా ఏ రిపోర్టు చూసినప్పటికీ, మిగతా రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని కంపేర్ చేస్తే పేదరికం తగ్గింది అన్నదానిలో సందేహం లేదు. వెల్ఫేర్ యాక్టివిటీస్ మొదటి నుంచీ అనాడు ఎన్‌టి రామారావు గారి ప్రభుత్వం కాని, తెలుగు దేశం పార్టీ పాలసీ కాని, చంద్రబాబు నాయుడు గారు కాని, తెలుగుదేశ ప్రభుత్వం పాలసీ కాని బలహీన వర్గాల సంక్షేమమే ప్రధానం అని మనవి చేస్తున్నాను.

(చప్పట్లు)

రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ బిసిలకు, ఎస్‌సి, ఎస్‌టి లకు ఏమి ఇచ్చారు అన్నారు. ఒక్కసారి ఈ లెక్కలు చూస్తే మీకు తెలుస్తుంది. ఒకనాడు మీ హయాములో ఎంత ఖర్చు పెట్టారో, ఈ నాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాములో వీకర్ సెక్షన్స్‌కు

ఎంత ఖర్చు పెట్టారో మీకే తెలుస్తుంది. ఇంత ఖర్చు పెట్టి హౌసింగ్ కాని, రైస్ స్కీమ్ కాని, మిగతా బలహీన వర్గాల స్కీమ్స్ కాని చేశాము. కాబట్టి పావర్టీ ఫాస్ట్‌గా రెడ్యూస్ అయింది. దానిని గమనించవలసిన అవసరం ఉంది. ఈ యొక్క కంపేరిజన్ ఏ రాష్ట్రంతో చూసినా వెల్ఫేర్ స్కీమ్స్‌కు ఏ. పి. ఇచ్చిన ప్రయారిటీ ఏ రాష్ట్రం కూడా ఇవ్వలేదు అన్నది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. That is the commitment towards Weaker Sections అన్నది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారు చేసిన విధంగా ఖర్చు చేయాలన్న ఆలోచన లేదు. మొదటి నుంచి ఏ స్కీము ప్రవేశపెట్టినా అది ఒక ఆలోచనతో చేశాము. అది ఒక్కటే కాదు. వెల్ఫేర్ స్కీమ్స్ వెనుకబడిన వారికి, బలహీన వర్గాల వారికి పొలిటికల్ రిజర్వేషన్ కల్పించింది. అందుచేత సోషియో ఎకనామిక్ కండిషన్స్, సోషియో ఎకనామిక్ పొలిటికల్ సిట్యుయేషన్ ఇంప్రూవ్ కావాలంటే ఈ నాడు సమాజంలో ఈక్వల్ ఎకనామిక్ గ్రోత్ రావాలి. దీనికి ప్రధానమైనది వుమన్, యూత్ ఈ రెండిటికీ ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ నాడు సమాజంలో 50 శాతం పాప్యులేషన్ వుమన్ ఉన్నారు. ఈ 50 శాతం పాప్యులేషన్‌కు కూడా ఎకనామిక్ యాక్టివిటీ క్రియేట్ చేసినట్లయితే వారు వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాకుండా చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకోవడానికి వీలుంటుంది. బిజినెస్ చేయడం ద్వారా వారి కంట్రిబ్యూషన్ జిఎస్‌డిపికి వస్తుంది. ఆ విధంగా ఎకనామిక్ గ్రోత్ పెరుగుతుంది. ఆ విధంగా లివింగ్ స్టాండర్డ్స్ పెరుగుతాయి. ఈనాడు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఏ రాష్ట్రంతో చూసినా హై గ్రోత్ రేట్ ఉంది అని ఆర్‌బిఐ రిపోర్టులో చెప్పడం జరిగిందా, లేదా? దాని వల్ల ఈ నాడు హై పర్ క్యాపిటా ఇన్‌కమ్ గ్రోత్ రేట్ దగ్గర దగ్గర ఉండడం వల్ల ఒకప్పుడు చాలా లో లెవల్లో ఉన్నాము. ఈ రోజు హై లెవల్ పర్ క్యాపిటా గ్రోత్ పెరగడం వల్ల ఫాస్ట్‌గా గ్రోత్ రావడం వల్ల ఆల్ ఇండియాలో 2000-2001 లో మన పర్ క్యాపిటా ఇన్‌కమ్ పర్సెంటేజ్ ఎక్కువ ఉంది అనేది గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒకవైపు పాప్యులేషన్ తగ్గించడం, మరొకవైపు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరగడం వల్ల పేద వర్గాల వారికి, బలహీన వర్గాల వారికి సేవింగ్స్ కెపాసిటీ పెరిగింది. వారి సేవింగ్ కెపాసిటీ పెరగడం వల్ల పర్చేజింగ్ పవర్ పెరుగుతుంది. ఈ పర్చేజింగ్ పవర్ పెరుగుతూ సేవింగ్ పవర్ ఏదైతే ఉన్నదో దానిని చిన్న చిన్న వ్యాపారాల మీద ఇన్వెస్ట్ చేసుకునే అవకాశం ఉంది. మనం నియోజక వర్గాలకు వెళితే మహిళా సంఘాలు బియ్యం వ్యాపారం చేస్తున్నారు. బట్టల వ్యాపారం చేస్తున్నారు. వడ్డీ వ్యాపారం చేసే వారున్నారు. ఎన్నడైనా మన ఏ.పి చరిత్రలో వుమన్ సంఘాలు వ్యాపారం చేసి ఎకనామిక్ యాక్టివిటీ చేసిన సందర్భాలు ఉన్నాయా? గౌరవ సభ్యులు గమనించవలసిన అవసరం ఉంది. మన సమాజంలో ఉండే ప్రతి వర్గాన్ని ఐడెంటిఫై చేసి అప్‌లిఫ్ట్‌మెంట్ తీసుకురావాలనే సదుద్దేశ్యంతో ఈనాడు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఉన్నది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా డ్వాక్రా గ్రూపులు. సరైన పథకాలు పెడుతున్నాము. ఎవరైనా ఊహించారా? డ్వాక్రా గ్రూపులు రు.1000 కోట్లు డిపాజిట్ చేస్తారు అన్నది ఎవరైనా ఊహించారా? ఆ విధంగా బ్యాంకులతో మ్యాచింగ్ గ్రాంట్స్ ఇప్పించడం జరిగింది. బ్యాంకుల ద్వారా యాక్టివేట్ చేశాము. మోటివేట్ చేశాము. ప్రభుత్వం ద్వారా డ్వాక్రా గ్రూపులకు రు.44 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ పెట్టడం జరిగింది. అ విధంగా లోకల్‌గా మొబిలైజ్ చేయడం వల్ల, లోకల్‌గా యాక్టివేట్ చేయడం వల్ల, మోటివేట్ చేయడం వల్ల డ్వాక్రా గ్రూపుల యాక్టివిటీ, మహిళా సంఘాల యాక్టివిటీ పెరిగి రాష్ట్ర ఎకానమీలో వారు పార్టిసిపేట్ చేస్తే ఆ విధంగా మనకు ఉండే రిచ్‌కి, పూర్‌కి ఈ గ్యాప్ తగ్గించడానికి ఈ పథకాలు ఉపయోగపడతాయి. ఇవి ఈ రాష్ట్రంలో మనం చేసుకోవడం జరిగింది. అ విధంగా ఒకవైపు యాక్టివిటీ చేయడమే కాకుండా మరో వైపు గుడ్ గవర్నెన్స్ పెట్టుకోవడం జరిగింది. ఒకవైపు స్కీమ్స్ పెట్టడమే కాదు. ఒకవైపు గవర్నమెంటుకు ఉన్న పాత సిద్ధాంతాలను, పాత రూల్సును, పాత పద్ధతులను మార్చుకుంటూ, మనకున్న సిస్టమ్‌ను మార్చుకోవలసిన అవసరం ఉంది. మరో వైపు వరల్డ్‌వైడ్ న్యూ టెక్నాలజీని తీసుకు వచ్చి మన అడ్మినిస్ట్రేషన్‌ను కూడా గేరప్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ పెట్టుకోవడం జరిగింది. ఆవిధంగా రెండు రోజుల క్రితం ఏ.పి పార్క్, ఓపెన్ చేసి మనకు ఉన్న ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని ముఖ్యంగా ట్రాన్స్పరెంట్‌గా ఉండాలి. మెథడ్స్ అన్నీ కూడా మనం చేస్తున్నటువంటి కార్యక్రమం అంతా ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలని, ప్రభుత్వం చేస్తున్న ప్రతి ఇన్‌ఫర్మేషన్ కూడా గ్రామాలలో వెళ్లాలనే ఉద్దేశంతో , ఐటి ద్వారా గ్రామాలలో సర్వీస్ ప్రొవైడ్ చేయాలని గ్రామాలలో ఉండే పరిస్థితి మనం ఇన్‌ఫర్మేషన్ తెచ్చుకోవాలని దానిని బేస్ చేసుకుని ఫీడ్‌బ్యాక్ చేసుకుని మళ్లీ పాలసీ డెవలప్ చేసుకుని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలనే ప్రయత్నం జరుగుతూ ఉందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దానిని కూడా విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. దానికి కూడా చాలా చింతిస్తున్నాను. ఆ విధంగా చేయడంలో

కూడా కొన్ని రిఫామ్స్ చేశాము. పవర్ రిఫామ్స్. ఇక్కడ రెండు, మూడు సార్లు డిస్కషన్ చేశాము. అదే విధంగా ఎకనామిక్ రిఫామ్స్. దానిని గురించి కూడా చెప్పాను. బడ్జెటు రిఫామ్స్‌లో కూడా జీరో బేస్డ్ బడ్జెటు కాని, బడ్జెటును ఓపెన్‌గా తెచ్చిన ఘనత కూడా చంద్రబాబు నాయుడు గారికే దక్కింది అనడంలో ఎలాంటి అనుమానం లేదు.

అదే విధరగా ట్రెజరీస్‌లో కూడా – ఎక్కడా కూడా ఈ భారత దేశ వ్యాప్తంగా ట్రెజరీస్ సిస్టమ్ కంప్యూటరైజ్ అయింది మన ఆంధ్ర దేశంలోనే. అది కూడా మనం చూసినట్లయితే ఆ ఇన్‌ఫర్మేషన్ నెల రోజులకు వచ్చేది. జిల్లాల్లో ఉండే ఇన్‌ఫర్మేషన్ కాని ఎస్‌టిఓ లలో ఉండే ఇన్‌ఫర్మేషన్ కాని మళ్లీ ప్రభుత్వానికి వచ్చే జమా ఖర్చులు రిసీట్స్ కాని, ఖర్చులు కాని రావాలంటే నెల పట్టేది. ఈ నాడు టెక్నాలజీ వచ్చిన తరువాత డెవలప్ చేస్తున్నాము. ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా నెల రోజులది వన్ వీక్ చేయడం జరిగింది. వన్ వీక్‌ది టూ డేస్‌లో టోటల్ ఇన్‌ఫర్మేషన్ గవర్నమెంటుకు వచ్చేట్లు బేసిక్ రూట్ లెవల్ నుంచి అంతా కూడా తయారు చేశాము. ఆన్‌లైన్ సిస్టమ్ ఇప్పుడు ఆపరేట్ చేయడం జరిగింది. కొన్ని జిల్లాల్లో చేశాము. ఉదాహరణకు – తూర్పు గోదావరి, మహబూబ్ నగర్ జిల్లా, వరంగల్, గుంటూరు జిల్లాల్లో చేయడం జరిగింది.

లా అండ్ ఆర్డర్‌కు వచ్చేసరికి ఇంతకు ముందు హోమ్ మినిస్టర్ గారు చెప్పారు. ముఖ్యంగా క్రైమ్ రేటు 2000–2001 లో తగ్గడం అది ఒక విశేషం. ముఖ్యంగా కమ్యూనల్ రైట్స్. 1983 లో మీరూ ఉన్నారు ఎమ్.ఎల్.ఏలుగా. మేమూ ఉన్నాము. ఇంతకు ముందు హైదరాబాదులో పరిస్థితి ఎలా ఉండేది? రాష్ట్రంలోపరిస్థితి ఎలా ఉండేది? ఈ నాడు ఏ విధంగా ఉన్నాము అన్నది అందరూ బేరీజు వేసుకోవచ్చు. ఎలాబరేటెడ్‌గా చెప్పవలసిన అవసరం లేదు. 1984 లో కాని లేకపోతే ఎప్పుడు టిడిపి హయాములో లేదో అప్పుడు అన్నిసార్లు కూడా కమ్యూనల్ క్లాషెస్ వచ్చిన సందర్భాలు మన అందరికీ తెలుసు. అందుచేత గవర్నమెంటు కూడా పీస్ అండ్ హార్మనీకి ప్రయారిటీ ఇస్తూ, ఏ రాష్ట్రం అయితే శాంతియుతంగా ఉంటుందో ఆ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అని నమ్మి 1983 నుంచి తెలుగు దేశం పార్టీ వచ్చిన దగ్గర నుంచి కమ్యూనల్ క్లాషెస్ కాని, అన్‌రెస్ట్ కాని మన రాష్ట్రంలో లేదని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
రా 7.50

ఇది కాకుండా ఈ నాడు రైట్ టు ఇన్‌ఫర్మేషన్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తిసుకోవడం జరిగింది. దాని మీద క్యాబినెట్ సబ్ కమిటీ వేశాము. క్యాబినెట్ సబ్ కమిటీ వర్కవుట్ చేస్తున్నాము. లాస్ట్ టైమ్ మైసూరా రెడ్డి గారు చెప్పారు. రైట్ టు ఇన్‌ఫర్మేషన్ బిల్ ఇంట్రడ్యూస్ చేశారని. ఈనాడు ఎక్జామిన్ చేశాము. రెండు, మూడు రాష్ట్రాలు ఆల్‌రెడీ ఇంట్రడ్యూస్ చేశారు. వారి సిస్టమ్ ఎలా ఉందో ఎక్జామిన్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచిస్తున్నది. అందుచేత ఇవన్నీ కూడా చేసి ఎఫెక్టివ్ అయిన లా తీసుకురావాలని క్యాబినెట్ సబ్ కమిటీ వర్కవుట్ చేస్తున్నారు. అదే విధంగా మరొకవైపు డిస్క్రిషనరీ పవర్స్ ఎవరికైతే ఉన్నాయో అవన్నీ కూడా తీసివేసినట్లయితే కొంతవరకూ ట్రాన్స్‌పరసీ ఉన్నట్లయితే మనకు కరప్షన్ తగ్గుతుంది. ఎఫెక్టివ్ అయిన గవర్నమెంటు వస్తుంది అన్న ఆలోచన ఈనాడు రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది. ఆ విధంగా అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ చేశాము. ఇంతకు ముందు చెప్పినట్లు పార్టిసిపేటరీ మేనేజ్‌మెంట్. దానికి కూడా ముఖ్యమంత్రి గారు ప్రయారిటీ ఇచ్చారు. మనకు ఎన్నడూ గ్రామ సభలు కాని, జన్మభూమి కాని కండక్ట్ చేసినది హిస్టరీలో లేదు. ఎన్నడూ కూడా గ్రామ సభలు కండక్ట్ చేసిన పాపాన పోలేదు. ఈనాడు జన్మభూమి కార్యక్రమాలు చేపట్టిన తరువాత ఈనాడు గ్రామ సభలు కండక్ట్ చేస్తున్నారు. గ్రామ సభలు కండక్ట్ చేయడం వల్ల అక్కడ స్థానికంగా ఉండే ప్రజలు అందులో పార్టిసిపేట్ చేయడమే కాకుండా ఇంచుమించు చాలా యాక్టివిటీలు జరుగుతున్నాయి. గ్రామ సభలు జరిగిన రోజున మనం చూస్తున్నాము. దాదాపు 34 మంది ఆఫీసర్లు ప్రజల ముందు నిలబడి ఎవరు ఏ కార్యక్రమాలు చేశారో చెప్పిన సందర్భాలు గతంలో ఎక్కడైనా ఉందా? మనం అందరమూ కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

(చప్పట్లు)

గ్రామ సభలు జరుగుతున్నప్పుడు 34 మంది ఆఫీసర్లు ఆల్ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి ఇన్‌క్లూడింగ్ ఎక్సైజ్, పోలీస్ అక్కడ ఉంటున్నారు. వారు అప్పటివరకు చేసిన కార్యక్రమాలు ప్రజలకు చెప్పాలి. ప్రజల సంక్షేమం కూడా రెవ్యూ చేస్తారు. పంపిణీ కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయి? ఏ విధంగా పంపిణీ చేస్తారు? ఇది కాకుండా ఇంకా అక్కడ ఏదైనా కార్యక్రమం చేయాలంటే అది కూడా చేస్తారు. సైమల్టేనియస్‌గా హెల్త్ క్యాంప్స్ కాని, వెటర్నరీ క్యాంప్స్ కాని నిర్వహించడం వల్ల ప్రజలు, రైతులు ఎంత హ్యాపీగా ఉన్నారో మనం గమనించవలసిన అవసరం ఉంది.

అదే విధంగా వాటర్ యూజర్ అసోసియేషన్స్. కెనాల్ సిస్టమ్ మెయిన్‌టెనెన్సు, ఇరిగేషన్ ఫెసిలిటీస్ చేసుకోవడం కాని వారు చేస్తున్నారు. అదే విధంగా వనసంరక్షణా సమితులు. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలు. జన్మభూమిలో జరుగుతున్న కార్యక్రమాల నిర్వహణ, స్కూల్ కమిటీలు ఒకవైపు. పంచాయతీలు చేస్తున్న కార్యక్రమాలు మరొకవైపు. డ్వాక్రా గ్రూపులు, వివిధ రకాలైన సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్, ప్రభుత్వం చేస్తున్న యాక్టివిటీలో అక్కడున్నటువంటి స్థానిక సంస్థలు చేస్తున్న యాక్టివిటీలు వారిని ప్రాపర్‌గా విలేజ్‌ని పట్టణాలను బాగా మేనేజ్ చేసుకోగలిగే అవకాశం వారికి ఇవ్వడం జరిగింది. This is what is called total decentraliation of power to the people. అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఆ విధంగా ఈనాడు ఒక న్యూ కాన్సెప్ట్ ను ఈ ప్రభుత్వం అవలంభించింది. ఆ న్యూ కాన్సెప్ట్ ద్వారా రాష్ట్రంలో ఉండే అన్ని రకాలైన అభివృద్ధి చేయాలి, రాష్ట్రాన్ని ఎకనామిక్‌గా ఇంప్రూవ్ చేయాలనే ఆలోచన ఈనాడు చేస్తున్నాము. ఆ విధంగా పేదరికం నిర్మూలించి ఎకనామిక్‌గా ఇంప్రూవ్ చేయడం, పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెంచడం, పాప్యులేషన్ తగ్గించడం, అదే విధంగా మనకున్న హెల్త్ కండిషన్స్ ఇంప్రూవ్ చేసుకోవడం, ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్ ఇంప్రూవ్ చేసుకోవడంల బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌ను ఇంప్రూవ్ చేసుకోవడం అన్నది ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని ఈ నాడు ప్రభుత్వ ధనం ఖర్చు పెట్టడానికి మీ అందరినీ శాంక్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటును స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఒకవైపు రాష్ట్రం యొక్క స్థూలాదాయం తీయడమే కాకుండా, ఈనాడు జిల్లా స్థూలాదాయం తీయాలనుకున్నాము. అదే విధంగా మన ముఖ్యమంత్రి గారు కొన్ని కొన్ని ఎగ్జాంపుల్స్ చెప్పడం జరిగింది. జిల్లాల్లోనే కాకుండా మండలాల లెవల్లో కూడా ఎందుచేతనంటే ఏ పాకెట్ అభివృద్ధి చెందాలన్నా ఆ పాకెట్ అభివృద్ధి చూడాలన్న దానికి సైంటిఫిక్ మెథడ్ ఉండాలనే ఆలోచన ఈ నాడు ప్రభుత్వం చేస్తున్నది. ఆ విధంగా బ్యాక్‌వర్డ్ ఏరియాస్ ఐడెంటిఫై చేసి అక్కడ ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ డంప్ చేసి ఆ విధంగా బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌ను కూడా డెవలప్డ్ ఏరియాస్‌తో సమానంగా తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. దానిలో ఏ విధమైన అనుమానం లేదు. దానిని కూడా ఏ విధంగా ఉన్నాయో చూడడానికి పేరామీటర్స్ పెట్టాము. ఇండికేటర్స్ పెట్టాము. స్టాటిస్టిక్స్ ఫీడ్‌బ్యాక్ కావాలనే ఉద్దేశంతో ఈ నాడు స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ ఓరియెంటెడ్‌గా చేయడం జరుగుతుంది అన్నది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ విధంగా అన్ని కార్యక్రమాలు చేశాము. ఈ విధంగా కార్యక్రమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్న తరుణంలో ఈ నాడు కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందుచేత ఏది చేసినా కూడా ఈ కార్యక్రమాలు చేసిన వాటి అన్నిటి పట్ల గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడారు. చాలా సలహాలు ఇచ్చారు. సలహాలు ఇవ్వడం అన్న బాధ్యత తీసుకోవాలని మనవి చేస్తున్నాను. శాసన సభలో ఏదో ఉన్న విషయాల మీద మాట్లాడడం లేకపోతే ఇంకేదో మాట్లాడడం. ఎస్ఎన్‌క్యుకి డిఫరెన్సు లేదు. క్వశ్చన్‌కి డిఫరెన్సు లేదు. 304 కిడిఫరెన్సు లేదు. 74 కి డిఫరెన్సు లేదు. అదే విధంగా షార్ట్ డిస్కషన్‌కు డిఫరెన్సు లేదు. బడ్జెటు మీద డిబేట్‌కు డిఫరెన్సు లేదు. జీరో అవర్‌కు డిఫరెన్సు లేదు. ఏది వచ్చినా ఒక్కటే డిబేట్. ఏ టు జడ్ వారు మాట్లాడుకోవడం, ఎవరు ఏది అనుకుంటే ఆ విధంగా మాట్లాడుకుంటూ పోవడం చివరిలో

వెల్‌లోకి రావడం, ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడం ఇదే యాక్టివిటీ మనకు నడుస్తున్నది. అది మంచి సంప్రదాయం కాదు. అందుచేత ఒక సెన్సిటివిటీ ఉండాలి. మనకు రూల్సు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ నన్ను ఎట్లా ప్రొటెక్ట్ చేస్తారు అని అడగడం కాదు. మనకు ఉన్న రూల్సును ఎట్లా ప్రొటెక్టు చేసుకుంటాము? మనకున్న సంప్రదాయాన్ని ఎట్లా ప్రొటెక్టు చేసుకుంటాము, మనకున్నటువంటి సిస్టం ఎట్లా ప్రొటెక్టు చేసుకుంటాము అన్నది చూడాలి. తమరిని కోరాను. ఎవరైతే లాంతర్లు తీసుకు వచ్చి పోడియం మీద పెట్టారో వారి మీద తీసుకోవాలని కోరాను. ఎందుకంటే it looks very ugly. వెల్‌లోకి వచ్చినా కొంతవరకూ రీజనబుల్‌గా ఫర్వాలేదు. మనకు కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. అక్కడకు తీసుకు వచ్చి స్పీకర్ గారి మీద పెట్టి, లేకపోతే బ్యానర్స్ తీసుకు వచ్చి ఈ యొక్క సంప్రదాయం మంచిది కాదు. బహుశా రాజశేఖర రెడ్డి గారు కొత్త సంప్రదాయాలు నేర్పుతున్నారు.

(అంతరాయం)

దాదాపు 1983 నుంచి సభలో ఉన్నాము. ఎప్పుడూ ఇంత పెద్ద బ్యానర్స్ రాలేదు. ఎప్పుడూ తీసుకు వచ్చి స్పీకర్ గారి మీద లాంతర్లు పెట్టిన సందర్భం లేదు. అయితే మీకు ఉన్న హక్కులు అడగవచ్చు కాని కొత్త సంప్రదాయాలు పెట్టకూడదు. ఒక క్వశ్చన్‌లో రెండున్నర గంటల సమయం పట్టింది. మొత్తం క్వశ్చనవర్ అంతా గంట అయితే ఒక్క దానికి రెండున్నర గంటలు పట్టింది. 74 లో రెండు గంటలు పట్టింది. 304 కు ఈ హౌస్‌లో ప్రామినెన్స్ లేదు. జీరో అవర్‌కు ఇంచుమించు గంట పడుతున్నది. అసలు మనం ఎక్కడకు పోతున్నాము అన్న దాని మీద స్పీకర్ గారికి నేను పర్సనల్‌గా రిక్వెస్టు చేస్తున్నాను. ఈ ప్రొసీడింగ్స్ రెవ్యూ అవసరం. అందరమూ కూర్చుని ఒక సిస్టమ్ అడాప్ట్ చేసుకోకపోతే భవిష్యత్తులో కాలక్షేపానికి వచ్చి ఒకరి మీద ఒకరు బురద చల్లుకోవడానికి వచ్చినట్లు అనిపిస్తుంది. సబ్జెక్టు మీద, డిబేట్స్ మీద ఇంటరెస్టు ఉందా అని ప్రజలకు అనిపించవచ్చు. అందుచేత కొన్ని ఎక్స్‌పీరియన్స్ చూసుకుంటే నేను కూడా బాధ పడ్డాను. మొన్న జరిగిన ఎమోషన్‌లో గట్స్ అన్న పదం ఉపయోగించిన తరువాత రాజశేఖర రెడ్డి గారు చెప్పారు. నేను గట్స్ అనే పదం ఉపయోగించాను అని. పరిస్థితి అట్లా క్రియేట్ చేస్తున్నారు. We are not able to control our emotions. అటువంటి పరిస్థితి క్రియేట్ చేసేసరికి రానివాళ్లకు కూడా మాటలు వస్తున్నాయి.

(అంతరాయం)

గట్స్ అన్న పదం అన్‌పార్లమెంటరీ వర్డ్ కాదు. డిక్షనరీ ప్రకారం అది చెడ్డ మాట కాదు. కాబట్టి ఏ విధమైన ఇబ్బందీ లేదు. అయితే అది ఉపయోగించిన విధానం లో నేను బాధ పడ్డాను. నేను బయటకు వెళ్లిన తరువాత నా ఫ్రెండ్స్ ఫోన్ చేసి మీరు కూడా గట్స్ అనే పదం ఎందుకు రావాలి, అంత ఎమోషన్ ఎందుకు రావాలి అని అడిగారు. I am feeling very bad. I am expressing my regrets to the House. ఎందుచేతనంటే ఎమోషన్ అట్లా క్రియేట్ చేస్తున్నారు. అంతే కాకుండా ఇంత చిన్న విషయం అంత సెన్సిటివిటీ గా ప్రజలు తీసుకుంటున్నారే. ఈనాడు దీపాలు తీసుకువచ్చి, బ్యానర్స్ తీసుకు వచ్చి, వెల్‌లోకి వచ్చినందుకు, అంతా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే ప్రజలు మిమ్ములను ఏ విధంగా అర్థం చేసుకుంటారో గమనించమని కోరుతున్నాను. అందుకే లైవ్ టెలికాస్ట్ పెట్టడం జరిగింది. ఎవరు ఏ విధంగా మాట్లాడతారు, ఎవరు ఏ విధంగా యాక్టివిటీ చేస్తారు, ఎవరు ఏ విధంగా ప్రవర్తిస్తారు అన్నది లైవ్ టెలికాస్ట్ పెట్టడం జరిగింది. నేను ఆవేశ పడినందుకు బాధపడ్డాను. జంటిల్‌మ్యాన్‌షిప్ ఉంటే మిగతా వారు కూడా అ విధంగా బాధపడి భవిష్యత్తులో అటువంటి కార్యక్రమం చేయకుండా ఉంటారని ఆశిస్తూ ఈ బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

రా. 8-00

డా. ఎం. తిప్పేస్వామి:- మేడమ్ స్పీకర్, బలహీన వర్గాల వారి గురించి, ఎస్.సి.ల గురించి చెప్పారు. గత ఆరు సంవత్సరాలుగా అంటే 1996-97 నుంచి ఇప్పటి వరకు దగ్గర, దగ్గర రూ. 2,869 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది రూ.2,324

కోట్లు. దగ్గర, దగ్గర రూ. 545 కోట్లు ఎస్.సి., లకు బడ్జెట్‌లో కేటాయించి ఖర్చు చేయకుండా మిగతా డిపార్ట్‌మెంట్స్‌కు డైవర్ట్ చేశారు. ఈ విధంగా ఎస్.సి.,లకు పూర్తిగా అన్యాయం జరిగింది. స్పష్టంగా ఈ డబ్బులు మీరు డైవర్ట్ చేశారా, లేదా? కేటాయించి ఎందుకు ఖర్చు పెట్టలేదు? కనీసం ఇప్పుడన్నా అడిషనల్‌గా ఆ డబ్బు మాకు ఇస్తారా, లేదా? అదే విధంగా ఈ ప్రభుత్వం వారు చాలా గొప్పగా ఎస్.సి.లకు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కోసం మేము త్యాగం చేస్తామని చెప్పారు. మొత్తం పరిశీలిస్తే కేవలం 1.24 కోట్లకు మించి వున్న ఎస్.సి.లకు ప్రభుత్వం వారు కేవలం రూ. 10 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు పెడుతున్నారు. ఎకనమిక్ డెవలప్‌మెంట్ కోసం. కాబట్టి ఇది చాలా తక్కువ. కాబట్టి ఈ డబ్బును పెంచుతారా, లేదా?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, నా దగ్గర మొత్తం సమాచారం వున్నది. వాళ్లకు ఓపిక వుందో, లేదో అని పూరిక వదిలాను. వాళ్లు చెప్పమంటే అన్నీ వివరంగా చెబుతాను. వీకర్ సెక్షన్స్ ఎక్స్‌పెండిచర్ గురించి చెప్పారు. నేను ఇందాకే చెప్పాను. ఈనాడు రాష్ట్రంలో పేదరికం తగ్గుతుంది, ఈనాడు రాష్ట్రంలో పర్‌క్యాపిటా ఇన్‌కం పెరుగుతుంది. నేను లైట్‌గా చెప్పి వదిలి వేశాను. అంతకు ముందే నేను వివరంగా చెప్పడం జరిగింది. అందుచేత తగ్గడానికి కారణం ఏమిటంటే మనం ఎఫెక్టివ్‌గా ఎక్స్‌పెండిచర్ చేయడం జరిగిందనే విషయాన్ని గమనించుకోవలసిన అవసరం వున్నది. ఆ విధంగానే మిగతా విషయాలకు వచ్చినట్లయితే ఈనాడు 1990-91వ సంవత్సరం నుంచీ ఎక్స్‌పెండిచర్ ఆన్ వీకర్ సెక్షన్స్ మనందరం కూడా ఎస్.సి., ఎస్.టి., బి.సి., వెల్ఫేర్ మరియు మైనారిటీ వెల్ఫేర్ ఇవన్నీ కలిపిన కాంగ్రెస్ పిరియడ్‌లో 1990-91వ సంవత్సరము నుంచి 1994-95వ సంవత్సరము వరకు మీరు ఖర్చు పెట్టింది రూ. 3,828 కోట్లు. దానిలో యావరేజ్ గ్రోత్ రేటు తీసుకుంటే 10.47 శాతం. తెలుగుదేశ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి హయాంలో 1995-96వ సంవత్సరము నుంచీ 1999-2000 సంవత్సరానికి తీసుకుంటే రూ. 10 వేల 566 కోట్ల 44 లక్షలు. ఎక్కడ రూ. 3 వేల 800 కోట్లు, ఎక్కడ రూ. 10 వేల 562 కోట్లు. ఇది వీకర్ సెక్షన్ ఎక్స్‌పెండిచర్. కావాలంటే ఆ బుక్స్‌లో అన్నీ వుంటాయి. లెక్కలు వేసుకోండి. ఓపిక వుంటే అన్నీ తీసుకుని చూడండి. అలాగే యావరేజ్ గ్రోత్ రేటు వారి టైమ్‌లో 10.47 శాతం వుంటే చంద్రబాబునాయుడిగారి టైమ్‌లో 36.99 శాతం వున్నది. This is what we have spent so far as weaker sections are concerned. That is why I am confidently saying that we are committed to the welfare of the weaker sections. This is far above the expenditure which has been incurred by all the States. ఏ స్టేట్ తీసుకున్నప్పటికి కూడా వీకర్ సెక్షన్స్ ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించినంతవరకు ఈ రాష్ట్రానికి వుండే ప్రెయారిటీకి కానీ, ఒక వైపు డెవలప్‌మెంట్ చేస్తూనే మరొక వైపు వీకర్ సెక్షన్స్‌ను విస్మరించకుండా చేసే ప్రయత్నం ఈ ఖర్చులో కనబడుతుందా, లేదా అనేది గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ విధంగా రూ. 3828 కోట్లు వారి టైమ్‌లో వుంటే ఈనాడు చంద్రబాబునాయుడిగారి టైమ్‌లో రూ. 10.562 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత ఈ తెలుగుదేశ ప్రభుత్వానికి దక్కింది. అదే విధంగా ఈ మూడు సంవత్సరాలు 1999-2000, 2000-2001, 2001-2002 తీసుకున్నట్లయితే అదే విధంగా ఇప్పుడు బడ్జెట్ ప్రపోజ్ చేసిన 2002-2003 కానీ చూసినట్లయితే ఈ మూడు సంవత్సరాలు కేవలం రూ. 7 వేల 129 కోట్ల 34 లక్షలు ఈ మూడు సంవత్సరాలల్లో ఖర్చు పెట్టబోతున్నాము. ఆల్‌రడీ రెండు సంవత్సరాలు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరము కూడా ఖర్చు పెడుతున్నాము. This is the commitment of the Telugu Desam Government towards the weaker sections అనేది కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎంచేతంటే ఈ విధంగా ఖర్చు పెట్టాము కాబట్టి మనకు రిడక్షన్‌లో రేట్లు వచ్చాయి. అదే విధంగా పావర్టీ మనకుకావలసిన హెల్త్‌కు సంబంధించిన దానిలో మనం ఏ పారామీటర్ తీసుకున్నప్పటికి కూడా మనం ఫాస్ట్‌గా ఆ పారామీటర్స్‌లో ముందుకు వెళ్లడం జరిగింది.

అదే విధంగా ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఈనాడు మనం లిటరసీ రేటులో హై గ్రోత్ రేటు మన దేశంలోనే మన రాష్ట్రం సంపాదించుకోగలిగిందనేది గౌరవ సభ్యులు గమనించవలసిన అవసరం వున్నది. ఈనాడుప్రైమరీ ఎడ్యుకేషన్ అంతా కూడా వీకర్ సెక్షన్స్‌కే ప్రధానమైనటువంటిది. మిగతా వాళ్లు వున్నప్పటికి కూడా వీకర్ సెక్షన్స్ పేద వాళ్లు చదువుకునే ఎడ్యుకేషన్‌లో కూడా హై ఎక్స్‌పెండిచర్ చేయబట్టే ఈనాడు హై లిట్రసీ గ్రోత్ కానీ, పావర్టీ రిడక్షన్ కానీ, పాపులేషన్

కంట్రోల్ ఇవన్నీ కూడా పారామీటర్స్ అఛీవ్ చేస్తున్నామనేది కూడా లాస్ట్ టైమ్ చెప్పడం జరిగిందనేది గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా కాగ్ రిపోర్టు గురించి చెప్పారు. సి అండ్ ఎజి గురించి ఓవైసీగారు, వీళ్లందరు కూడా చెప్పడం జరిగింది. యస్. ఒకటి, రెండు రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ నుంచి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు క్లాసిఫికేషన్ చేయడం దానిని మిస్ క్లాసిఫికేషన్ చేశారు అనేది ఒక పేరాగ్రాఫ్ వచ్చింది. దానికి ఎంచేతనంటే మన మున్సిపాలిటీస్‌కు లోకల్ బాడీస్‌కు ఇస్తున్న రూరల్ వాటర్ సప్లయిస్‌కుకానీ, అదే విధంగా పబ్లిక్ హెల్త్‌కు ఇస్తున్న గ్రాంట్ ఏవైతే వున్నవో అవన్నీ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రిందకు తీసుకురావడం జరిగింది. ఎందుచేతనంటె పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఈజ్ ఎ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద వాళ్లకు ఇస్తున్నది కూడా యి న్‌క్లూడ్ చేయడం జరిగింది. మన రాష్ట్రమే కాదు. కేరళలో ఒకప్పుడు చేశారు. వెస్ట్ బెంగాల్‌లో చేశారు. ఈ ఇష్యూ మీద లాస్ట్ టైమ్ బడ్జెట్ రిప్లయ్‌లోనే చెప్పాను. ప్లానింగ్ కమీషన్ దగ్గర టేకప్ చేశాము. అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర టేకప్ చేశాము. ఈ క్లాసిఫికేషన్స్ మారుస్తే బాగుంటుందనేది ఇన్టెంట్ వాళ్లు కూడా ఒప్పుకోవడం జరిగింది. మరల రిటన్‌గా వ్రాయడం జరుగుతుందనేది కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదే గాకుండా కాగ్ రిపోర్టు పేరగ్రాఫ్స్‌ను పి.ఎ.సి. మరియు పి.యు.సి. చర్చిస్తుంది. ఆ చర్చించినప్పుడు మీరంతా మెంబర్స్‌గా వుంటారు. అప్పుడు గవర్నమెంట్ విల్ గివ్ రిప్లయ్ ఇన్ డీటైల్డ్. అప్పుడు మీరు యాక్సెప్ట్ చేస్తారా, లేదా అనేది దెన్ వుయ్ విల్ సి. అందుచేత కాగ్ రిపోర్ట్ ఈనాడు పెట్టడం జరిగింది. ఒకప్పుడు డిలే అయ్యేవి. ఈ రోజున మనం రిపోర్ట్స్ అన్నీ కూడా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెట్టాము. తెలుగులో కూడా పెట్టాము. అందుచేత గౌరవసభ్యులందరు కూడా ఆ పేరగ్రాఫ్స్ అన్నీ కూడా వివరంగా స్టడీ చేయవచ్చు. మీకు ఆ అవకాశం వున్నది. వేరే ఫొరం వున్నది. ఆ ఫొరంలో మీరంతా వివరంగా చర్చ చేయండి. మీ సజషన్స్ ఏవైతే ఇస్తారో ఆ సజషన్స్ అన్నీ కూడా మేము యాక్సెప్ట్ చేయడానికి ప్రయత్నాలు చేస్తాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, through you I would like to request the Hon'ble Finance Minister to please clarify as to what were the rates in the year 1994-95 in respect of stamps and registration fees, State excise, taxes on sales, taxes on vehicles, taxes on goods, taxes on electricity and what are the rates at present. Am I right if I say that there has been a three-fold increase in the rates, whereby you have imposed additional burden on the people of Andhra Pradesh. Second thing is that when the Finance Minister was replying during his Budget Speech, he was passing on a Reserve Bank of India note. I would like to know from him what is his opinion when the C.& A.G. says that there are more than Rs.2666.46 crores uncollected revenue in sales tax, motor vehicle tax, stamps and registration duty and taxes on commodities and electricity. What is his reaction on this? Does he feel proud of this? The other day, the Hon'ble Chief Minister was pin-pointing us saying that in each Assembly Constitutency so much was the amount of losses incurred by AP TRANSCO. Did we stop the Hon'ble Chief Minister from collecting these arrears? We never stoped him. The next thing is that in the C. & A.G., report at page 6, the sales tax arrears are shown Rs.1737.91 crores, State excise arrears are Rs.64 crores, stamp duty arrears are Rs.33 crores and arrears on taxes on commodities are Rs.640 crores.

**రా. 8-10**

Sir, is this efficiency, is this fiscal prudence ?

Madam Speaker, the Hon'ble Finance Minister may say that PAC is there to look after remarks made by the CAG. Does it mean that the Government can conveniently forget the fact that strictures have been passed by CAG, in violation of the rules made by President of India ? I do not understand that.

Madam Speaker, scholarships are shown in Plan Expenditure. I am sure that next year the samething is going to happen. Scholarships consists recurring expenditure. Sir, what about Sales Tax collection. For this year it is Rs.69.36 crores when compared to Rs.17.52 crores last year.

MADAM SPEAKER : Mr. Owaisi, please confine to clarifications.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, what is the Government doing with regard to Urban Land Ceiling. The Central Government had already passed a law on this issue and earmarked a fund of Rs.5000 crores for this purpose. I want to know our State Government's policy on this issue.

Madam Speaker, for Minority Welfare, in the last year's Budget Rs.32 crores were earmarked but the releases were only effected to the tune of Rs.14.00 crores. I want to know from the Government whether they would release the total amount allocated for minority welfare along with the money which was left over during the previous year.

Madam, I want to know this Government's policy with regard to drinking water problem to Hyderabad city. For the past 7 years they have been tired of saying that Krishna Water would come to Hyderabad city, which in fact, never materialised. But they (Government) were successful in making another Krishna as the Mayor of Hyderabad.

(Laughter in the House)

Madam, last year during my participation in Budget debate, I had asked the Government to earmark a specific fund for educational upliftment of Minorities. More than Rs.800 crores have been earmarked for the SC, ST and BC uplifitment. But what about minorities ? Would the Government ready to earmark a fund of Rs.50.00 crores towards the educational upliftment of minorities. I would like to know something from the Hon'ble finance Minister on this point.

శ్రీ వై. రామకృష్ణుడు:- కాగ్ రిపోర్టు గురించి ఇందాక చెప్పాను. కాగ్ తన రిపోర్టులో **స్ట్రిక్చర్స్** పాస్ చేసిందనే ధోరణి చెప్పడం జరిగింది. అది కరెక్ట్ కాదు. కాగ్ రిపోర్టుకు సంబంధించి ఎవ్వరు కూడా స్ట్రిక్చర్స్ అని అనరు. ఎందుచేతనంటే కాగ్ రిపోర్టులో….there are only objetionable paras but not strictures. అందుచేత స్ట్రిక్చర్స్ అని ఎవ్వరు అనరు. ఆడిట్ పేరగ్రాఫ్స్‌లో అబ్జక్షన్స్ వుంటాయి. అబ్జక్షన్‌ను స్క్రూటినీ చేయడానికి వేరే ఫోరం వున్నది. వాళ్ల స్క్రూటినీ చేస్తారు. ఎందుచేతంటే that forum can be effectively used to discuss about audit para objections. రెండవది రిసీట్స్ **త్రీఫోల్డ్** అయ్యాయని అన్నారు. దానికి కారణం మేము టాక్సెస్ పెంచడం వల్ల కానీ మరొక విధానం వల్ల కాదు. మేము అవలంబించిన సిస్టాన్ని కొద్దిగా స్ట్రీమ్ లైన్ చేయడం ద్వారా సిస్టమ్‌లో మార్పులు తీసుకురావడం ద్వారా బాగా ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేయడం వలన administration will be streamlined.

(అంతరాయం)

అందుచేత ఎప్పుడైతే యూనిఫార్మ్ ఫ్లోర్‌రేట్స్ పెట్టామో అప్పటి నుంచి కూడా ఇంక్రీజెస్ ఎక్కువగా వచ్చాయి. అదే విధంగా రెండవ పాయింట్ చెప్పారు. ఈ సంవత్సరము 9 శాతం వున్నది. గత సంవత్సరము 17 శాతం అంతకు ముందు సంవత్సరము 17 శాతం. ఒకసారి హై గ్రోత్‌కు వచ్చిన తరువాత దానిని సస్టెయిన్ చేయడం తరువాత గ్రోత్‌ను అలా మెయిన్‌టైన్ చేయడం ఇంపార్టెంట్. అందుచేత ప్రతి సంవత్సరం కూడా హై గ్రోత్ వుండదు. మనకు వుండే సిస్టంలో. అందుచేత యావరేజ్ మీద 5 సంవత్సరాలు చూసినట్లయితే 15 శాతం యావరేజ్ ఇంక్రీజ్ రెవిన్యూస్ వుండాలనే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. బిట్వీన్ 13 అండ్ 15 శాతం మెయిన్‌టైన్ చేయడానికి ఒక సంవత్సరం 17 శాతం రావచ్చు, మరో సంవత్సరం 18 శాతం

రావచ్చు. లేకపోతే ఈ సంవత్సరం 9 శాతం రావచ్చు. యావరేజ్ తీసుకున్నా 13 నుంచి 15 శాతం మనం రిసీట్స్ మెయిన్‌టైన్ చేసుకోవలసిన అవసరం వున్నదనే ఉద్దేశ్యంతోటి దానిని ఫ్రీక్వెంట్‌గా ముఖ్యమంత్రిగారు మీటింగులు పెట్టి స్ట్రీమ్ లైన్ చేయడం ద్వారా డిపార్ట్‌మెంట్స్‌కు టార్గెట్స్ ఇవ్వడం ద్వారా వ్యక్తులకు టార్గెట్స్ ఇవ్వడం ద్వారా ఈ కలెక్షన్స్ త్రీ ఫోల్డ్ పెరిగాయి. ఇదే గాకుండా ఎక్స్‌పెండిచర్ చూసుకుంటే ఫోర్‌పోల్డ్ పెరిగింది. ఇందాక నేను వీకర్ సెక్షన్స్ చూసాను. 6 వేల 8 కోట్లది 10 వేల పై చిలుకు పెరిగింది. అలాగే ప్రతి డిపార్ట్‌మెంట్ కూడా ఎలకేషన్స్‌లో ఎక్స్‌పెండిచర్‌లో చూసినట్లయితే త్రీ ఫోల్డ్, ఫోర్ ఫోల్డ్ పెరిగిన సందర్భాలు కూడా వున్నాయి. అందుచేత ఏ విధంగా రెవిన్యూ పెరిగిందో ఆ విధంగా ఎక్స్‌పెండిచర్ కూడా పెరిగిందనేది గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ విధంగా అన్ కలెక్టెడ్ రెవిన్యూస్ గురించి చెప్పారు. ఐ ఛీౌ జ్ఞు జ్ట్ జీట ఖ2000 ఛిటౌౌట్బట గత సంవత్సరం చూసేటప్పటికి రూ. 1200 కోట్ల వరకు కూడా అన్ కలెక్టెడ్ రెవిన్యూ వున్నది. ఇట్ మె గో అప్ టు సమ్ ఎక్స్‌టెంట్. అందుచేత ఈ అన్‌కలెక్టెడ్ రెవిన్యూ కూడా నాట్ బికాజ్ ఆఫ్ ఎఫర్ట్స్ ఆఫ్ ద స్టేట్ గవర్నమెంట్. ఎందుచేతంటే ఇవన్నీ కూడా కొన్ని సుప్రీం కోర్టు వరకు వెళ్లాయి. కొన్ని హైకోర్టులో వున్నాయి. కొన్ని క్వాజీ జుడీషియల్ పవర్స్ దగ్గర వున్నాయి.

(అంతరాయం)

లాస్ట్ టైమ్ కాగ్ రిపోర్టులో కూడా రూ. 1200 కోట్లు ఐడెంటిఫై చేయడం జరిగింది. ఆ విధంగానే దీనికి డీటైల్స్ తీసుకున్నట్లయితే కొన్ని, కొన్ని కోర్టు కేసులలో వుండడం, కొన్ని కొన్ని క్వాజీ జుడీషియల్ పవర్స్‌లో వుండడం అందుచేత గవర్నమెంట్ పరిధిలో ఏవైతే వున్నాయో అందరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. గవర్నమెంటు పరిధిలో వున్నవి కూడా క్వాజీ జుడీషియల్ పవర్ అయినప్పటికి కూడా రెవిన్యూ ఇంటరెస్ట్ కాబట్టి అవన్నీ డిస్‌పోజ్ చేసి అవన్నీ కలెక్ట్ చేయమని చెప్పడం జరిగింది. ఆ విధంగా మనకు వున్న రెవిన్యూస్ అదే విధంగా కోర్టు కేసులు కూడా రెస్పెక్టివ్ జి.పి.లందరికి కూడా డైరక్షన్స్ ఇస్తున్నాము. తొందరగా క్లియరప్ చేసి అవన్నీ కూడా కలెక్షన్స్ వచ్చేటట్లు చూడమని చెప్పడం జరిగింది. అదే గాకుండా కోర్టుకు వెళ్లినప్పటికి కూడా 50 శాతం రెవిన్యూ షుడ్ బి డిపాజిటెడ్ విత్ ద గవర్నమెంట్ అనేది కూడా గౌరవ సభ్యులు ఈ సందర్భంగా తెలుసుకోవాలి. అందుచేత పెద్దగా రెవిన్యూ లాస్ వుండదు. ఆందుచేత కోర్టు కేసులు తేలిన వెంటనే గవర్నమెంట్‌కు రావలసిన రెవిన్యూ వస్తుందనేది కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అదే విధంగా మైనారిటీ వెల్ఫేర్ గురించి అడిగారు. మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించినంతవరకు దీనిలో పెట్టడం జరిగింది. ఓవైసీగారికి తెలుసు. ఫర్‌దర్‌గా గ్రాంట్స్ గురించి అడిగారు. ఆ గ్రాంట్స్ ఆల్‌రడీ అప్రోప్రియేషన్ బిల్ కూడా మనకు పాస్ అవుతుంది. భవిష్యత్తులో వారు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందనేది గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా సిటీ వాటర్ గురించి ఆల్‌రడీ టెండర్స్ కాల్‌ఫర్ చేశారు. అవి త్వరలోనే ఫైనలైజ్ చేస్తారు. ఆ విధంగా ఆ కార్యక్రమాలు నెరవేరుస్తామనేది కూడా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా మైనారిటిస్‌ను బి.సి.లో చేర్చాలనే పుట్టుస్వామి కమీషన్ కు చెప్పడం జరిగింది. అందుచేత బి.సి.లో చేర్చాలన్న లేకపోతే డిలీట్ చేయాలన్నా ఒక కమీషన్ అంటూ వున్నది. దాని ముందుకు పోయి వారి వ్యూస్ వాళ్లు చెప్పాలి. కమీషన్ డిసైడ్ చేస్తుంది తప్ప దీనిలో ప్రభుత్వం డిసైడ్ చేసేది ఏమీ వుండదు. అదే విధంగా యు.ఎల్.సి. గురించి చెప్పారు. క్యాబినెట్ సబ్ కమిటీ యు.ఎల్.సి. మీద అది వర్క్‌ఔట్ చేస్తున్నారు. ఆ విధంగా వుంటే బాగుంటుంది. ఎందుచేతంటే గవర్నమెంటుకు నష్టంలేని పరిస్థితులో వండాలనేది ఆలోచన చేస్తున్నాము. సెక్యులరిజం గురించి చెప్పారు. This Government is totally committed to Secularism. దీనిలో ఏ విధమై అనుమానం ఈ రోజున కానీ, రేపు కానీ వుండవలసిన అవసరం లేదని ఓవైసీగారికి తెలియపరుస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రిగారిని ఒక విషయం స్పష్టం చేయమని కోరుతున్నాను. పోయిన సారి 290 రోజులు మాత్రమే ఒ.డి.ఎ. తీసుకున్నాము. ఈ సారి ఇంకా 5 రోజులు పెరిగింది. 295 రోజులు అయింది.

అందుకని 360 రోజులలో 295 రోజులు చాట బదుళ్లే. దేశమంతా చూడవలసిన పని లేదు. ఇల్లు శుభ్రత చూస్తూనే ఇల్లాలి పని తీరు అంతా బైట పడుతుంది. ఇప్పుడు మీరు ఈ 295 రోజులు ఓ.డి.ఎ. గురించి చెప్పండి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన డబ్బు ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్‌కు సంబంధించి, అట్రాసిటీస్‌కు సంబంధించి 2000-2001 సంవత్సరములో రూ. 1 కోటి 56 లక్షలు, కాని మీరు రిలీజ్ చేసింది నిల్. అలాగే ఇంటర్‌క్యాస్ట్ మ్యారేజెస్ కోసం రూ. 50 లక్షలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చింది, కాని మీరు చేసింది నిల్. అందుకని నేను అడుగుతున్నాను. ఇది నిజమా, కాదా? ఇది మీ మంత్రి వర్గ సబ్ కమిటీ రిపోర్టు. నేను చెప్పిన మాట కాదు.
రా.8.20

అట్లాగే అధ్యక్షా, గీత కార్మికులకు సంబంధించి 1140 మందికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. మరి మీరు డబ్బులు దాని కొరకు కేటాయించలేదు. ఎక్కడ నుండి ఇస్తారో చెప్పండి. హౌజ్ సైట్స్‌కు సంబంధించి 2000-01 లో రూ.3.50 కోట్లు కేటాయించారు. కాని ఒక్క పైస కూడ ఖర్చు పెట్టలేదు. ఏ రకంగా మరి మీరు హౌజ్ సైట్స్ ఇస్తారు? ఇంకొక విషయం, ఆదరణ పథకానికి సంబంధించి చాల అవకతవకలు జరిగాయి. అందులో ఇన్‌వాల్వ్ అయిన డబ్బుని మీరు రికవరీ చేస్తారా? ఈ ఆదరణ పథకాన్ని భవిష్యత్‌లో కూడ కొనసాగిస్తారా? 1 కోటి 80 లక్షల మంది వెనుకబడిన తరగతుల వారిని ఏమి చేయబోతున్నారు? అనకాపల్లి వద్ద ఎక్సైజ్ కంట్రాక్టరు 50 లక్షల రూపాయలను అధికంగా వసూలు చేశాడు. అతని మీద క్రైమ్ నంబర్ 35/91 కేసు కూడ నమోదు చేశారు. సిబిసిఐడి దర్యాప్తు జరుపుతున్నది. ఇప్పటి వరకు రికవరీ చేయలేదు. దానిని రికవరీ చేయడానికి వీలుందా? ఇంకొకటి వచ్చే ఇన్‌కమ్ నుండి ప్రతి పైస కూడ ఖచ్చితంగా ఖర్చు పెడతామంటున్నారు. ఈనాడు నూటికి డెబ్భై శాతం మంది ఇంకా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కాబట్టి మీరు సాగునీటి ప్రాజెక్టులను ఎన్ని కట్టారు? దానికొరకు మీరు తెచ్చిన అప్పు ఎంత? 40 వేల కోట్ల రూపాయాల బడ్జెట్ రూపొందించారు. అందులో నుండి మీరు సాగునీటి ప్రాజెక్టులకు ఎంత ఖర్చు పెడుతున్నారు ఈ సంవత్సరం?

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నరసింహయ్యగారు మాట్లాడుతూ, ఏ పూటకు ఆ పూట అన్నారు. సరే మేము ఓ.డి.కి వెళ్లుతున్నాం, వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లుతున్నాం . దాని గురించి , స్టేట్ ఫైనాన్షియల్ కండిషన్ గురించి మేము ఇంతకు ముందే వైట్ పేపర్ పబ్లిష్ చేశాం . చెప్పడం జరిగింది. వీలుకాకపోతే ఓ.డి., వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లతాం . దాంట్లో ఎటువంటి దాపరికం లేదు. మన దేశంలో 19 స్టేట్స్ ఓ.డి., వేస్ అండ్ మీన్స్ వెళ్లుతున్నాయి. ఈవెన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడ ఓ.డి.కి, వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లే పరిస్థితి వచ్చింది. ఈ స్టాప్ అండ్ గ్యాప్ అరెంజ్‌మెంట్ తప్పదు. ఏ పూటకు ఆ పూట అన్నారు. సరే, మేము ఆ విధానాన్ని అవలంభిస్తున్నాం . కాని వాళ్లు (కమ్యూనిస్టు పార్టీ) ఒక్కొక్క ఎలక్షన్‌లో ఒక్కక్క పార్టీతో జతకడతారు. ఒకసారి తెలుగుదేశంతో, మరొక్కసారి కాంగ్రెస్‌తో ఉంటారు. ఇదెక్కడి పాలసీ?

(ట్రెజరీ బెంచీల నుండి '' షేమ్'' '' షేమ్ '' )

కాబట్టి అది మీ పాలసీ, ఇది మా పాలసీ. అధ్యక్షా, వారు ఇంకా ఇండివిడ్యుయల్ విషయాలు చెప్పారు. ఆ ఇష్యూస్‌కి సంబంధించి నాకు పంపించినట్లయితే, కన్సర్న్డ్ డిపార్టుమెంట్స్‌కు పంపించి, వీలైనంతవరకు ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, ఇందాక తిప్పేస్వామిగారు క్లియర్‌గా అడిగారు. కాని మంత్రిగారు మొత్తం సోషల్ వెల్ఫేర్ కలిపి చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మొత్తం వీకర్ సెక్షన్స్ గురించి కాదు నేను అడుగుతున్నది. సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి, గత నాలుగైదు సంవత్సరాలుగా బడ్జెట్‌లొ ప్రపోజ్ చేసిన టోటల్ అమౌంట్ రిలీజ్ చేయకుండా తక్కువ ఖర్చు చేసిన మాట వాస్తవమేనా? రెండవది, 15 పర్సెంట్ ఎస్.సి కాంపొనెంట్ ప్లాన్‌ను గత అయిదు సంవత్సరాలుగా మీరు ఎక్కడా

ఇంప్లిమెంట్ చేయలేదు. ఇప్పటి నుండి అయినా ఆ 15 పర్సెంట్ ఎస్.సి. కాంపొనెంట్ ప్లాన్‌ను ఇంప్లిమెంట్ చేయమని మీరు అన్ని డిపార్టుమెంట్లకు ఆదేశాలిచ్చి, అమలు జరుపుతారా? మూడవది, ఇందాక నేను చాల స్పెసిఫిక్‌గాఅడిగాను మంత్రిగారిని. సాగునీరు ఇస్తేనే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుంది. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ఇంకా లక్ష ఎకరాలకు లిఫ్టుల ద్వారా నీరు అందవలసి ఉంది. ఎప్పుడో రావలసి ఉంది. ఇంతవరకు రాలేదు. అన్యాయం జరిగింది. 9 నెలల క్రితం గవర్నమెంట్ ఒక జి.ఓ.ను ఇష్యూ చేసింది. దాని అతీ గతి ఇప్పటి వరకు లేదు. దానిని వెంటనే టేకప్ చేసి వారి న్యాయమైన హక్కులను కాపాడండి. రాబోయే ఖరీఫ్ పంటకు అయినా నీరు ఇస్తారా?

శ్రీ వై.రామకృష్ణుడు : ఇందాక నేను చెప్పిన ఫిగర్స్ ఒక్క సోషల్ వెల్ఫేరే కాదు, ఎస్.సి., ఎస్.టి., బి.సి. వెల్ఫేర్ మూడు కలిపి చెప్పడం జరిగింది. రెవెన్యూ ఎక్స్‌పెండేచర్‌ను కాని, బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో కాని మీరు చూసినట్లయితే పేజి 38 లో ఫిగర్స్ 1997-98 నుండి 2002-03 వరకు ఉన్నాయి. ఒక్క సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌నే చూసినట్లయితే, 2001-02 రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం రూ. 633 కోట్ల 60 లక్షలు . అంతకు ముందు సంవత్సరం రూ.475 కోట్ల 97 లక్షలు . రాబోయే 2002-03 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.642.75 కోట్లు. ఇట్లా ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. మీరు రిపోర్టు చూడండి. అందులో ఉన్న ఫిగర్స్ నేను చదవడం జరిగింది. ఇదే కాకుండా సోషల్ సెక్యూరిటీ క్రింద వేరే స్కీమ్స్ వస్తాయి. అందులో రైస్ వస్తుంది, హౌజింగ్ వస్తుంది. ఇవన్నీ కూడ వీకర్ సెక్షన్స్‌కు సంబంధించినవే. బడ్జెట్‌లో 50 శాతం కేటాయింపులు ఎస్.సి. కమ్యూనిటీసేకు ఖర్చు పెడుతున్నాం . కావాలంటే, సోషల్ సెక్యూరిటీ క్రింద చేపట్టిన పథకాల లిస్టు తయారుచేసి మీకు పంపిస్తాను. నాకేమి అభ్యంతరం లేదు. ఇకపోతే చంద్రశేఖర్‌రావుగారు మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించి చెప్పారు. దానిని మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు నోట్ చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా డిమాండ్స్ మీ కూడ చంద్రశేఖర్‌రావుగారు మాట్లాడినపుడు మినిస్టర్‌గారు అప్పుడు కూడ సమాధానం చెప్పారు. పాలసీ విషయానికి సంబంధించినట్లయితే, నేను చెప్పగలను. However, we will look into the matter and do whatever is possible...........

డా.ఎం .తిప్పేస్వామి : అధ్యక్షా, మినిస్టర్‌గారు సరిగ్గా చెప్పడం లేదు. ఐ వాంట్ టు ప్రొటెస్టు .

శ్రీ వై. రామకృష్ణుడు : మీ లీడర్ ఉన్నారు కదా చెప్పడానికి.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. లోకాల్టీస్‌లో సి.సి. రోడ్లు మరియు డ్రైనేజ్ ఇస్తామని మొన్న జరిగిన 16వ విడత జన్మభూమిలో అన్నారు. దానికి గాను 10 పర్సెంట్ కాంట్రిబ్యూషన్ కడితే ఎటువంటి పర్మిషన్లు లేకుండానే వర్క్స్ శాంక్షన్ చేస్తామని జన్మభూమిలో చెప్పారు. తరువాత ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక కోటి రూపాయాలు ఇస్తామన్నారు . 70 : 30 ఇస్తామని కూడ జి.ఓ. ఇచ్చారు. దాని ప్రకారం ఎస్.సి., ఎస్.టి. లొకాల్టీల్లో కోట్లాది రూపాయాల కాంట్రిబ్యూషన్ వచ్చింది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 5 కోట్ల 4 లక్షల రూ.ల కాంట్రిబ్యూషన్ వచ్చింది. 1931 వర్క్స్‌కు 51 కోట్ల రూ.లు పైగా ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి మీరు ప్రత్యేకమైనటువంటి గ్రాంట్సు ఇచ్చి ఎస్.సి., ఎస్.టి. లొకాల్టీల్లో సి.సి. రోడ్లు, డ్రైనేజ్ వర్క్స్ చేపట్టేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు : ఎస్.సి., ఎస్.టి. లొకాల్టీస్‌కు సంబంధించి, మేము కాంట్రిబ్యూషన్ అడగటం లేదు. 30 పర్సెంట్ గవర్నమెంట్ షేర్ ఇస్తున్నాం . మిగతా ఏరియాల్లో మాత్రం కాంట్రిబ్యూషన్ అడుగుతున్నాం . అయితే ఎస్.సి., ఎస్.టి. ఏరియాల్లో కాంట్రిబ్యూషన్ కట్టడానికి ఎవరైన ముందుకు వస్తే, అటువంటి వాటికి ఫస్ట్ ప్రయార్టీ ఇస్తున్నాం . అదే విధంగా We have already taken a decision. 16వ విడత జన్మభూమిలో చాల ప్రపోజల్స్ వచ్చాయి. అందులో ఎస్.సి., ఎస్.టి లొకాల్టీస్‌కు సంబంధించి, మిగతా ఏరియాలకు సంబంధించి వచ్చాయి. అయితే వాటిని ఎగ్జామిన్ చేస్తే, కొంతవరకు ఎక్కడో తేడా ఉన్నట్లుగా

కనిపిస్తున్నది. కాబట్టి ఎస్.సి., ఎస్.టి. ఏరియాలకు సంబంధించినంతవరకు కాంట్రిబ్యూషన్ తీసుకోకూడదని నిర్ణయం తీసుకోవడమయింది. అయితే ఒకవేళ కాంట్రిబ్యూట్ చేస్తామని ప్రజలు ఎవరైన ముందుకు వస్తే, ప్రయార్టీ ఇవ్వమని చెప్పడం జరిగింది. సి.సి. రోడ్లు కాని ఇతర లోకల్ వర్క్స్ టేకప్ చేయమని ఆదేశాలు చెప్పడం జరిగింది. టోటల్ అమౌంట్‌లో 30 శాతం ఎస్.సి., ఎస్.టి. లకే ఖర్చు పెడుతున్నాం .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఫైనాన్స్ మినిస్టర్‌గారు కన్వీయినెంట్‌గా ఈ సమస్య గురించి చెప్పడం లేదు. ప్లాన్ అవుట్ లే లో 15 శాతం దళితవర్గాలకు కేటాయించవలసి ఉండగా, గత ఏడెనిమిది సంవత్సరాల నుండి దానిని 3. 45 శాతానికి కుదించిన మాట వాస్తవమేనా? ఈ సంవత్సరం నుండి ప్లాన్ అలొకేషన్‌లో ఎస్.సి. కాంపోనెంట్ ప్లాన్ క్రింద 15 శాతం నిధులు కేటాయిస్తారా, లేదా?

రా.8.30

రెండవది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లక్షలాది కుటుంబాలను ఆదుకోడానికి ఉద్దేశించబడిన బియ్యం పథకంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 5 టన్నుల బియ్యం ఈ సంవత్సరం తీసుకోకపోవడం వాస్తవమా? కాదా? వచ్చే సంవత్సరం ఈ విషయమై తగు చర్య తీసుకుంటారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఓవరాల్‌గా ప్లాన్ అవుట్‌లే చూస్తే ప్రతి డిపార్టుమెంటూ చూడాలి. ఏదో ఒక డిపార్టుమెంటని కాదు. 2 శాతం 3 శాతం అని కాదు. ప్రతి డిపార్టుమెంటులో ప్రతి యాక్టివిటీలో మినిమం ఎక్స్‌పెండిచర్ ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ కింద ఖర్చు పెట్టాలని ఉంది ఆ విధంగా చూస్తే 15 శాతం గాని, అంత కంటే ఎక్కువ గాని దీనిలో వస్తుంది. వారికే విధమైన అనుమానం ఉండనక్కరలేదు. రైస్ డిస్ట్రిబ్యూషన్‌లో రానురాను బిపిఎల్ ఫార్ములా ప్రాపర్ టార్గెటింగ్ చేయడం జరుగుతోంది. మొత్తం రాష్ట్రం అంతా కూడా ప్రతి హౌస్‌హోల్డ్ సర్వే చేయడం జరిగింది. దాని ప్రకారం బిపిఎల్ ఫార్ములా ఎస్టిమేషను వస్తుంది. బెటర్ టార్గెటింగ్ చేస్తున్నాము. అసలు పేదరికంలో ఉన్నవారికే రైస్ డిస్ట్రిబ్యూషను చేయిస్తాము. ఎక్కడా స్టాప్ చేయడం లేదు. లిఫ్ట్ చేయకపోవడం అనే ప్రసక్తే లేదు. బిపిఎల్ ఫార్ములా ప్రకారం సప్లయి చేస్తాము.అందరి కార్డు హోల్డర్సుకూ ఇస్తున్నాము. వైట్ కార్డు హోల్డర్సుకు అందరకూ డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. కొందరికి కూపన్సు కూడా ఇవ్వడం జరిగింది.

శ్రీ డి. నరేంద్రకుమార్ :- ఈనాడు జిల్లాల్లో పిఎఓ సిస్టం ఎస్టాబ్లిష్ చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్పు విద్యా కమిటీలు స్కూలు బిల్డింగ్సు కట్టినపుడు కాంట్రాక్టర్సును ఏవైతే రిక్వయిర్‌మెంట్సు అడుగుతున్నారో అవి ఆర్‌సి గాని, ఇన్‌కంటాక్సు గానీ కంపల్సరీగా ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్పు చేసినవాటికి కూడా కావాలని పిఎఓ ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. దయచేసి ఈ ఆర్‌సి గాని, ఇన్‌కంటాక్సు గానీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్పు విద్యా కమిటీలు చేసే వాటికి లేకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, పిఎఓ సిస్టం ఎగ్జెంప్షను అడుగుతున్నారు. We have to get it examined. We will take a decision after examining the same.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) :- అధ్యక్షా, ప్రతి సంవత్సరం బేగంపేట పబ్లిక్ స్కూలులో, రామంతపూర్ పబ్లిక్ స్కూలులో గిరిజన పిల్లలకు అడ్మిషన్సు ఇస్తున్నారు. ఈ సంవత్సరం బందు చేశారు. గతంలో ఉన్న పిల్లలకు స్కాలర్‌షిప్పు ఇవ్వకపోవడం వల్ల స్కూలు నుంచి బయటకు పంపించారు.

రెండవది, గౌ. ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. దయచేసి మా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం మేము ఉత్తరం ఇస్తున్నాము. వారు ఉత్తరం ముట్టినది, తదుపరి చర్య ప్రిన్సిపల్ సెక్రటరీ తీసుకుంటారని జవాబులో ఇస్తున్నారు. మంత్రులైతే కనీసం ఉత్తరం ముట్టినట్టు కూడా తెలియజేయడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు ఇవ్వాలని కోరుతున్నాను. నాబార్డు, వరల్డు బ్యాంకు, పిఎంజి, మార్కెట్ ఫండ్సు వీటిల్లో మంజూరు ఇవ్వడం లేదు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల విషయంలో వివక్షత చూపిస్తున్నారు.

హౌసింగ్ ఇప్పటి వరకూ ఒక్క ఇల్లు కూడా గత ఏప్రిల్ నుంచి మంజూరు ఇవ్వలేదు. ఇప్పటికైనా మంజూరు ఇస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, హౌసింగ్ గురించి చెబుతూ రఘువీరారెడ్డి గారు 1500 ఇవ్వడం జరిగిందని వారు చెప్పారు. గౌరవ సభ్యులకు అదే జవాబు.

క్రూషియల్ బేలన్సు, డీసెంట్రలైజేషను ప్లానింగ్ గురించి చెప్పారు. దీనిలో క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. ప్లానింగ్ బోర్డ్సుకి ఇవ్వడం లేదు. అక్కడ ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌కి అక్కడుండే పరిస్థితిని బట్టి ఎమర్జెన్సీ ఉంటే అక్కడ రిక్వయిర్‌మెంటును బట్టి ఖర్చు చేయమని చెప్పడం జరిగింది తప్ప, ఎమ్మెల్యేలకు ఇవ్వమని ఎక్కడా అనలేదు. అందరు ఎమ్మెల్యేలూ ఒకటే. నియోజకవర్గంలో ఎమర్జెన్సీ ఉంటే, నీడ్సును బట్టి ఛైర్మన్‌కు ఎంపవర్ చేయడం జరిగింది.

అదే విధంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ గురించి చెప్పారు. We will get it examined.

శ్రీ ఎం. నర్సింహులు(ఆలేరు) :- అధ్యక్షా, హరిజన గిరిజన విద్యార్థులకు 1983కి ముందు హాస్టల్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. ఆ తర్వాత రెసిడెన్షియల్ స్కూల్సును తీసుకు వచ్చి భారత దేశంలోనే ఆదర్శవంతంగా తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కాలేజీలను ప్రమోట్ చేయడం వల్ల దళిత విద్యార్థులలో చైతన్యం వచ్చి, వారు చక్కగా చదువుకుంటున్నారు. ముఖ్యంగా పర్సంటేజ్‌వైజ్ చూస్తే మిగతా విద్యార్థుల కంటే దళిత విద్యార్థులు బ్రహ్మాండంగా చదువుకుంటున్నారు. కాని ఇంటర్మీడియట్ వరకూ చదువుకునే అవకాశం అన్ని రెసిడెన్షియల్ స్కూల్సులో కలిగించాలి. ఎంతో ముందుకు సాగుతున్న ఈ విద్యార్థులకు ఇంటర్మీడియెట్ తర్వాత డిగ్రీ చదువుకోడానికి అవకాశం లేదు. డిగ్రీ చదువుకునే పిల్లలకు హాస్టలు ఫెసిలిటీస్ ఉంటే బాగుంటుందని, వారు బాగా చదువుకుంటారని, కాబట్టి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి, భారతదేశంలో దళిత విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు సాగడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

SRI Y. RAMAKRISHNUDU: The suggestion will be examined.

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట):- మేడమ్ స్పీకర్, రాష్ట్ర జనాభా లో మూడింట ఒక వంతు యువకులున్నారు. సిఎంఇవై గ్రూపులు, సిఎం ఎంపవర్ యూత్ విషయంలో 2000-01లో ముఖ్యమంత్రి గారి ఫొటోతో విజన్ 2020లో సంక్షేమ పథకాలు- స్వర్ణాంధ్రప్రదేశ్‌కు సోపానం అనే బుక్కులో 37,585 గ్రూపులున్నాయి. దాని కింద ఈ గ్రూప్సు రూ.26 కోట్ల 50 లక్షలు బ్యాంకులో పొదుపు చేయడం జరిగింది. ఈ రోజు వరకూ కనీసం ఒక్క గ్రూపుకు కూడా ఈ రెండున్నర సంవత్సరాలలో సిఎంఇవై గ్రూపు కింద ఋణం మంజూరు చేయలేదు. ఒకవిధంగా యువకులను ఈ విధంగా మోసం చేసినట్లే. రెండున్నర సంవత్సరాల తర్వాత రూ.26 కోట్లకు పైగా పొదుపు చేశాక, ఈ 37 వేల గ్రూపులకు ఋణం మంజూరు చేయని విషయం ఆర్థిక మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పాలి. యువకులు పెడదోవ పట్టకుండా, వారు ఎదురుతిరగకుండా మీరిచ్చిన వాగ్దానాన్ని బట్టి, కేటాయింపులు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు ః- తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో ప్రవేశపెట్టిన ముఖ్యమైన పథకాలలో ఈ సిఎంఇవై ఒకటి. ఇందాకా చెప్పాను, డ్వాక్రా, సిఎంఇవై లకు ప్రాధాన్యత నిస్తున్నాము. గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం కొంత వరకూ ఖర్చు చేశాము. ఈ స్కీము అంతటినీ రినొవేట్ చేయాలని, రీఆర్గనైజ్ చేయాలనే ఉద్దేశంతో ఒక డెసిషన్ తీసుకున్నాము. దీనికి న్యూ గైడ్‌లైన్సు పెట్టాము. న్యూ గైడ్‌లైన్సే కాకుండా ట్రైనింగ్ మాడ్యూల్స్ విషయంలో ట్రైనింగ్ ఇస్తున్నాము. డ్వాక్రా స్కీమ్సును, యూత్‌కు సంబంధించిన సిఎంఇవైను ఎఫెక్టివ్‌గా చేసి, పని చేయించాలని, కొత్త సిస్టం ఎడాప్ట్ చేసి, గైడ్‌లైన్సు తయారుచేసి, ఇవ్వడం వల్ల లేట్ అయింది. ఈ సంవత్సరం నుంచి ఎఫెక్టివ్‌గా చేస్తున్నాం.

శ్రీ కె. సత్యనారాయణగౌడ్ ః- అధ్యక్షా, ఇది ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు సంబంధించిన విషయం. నా నియోజవర్గంలో నాన్ కమాండ్ ఏరియాలో చొప్పదండి, రామడుగు మండలాలకు ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌లో మెట్‌పల్లి వద్ద ఉన్న పెదవాగు రిజర్వాయరు నుంచి 23,600 ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంది. మిడ్‌మానేరు డ్యాం నుంచి లిఫ్ట్ ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి గారు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ రోజు సమావేశంలో ఇరిగేషను మంత్రి గారు కూడా ఉన్నారు. కాబట్టి దయచేసి దీనిని ఇన్‌క్లూడ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు ః- అధ్యక్షా, ఈ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ గురించి ఇరిగేషను డిమాండులో మాట్లాడేరు. ఇవన్నీ ఇండివిడ్యువల్ ఇష్యూస్. సంబంధిత మంత్రులు చెప్పారు. ప్రతి ఇండివిడ్యువల్ ఇష్యూ కు ఎప్రాప్రియేషను బిల్లులో సమాధానం చెప్పాలంటే we may not be in a position to answer it. But I will note down it and pass on to the concerned Minister.
రా . 8 . 40

శ్రీ కె . వెంకట రెడ్డి ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే, ఇటీవల ఎస్ఎల్‌బిసి మాధవరెడ్డిగారి ప్రాజెక్టుకు ఒక మోటారు వేశారు . ముఖ్యమంత్రిగారి పర్యటన తరువాత ఆ మోటరును ఆపివేయడం జరిగింది . ప్రభుత్వాన్ని మంత్రిగారిని కోరేది ఏమిటంటే, అక్కడ ఫ్లోరైడ్ సమస్య ఉంది . ఇటీవల హైకోర్టు కూడా ..

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, ఇవన్నీ ఇరిగేషన్ డిమాండ్స్‌లో రెయిజ్ చేశారు . మంత్రిగారు సమాధానం చెప్పారు . మళ్లీ రైయిజ్ చేయవలసిన అవసరం లేదు .

డా వై. ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, నేనైతే క్లారిఫికేషన్ అడగదలచుకోలేదు . వాళ్లు చెప్పినా నూటికి నూటయాభై పాళ్లు కాకి లెక్కలే . ఒక చిన్న ఉదాహరణ మీ దృష్టికి తెస్తున్నాను . ఇంతకు కేవలం 10 నిముషాల ముందే ఎ పి ట్రాన్స్‌కో అసెంబ్లీ కానిస్టిట్యుయెన్సీ వైజ్ డీటెయిల్స్ సభముందుంచారు . నేనైతే చూడలేదు గానీ మా కొలీగ్ సభ్యుడు రఘువీరా రెడ్డిగారు మడకసిర నియోజకవర్గానికి సంబంధించి పేజీ నెం 168 ఎనలైజ్ చేశారు . దాని ప్రకారం ఇ ఎస్ టి సబ్ స్టేషన్స్ 31 . 3 . 96 వరకు 1 ఉంది . 96 నుండి 2001 వరకు 133 కెవి సబ్ స్టేషన్లు 5 వచ్చాయి . 2001 – 2002 వరకు మరొకటి వచ్చింది . మొత్తం వాళ్ల లెక్కప్రకారం క్యుమిలిటివ్స్ 7 ఉన్నాయి . వారి అసెంబ్లీ సిగ్మెంట్‌లో ఒక టే కనపడుతున్నది . మిగిలిన 6 ఎక్కడ ఉన్నాయో అర్థం కాని పరిస్థితి . 33 కెవి సబ్ స్టేషన్లు 96 మార్చి వరకు 7 ఉన్నాయి . 96 నుండి 2001 వరకు 33 కెవి సబ్ స్టేషన్లు ఒక్క అసెంబ్లీ సెగ్మెంట్‌కు 35 వచ్చాయి . ఈ సంవత్సరంలో మరొక 7 వచ్చాయిట . మొత్తం 49 వచ్చాయని ఆయన చెబుతున్నారు మేము నమ్మాలి . నిజంగా 96 వరకు ఉన్నవి 7 అనేది కరక్టు . ఈ 7 సంవత్సరాలలో 2 వచ్చాయనేది కరక్టు మొత్తం 9 అయితే, 49గా చూపిస్తున్నారు . డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌పార్మర్స్ 96 వరకు 439 ఉంటే 96 నుండి 2001 వరకు 2783 వచ్చాయని అన్నారు . మళ్లీ ఈ సంవత్సరం

మరొక 703 వచ్చి, వెరసి 3925 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఒక్క అసెంబ్లీ సిగ్మెంట్‌లో ఉన్నాయని చెబితే మేము నమ్మాలి . ఇంతకుముందు చాలాసార్లు చెప్పాను, చెవిలో క్యాబేజిపువ్వా లేకపోతే కాలిఫ్లవర్ పువ్వా మాకు అర్థం కాని పరిస్థితి . కుప్పంకు సంబంధించి క్లీన్‌షీట్ ఉంది . ఏమీ లేదు . ఇటువంటి కాకిలెక్కలు వీరు చెబుతారు కాబట్టి నేను అడగదలచుకోలేదు .

ఇప్పటికి 29 రోజులుగా అసెంబ్లీ సమావేశాలలో మేము మాట్లాడినదానివలన, మేము చేసిన సద్విమర్శల వలన వాళ్ల ఆలోచనా విధానం మారిందా అంటే, ఏమీ మారలేదని చెప్పడానికి చింతగా ఉంది, బాధగా వుంది . ఇప్పటికి కూడా అంటున్నారు . సిపిఎం సభ్యులను, మీరు ఒక్కొక్క ఎలక్షన్‌లో ఒక్కొక్క ఎలయన్స్ అని . అధ్యక్షా, ఆన్ హోలీ ఎలయన్స్ బిజెపి లాంటి మతతత్వ పార్టీలతో మీరు చేసుకుని వాళ్లను అంటారే ? ఇది ఎక్కడ న్యాయం అధ్యక్షా . కాబట్టి ఇటువంటి మాటలతో తెలుస్తుంది . మీరు ఎవరినయినా యూజ్ అండ్ త్రో పాలసీలో వున్నారు . ఎవరినయనా వాడుకుంటారు, వారితో అవసరం అయిన తరువాత తీసిపారవేస్తారు . ఇటువంటి కార్యక్రమాలు దయచేసి ఇప్పుడు కూడా ఈరోజు వరకు మీ ఆలోచనా విధానంలో కొంచెం కూడా మార్పు రాలేదు కాబట్టి మిమ్ములను క్లారిఫికేషన్ అడగడం దండగ అని మేము ప్రొటెస్ట్ చేయదలచుకున్నాము . మేము మా నిరసన తెలుపుతున్నాము . ఈ ప్రభుత్వం యొక్క పరిస్థితికి ఇప్పటికే కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా చేసిన సెన్స్యూర్‌లను కేవలం వారు చేసిన అబ్జక్షనటుల్ పేరాస్ మటుకు సవరించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు . సమర్థించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు . 15 వేల ఫైండింగ్స్ అబ్జక్షనబుల్ ఉంటే, మెత్తటిచెప్పుతో కొట్టినట్లు ఎన్ని రకాలుగా అభిశంసించినా అది అభిశంసనే కాదంటున్నారు . మీ ఇష్టం . మాకేమీ అభ్యంతరం లేదు .

( ఇంటరప్షన్స్ )

మీరు అట్లాగే అనుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు .

( ఇంటరప్షన్స్ )

మేడమ్ స్పీకర్: సభ్యులు మాట్లాడేప్పుడు ఏదైనా అబ్జక్షనబుల్ పదాలు ఉంటే వాటిని ఎక్స్‌పంజ్ చేస్తున్నాను .

( ఇంటరప్షన్స్ )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఎందుకండీ అంత బాధపడుతున్నారు ? మేము ఏదైనా మాట్లాడితే మీరు పట్టించుకోరు . మేము చేసిన విమర్శలు ఒక విమర్శలేనా అంటారు . కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ స్వామీ . హైకోర్టు జడ్జికి సమానమైన హోదాకల పెద్దమనిషి ఆయన అభిశంసించినా అది అభిశంసన కానే కాదు . మాకు పూలజల్లులు అని మీరు అనుకుంటే మిమ్ములను ఏమి అనాలో నాకు అర్థం కావడంలేదు . విమర్శలను సరిగా అర్థం చేసుకోండని కోరుతున్నాను .

మేడమ్ స్పీకర్ : కేవలం మీ ప్రొటెస్ట్ చెప్పండి.

( ఇంటరప్షన్స్ )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః గడిచిన మూడు సంవత్సరాలుగా ...... అంతటి బాధగా ఉందా మెత్తటి చెప్పు అంటే, మెత్తటిచెప్పు విత్‌డ్రా చేసుకుంటాను సరేనా ... మెత్తటి చెప్పుతో కొట్టారు అనే పదాన్ని విత్‌డ్రా చేసుకుంటాను .

మేడమ్ స్పీకర్ ః ఏదిపడితే అది మాట్లాడితే ఎట్లా ?

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః మామూలుగానే అభిశంసించారు అంటాను . సంతోషమేనా ? మెత్తటిచెప్పు అనే పదాన్ని విత్‌డ్రా చేసుకుని, మామూలుగానీ అభిశంసించారు . మీకు చీమ కుట్టినట్లుగా కూడా లేదు . మామూలుగాన మీ చర్మం బాగా మందంగా ఉందని .....

మేడమ్ స్పీకర్ ః కూర్చోండి రాజశేఖర రెడ్డిగారూ, ప్లీజ్ వినండి . నేను ఇంకా ఒక రూలింగ్ ఇవ్వాల్సి ఉంది . సభ్యులు ప్రొటెస్ట్ చెప్పేప్పుడు ఈ విధంగా చెప్పాలని దీని విషయంలో ఒక రూలింగ్ ఇవ్వాల్సి ఉంది . ఏది పడితే అది మాట్లాడితే ఎవరు వూరుకుంటారు ? ప్రొటెస్ట్ చెప్పేవిధానంలో ప్రొటెస్ట్ చెప్పండి -- No body will object to it.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, మీరు ఈ హౌస్‌లో అప్రొప్రియేషన్ బిల్ పాస్‌చేసుకుని పోయే సమయంలో ఫైనాన్స్ మినిస్టరుగారు మాట్లాడుతూ నేను గట్స్ ఉన్నాయా అని మాట్లాడాను, బయట ఫ్రెండ్స్ మీరు అంత పరుషమైన పదాలతో మాట్లాడారు ఎందుకు మాట్లాడారు అన్నారు . దానికి నేను చింతిస్తున్నాను అని ఇక్కడ చెప్పడం జరిగింది . ఇదే హౌస్‌లో ప్రతిపక్ష నాయకుడికి హుందాతనం ఉండాలి . మాటజారితే వెనక్కు తీసుకోలేరు . కనీసం ఆ మాత్రం కూడా ఆలోచించకుండా మామూలుగా కాగ్ చాలా సార్లు రిపోర్టు ఇస్తారు . పిఏసి, పియుసి వారు వెరిఫైచేస్తారు . గవర్నమెంట్ ఉంది, రెమిడియల్ మెజర్స్ తీసుకుంటాము . అన్ని అబ్జర్వేషన్స్ ఎక్కడికక్కడ వైరెఫై చేసి దానిపై యాక్షన్ తీసుకుని మళ్లీ కాగ్ కు సబ్మిట్ చేస్తాము . కాగ్ ఎన్నోసార్లు చెప్పారు . ఫస్ట్‌టైం ఎ పి గవర్నమెంట్ మేము పంపిన అబ్జర్వేషన్స్‌ను సీరియస్‌గా తీసుకుంటున్నారు . మేము దీనిని అప్రిషియేట్ చేస్తున్నాము అని నాకు కూడా చెప్పడం జరిగింది . ఆవిధంగా ప్రతి ఒక్కదానిని సీరియస్‌గా తీసుకుంటున్నాము . ఈరోజు అసెంబ్లీలో కూడా 'యాన్ ఇష్యూలెస్ అసెంబ్లీ సెషన్' మీ డక్కన్ క్రానికల్ మీ పేపర్, మొన్నటివరకు మీ ఎం పి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది . ఈ రోజు అసెంబ్లీలో కనీసం ప్రజలు వాచ్ చేస్తున్నారు అని కాకుండా మీ ఆలోచించుకోవాలి . కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి నాయకుడు దొరికాడు అంటే 100 సంవత్సరాల చరిత్ర కల పార్టీకి ఇలాంటి నాయకుడు దొరికాడంటే మీ దురదృష్టం . మీపార్టీ సభ్యులంతా సిగ్గుతో తల వంచుకోవాలి తప్ప మీ నాయకుడికి ఇలాంటి మాటలు తప్ప ఇంకొక మాటలు రావు . చిన్నప్పటి నుండి ఆయన నేర్చుకున్న మాటలు అవి . ఎందుకంటే ఆయన సభ్యుత . ఆయన నోట్లో నుండి దీనికంటే మంచి మాటలు వినే పరిస్థితి రాదు . మనం ఏమీ భయపడక్కరలేదు . ఇప్పుడు కాదు . మీరు ఎన్నికల్లో ఎన్నోసార్లు మాట్లాడారు . బయట ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు . మీ నోటి నుండి ఎలాంటి మాటలు వస్తున్నాయి ? రాజశేఖర రెడ్డిగారికి రెండు క్యారక్టర్స్ ఉన్నాయి . అప్పుడప్పుడు యాక్ట్ చేస్తారు . నిజమైన స్వరూపం అప్పుడప్పుడు వస్తుంది . ఇప్పుడు కూడా వచ్చింది . నిజమైన రాజశేఖర రెడ్డిగారి స్వరూపం వచ్చింది తప్ప ఇంకొకటి కాదు . మీ పార్టీ అంతా ఆలోచించుకుని మీ ఏ నిర్ణయం తీసుకున్నా బాధ లేదు . ఈ హౌస్ హుందాతనం కాపాడవలసిందిగా మరొకసారి కాంగ్రెస్‌పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను . ప్రతిపక్ష పార్టీలు మీరు ఆలోచించాలి . రాజశేఖర రెడ్డిగారిని మీరు ఎన్నోసార్లు సమర్థించారు ఇలాంటి సంఘటనను మీరు ఖండిస్తారా లేక మీరు కూడా సహకరిస్తారా ?

రా.8.50

ప్రతిపక్షాలు మీరు ఆలోచించుకోవాలి.  ఈ రోజు రాజశేఖర రెడ్డిగారిని ఎన్నో సందర్భాలలో సమర్ధించే మీరు ఇటువంటి సంఘటనలను ఖండిస్తారా లేకపోతే మీరు కూడా సమర్ధిస్తారా అనేది ఆలోచించుకోవాలి.  చంద్రశేఖర రావు గారు ఒక మాట మాట్లాడారు.  నేను కొంచం గట్టిగా మాట్లాడితే ముఖ్యమంత్రిగారు కోపపడుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదని అంటే నేను బాధ పడ్డాను.  ఎందుకో ఎమోషన్ వచ్చింది, ఎందుకో కోపం వచ్చింది.  చంద్రశేఖర రావు గారూ, నరసింహయ్య గారూ, ఒవైసీ గారూ, బి.జె.పి. నాయకులూ ఆలోచించాలి.  ఒక మనిషిని ఈ విధంగా మాట్లాడితే, మేము కూడా మనుషులమే కాబట్టి ఒకప్పుడు కాకపోతే ఇంకొకప్పుడైనా రియాక్ట్ అవుతాము.  ఇటువంటి ప్రతిపక్ష నాయకులు వున్నారు కాబట్టి మాకు ఇంకొంచం ఓపికను ప్రసాదించమని భగవంతుని కోరుతున్నాను.

DR. Y.S. RAJASHEKHAR REDDY: Thanks a lot for your wonderful sermon. అధ్యక్షా, నేనైతే కాగ్ రిపోర్ట్‌లో మెత్తని చెప్పుతో కొట్టారు అన్న మాట వాస్తవం.  అటువంటి పరుష పదజాలాలు ఎందుకు వస్తాయి అంటే, మీరు వాటిని గురించి పట్టించుకోవడం లేదు కాబట్టి వస్తాయి.  కాగ్ రిపోర్ట్ గురించి చాలా ఖచ్చితంగా పట్టించుకుంటామని అన్నారు.  కాగ్ సక్సెసివ్ ఇయర్స్‌లో 3 సార్లు ప్రతి సంవత్సరమూ  జి.వి.కె. కు, స్పెక్ట్రమ్‌కు రు.200 కోట్లకు అధికంగా ఇస్తున్నారని అంటే, దానిని మీరు పట్టించుకోవడం లేదని సవినయంగా అడుగుతున్నాను.  మరి దానికి జవాబు చెబుతారా?  నేనేమో ముఖ్యమంత్రి గారిని – ముఖ్యమంత్రిగారిని కూడా అనలేదు, ఈ ప్రభుత్వాన్ని అభిశంసించిన పద్ధతిలో కాగ్ మెత్తని చెప్పుతో కొట్టారని అన్నాను తప్ప మరొకటి కాదు.  నేను అన్నాను కాని, అన్న తరువాత బాధ పడ్డాను, విత్‌డ్రా చేసుకున్నాను.

కానీ, వీరి శాసన సభ్యులే, చంద్రబాబు నాయుడి మామగారి మీద చెప్పులు విసిరిన విషయం ఎవ్వరూ మరచిపోలేదు. దయచేసి గురివింద గింజ నీతి చెప్పవద్దు.  ముఖ్యంగా చంద్రబాబు నాయుడి గారికీ, నాకూ వున్న పాత స్నేహాన్ని గురించి ఆలోచన చేస్తే, ఆయన గారి టోటల్ క్యారెక్టర్ నాకు పూర్తిగా తెలుసు, నా టోటల్ క్యారెక్టర్ గురించి ఆయనకూ పూర్తిగా తెలుసు.  నాకు పెద్దగా దీని గురించి ...

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

నేనైతే ఇప్పటికి కూడా మనవి చేస్తున్నాను.  రెవిన్యూ డెఫిసిట్‌ను ఏ కొంచం కూడా తగ్గించుకునే ప్రయత్నం చేయకపోవడానికి నిరసనగా, బడ్జెట్‌లో ఎంతో కొంత సేవింగ్స్  వచ్చినా, దాదాపు రు.400 కోట్ల సేవింగ్స్ వచ్చినా, కొత్త రేషన్ కార్డులను ఇవ్వకపోవడానికి నిరసనగా, మరీ ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజక్ట్‌లకు అవసరమైన మేరకు కేటాయింపులు చేయకపోవడానికి నిరసనగా, రిఫార్మ్స్ అంటే కేవలం ఛార్జెస్ పెంచడమే, ప్రజల నడ్డి విరగగొట్టడమే అనే విధానానికి నిరసనగా, ఇప్పటికే ఎన్నోసార్లు ఇది కూడా చెప్పాను, రాష్ట్రం మొత్తం కరువు రక్కసి కబంధ హస్తాలలో విలవిల్లాడుతున్నా ఈ రోజుకు కూడా కనీసం కరువు పరిస్థితుల దృష్ట్యానైనా రాష్ట్రంలోని రైతాంగానికి ఫ్రీ కరెంట్ ఇవ్వకపోవడానికి నిరసనగా కాంగ్రెస్ శాసన సభా పక్షం we don't want to be a party in this Misappropriation Bill to be passed. ఈ కార్యక్రమాన్ని మేము బహిష్కరిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేసారు)

డా. కె.లక్ష్మణ్ ః  మేడమ్ స్పీకర్, గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ అని, అన్‌హోలీ అలయెన్స్ అని చెప్పి వారు ప్రస్తావించం జరిగింది.  రాజశేఖర రెడ్డి గారి యొక్క అక్కసు అంతా భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీతో కలిసి ఎన్నికలలో పోటీ చేయడంవల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేదని.  ఆ

అక్కసుతో భారతీయ జనతా పార్టీ మీద వారు బురద చల్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవంగా ఈ రోజు కేరళలో మతతత్వ పార్టీ అయిన ముస్లిం పార్టీతో కాంగ్రెస్ పార్టీ పొత్తును కొనసాగిస్తున్న విషయాన్ని వారు మరచిపోతున్నారు.

అంతే కాదు, భారతీయ జనతా పార్టీ సెక్యులర్ పార్టీ అనే విషయం దేశ వ్యాప్తంగా అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ పార్టీలో పి.సి.సి. అధ్యక్షునిగా, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మెంబర్‌గా, కేంద్ర మంత్రిగా దాదాపు 30 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కమాలుద్దీన్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ అవకాశ వాద రాజకీయానికి, వారి కుతంత్రాలకు విరక్తి చెంది భారతీయ జనతా పార్టీలో చేరిన విషయం వారికి కనువిప్పు కావాలి. అటువంటి అనేక మైనారిటీలు భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నారు.

గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ వారి భాషను ఉపయోగించారు. వారికి ఆవేశం వచ్చినపుడు ఆలోచనను పూర్తిగా మరచిపోయి మాట్లాడతారు. గతంలో కూడా ఈ అసెంబ్లీలో నాగేందర్ గారు ఏదో ఒక అంశం మీద మాట్లాడే ప్రయత్నం చేస్తే, నేను దానిని ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తే, దౌర్జన్యం చేస్తున్నారు, రౌడీయిజం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని మాట్లాడారు. ఈ అసెంబ్లీలో అందరికీ తెలుసు, నేను ఏనాడైనా సీటు ఒదిలి ఒక్క మాట మాట్లాడానా? అటువంటి నన్ను గురించి ఆ విధంగా మాట్లాడారు అంటే, వారి సంస్కృతి ప్రజలకు అందరికీ తెలుసు, ప్రజలందరూ గమనిస్తున్నారు. లైవ్ టి.వి. వుండడంవల్ల రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు కాబట్టి వారు ఆవేశాలకు తావు లేకుండా హుందాగా ప్రవర్తిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ శాసన సభలో గతంలో పద్దుల మీద చర్చ జరిగినపుడు కాని, బడ్జెట్‌పై మాట్లాడినపుడు కాని, గవర్నర్ అడ్రస్ మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగినపుడు కాని, అనేక పర్యాయాలు డిమాండ్ చేసినప్పటికీ కృష్ణా గోదావరీ నదుల ప్రాజెక్ట్‌లలో తెలంగాణా వాటా ఎంత ఇస్తారంటే ప్రభుత్వం తేల్చి చెప్పనందుకు, తెలంగాణా ప్రాంత ప్రాజక్టులకు చాలా తక్కువగా నిధులను కేటాయించినందుకూ, అదే విధంగా తెలంగాణా ప్రాంతంలో వున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నిటినీ మూసివేస్తూ, కొత్తగా పరిశ్రమలు రాబట్టడానికి ప్రయత్నాలు ముమ్మరంగా సాగించనందుకు, వ్యవసాయం, విద్యుచ్ఛక్తి ప్రాజక్టులు లేని ప్రాంతాలలో ఉచితంగా కరెంట్ ఇవ్వమని కోరితే నిరాకరించినందుకు, అదే విధంగా దళిత వర్గాలకు సంబంధించిన ఎలొకేషన్స్ మీద అడిగితే సరియైన, స్పష్టమైన సమాధానం చెప్పలేదు. వీటికి అన్నిటికీ నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. సభ్యులు వాకౌట్ చేసారు)

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, as a Political Party, the Telugu Desham Party has got a remarkable record. Out of twenty years, they have been in power for fifteen years. But, because of sacrificing their ideologies and deviating from its secular agenda and because of their anti-peoples' polices for the last six years, heavy additional burden has been put on the people of Andhra Pradesh in the form of taxes viz. power tariff hike, municipal taxes etc. The Hon'ble Minister for Finance and Legislative Affairs has failed to answer to the specific questions posed by our party. He has failed to answer to the additional allocation of budget towards educational upliftment of the minorities in the state. He has failed to answer to bring the Krishna River waters to the Hyderabad City. No power on this earth can save this Telugu Desham Party Government. As a result of all these things, our party is staging a walk-out.

(MEMBERS OF THE AIMIM STAGED WALK OUT)

రా.9.00

శ్రీ నోముల నర్సింహయ్య: నాకు ఆర్థిక శాఖామంత్రిగారంటే చాలా గౌరవం ఉంది. మా పార్టీ రాజకీయ విధానాల కోసం నేను ఏ వాగ్దానానికైనా సిద్ధపడిన వాడిని. ద్రవ్య వినియోగబిల్లుకు సంబంధించి దుబారా ఎక్కువవుతోంది. దుర్వినియోగం అవుతోందని చెబితే అది వినడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రత్యేకించి విద్యార్థులకు 2000.2001 సంవత్సరానికి ఎలొకేట్ చేసింది రు.370 కోట్లలో రు.143 కోట్లు మాత్రమే అంటే, 1.7 శాతం మాత్రమే. ప్రత్యేకించి దీనిని ఏ విధంగా కాంపెన్‌సేట్ చేస్తారని అందరూ అడిగారు. మేమూ గుర్తు చేశాము. దానికి స్పష్టమయిన సమాధానం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన అమౌంట్ రిలీజు చేయలేదని స్పష్టంగా చెప్పాను. దానికీ సమాధానం లేదు. గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాగురించి అడిగితే దానికీ సమాధానం లేదు. ఆదరణ పథకానికి సంబంధించి రికవరి లేదు. వెనకబడిన వర్గాలైన 1 కోటి 80 లక్షల కుటుంబాలను ఏ విధంగా ఆదుకుంటారని అడిగితే దానికీ సమాధానం లేదు.మేము చెప్పేదంతా తప్పు, వారు వాస్తవాలు చెబుతున్నారు అంటే అది సరయినది కాదు. సెక్యులరిజం విషయంలో గుజరాత్‌లో ఒక హైకోర్ట్ జడ్జ్ ఖాద్రీగారు తప్పిపోయి ఇంకొక హైకోర్ట్ జడ్జ్ ఇంట్లో కాపురం చేసినటువంటి దుస్థితి వచ్చినా, సెక్యులరిజాన్ని వారు బలపరుస్తున్నారు. వారు విధానాలు మార్చుకోకపోవడంవల్ల ఆంధ్రదేశానికి అన్ని రకాలుగా శని వచ్చింది. పేదప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సంస్కరణల పేరుతోభారాలు వేస్తున్నారు. ఎంతచెప్పినా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

( అంతరాయం )

ఆ విధమయిన అరుపులు, బ్రూటల్ మెజారిటితో వారు ముందుకు పోతున్నారు. సిపిఐయం పక్షాన ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐయం గౌరవ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

మేడమ్ స్పీకర్: నన్ను మీరు ఒక రూలింగ్ అడిగారు. ఆరూలింగ్ వినకుండా వెళ్లిపోతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: గౌరవ సభ్యులు చంద్రశేఖరరావుగారు మాట్లాడుతూ, బ్యాక్‌వర్డ్ ఏరియాస్, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతాలకు ప్రాముఖ్యతను ఇవ్వలేదు, నేను చాలా అడిగాను, ప్రభుత్వం రెస్పాండ్ కాలేదుఅని వాకౌట్ చేసి వెళ్లారు. ఉన్న ఫ్యాక్ట్స్ వారికి తెలుసు. వారు ప్రభుత్వంలో చాలా సంవత్సరాలు పని చేశారు. వారు కూడా ప్రభుత్వం తరఫున ఇదే శాసనసభలో బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌ను చంద్రబాబునాయుడు ప్రభుత్వ పరిపాలనలో ఏ విధంగా డెవలప్ చేశామనేది చాలాసార్లు పాజిటివ్‌గా ఆర్గ్యూ చేసిన సంధర్భాలు ఉన్నాయి. దానిని వారి మరవరాదు. ఏ ఏరియా అయినా, బ్యాక్‌వర్డ్ అయితే, దానిని ప్రియారిటీగా తీసుకొని దానిని అభివృద్ధి చేయాలనే సదుద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఉందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

నేను ఇందాకే చెప్పాను. ఎప్పుడూ లేనటువంటిది ఈనాడు జిల్లా స్థూలాదాయాన్ని కూడా చూస్తున్నాము. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు మొన్ననే శాసనసభలో చెప్పారు. మండల స్థూలాదాయాన్ని కూడా తీసుకురావాలని అన్నారు. పక్కాగా క్రైటీరియా పెట్టుకోవాలి, ఆ యూనిట్ అక్కడ ఏ విధంగా డెవలప్ అయ్యింది వేరియస్ ప్యారామీటర్స్‌లో దానిని ఆధారం చేసుకొని ఫర్దర్‌గా ఇన్‌వెస్ట్‌మెంట్ చేయాలి. అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉంది, చేస్తున్నామని ఇందాక కూడా చెప్పడం జరిగింది.

ఇరిగేషన్‌ను ప్రత్యేకించి తీసుకున్నట్లయితే, ప్లాన్ అలొకేషన్ ఈ సంవత్సరం 2002.03కి చూసినట్లయితే, రు.1792.91 కోట్లు అయితే, దానిలో రు.841.99 కోట్లు ప్రత్యేకించి తెలంగాణాకి ఇవ్వడం జరిగింది. మొత్తం రాష్ట్రప్లాన్ ఇరిగేషన్ ఇఅలొకేషన్‌లో ఇది 47 శాతం. ఆ విధంగా చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. టోటల్ స్టేట్ అలొకేషన్‌లో 47 శాతం ప్రత్యేకించి తెలంగాణాలో ఉండ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కి, ఇరిగేషన్‌కి ఈనాడు ఖర్చుపెడుతున్నాము. బ్యాక్‌వ ర్డ్ ఏరియాస్‌కి సబంధించి ఈ ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్ అదిఅని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

రాయలసీమకు సంబంధించినంతవరకూ రు.481.65 కోట్లతో చేస్తున్నాము. నార్త్ కోస్టల్ ఏరియాస్‌కి ఇంచుమించు రు.132 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. కోస్తాకి మిగతా అమౌంట్ కూడా ఖర్చు పెడుతున్నాము.నార్త్ కోస్టల్ ఏరియాస్‌కి, తెలంగాణాలో ఉన్న ప్రాజెక్ట్స్‌కి, రాయలసీమలో ఉన్న బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కి ఇవన్నింటికి ప్రియారిటి ఇచ్చి చూసినట్లయితే మొత్తం మన టోటల్ ప్లాన్ అలోకేషన్‌లో 47 శాతం ప్రత్యేకంగా తెలంగాణాకు వెళుతుంది. దీనిలో ఏ విధమయిన సందేహం లేదు. ఇది తెలిసినా వాకౌట్ చేయడం సత్‌సాంప్రదాయం కాదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఇక రెండవది జిడిపి. ప్రతి ఒక్కరూ ఊహించుకొని ఈ జిల్లా బాగుందంటే, ఈ జిల్లా బాగాలేదు, ఈ ప్రాంతం బాగుంది అంటే ఆ ప్రాంతం బాగా లేదని అంటున్నారు. మనకి వరల్డ్‌వైడ్ ఒక సిస్టం ఉంది. ఏ దేశం, ఏ ప్రాంతం, ఏ రాష్ట్రం అభివృద్ధి చెందిందో చెప్పడానికి అక్కడున్న ఎకనామిక్ గ్రోత్‌ను తీసుకోవడం జరుగుతుంది. శ్రీకాకుళం నుండి అన్ని జిల్లాలవారీగా గ్రోత్ రేటును తీసుకుంటే చాలా క్లియర్‌గా అంతా కనిపిస్తుంది. లాస్ట్‌టైమ్ చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. జిల్లాలవారీ స్థూలాదాయ గ్రోత్ రేట్ చూసినట్లయితే, ఇలా ఉంది.

| జిల్లా | పర్సంటేజ్ |
|---|---|
| నల్గొండ | 15.85 |
| ఖమ్మం | 25.63 |
| వరంగల్ | 34.06 |
| కరీంనగర్ | 7.5 |
| ఆదిలాబాద్ | 12.4 |
| నిజామాబాద్ | 14.58 |
| మెదక్ | - 3.25 |
| హైదరాబాద్ | 0.025 |
| రంగారెడ్డి | 7.5 |
| మహబూబ్‌నగర్ | 14.99 |
| కర్నూలు | 12.56 |
| అనంతపురం | 31.9 |
| కడప | 10.34 |
| చిత్తూరు | 7.72 |
| నెల్లూరు | 3.7 |
| ప్రకాశం | 16.74 |
| గుంటూరు | - 2.76 |
| కృష్ణా | - 4.08 |
| పశ్చిమ గోదావరి | 11.98 |
| తూర్పు గోదావరి | 30.34 |

| | |
|---|---|
| విశాఖపట్టణం | 35.59 |
| విజయనగరం | 11.01 |
| శ్రీకాకుళం | 8.97 |

ఎకనామిక్ గ్రోత్ రేటు ఈవిధంగా ఉంది. 1994 నుండి 1999 వరకూ చేశాము. 1999.2000 ఇప్పుడు చేస్తున్నాము. అదేవిధంగా, ఒక్కో సంవత్సరం చూసుకుంటూ వస్తున్నాము. మండలాలు చేస్తున్నాము. దీనినిబట్టి ఏ విధంగా డెవలప్‌మెంట్ జరిగింది, అగ్రికల్చర్, ఇండస్ట్రియల్ సెక్టార్ ఎలా ఉంది, సర్వీస్ సెక్టార్ ఎలా ఉందిఅనేది తెలుస్తుంది. కోస్తాలో అగ్రికల్చర్ సెక్టార్ బాగా ఉంది. తెలంగాణాలోఇండస్ట్రియల్ సెక్టార్ బాగా ఉంది. హైదరాబాద్, విశాఖపట్టణం పట్టణాలు చూసినట్లయితే సర్వీస్ సెక్టార్ బాగా ఉంది. మొత్తానికి యూనఫార్మిటి రావాలి. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సమతుల్యంగా అభివృద్ధి చేయాలన్న కమిట్‌మెంట్ చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వానిదని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను. స్టేట్ జిఎస్‌డిపి ఇంతకుముందే మొదటి స్పీచ్‌లోచెప్పడం జరిగింది. ఇందాక బడ్జెట్ గురించి సరిగ్గా మాట్లాడలేదు. ఇందాక చదివి వినిపించాను.

రాజ్యాంగబద్ధంగా ఈ సెషన్ బడ్జెట్ పాస్ చేసుకోవడం, డిమాండ్స్ డిస్‌కస్ చేసుకోవడం గురించి ఉంది. డిమాండ్స్‌కి సంబంధించి దాదాపు రు.40,000 కోట్లు పాస్ చేసుకొని డిస్‌కస్ చేసుకొని డిబేట్ చేసుకోవాలంటే వారికి శ్రద్ధ లేదు. ఎస్ఎన్‌క్యూ, క్వశ్చన్స్‌లో దాదాపు రెండున్నర గంటల సమయాన్ని ఎవరు వృధా చేస్తున్నారన్నది చాలా స్పష్టంగా అర్ధమవుతుంది. అసలు పద్ధతి లేదు. రూల్ 74, 304, ఎస్ఎన్‌క్యూస్ దేనికీ పద్ధతి లేదు. ఏదయినా ఏ టు జడ్ ఒకటే సిస్టం. మేము అనుకున్నదే అసెంబ్లీలో జరగాలి. మేము చెప్పినట్లు జరగాలి. స్పీకర్ మీద అనరాని విధంగా మాట్లాడడంఅనే పద్ధతి బహుశా గత శాసనసభ చరిత్రలో మేము ఎప్పుడూ చూడలేదు. ముఖ్యమంత్రిగారు ఎక్కువగా పని చేస్తూ ఉంటారు. 18 గంటలు రోజుకు పని చేసి చాలకష్టపడి ఇవన్నీ స్కీమ్స్, కొత్త కొత్త రూల్స్ పెట్టి కొత్త కొత్త టెక్నాలజీని అడాప్ట్ చేస్తూఉంటారు. ప్రజలను మెప్పించాలి, మళ్లీ మనం అధికారంలో ఉండాలని అంటారు.

ఇక్కడ రాజశేఖరరెడ్డిగారి ప్రవర్తన చూస్తే, కష్టపడకుండానే ప్రభుత్వం వచ్చే సందర్భం కనబడుతుందని ఉంది. ఈ విధమయిన వాతావరణం చూస్తూ ఉంటే, ఎలాఅనిపిస్తుందంటే, వారు 1994లో ఓడిపోయారు. 1999లో వారి నాయకుడు అతిగా బిహేవ్ చేసి ఓడిపోయారు. ఈ రాజశేఖరరెడ్డిగారు ఇలాగే కంటిన్యూ అయితే అతి సునాయాసంగా మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయంఅనేది గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇదేకాకుండా, నిన్న 20 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ ఫంక్షన్‌లో హోమ్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, ఏ ఉద్దేశాలతో, ఏ ఆశయాలతో ఈ తెలుగుదేశంపార్టీ పెట్టబడిందో ఆ ఆశయాలకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యం. ఈ రాష్ట్రంలో అన్ని రంగాలలో సమతుల్యాన్ని సాధించి పేదరికాన్ని నిర్మూలించి 2020కి స్వర్ణాంధ్రప్రదేశ్‌ని సాధించడం ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఆలోచనా, విశ్వాసం. దానికి కట్టుబడి ఉందని కూడా ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను.
రా.9.10

మైసూరా రెడ్డి గారు కథ చెప్పడం జరిగింది. చిట్ట చివరగా ఒక చిన్న కథ చెప్పి ముగిస్తాను. తల్లి పిల్లవాడిని ఒడిలో పెట్టుకుని చందమామను చూపుతూ ముద్దలు నెమ్మదిగా తినిపిస్తూ వున్నట్లుగా చేస్తున్నది టిడిపి ప్రభుత్వం అని మైసూరా రెడ్డిగారు అన్నారు. వారు కరెక్టే చెప్పారు. ఎందుచేత నంటే , జనరల్‌గా చందమామను చూపించి తల్లి పిల్లవాడికి ముద్దలు తినిపిస్తూ ఉంటుంది. మేము అలా చేస్తున్నామన్నారు. నిజమే మేము అలా రాష్ట్రానికి తినిపిస్తున్నాము. కానీ వారు ప్రభుత్వంలో ఉన్న సమయంలో పిల్లవాడికి పెట్టకుండా ముద్ద అంతా వాళ్లే తిన్నారు. అందుచేత ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు. మేము రాష్ట్రానికి బాగా తినిపిస్తున్నాము. రాష్ట్రాన్ని బాగా బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నాము. అన్ని రంగాలలోనూ ముందుకు తీసుకు పోతున్నాము. Therefore, I request this august House to pass the Appropriation Bills.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2002 be taken into consideration"

(PAUSE)

Motion adopted and the Bill was considered.

**CLAUSES**

MADAM SPEAKER: There are no amendments to the Clauses 2, 3, Schedule 1, Enacting Formula and Long Title.

The question is:

"That Clauses 2, 3, Schedule 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

Motion was adopted and the Clauses 2, 3, Schedule 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2002 be passed"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2002 be passed"

(PAUSE)

Motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The question is

That the Andhra Pradesh Appropriation (No.2) Bill 2002, be taken into consideration.

The Motion was adopted and the bill was considered.

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (నెం .2)

**CLAUSES 2, 3, SCHEDULE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MADAM SPEAKER: There are no amendments to the Clauses 2, 3, Schedule 1, Enacting Formula and Long Title.

The question is:

"That Clauses 2, 3, Schedule 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

Motion was adopted and the Clauses 2, 3, Schedule 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill 2002 be passed"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill 2002 be passed"

(PAUSE)

Motion was adopted and the Bill was passed.

## గౌరవ సభాపతి రూలింగ్

## ఎవరైనా గౌ.సభ్యుడు ఏదైనా అంశంపై నిరసన తెలియజేసే సందర్భంగా ఆరోపణకు గురైన గౌ.సభ్యుడు వివరణ ఇవ్వడం గురించి

MADAM SPEAKER: On 19th March, 2002, Sri N. Narasimhaiah and Sri S. Rjaiah raised the issue of establishment of Water Regulatory Review Commission through Starred Question No. 3808-K to which the Minister for Major and Medium Irrigation replied. Being not satisfied with the reply, Sri N. Narasimhaiah sought permission to register his protest and state:

" నేను వివరంగా పేజ్ నెంబరుతో సహా చెప్పాను. ప్రపంచ బ్యాంకు అప్పుకు ఈ ప్రభుత్వం బానిస అయింది. వాస్తవంగా మీరు చేయబోయేది నిజం . అప్పులలోకి రైతులను ముంచబోతున్నారు. కావాలనే రైతులను ముంచబోతున్నారు. పారిశ్రామిక వేత్తలకు రూ. 200 కోట్లు డిఫర్మెంట్ ఒక సిమెంటు కంపెనీకి ఇచ్చారు. ''

The Minister for Major and Medium Irrigation contended that while registering his protest, the Member has levelled a charge on the Government and requested for permission to reply to the same. There upon, Sri Y.S. Rajasekhar Reddy and other Opposition Members stated that after the protest expressed by the Member there should be no further discussion on the subject and requested for a ruling in the matter.

Matters of Public Importance are brought in for discussion on the Floor of the House under different provisions of the Rules. The Members express their point of view and the Government will explain its policy to the House through the House to the people. When a Member is not satisfied with the answer, he may register his protest. Expression of protest is a time honoured Parliamentary Practice and is resorted to register ones resentment or dissatisfaction towards a particular policy. On 31-03-1999 my predecessor has ruled:

"..... if any allegation of defamatory or incriminatory nature is made while registering the protest, the Chief Minister, Minister or any other Member affected by such remarks has a right to rebut, comment, elucidate or explain to make the record straight."

I affirm the ruling given by my predecessor on this point and reiterate that when allegations of defamatory or incriminatory nature are made by a Member while registering his protest, the Member or

the Minister or the Chief Minister affected by such remarks is entitled to reply to the same to make the record straight.

## గౌరవ సభాపతి ప్రకటనలు

### 1. ఏడవ సమావేశపు గణాంక వివరముల గురించి

**<u>( 15-02-2002 నుండి 30-03-2002 వరకు)</u>**

| | | |
|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | : 29 |
| 2. | N. of hours for which the Assembly worked | : 184 Hrs. and 16 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | : 235 |
| 4. | No. of answers to un-starred Questions included in the lists and circulated to Members (Printed Lst) | : 22 |
| 5. | No. of Short Notice Questions answered | : 46 |
| 6. | No. of Calling Attentions admitted and Statements made by the Ministers | : 23 |
| 7. | No. of Notices under Rule 304 admitted and Statements made by the Ministers. | : 6 |
| 8. | No. of answers to the Un-starred Questions placed on the Table of the House on 30-3-2002. | : 4 |
| 9. | No of answers to Starred Questions placed on the Table of the House on 30-03-2002 | : 146 |
| 10. | No of Supplementaries answered | : 703 |
| 11. | No. of speeches made by the Members | : 232 |
| 12. | No. of Statements made by the Ministers | : 65 |
| 13. | No. of Il introduced | : 8 |
| 14. | No. of Bills passed | 10 |
| 15. | No. of Short Discussions discussed | : 2 |
| 16. | N. of Reports presented | : 16 |

## 2. 30.3.2002 నాటికి శాసనసభలో పార్టీల సంఖ్యా వివరాల పరిస్థితి గురించి

| | | |
|---|---|---|
| 1. | Telugu Desam Party | : 179 |
| 2. | Indian National Congress | : 90 |
| 3. | Bharatiya Janata Party | : 12 |
| 4. | A.I.M.I.M. | : 4 |
| 5. | Communist Party of India (Marxists) | : 2 |
| 6. | Telangana Rshtra Samithi | : 1 |
| 7. | Independents | : 5 |
| 8. | Nominated | : 1 |
| 9. | Vacant | : 1 |
| | | --------- |
| | Total: | 295 |
| | | --------- |

MADAM SPEAKER: The House is adjourned sine die with the consent of the House.

(The House then adjourned at 9.10 p.m. sine die with the consent of the House)

నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు
సభా సమక్షంలో ఉంచుట గురించి(జాబితాలో చేర్చబడనివి)

## విషయ సూచిక

నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు సమాధానములు సభా సమక్షంలో ఉంచుట గురించి(జాబితాలో చేర్చబడని)

----------